ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
5-3-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 34 పేజీలు: 16 వెల: 6.50

పాక్ కొత్త ప్రధానిగా షెహబాజ్ షరీఫ్ ప్రమాణం
రామేశ్వరం కెఫే పేలుడుపై ఎన్ఐఏ దర్యాప్తు
5లో

మోదీ ప్రభుత్వ గ్యారెంటీ
అంటే ఉగ్రవాదం నిర్మూలనకు హామీ
రక్షక దళాల కోసం ఆధునిక ఆయుధాలు, శక్తివంతమైన మౌలిక సదుపాయాల కల్పన
మన సంకల్పం వికసిత భారత్
cbc 22201/13/0328/2324



# తక్షణమే పంటపరిహారం

## ప్రకృతి వైపరీత్యాలలో నష్టానికి అదే సీజన్‌లో ఇన్‌పుట్ సబ్సిడీ
## గత 57 నెలల్లో 22.85 లక్షల మంది రైతులకు రూ.1976 కోట్లు మంజూరు
## రేపు రూ.1,294 కోట్ల పెట్టుబడి రాయితీ చెల్లింపు: సిఎం జగన్



**విజయవాడ,మార్చి4,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటనష్టపోయిన రైతులకు అదే సీజన్‌లో ఇన్‌పుట్ సబ్సిడీ అందిస్తోందని సీఎం జగన్మోహనరెడ్డి తెలిపారు. మొత్తం తమ ప్రభుత్వ 57 నెలల కాలంలో ఇన్‌పుట్ సబ్సిడి ద్వారా 22.85 లక్షల మంది రైతులకు రూ.1,976 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడిని అందించినట్లు వివరించారు.తాజా మరో రెండు రోజుల్లో 11.59 లక్షలమంది రైతులకు2023-24 సీజన్‌లోకరువు, మిచౌంగ్ తుఫానుతో దెబ్బతిన్నపంటలకుగాను నష్టపరిహారంగా రూ.1,294.58కోట్లు పెట్టుబడి రాయితీని అందించనున్నట్లు తెలిపారు. దీంతో మొత్తం 34.44లక్షల మంది రైతులకు రూ. 3,271 కోట్లు పంట నష్టపరిహారం అందించినట్లు అవుతుందని వివరించారు.రైతులకు ప్రకృతి వైపరీత్యాల కారణంగా ప్రభుత్వం ఇన్‌పుట్ సబ్సిడీ పంపిణీ కార్యక్రమాన్ని ఈ నెల6వ తేదిన ఇవ్వనున్నది. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు, నిధుల కేటాయింపులు, నివేదికలు తదితరంశాలపై సీఎం జగన్ సంబంధిత అధికార యంత్రాంగంతో తన కార్యాలయం నుంచి వర్చువల్‌గా చర్చించారు.వర్షాభావ పరిస్థితుల కారణంగా ఖరీఫ్ తరుణంలో రాష్ట్రం లోను కొన్ని ప్రాంతాలు కరువు భారీన పడ్డాయి.2023-24 రబీ సీజన్ ఆరంభంలో మిచౌంగ్ తుఫానుతో భారీగా కొన్ని జిల్లాల్లో పంట నష్టం జరిగింది.ఈ రెండు ప్రకృతి విపత్తుల కారణంగా 11.59లక్షల మంది రైతులకు ఆర్థికంగా తీరని నష్టం జరిగింది,వారికి ప్రభుత్వం ఈ తరుణంలోనే నష్టపరిహారం అందిస్తోంది.అధికారుల లెక్కలు నివేదికలను అనుసరించి 11.59లక్షల మంది రైతులకు ఖరీఫ్,రబీల్లో సీజన్‌లో నష్టపరిహారం అందిస్తోంది. రూ.1,294.58కోట్లును ప్రభుత్వం రైతులకు ఇన్‌పుట్ సబ్సిడిగా అందిస్తోంది.ఇదే విషయాన్ని సీఎం జగన్ రైతులకు వివరిస్తూ ప్రకృతి వైపరీత్యాల వేళ పంటలు కోల్పోయిన రైతులకు గత ప్రభుత్వాలు నష్ట పరిహారం అందించడంలో తీవ్ర జాప్యం చేసాయన్నారు.తమ ప్రభుత్వం రైతుకు అదే సీజన్‌లో పంట నష్ట పరిహారం అందిస్తోందన్నారు.వర్షాభావంతో గత ఏడాది ఖరీఫ్‌లో 84,95లక్షల ఎకాలకుగాను 63.46లక్షల ఎకరాల్లో పంటలు సాగు అయినట్లు గుర్తించామన్నారు.కేంద్రమార్గ దర్శకాలను అనుసరించి వర్షపాతం,పంట విస్తీర్ణం,ఉపగ్రహ ఆధారిత పంటల పరిస్థితి, జలప్రవాహం, భూగర్భజలాలు,జలాశయాల స్థాయిల ఆధారంగా ఏడు జిల్లాలో 103 మండలాలు కరువుబారిన పడినట్లు గుర్తించినట్లు తెలిపారు.బెట్ట పరిస్థితుల్లో 14,22,995.5 ఎకరాల్లో 33శాతం కన్నా ఎక్కువశాతం పంట నష్టపోయినట్లు గుర్తించారు. క్షేత్రస్థాయి పరిశీలన తరువాత 6.96లక్షల మంది రైతులకు రూ.847.22 కోట్లు పెట్టుబడి రాయితీ చెల్లించాలని లెక్క తేలినట్లు వివరించారు.మిచౌంగ్ తుఫాన్ వలన 22 జిల్లాల్లో 6,65,380 ఎకరాల్లో 33శాతం కన్నా ఎక్కువ శాతం దెబ్బతిన్నట్లు గుర్తించారు. 4.61లక్షలమంది రైతులకు రూ.442.36 కోట్లు పెట్టుబడి రాయితీ చెల్లించాలని అంచనా వేసారు.ఖరీఫ్ సీజన్‌లో అయిదువేల ఎకరాల్లో పంట నష్టపోయిన 189 మంది రైతులకు రూ.5కోట్లు పరిహారం చెల్లించాలని అంచనావేసారు.మొత్తం 20,93,377లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్న 11,59,126 మంది రైతులకు రూ.1,294.58 కోట్లు పరిహారం చెల్లించాలని లెక్క తేల్చారు. కేంద్రం నిర్ణయించిన దానికంటే ఎక్కువ సాయం అందించాలన్న లక్ష్యంతో గతంలో ఎన్నడులేని విధంగా పెట్టుబడి రాయితీని ప్రభుత్వం పెంచింది.
వ్యవసాయభూముల్లో మట్టి,ఇసుక మేటలు తొలిగించేందుకు >>2



## టెట్,టిఆర్‌టి పరీక్షల నడుమ 4 వారాల వ్యవధి
### హైకోర్టు ఆదేశం
### పరీక్షల షెడ్యూలు మార్చాలని సూచన

**విజయవాడ,మార్చి14,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం విడుదల చేసిన టెట్, టీచర్ రిక్రూట్‌మెంట్ టెస్ట్(టీఆర్టీ) నోటిఫికేషన్‌పై రాష్ట్ర హైకోర్టు కీలకాదేశాలు జారీ చేసింది. పరీక్షల షెడ్యూల్ మార్చాలని ఏపీ హైకోర్టు ఆదేశించింది.ఈ రెండు పరీక్షల మధ్య నాలుగు వారాల సమయం ఉండాలని పేర్కొంది. రాత పరీక్షపై అభ్యంతరాలు స్వీకరణకు సమయం ఇవ్వాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.ఏపీ ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్),ఏపీ టీచర్ నియామక పరీక్ష(ఏపీ టీఆర్టీ)ల మధ్య సముచిత సమయం ఉండే విధంగా షెడ్యూల్ మార్చాలని ఏపీ హైకోర్టు సోమవారం ఆదేశాలు జారీ చేసింది.టెట్, ఏపీటీర్టీల మధ్య తగిన సమయం ఉండేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై గత బుధవారం హైకోర్టులో వాదనలు ముగిస్తాయి,ఇరువైపుల వాదనలు ముగియడంతో హైకోర్టు జస్టిస్ గన్నమనేని రామకృష్ణప్రసాద్ తీర్పును రిజర్వ్ చేసారు.టెట్,టీర్టీల మధ్య సముచిత సమయం ఉండేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఎం.పెద్దిరాజు, మరో నలుగురు హైకోర్టును ఆశ్రయించారు.ప్రస్తుత నోటిఫికేషన్‌ను రద్దు చేసిన ఈ పరీక్షల నిర్వహణకు తాజా నోటిఫికేషన్ జారీ చేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు.టెట్ ముగిసిన తరువాత టీఆర్టీట రాయడానికి సిద్ధమయ్యేందుకు తగిన సమయం లేదని,అభ్యర్దులు తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారని పిటిషనర్లు తమ న్యాయవాదుల ద్వారా న్యాయస్థానానికి విన్నవించారు.టెట్‌కు టీఆర్టీ నడుమ కనీసం నాలుగు వారాల సమయం ఉండాలన్నారు.రాత పరీక్ష తరువాత కీ పై అభ్యంతరాలు స్వీకరణకు జారీ చేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. పిటిషనర్లు వాదనతో ఏకీభవించిన హైకోర్టు రెండు పరీక్షల నడుమ నాలుగు వారాల సమయం ఉండేలా షెడ్యూల్‌ను నిర్ణయించాలని ఆదేశించింది.

## 'లంచం' విచారణలో ఎంపి, ఎమ్మెల్యేలకు మినహాయింపు లేదు
### 'సుప్రీం' సంచలన తీర్పు



**న్యూఢిల్లీ, మార్చి 4:** పార్లమెంటు, శాసనసభల్లో ఎవరైనా సభ్యులు అవినీతికి పాల్పడితే వారిని విచారించే విషయంపై భారత సర్వోన్నత న్యాయస్థానం సోమవారం కీలక తీర్పు వెలువరించింది. లంచం కేసుల్లో ఎంపీ, ఎమ్మెల్యేలకు ఎలాంటి మినహాయింపు లేదని తేల్చి చెప్పింది. చట్టసభల్లో ప్రశ్నలు అడిగేందుకు, ప్రసంగించేందుకు, ఓట్లు వేసేందుకు లంచం తీసుకుంటే రక్షణ కల్పించలేమని ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఏకగ్రీవంగా తీర్పు వెలువరించింది. ఈ మేరకు 1998 నాటి తీర్పును న్యాయస్థానం కొట్టేసింది. ఝార్ఖండ్ ముక్తి మోర్చా అవినీతి కేసు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం విదితమే. 2012లో రాజ్యసభ ఎన్నికల్లో ఆ శాసనసభ్యురాలు సీతా సోరెన్ ఒక పార్టీ అభ్యర్థికి ఓటు వేయడానికి లంచం పుచ్చుకుని మరొకరికి ఓటు వేశారనే ఆరోపణలు వచ్చాయి. దీనిపై సిబిఐ కేసు నమోదు చేసింది.

ఈ క్రిమినల్ కేసును కొట్టివేయాలని కోరుతూ ఆమె తొలుత ఝార్ఖండ్ హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు తిరస్కరించడంతో సీతా సోరెన్ సుప్రీంకు వెళ్లారు. దీనిపై 2019లో అప్పటి ప్రధాని న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగొయ్ నేతృత్వం లోని త్రిసభ్య ధర్మాసనం విచారణ జరిపింది. ఎంపీలు, ఎమ్మెల్యేలు చట్టసభల్లో అవినీతికి పాల్పడినప్పుడు వారిపై చర్యలు తీసుకోవచ్చా? లేదా వారికి రక్షణ ఉంటుందా? అనే అంశంఎంతో ప్రాముఖ్యమైనదని తెలిపింది. దాన్ని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనానికి సిఫార్సు చేసింది. అనంతరం ఈ కేసును చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ >>2

# అధికారంలోకి టిడిపి-జనసేన కూటమే



సోమవారం పెనుకొండలో జరిగిన రా కదలిరా సభలో మాట్లాడుతున్న చంద్రబాబు, హాజరైన ప్రజానీకం

### వాలంటరీ వ్యవస్థను కొనసాగిస్తాం
### రాయలసీమను సస్యశ్యామలం చేస్తాం
### అందుకు పక్కా ప్రణాళికలున్నాయి
### పెనుకొండలో జరిగిన 'రా కదలిరా' ముగింపు సభలో చంద్రబాబు

**అనంతపురం, మార్చి 4 ప్రభాతవార్త బ్యూరో:** రా కదలి రా కార్యక్రమం కింద రాష్ట్రమంతా పర్యటించాను. పెనుకొండలో జరుగుతున్నది రా కదలి రా ముగింపు సభ. రాష్ట్రంలో ఏ సభకు వెళ్లినా ప్రజల్లో కొటొచ్చినట్లు కనిపిస్తోంది. కార్యకర్తలు, అభిమానులు వైసీపీ రాక్షస ప్రభుత్వాన్ని దించేందుకు సిద్దంగా ఉన్నారు. జగన్ ఓడిపోవడానికి సిద్దమని టిడిపి-జనసేన గెలుపు కాయంగా కనిపిస్తోందని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ధీమా వ్యక్తం చేశారు. తెలుగుదేశం అధికారంలోకి వస్తే వాలెంటరీ వ్యవస్థను కొనసాగిస్తామని, వాలెంటీర్లకు మంచి శిక్షణ ఇచ్చి మంచి ఉద్యోగాలు ఇచ్చేందుకు కృషి చేస్తానని ఈ ఎన్నికల్లో వైసీపీ గెలుపుకోసం పని చేయవద్దని చంద్రబాబు ప్రత్యేకంగా వాలెంటీర్లకు విజ్ఞప్తి చేశారు. శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం కియా కార్ల ఫ్యాక్టరీ సమీపంలో జాతీయ రహదారి పక్కన టిడిపి చేపట్టిన రా కదలి రా కార్యక్రమం ముగింపు సభ జరిగింది. సభలో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో పరిశ్రమలే రాలేదని సైన్స్ సిటీ పేరుతో వేల ఎకరాలు సేకరించి స్కాములకు పాల్పడేందుకు యత్నించారని, బ్యాంకుల్లో కూడా అవినీతికి పాల్పడ్డారని ధ్వజమెత్తారు. ఈ ప్రాంత పరిస్థితులను పరిశీలిస్తే ఎవరి కాలంలో అభివృద్ధి జరిగింది. ఎవరి కాలంలో దోపిడి జరిగిందన్నది తెలుతుందన్నారు. ఈ విషయంలో ప్రజలు ఆలోచించాలన్నారు. అత్యంత వెనుకబడిన అనంతపురం జిల్లాకు కియా కార్ల పరిశ్రమను తీసుకొచ్చాను.50వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు కియా కార్ల ఫ్యాక్టరీ ద్వారా వచ్చాయి. మీ మీద నమ్మకంతో ఇక్కడ పరిశ్రమలు పెట్టేం >>2

## నీలం జ్యూట్ మిల్లు మళ్లీ లాకౌట్
### అక్రమ లాకౌట్ వెంటనే ఎత్తివేయాలి
### సీటూ ఆధ్వర్యంలో మిల్లు వద్ద నిరసన

**శ్రీకాకుళం, మార్చి 4 ప్రభాతవార్త:**నీలం జ్యూట్ మిల్ యాజమాన్యం ఒకపథకం ప్రకారం వ్యవహరిస్తూ కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని యాజమాన్యం ప్రకటించిన అక్రమ లాకౌట్ ఎత్తివేయాలని సీటూ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సి.హెచ్. అమ్మన్నాయుడు, పి.తేజేశ్వరరావులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం నియోజకవర్గ పరిధి రూరల్ మండలం సింగుపురం వద్ద నీలం జ్యూట్ మిల్లు గేటు వద్ద బైఠాయించి యాజమాన్య విధానాలకు నిరసన వ్యక్తం చేశారు. యాజమాన్యం ఉదయం 6 గంటలకు పరిశ్రమ గేటు వద్ద లాకౌట్ నోటీసును అందించి మిల్లును మూసివేస్తున్నట్లు ప్రకటించిందని ఈ అక్రమ >>2

# బిసిల సమగ్రాభివృద్ధే లక్ష్యం



సోమవారం టిడిపి కేంద్ర కార్యాలయంలో 'యనమల' అధ్యక్షతన బిసి డిక్లరేషన్ కమిటీ సమావేశంలో అచ్చెన్నాయుడు, పలువురు టిడిపి బిసి నేతలు

### నేడు 'జయహో బీసీ' సదస్సు
### ఆచార్య నాగార్జున వర్సిటీ సమీపంలో ఏర్పాట్లు
### సదస్సులో బీసీ డిక్లరేషన్ విడుదల
### హాజరుకానున్న చంద్రబాబు, పవన్‌కళ్యాణ్

**అమరావతి, మార్చి 4, ప్రభాతవార్త ప్రతినిధి:** జనాభాలో సగానికి పైగా ఉండే వెనుకబడిన తరగతుల వారి సమగ్రాభివృద్ధికి నేటి తరుణంలో చేపట్టాల్సిన చర్యలతో తెదేపా-జనసేన కూటమి మంగళవారం బిసి డిక్లరేషన్‌ను విడుదల చేయబోతోంది. దీనికోసం 'జయహో బీసీ' సదస్సును ఆచార్యనాగార్జున వర్సిటీ సమీపంలో నిర్వహిస్తున్నారు. తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు, సీనియర్ నేత, మాజీ మంత్రి యనమల , టిడిపి బిసి సాధికార కమిటీ చైర్మన్ కొల్లు రవీంద్రతోపాటు ఇరు పార్టీలకు చెందిన అగ్ర నాయకులు,కార్యకర్తలుసదసులో పాల్గొంటారు. కాగా మంగళవారం విడుదల చేయనున్న బీసీ డిక్లరేషన్‌కు సంబంధించిన వివిధ అంశాలను చర్చించేందుకు సోమవారం తెదేపా కేంద్రకార్యాలయంలో యనమల రామకృష్ణుడు ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.. దాదాపు3 గంటలపాటు జరిగిన ఈ సమావేశంలో తెదేపా నాయకులు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, అనగాని సత్యప్రసాద్,దువ్వారపు రామారావు, పంచుమర్తి అనురాధ, కాల్వ శ్రీనివాసులు, బీద రవిచంద్రయాదవ్, వీరంకి గురుమూర్తి, జనసేన నాయకులు పోతిన మహేష్, బోనబోయిన శ్రీనివాసయాదవ్‌తోపాటు ఇతర నాయకులు, వివిధ బీసీ కులాల ప్రతినిధులు పాల్గొన్నారు.

తొలుత రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, టిడిపి ఆవిర్భావం నుంచి బీసీలు పార్టీకి బలమైన మద్దతుదారులుగా నిలబడ్డారని, వారి ఉన్నతి కోసం తెదేపా ప్రభుత్వం పలు చర్యలు చేపట్టిందన్నారు. నేటి తరుణంలో బీసీల సమగ్రాభివృద్ధికోసం చేపట్టాల్సిన నిర్దిష్ట విధానాలు, చర్యలతో ఒక సమగ్ర బీసీ డిక్లరేషన్ ను మంగళవారం నాడు చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు విడుదల చేస్తామని తెలిపారు. విస్తృత చర్చలఆధారంగా ఈ డిక్లరేషన్‌ను రూపొందిస్తున్నట్టు తెలిపారు. మంగళవారం >>2

# ఇంకా తేలని పొత్తులు!
### పార్టీపరంగా చర్చలు జరగలేదన్న పురందేశ్వరి



**విజయవాడ,మార్చి4,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో సార్వత్రిక ఎన్నికల్లో పోటీపై పార్టీపరంగా ఎటువంటి చర్చలు జరుగలేదని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి స్పష్టం చేసారు.రాష్ట్రంలో ఇతర పార్టీలతో పొత్తులకు సంబంధించి అధిష్టానమే నిర్ణయం తీసుకుంటుందన్నారు. ఆమె ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ రెండు రోజుల పాటు బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి శివప్రకాశ్ పార్టీ రాష్ట్ర నాయకులతో పలు అంశాలపై చర్చించారన్నారు. ఇవన్నీ నిర్మాణాత్మకంశాలకు సంబంధించినవన్నారు.పార్టీ ఎన్నికల్లో ఎన్ని అసెంబ్లీ, ఎంపీ సీట్లుకు పోటీ చేయాలనే అంశంపై చర్చ జరిగిందన్నారు.175 అసెంబ్లీ,26 ఎంపీ సీట్లో పోటీ చేయాలనుకున్న అభ్యర్దుల ఫీడ్‌బ్యాక్ తీసుకున్నామన్నారు.బిజెపి నుంచి పోటీ చేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 2వేల దరఖాస్తులు వచ్చాయన్నారు.పార్లమెంటరీ కమిటీ సమీక్ష చేసి అభ్యర్దులను ఖరారుచేస్తుందని తెలిపారు.తాము సేకరించిన అభిప్రయాల జాబితాను రెండు రోజుల్లో కేంద్రానికి పంపుతామన్నారు.రాష్ట్రంలో బిజెపి పటిష్టంగా ఉందన్నారు.ప్రధాని నరేంద్రమోడీ ప్రభావం మన రాష్ట్ర ప్రజలపై బలీయంగా ఉందన్నారు.పార్టీ ఈ ఎన్నికల్లో మంచి ఫలితాలను సాధిస్తుందన్నారు.టీడీపీ-జనసేనలతో పొత్తు అంశాన్ని తాము పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి శివప్రకాశ్ దగ్గర ప్రస్తావించలేదని స్పష్టం చేసారు. ప్రధాని నరేంద్రమోడీ వరుసగా హ్యాట్రిక్ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించనున్నారన్నారు.

## నితిన్ గడ్కరీకి తొలి జాబితాలో దక్కని ఛాన్స్
5లో

5-3pg2exHMNWJQE.qxd:5-3pg2exHMNWJQE.qxd 1/1/02 6:34 AM Page 1





సోమవారం పెనుకొండలో జరిగిన సభలో మాట్లాడుతున్న హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ

# అధికారంలోకి టిడిపి-జనసేన కూటమే

>> దుకు ముందుకొచ్చామని అయితే అవసరమైన నీళ్లను ఇవ్వాలని కియా సంస్థ వారు అడిగితే 18 నెలల్లో గొల్లపల్లి రిజర్వాయర్‌ను పూర్తి చేసి హంద్రీనీవా ద్వారా కియా పరిశ్రమకు నీళ్లు ఇచ్చానని ఆయన తెలియజేశారు. 2029 విజన్‌తో దేశంలోనే నెంబర్ వన్‌గా చేయాలన్న ప్లానుంది. నదుల అనుసంధాన ప్రక్రియ కొనసాగించి గోదావరి నీళ్లను రాయలసీమకు మళ్లిస్తే రాయలసీమ రతనాల సీమ అవుతుందన్నారు. వైసీపీ హయాంలో రాయలసీమలో సాగునీటికి ఏం చేశారన్నది జగన్ సమాధానం చెప్పగలరా అని చంద్రబాబు ప్రశ్నించారు. టిడిపి హయాంలో హంద్రీనీవా కోసం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేసినట్లు లెక్కలు చెప్పారు. వైసీపీ హయాంలో రాయలసీమకు ఏం పెట్టుబడులు తెచ్చారు. సాగునీటి పరంగా ఏం చర్యలు తీసుకున్నారని ఆయన ప్రశ్నించారు. దీనిని బట్టి రాయలసీమ ద్రోహి ఎవరు, ఈ ప్రాంతానికి మేలు చేసిందెవరు అంటూ టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ప్రజలను ప్రశ్నిం చారు. టీడీపీ అధికారంలోకి వస్తే వాలంటరీ వ్యవస్థను కొనసాగిస్తాం. పింఛన్లను కూడా మేము ఇంటింటికీ ఇస్తామని టిడిపి అధినేత హామీ ఇచ్చారు. పింఛన్లు ఇంటింటికీ ఇస్తున్నామని, వైసీపీ గొప్పలు చెప్పుకుంటోందని, పింఛన్లు ప్రవేశ పెట్టింది టిడిపి వ్యవస్థాపకులు ఎన్టీఆర్ అని గుర్తు చేశారు.

**వైఎస్.వివేకానందరెడ్డి హత్య చేసిందెవరు?:** కడప మాజీ ఎంపి దివంగత వైఎస్.వివేకానందరెడ్డి హత్య చేసింది ఎవరన్నది ఇప్ప టికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సమాధానం చెప్పగలరా అని చంద్రబాబునాయుడు సభలో ప్రశ్నించారు. వివేకానంద రెడ్డి హత్యపై వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి మొదట్లో సిబిఐ విచారణ కావాలని, ఆ తర్వాత మళ్లీ వద్దన్నాడని నాటకాలు ఆడుతూ వచ్చాడని ఆయన విమర్శించారు. అమ్మకు అన్నం పెట్టని వాడు చిన్నమ్మకు బంగారు గొలుసు తెస్తాడంట అన్న సామెతను గుర్తు చేస్తూ అమ్మను, చెల్లిని బయటకు నెట్టేశాడని జగన్‌మోహన్‌రెడ్డిపై చంద్రబాబు విమర్శలు గుప్పించారు. రాయలసీమలో ముఠానాయకులను తెలుగుదేశం హయాంలో అణచివేశామని, నేను పవన్ కళ్యాణ్ వైసీపీ ప్రభుత్వాన్ని ఓడించేందుకు ఎలాంటి త్యాగాలకైనా సిద్దంగా ఉన్నామని ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధి చేసేందుకు బ్లూప్రింట్ ఉం దని చంద్రబాబు వెల్లడించారు. ఐవిఆర్ సర్వే చేసి పలు సర్వేలు నిర్వహించి మంచి అభ్యర్థులకే టికెట్ ఇచ్చామని, ఇప్పటి వరకు 94 టిడిపి, 5 జనసేన ప్రకటించిందన్నారు. అయితే వైసీపీ ప్రకటించిన అభ్యర్థుల్లో అవినీతి పరులు, ఎర్రచందనంస్మగ్లర్లు ఉన్నారని చంద్రబాబు వ్యాఖ్యానించారు. రాబోయే ఎన్నికల్లో గెలుపు మనదే. మీరింకా కష్టపడి పని చేయండి టిడిపి మేనిఫెస్టో ప్రజల్లోకి తీసుకెళ్లండి మీ భవిష్యత్తు నాది అని టిడిపి అధినేత కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. సభలో హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ, శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షులు బి.కె.పార్థసారధి, మాజీమంత్రి పల్లె రఘునాథరెడ్డి, ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్, కదిరి టిడిపి ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్, పెనుకొండ టిడిపి అభ్యర్థి సవిత, జనసేన నాయకులు చిలకం మధుసూదన్‌రెడ్డి తదితరులు ప్రసంగించారు. ఈ సభలో టిడిపి సీనియర్ నాయకులు జెసి దివాకర్‌రెడ్డి, మాజీ మంత్రులు కాలవ శ్రీనివాసులు, పరిటాల సునీత, మాజీ ఎమ్మెల్యేలు జెసి ప్రభాకర్‌రెడ్డి, వైకుంఠం ప్రభాకర్‌చౌదరి, జితేంద్రగౌడ్, ఈరన్న, కందికుంట వెంకట ప్రసాద్, మాజీఎంపి నిమ్మల కిష్టప్ప,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, తాడపత్రి టిడిపిఅభ్యర్థి జెసి అస్మిత్‌రెడ్డి, మడకశిర టిడిపి అభ్యర్థి డాక్టర్ సునీల్, శింగనమల టిడిపి అభ్యర్థి బండారు శ్రావణి,కళ్యాణదుర్గం టిడిపి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు, నాయకులు శ్రీధర్ చౌదరి, గడ్డంసుబ్రహ్మణ్యం,విజయ్‌కుమార్,నరసనాయుడు,వెంకటశివుడు యాదవ్ తదితరులు హాజరయ్యారు.

# తక్షణమే పంటపరిహారం

>> గతంలో హెక్టార్‌కు రూ.12వేలు ఇవ్వగా దాన్ని రూ.18వేలు పెంచింది.దెబ్బతిన్న వర్షాధార పంటలకు హెక్టార్‌కు రూ.6800ం చొప్పున ఇస్తున్న పరిహారాన్ని రూ.8500లకు పెంచారు.నీటి పారుదల భూముల్లోని పంటలకు హెక్టార్‌కు రూ.13,500 చొప్పున చెల్లించిన పరిహారాన్ని రూ.17వేలకు పెంచారు.వరి,వేరు శనగ,పత్తి, చెరకు తదితర పంటలకు గతంలో హెక్టార్‌కు రూ.15 వేల చొప్పున ఇస్తుండగా దాన్ని రూ.17వేలకు పెంచారు.ఉద్యాన పంటలకు రూ.7500 నుంచి రూ.17వేలకు పెంచారు.మామిడి, నిమ్మజాతి తోటలకు రూ.20వేల నుంచి రూ.22,500ల చొప్పున మల్బరీకి రూ.4800 నుంచి రూ.6వేలకు పెంచి ఇవ్వాలని నిర్ణయించారన్నారు. ప్రభుత్వంపై భారంపడినప్పటికీ కష్టాల్లో ఉన్న రైతులకు ఎంత చేసినా తక్కువే అనే ఉద్దేశంతో పెట్టుబడి రాయితీని మరీ ప్రభుత్వం చెల్లిస్తోందన్నారు.ఈ 57 నెలల్లో రైతన్నలకు అందించిన మొత్తంలో కేవలం వైఎస్సార్ పీఎం కిసాన్ సాయంగా మాత్రమే రూ.34,288 కోట్లు అందిస్తామన్నారు.2014-15 నుండి 2018-19 వరకు పెండింగ్ పెట్టిన బకాయిలతో సహా నేడు అందిస్తున్న రూ.215.98కోట్లతో కలిపి ఈ నెల 57 నెలల్లో వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాలు కింద 84.66లక్షల మంది రైతన్నలకు అందించిన వడ్డీ రాయితీ రూ.2,050.53 కోట్లు అని సీఎం జగన్ తెలిపారు.రైతులకు రుణాలందించే దిశలో ప్రభుత్వానికి సహాయం అందిస్తున్నామన్నారు.రూ.లక్షలోపు పంట రుణాలు తీసుకుని ఏడాది లోపు సమయానికి తిరిగి చెల్లించిన రైతులకు సున్నావడ్డీ పంట రుణాల పథకం కింద వడ్డీ రాయితీని ప్రభుత్వం అందిస్తోందన్నారు.మొత్తంగా వివిధ పథకాల కింద రైతు తమ ప్రభుత్వం ఇప్పటి వరకు రూ.1,84లక్షల567 కోట్లు అందించిందని వివరించారు.రైతుల కోసం అనేక సదుపాయాలు మన ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొని వచ్చిందన్నారు.రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనం నుంచి వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తోందన్నారు.వ్యవసాయం,వ్యవసాయ ఆధారిత రంగాల్లో మనం అనుభవ్యంగా అనేక పథకాలు అమలు చేసా మన్నారు. వ్యవసాయానుబంధిత సలహాలు, సూచనలు,ఫిర్యాదులకై 155251ని ఏర్పాటు చేసామన్నారు.వ్యవసాయ రంగంలో ఆరైతులు రాష్ట్రానికి వెన్నముక.62 శాతం మంది వ్యవసాయం మీద ఆధారపడి ఉన్నారు.10,778 రైతు భరోసా కేంద్రాల ఏర్పాటు.ఇప్పటి వరకు 53.53లక్షల కోట్లు రైతులకు రైతు భరోసా ఇచ్చాం.రైతు భరోసా కింద రూ.33,300 కోట్లు పంపిణీ.రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందిస్తున్నాం. ఉచిత పంట బీమా కింద 54.75 లక్షల మంది రైతులకు రూ.7802 కోట్ల క్లెయిమ్‌లు. మిచాంగ్ తుఫాన్‌తో నష్టపోయిన రైతులకు రూ.347.55 కోట్లు విడుదల.జీఎస్‌డీపీలో వ్యవసాయ వాటా ఏపీలో 36 శాతం కాగా, జాతీయ సగటు 18 శాతమే.ఆక్వా రంగంలో రూ.50.30 కోట్లతో 35 ఆక్వాల్యాబ్‌లు ఏర్పాటు.ఆక్వా రైతులకు రూ.1.50 కే యూనిట్ విద్యుత్ సరఫరా.ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో ప్రతి కుటుంబానికి నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్. దేశంలో మొత్తం చేపల ఉత్పత్తి లో 30 శాతం వాటాతో ఏపీ మొదటి స్థానంలో వేటకు వెళ్లే మత్స్యకారులు చనిపోతే రూ.10 లక్షల పరిహారం 20 వేల ఫిషింగ్ బోట్లకు డీజిల్ సబ్సిడీ కింద రూ.128 కోట్లు. 61 వేల మంది ఆక్వా రైతులకు విద్యుత్ ఛార్జీ రాయితీ రూ.3186కోట్లు.2.12 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో ఆక్వా కల్చర్. రొయ్యల ఉత్పత్తిలో 75శాతం వాటాతో ఆక్వా హబ్ ఆఫ్ ఇండియా రైతుల ప్రయోజనంతో పాటు ఇతర సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు.ఉద్యాన పంటల సాగులో మనం ఎంతో క్రియా శీలకంగా వ్యవహరిస్తున్నామన్నారు. ఆహారశుద్ధి కేంద్రాలు అమలు చేస్తున్నామన్నారు.రైతుల విష యంలో మన ప్రభుత్వం స్థిరమైన నిర్ణయాలను చేస్తున్నామన్నారు.

# విజయ్‌కుమార్ అరెస్టును ఖండిస్తున్నాం: అచ్చెన్నాయుడు

**అమరావతి, మార్చి 4, ప్రభాతవార్త ప్రతినిధి:** పులివెందులలో ప్రభుత్వ అరాచకాలను ప్రశ్నిస్తున్న తెలుగు యువత నాయకుడు అక్కులగారి విజయ్‌కుమార్‌రెడ్డి అరెస్టు దుర్మార్గం అని రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఖండించారు.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడినందుకు అతనిపై అక్రమ కేసులు బనాయించి పోలీసులతో అతన్ని వేధిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ అవినీతి అక్రమాలను ప్రశ్నిస్తే పోలీసులతో వేధింపులకు గురిచేయటం వైకాపా ప్రభుత్వానికి సర్వసాధారణమైపోయిందన్నారు.. తెగించి ప్రభుత్వాన్ని నిలదీసిన వారిపై అధికార పార్టీ నాయకులు దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. ఎన్నికలు అయ్యేలోపు ఇంకా ఎంతోమందిపై ఇలా అక్రమ కేసులు పెట్టి వేధిస్తారని, కార్యకర్తలెవ్వరూ భయపడకండిఅని, మీకు అండగా తెలుగుదేశం పార్టీ ఎపుడూ ఉంటుందని అచ్చెన్నాయుడు తెలిపారు.



సోమవారం మధ్యప్రదేశ్‌లోని గుణా జిల్లాలో భారత్‌జోడో యాత్రలో పాల్గొన్న రాహుల్

# మినహాయింపు లేదు

>> నేతృత్వంలోని ఐదుగురు సభ్యులధర్మాసనం విచారించింది. సభలో చేసే ప్రసంగాలు, అక్కడ వేసే ఓట్లపై ఎంపీలకు రాజ్యాంగపరమైన రక్షణ ఉటుందని పివి నరసింహారావు వర్సెస్ సిబిఐ కేసులో 1998లో ఇచ్చిన తీర్పును పునఃపరిశీలించాల్సిన అవసరం ఉందని తెలిపింది. ఇందుకోసం ఏడుగురు సభ్యుల విస్తృత ధర్మాసనాన్ని ఏర్పాటు చేసింది. తాజాగా విస్తృత ధర్మాసనం విచారణ జరిపి సోమవారం తీర్పు వెలువరించింది. అవినీతికి పార్లమెంటరీ అధికారాల ద్వారా రక్షణ ఉండదని కోర్టు ఈ సందర్భంగా వెల్లడించింది. 1998లో ఇచ్చిన తీర్పు రాజ్యాంగంలోని 105, 194 అధికరణలకు విరుద్ధంగా ఉందని పేర్కొంది. లంచం తీసుకోవడం అనే ఆరోపణలు ప్రజాజీవితంలో విశ్వసనీయతను దెబ్బతీస్తాయని తెలిపింది. 1993 జులైలో మాజీ ప్రధాని పివి ఉన్న మైనార్టీప్రభుత్వంపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంలో ఓటువేసేందుకు లంచాలు తీసుకున్నారన్న అభియోగాలు నమోదయ్యాయి. ఆయన ప్రభుత్వానికి 265 ఓట్లు రావాల్సి ఉంది. అయితే కొందరు సొమ్ములు తీసుకుని ప్రభుత్వానికి ఓటువేసారన్న అభియోగాలపై జార్ఖండ్ ముక్తిమోర్చా ప్రతినిధులు శిబుసోరెన్,సీతాసోరెన్ మరికొందరిపై సిబిఐ కేసులునమోదుచేసింది. 1998లో ఈకేసులో ఐదుగురుసభ్యుల ధర్మాసనం 3ః2 మెజార్టీతో తీర్పుఇచ్చింది. ఇలాంటి కేసుల్లో ఎంపిఎంఎల్మేలకు చట్టపరమైన రక్షణ ఉందని ఆనాడు స్పష్టంచేసిన సుప్రీం నేటికేసులో ఎంపిలు, ఎమ్మెల్యేలు ఏమీ అతీతులు కారని స్పష్టంచేసింది.

# నీలం జ్యూట్ మిల్లు మళ్లీ లాకౌట్

>> లాకౌట్‌ను వ్యతిరేకిస్తూ ఒక్కసారిగా కార్మికులంతా మిల్లు గేటు వద్ద బైఠాయించి నినాదాలు చేశారు. లాకౌట్ ఎత్తి వేయాలని కార్మికులందరికీ పని కల్పించాలని యాజమాన్య దుర్మార్గ విధానాలు కార్మిక వ్యతిరేక చర్యలు విడనాడాలని నినాదాలు చేశారు. గత 35 సంవత్సరాలుగా మిల్లులో పని చేస్తున్న కార్మికులకు కనీసం మాటమాత్రంగా కూడా ప్రకటించకుండా కార్మికులతో కనీసం చర్చించకుండా ముందు సమాచారం ఇవ్వకుండా డ్యూటీలకు హాజరయ్యే కార్మికులను లాకౌట్ నోటీసుతో యాజమాన్యం విధులకు హాజరు కాకుండా అడ్డుకోవడం దుర్మార్గమైన చర్య అని యాజమాన్యం కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడాలని మిల్లు కార్మికులు ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికుల శ్రమతో నీలం జ్యూట్ మిల్లు యాజమాన్యం కోట్లాది రూపాయలు లాభాలు ఆర్జించి ఎటువంటి ముందస్తు నోటీసు ఇవ్వకుండా మిల్లును అక్రమంగా లాకౌట్ ప్రకటించడం దుర్మార్గమైన చర్య అని ఈ విధానంపై జిల్లా కలెక్టర్ కార్మికశాఖ అధికారులు జోక్యం చేసుకుని కార్మికులతో యాజమాన్యం చర్చించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. యాజమాన్యం ఇప్పటికైనా కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడి అక్రమ లాకౌట్‌ను ఎత్తివేసి యధావిధిగా నీలం జ్యూట్ మిల్లును తెరిపించి కార్మికులందరికీ పని కల్పించాలని నీలంజ్యూట్ మిల్లు యాజమాన్యం మిల్లులో సాధారణ పరిస్థితులు కల్పించాలని పలువురు కార్మికులు డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం జిల్లా పరిషత్ గ్రీవెన్స్‌కు హాజరై జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.యాజమాన్యం విధించి అక్రమ లాకౌట్‌ను ఎత్తివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీటూ నాయకులు అల్లు సత్యన్నారాయణ, పట్టణ నాయకులు ఆర్.ప్రకాష్, నీలం జ్యూట్ మిల్లు కార్మికసంఘం అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఎం.నాగేశ్వరరావు, సూరిబాబు, దంత అప్పలచారి, ఆర్.అప్పన్న, ఎస్.శిమ్మయ్య, వాసు, రాము, అప్పన్న, రాజు, చిన్నారావు తదితరులు ఉన్నారు.

## SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:04/03/24

DAY - SINGAM SERIES Dr No:229
1st Prize Rs.100000/- 936813
2nd Prize Rs.7000/- 64800
3rd Prize Rs.3500/-
14556 19278 27047 27904 53099
55349 58707 61334 66100 93853
4th Prize Rs.200/-
0195 1427 2314 3712 3934 4615 5731
6202 8971 9364
5th Prize Rs.100/-
0893 1803 3070 3118 3855 4157 7270
7277 8717 9703
6th Prize Rs.50/-
0236 1590 3375 4599 6242 7585 8696
0263 1678 3416 4716 6276 7621 9214
0327 1736 3473 4730 6380 7677 9239
0443 1754 3492 5102 6405 7725 9275
0495 1872 3543 5147 6419 7768 9482
0656 1970 3560 5283 6448 7826 9597
0876 2011 3729 5375 6555 7912 9665
0894 2030 4029 5438 6557 7959 9952
1102 2169 4080 5647 6648 8015 9965
1105 2453 4100 5681 6651 8040 9993
1211 2464 4126 5694 6935 8101
1270 2640 4353 5783 7430 8107
1354 2776 4410 5827 7434 8283
1534 2811 4551 6039 7520 8633
1560 3056 4588 6209 7540 8665

DAY - KUIL SERIES Dr No:229
1st Prize Rs.100000/- 328738
2nd Prize Rs.7000/- 35944
3rd Prize Rs.3500/-
14121 21775 23522 25369 38043
39354 76883 84581 96009 99281
4th Prize Rs.200/-
1809 2653 3152 3425 3733 4888 7168
8050 8181 9498
5th Prize Rs.100/-
0894 1240 1876 2673 2895 3177 3810
5042 5180 9179
6th Prize Rs.50/-
0147 1571 3079 4444 6261 7229 8767
0150 1831 3102 4445 6289 7324 8772
0152 1868 3147 4462 6378 7411 9057
0234 1905 3244 4663 6463 7483 9290
0446 2167 3322 4724 6496 7503 9398
0594 2285 3555 4909 6539 7555 9403
0606 2320 3644 5017 6618 7801 9410
0723 2415 3649 5043 6730 7867 9456
0724 2480 3693 5101 6734 7883 9729
0843 2513 3703 5300 6859 8046 9990
0941 2545 3716 5326 6865 8414
0945 2746 3903 5504 6880 8435
1016 2778 4228 5526 6966 8604
1041 2907 4341 5903 6978 8646
1158 3055 4414 6017 7051 8651

## ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:04/03/24

DAY - ROSA SERIES Dr No:229
1st Prize Rs.100000/- 699500
2nd Prize Rs.7000/- 59842
3rd Prize Rs.3500/-
01387 24322 32634 38083 39735
54354 74453 77787 88469 89077
4th Prize Rs.200/-
0818 0839 0941 3099 4775 5195 5999
6209 6672 7392
5th Prize Rs.100/-
0373 0768 0835 2881 4580 5504 7343
7423 8552 8611
6th Prize Rs.50/-
0140 1885 3553 5086 7311 8416 9173
0268 1921 3708 5140 7368 8465 9210
0537 2011 3731 5239 7437 8503 9267
0564 2335 3810 5335 7459 8504 9295
0701 2341 3835 5464 7495 8521 9438
0902 2380 4061 5480 7614 8564 9474
0911 2574 4269 5570 7626 8599 9580
0957 2581 4327 5745 7805 8632 9621
0978 2688 4643 5850 7870 8698 9653
0979 2749 4810 6465 8009 8817 9787
1358 2886 4896 6492 8035 8839
1452 2908 4904 6594 8233 8931
1506 3219 4957 6668 8260 9076
1562 3432 4959 6967 8321 9118
1732 3473 4985 7140 8350 9157

DAY - DEAR SERIES Dr No:229
1st Prize Rs.100000/- 471999
2nd Prize Rs.7000/- 68742
3rd Prize Rs.3500/-
23185 27524 29163 30686 31266
32102 41739 50234 70074 74424
4th Prize Rs.200/-
0552 0891 4280 4589 4621 6886 7355
7653 9373 9964
5th Prize Rs.100/-
2553 3738 4133 5091 5893 6378 6555
7620 7760 9161
6th Prize Rs.50/-
0292 1402 3147 4453 6199 7884 9225
0470 1486 3212 4648 6320 8056 9285
0586 1521 3292 4760 6612 8070 9294
0698 1532 3415 4766 6635 8139 9407
0722 1804 3434 4809 7137 8173 9435
0751 1831 3456 5018 7196 8311 9506
0871 1837 3500 5457 7286 8387 9582
0973 1953 3594 5476 7395 8407 9649
0980 2530 3599 5565 7456 8547 9701
1049 2604 3802 5613 7465 8623 9912
1087 2947 3812 5847 7603 8937
1164 2991 3921 5927 7639 8953
1303 3100 4014 6060 7677 9041
1322 3118 4156 6097 7685 9107
1324 3146 4274 6190 7728 9152

## THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:04/03/24

DAY - THANGAM SERIES Dr No:229
1st Prize Rs.100000/- 126191
2nd Prize Rs.7000/- 09894
3rd Prize Rs.3500/-
02343 11311 17024 47558 54462
56241 64759 73460 76548 82719
4th Prize Rs.200/-
1111 1283 1563 1572 2039 2317 3323
4000 9292 9577
5th Prize Rs.100/-
0660 3316 3510 4620 5129 5178 5823
6642 6789 6811
6th Prize Rs.50/-
0459 2086 3194 4463 6133 7284 8704
0619 2214 3483 4586 6193 7578 8723
0670 2326 3634 4635 6341 7720 9167
0701 2355 3758 4687 6527 7729 9229
0727 2560 3812 4693 6595 7747 9312
0799 2651 3878 4694 6730 7782 9363
0922 2775 3893 4999 6775 7846 9513
0952 2794 3905 5006 6822 7974 9565
1016 2859 3910 5141 6953 7975 9833
1037 2947 3995 5233 7032 8013 9851
1162 3071 4007 5260 7050 8078
1299 3120 4049 5304 7078 8130
1715 3126 4156 5584 7138 8369
1931 3174 4398 5756 7188 8601
2014 3177 4433 6014 7255 8667

DAY - VAIRAM SERIES Dr No:88
1st Prize Rs.50000/- 742699
2nd Prize Rs.7000/- 16233
3rd Prize Rs.3500/-
16669 17565 18529 34894 37572
41087 44478 54027 87348 98814
4th Prize Rs.200/-
0135 0152 0750 1516 3765 4078 4691
5156 5328 9148
5th Prize Rs.100/-
0782 2540 3678 7300 7622 8016 8229
8304 9692 9992
6th Prize Rs.50/-
0187 1291 3247 4306 5855 7110 9014
0302 1417 3254 4335 5965 7314 9150
0483 1552 3379 4466 5978 7467 9209
0742 1744 3428 4470 6038 7871 9247
0755 1842 3436 4602 6050 8040 9399
0867 1902 3438 4614 6119 8121 9450
0959 2233 3778 4631 6253 8282 9577
1004 2484 3832 5107 6282 8389 9769
1006 2491 3894 5115 6341 8473 9846
1024 2646 3965 5183 6353 8492 9906
1033 2801 4093 5415 6422 8598
1118 2803 4119 5470 6463 8693
1210 3135 4173 5650 6583 8763
1232 3188 4195 5679 6867 8841
1251 3226 4246 5818 7048 8975

## NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:04/03/24

DAY - NALLANERAM SERIES Dr No:229
1st Prize Rs.50000/- 786290
2nd Prize Rs.7000/- 66822
3rd Prize Rs.3500/-
04227 17954 48615 54341 61632
69350 71551 77921 89302 99169
4th Prize Rs.200/-
0812 1969 3592 3894 4994 7237 7958
8376 8975 9462
5th Prize Rs.100/-
0307 1282 2239 2581 3779 4713 4979
5948 8418 9352
6th Prize Rs.50/-
0038 1858 3648 4651 6146 7506 8921
0124 1942 3688 4797 6149 7628 8976
0356 1998 3723 4931 6194 7786 9059
0453 2306 3794 5032 6235 7810 9076
0473 2313 3800 5284 6278 7937 9267
0509 2445 3833 5396 6341 8014 9354
0701 2567 3997 5462 6444 8146 9629
0738 2820 4147 5464 6470 8283 9643
1026 2958 4193 5496 6549 8297 9671
1119 3008 4217 5583 6569 8385 9935
1183 3068 4252 5762 6592 8410
1252 3149 4303 5797 6761 8601
1637 3305 4443 5808 6997 8659
1726 3425 4491 5926 7350 8670
1795 3515 4537 5950 7450 8864

DAY - MANI SERIES Dr No:88
1st Prize Rs.50000/- 564436
2nd Prize Rs.7000/- 30454
3rd Prize Rs.3500/-
04489 14581 14890 25990 39448
55091 64955 67782 70900 90220
4th Prize Rs.200/-
0139 0332 0691 2284 3042 3175 4541
7183 8369 8475
5th Prize Rs.100/-
0248 0558 0862 1171 3262 3586 5186
8367 8691 9443
6th Prize Rs.50/-
0011 1335 3021 4364 5795 6729 8812
0205 1429 3058 4425 5867 6939 8856
0390 1617 3123 4449 5923 7252 8873
0465 1807 3253 4458 6041 7434 8962
0470 1895 3407 4543 6127 7471 8969
0492 1981 3481 4650 6151 7540 9314
0636 2123 3596 4712 6225 7767 9462
0819 2237 3638 4766 6229 8007 9582
0889 2403 3776 4829 6230 8047 9845
1002 2471 3794 4962 6243 8194 9955
1003 2586 3906 4985 6421 8544
1055 2742 4071 5164 6533 8566
1169 2862 4080 5291 6558 8734
1195 2902 4257 5343 6585 8774
1314 3008 4268 5592 6628 8811

## KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:04/03/24

DAY - KUMARAN SERIES Dr No:229
1st Prize Rs.50000/- 837287
2nd Prize Rs.7000/- 24558
3rd Prize Rs.3500/-
08553 17935 26269 37160 37988
69007 83025 86573 94129 95526
4th Prize Rs.200/-
0014 0971 3440 3520 4631 6985 7092
8079 9314 9528
5th Prize Rs.100/-
0986 2368 2843 5647 5705 6329 6847
7240 9529 9892
6th Prize Rs.50/-
0056 2011 3370 5598 7000 8398 9618
0099 2066 3423 5666 7021 8493 9638
0152 2067 3621 5747 7109 8586 9704
0178 2268 3697 5847 7200 8745 9730
0311 2392 3884 5948 7201 8895 9794
0418 2410 4270 6108 7220 8910 9817
0546 2491 4336 6218 7277 8946 9872
0607 2521 4339 6234 7371 9093 9917
0915 2548 4609 6236 7424 9107 9934
1117 2602 4778 6351 7483 9189 9958
1140 2750 4791 6418 7713 9219
1368 2810 4806 6455 7949 9268
1646 2840 5401 6564 8034 9483
1947 2979 5410 6810 8052 9534
1950 3227 5440 6920 8188 9554

DAY - VISHNU SERIES Dr No:229
1st Prize Rs.50000/- 247545
2nd Prize Rs.7000/- 65186
3rd Prize Rs.3500/-
13514 14961 19903 41924 54403
54687 55614 80007 82873 94938
4th Prize Rs.200/-
0369 2719 3307 3314 4119 4378 5601
7228 7906 9534
5th Prize Rs.100/-
0312 0614 1047 1743 2932 3464 5181
6232 6631 9110
6th Prize Rs.50/-
0229 1371 2630 3924 5426 7355 8886
0268 1613 2699 3954 5447 7498 8965
0335 1641 2778 4331 5745 7538 8982
0371 1662 2876 4372 6003 7758 9269
0409 1772 2900 4590 6030 7769 9520
0479 1800 2981 4764 6078 7865 9584
0571 1859 2986 4802 6234 8068 9673
0693 1908 3172 4893 6433 8244 9753
0835 2000 3383 5021 6473 8307 9875
1053 2126 3490 5207 6585 8349 9904
1057 2260 3509 5270 6692 8369
1115 2297 3544 5272 7080 8406
1283 2327 3820 5287 7174 8639
1299 2365 3842 5290 7198 8842
1336 2518 3888 5327 7243 8867

## SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:04/03/24

DAY - SWARNALAXMI SERIES Dr No:229
1st Prize Rs.50000/- 598659
2nd Prize Rs.7000/- 87835
3rd Prize Rs.3500/-
19346 19748 21225 32139 32670
43701 54390 65219 65453 76716
4th Prize Rs.200/-
0045 0177 0330 2726 3750 4148 5493
6519 6681 9539
5th Prize Rs.100/-
0775 1769 3004 3050 4893 5586 7347
7698 8256 8282
6th Prize Rs.50/-
0010 1484 2936 4430 6209 7771 9650
0064 1881 2998 4437 6344 7811 9670
0158 1972 3036 4519 6449 7846 9681
0168 2011 3136 4765 6529 7867 9687
0401 2018 3507 4869 6561 7873 9729
0433 2117 3542 4942 6712 7949 9784
0516 2154 3869 4955 6879 8423 9792
0562 2199 3969 5041 6949 8734 9814
0576 2376 4021 5083 6955 8775 9840
0661 2387 4196 5206 7063 8964 9857
0731 2454 4281 5266 7126 8989
0993 2550 4286 5459 7165 9217
1021 2761 4335 5968 7273 9274
1152 2805 4399 6039 7322 9585
1221 2910 4420 6119 7391 9649

DAY - LION SERIES Dr No:88
1st Prize Rs.50000/- 153302
2nd Prize Rs.7000/- 53137
3rd Prize Rs.3500/-
18269 18932 29262 31621 42603
53715 64104 75723 86466 97439
4th Prize Rs.200/-
2039 3898 4188 4725 5222 5757 7222
7764 8325 8510
5th Prize Rs.100/-
1112 1117 1200 4896 5256 5323 5827
6919 7498 7578
6th Prize Rs.50/-
0031 2095 3832 5051 6437 7507 9111
0059 2312 3863 5146 6543 7685 9148
0286 2370 3915 5250 6598 7701 9256
0321 2390 3949 5276 6626 8034 9277
0629 2623 4067 5298 6734 8077 9333
0670 2744 4235 5374 6755 8112 9435
0749 2804 4427 5379 6860 8219 9564
0996 3228 4566 5479 6973 8301 9691
1198 3292 4594 5569 7005 8372 9926
1261 3472 4635 5663 7009 8502 9979
1546 3522 4700 5773 7045 8527
1613 3607 4788 5965 7047 8835
1619 3695 4815 6260 7103 8836
1677 3736 4834 6276 7119 8915
1967 3809 5007 6433 7302 9107

# సంక్షేమ పథకాల అమలుతో ఏపీకి అప్పులు: కాగ్!

**విజయవాడ,మార్చి4,ప్రభాతవార్తప్రతినిధి:** సంక్షేమ పథకాలు అమలు చేయడం ద్వారా ఏపీ అప్పులు అయిందన్న విషయాన్ని కాగ్ నివేదిక మరో సారి వెల్లడిచేసింది.సంక్షేమ పథకాల కోసం సీఎం జగన్ రూ.వేల కోట్లు లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లో వేస్తున్నారని,దీని వలన ఆర్థికంగా ప్రభుత్వం ఇబ్బందులు పడుతున్నట్లు కాగ్ నివేదికలో పేర్కొంది. సంక్షేమ పథకాలుకు సీఎం జగన్ ప్రభుత్వం లబ్దిదారుల ఖాతాల్లో ఎప్పటికప్పుడు డబ్బు వేస్తున్నప్పటికి అప్పులు తెచ్చి వేస్తున్నారంటున్నారు.సంక్షేమ పథకాలు అభివృద్ధికి చేస్తున్నా ఖర్చులు రాష్ట్ర ఆదాయం, కేంద్రంగ్రాంట్లు సరిపోకవచ్చునని కాగ్ అభిప్రాయం వ్యక్తం చేసింది.ఆయా పథకాల అమలు కోసం కేంద్రంతో పాటు ఇతర సంస్థల నుంచి ప్రభుత్వం ప్రతి నెలా అప్పులు తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని స్పష్టం చేసింది.2022-23 మధ్య ఓడి( ఓవర్ డ్రాఫ్ట్) కింద ఏపీ ప్రభుత్వం రూ.57,066 కోట్లు అప్పులు తీసుకుందని తన నివేదికలో కాగ్ వెల్లడించింది.కాగ్ ఏపీ సంక్షేమ పథకాలు అమలు కారణంగానే అప్పులు చేస్తోందనే అభిప్రాయాన్ని కాగ్ వ్యక్తం చేసింది.ఈ క్రమంలో జగన్ సంక్షేమ పథకాలుఅమలు కారణంగా రాష్ట్రం ఆర్థిక ఇబ్బం దులు ఎదుర్కొంటుందని విపక్షాలు తీవ్రవిమర్శలు చేస్తూ వస్తున్నాయి.ఈ క్రమంలో కాగ్ నివేదికను వారుప్రస్తావిస్తూ ప్రభుత్వంపై విరుచుకుని పడు తున్నారు. అయితే కాగ్ నివేదికంశాలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాలేదు.

# హైతీలో అత్యవసర పరిస్థితి విధింపు!

**పోర్ట్ ఔ ప్రిన్స్,మార్చి4:** హైతీలో సాయుధ మూకలు చెలరేగిపోయాయి. వారిని అదుపు చేయడం కోసం దేశంలో అత్యవసర పరిస్థితిని విధించారు. కరెనియన్ దేశమైన హైతీలో 72 గంటలపాటు అత్యవసర పరిస్థితిని విధించారు. రాత్రివేళల్లో కర్ఫ్యూ అమలు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. పోర్ట్ ఔ ప్రిన్స్ జైలు నుంచి నిన్న వేలసంఖ్యలో కరడు గట్టిన నేరగాళ్లు పారిపోయారు. ఇప్పటి వరకు అక్కడ జరిగిన ఘర్షణల్లో 12 మంది మృతి చెందగా 4,000 మంది ఖైదీలు ఉడాయించారు. వీరిని గుర్తించి అదుపులోకి తీసుకోవడానికే ఈ చర్యలు చేపట్టారు. 2021లో దేశధ్యక్షుడు జువెనల్ మోయిసె హంతకులు కూడా ఇదే జైలులో ఉన్నారు. వారు తప్పించుకొన్నారా లేదా అనే విషయంపై స్పష్టత లేదు.ప్రధాని హెన్రీ రాజీనామా చేయాల్సిందేని అక్కడి సాయుధ మూలక నాయకులు డిమాండ్ చేస్తున్నారు. స్థానిక గ్రూపులను సమన్వయం చేసు కొంటూ బార్బెక్యూ అనే నేరగాడు ఈదాదులు చేపట్టాడు.ప్రస్తుతంఆ గ్రూపులురాజధానిని 80 శాతంతమ ఆధీనంలోకి తీసుకొన్నాయి.

## వారం - వర్జ్యం

**తేది: 05-03-2024,మంగళవారం,**
**శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,**
**మాఘ మాసం, ఉత్తరాయనం**
**శిశిర ఋతువు, బహుళ పక్షం**
**నవమి ఉ 8:05 , మూల సా 3:59**
**వ,తె 01:08 -2:39, దు:ఉ 08:54 - 09:41**
**2) రా 11:07-11:54,**
**శుభసమయం – లేదు**
**రాహుకాలం - మ . 03:00-4:30 వరకు**

# బిసిల సమగ్రాభివృద్ధే లక్ష్యం

>> జరగనున్న 'జయహో బీసీ'సదస్సును విజయవంతం చేయాలని అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు.

**బీసిలకు న్యాయం జరగాలి: 'యనమల'**

తెదేపాసీనియర్ నేత, పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు మాట్లాడుతూ, సమాజంలో బీసీల స్థానం, నేటితరుణంలో వారు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యల గురించి వివరించారు.. భారత రాజ్యాంగ లక్ష్యాల్లో ఒకటైన సామాజిక న్యాయం ఇంకా పూర్తిస్థాయిలో వారికి అందించాల్సి ఉందని అన్నారు నేటి టెక్నాలజీ యుగంలో ఎక్కువగా చేతివృత్తులపై ఆధారపడే బీసీలు పలు సవాళ్లను ఎదుర్కొంటున్నారని అన్నారు. వీటికి తగు పరిష్కారాలు చూపించాలని ఆయన అన్నారు. బీసీల సమగ్రాభివృద్ధి, సామాజిక న్యాయం కోసం రాజకీయ సాధికారత, అధికారంలో భాగస్వామ్యం, ఆర్థిక పరిపుష్టి వీలైనంత త్వరలో తగుస్థాయిలో కల్పించాలని రామకృష్ణుడు అన్నారు. దేశంలో అమలులో ఉన్న ఆర్థిక విధానాలతో అసమానతలు పెరుగుతున్నాయి, దీనివలన బీసీలు ఎక్కువగా నష్టపోతున్నారని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.. పెరుగుతున్న అవసరాన్ని వివరించారు. వెనుకబడిన తరగతులవారికి ఆర్థిక స్థితిగతులను ప్రాధాన్యతా క్రమంలోవీలైనంత త్వరలో మెరుగుపరచాలని, అపుడే వారు రాజకీయాల్లో మరింత క్రియాశీలకం కాగలరని అన్నారు.. టెక్నాలజీ విస్తరణతో సంప్రదాయ చేతివృత్తులవారు ఉపాధి కోల్పోతున్నారని, దీనికి గతు పరిష్కార మార్గాలు కనుగొనాలని ఆయన సూచించారు.

**వివరణాత్మక 'బీసీ డిక్లరేషన్':**

పలు కులాలతో రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ఉన్న వెనుకబడిన తరగతులవారి సమగ్ర ప్రగతి కోసం దారులు చూపే బీసీ డిక్లరేషన్ సుదీర్ఘంగా ఉండవచ్చని యనమల తెలిపారు.. వారి రాజకీయ, సామాజిక, ఆర్థిక సాధికారత కోసం రానున్న ఎన్నికల తర్వాత ఏర్పడనున్న తెదేపా-జనసేన కూటమి చేపట్టే సమగ్రచర్యల వివరాలు అందులో ఉంటాయని తెలిపారు.

**బీసీ కులగణన అత్యవసరం:**

1931లో బ్రిటీషు పాలకులు దేశంలోమొదటి జనగణనను చేపట్టినా, స్వాతంత్ర్యానంతరం బీసీల కులగణన కోసం పలు డిమాండ్లు వచ్చినా కొన్ని కారణాలతో అది జరగలేదని, ఇపుడు జరగాల్సిన తరుణం వచ్చిందని అన్నారు. ఈ అంశానికి తెదేపా ప్రాధాన్యత ఇస్తుందని యనమల పేర్కొన్నారు.

**బీసీలకు జగన్‌రెడ్డి మోసం:**

వైకాపా సిఎం జగన్‌రెడ్డి పాలనలో బీసీలు అన్నివిధాలుగా నష్టపోయారంటూ, బీసీ రిజర్వేషన్ల పట్ల జగన్‌రెరెడ్డి వైఖరిని యనమల ఎత్తిచూపారు.. స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్‌ను 24 శాతం నుంచి అప్పట్లో సిఎం చంద్రబాబునాయుడు 34 శాతానికి పెంచగా, దాన్ని జగన్‌రెడ్డి 24శాతానికి కుదించి బీసీల రాజకీయ సాధికారతకు తూట్లు పొడిచారని యనమల ఆగ్రహం వ్యక్తం చేశారు.. మొత్తం రిజర్వేషన్లు 50శాతానికి మించకూడదు అన్న నియమాన్ని కేంద్ర ప్రభుత్వం ద్వారా సవరించేందుకు జగన్‌రెడ్డి చర్యలు చేపట్టలేదని ఎత్తిచూపారు.

**బీసీ డిక్లరేషన్ అంశాలు ఇవి:**

మంగళవారం విడుదల కానున్న బీసీ డిక్లరేషన్‌లో కేంద్ర ప్రభుత్వ స్థాయిలో చేపట్టాల్సిన అంశాలతోపాటు రాష్ట్ర ప్రభుత్వ స్థాయిలో అమలుచేయాల్సిన నిర్ణయాలు, వివిధ బీసీ కులాలవారీగా అందించాల్సిన మద్దతుకు సంబంధించిన వివరాలు ఉంటాయని తెదేపా బీసీ సాధికారత కమిటీ ఛైర్మన్ కొల్లు రవీంద్ర తెలిపారు. ప్రస్తుతం రాజకీయ, సామాజిక, ఆర్థిక వ్యవస్థలో బీసలు ఎదుర్కొంటునన సమస్యలు, కులాలవారీగా ప్రజల ఆశలు, ఆకాంక్షలకు సంబంధించి విస్తృత చర్చ జరిగింది.. వీటి ఆధారంగా రూపొందించబడి మంగళవారం విడుదల కానున్న 'బీసీ డిక్లరేషన్' రాష్ట్రంలో వెనుకబడిన తరగతులవారికి సమగ్ర వికాసం దిశలో కొత్త అధ్యాయానికి తెరతీస్తుందని సదస్సులో పాల్గొన్న నేతలు విశ్వాసం వ్యక్తం చేశారు.

## వార్తాఫలం

**మేషం:** అనుకున్న కార్యక్రమంలో పురోగతి సాధిస్తారు . పోటీ పరీక్షలో విజయం .

**వృషభ:** ముఖ్యమైన పనులు ప్రయాసమీద పూర్తి చేస్తారు. ఆర్థికంగా బాగుంటుంది.

**మిథునం:** ప్రయోజనకరమైన పనులు సాఫీగా సాగుతాయి.ఆర్థిక సహాయం చేస్తారు .

**కర్కాటకం:** దూరపు బంధువులను చేరా తీస్తారు. గోశాలలో గరిక దానం చేయండి.

**సింహం:** వాక్ చాతుర్యంతో ఎదుటి వారిని ఆకట్టుకుంటారు . ఋణ వత్తిడి పెరుగుతుంది.

**కన్య:** శారీరిక శ్రమ పెరుగుతుంది . స్వల్పమైన అనారోగ్యం .

**తుల :** మీ గురించి చెడుగా ప్రచారం చేసే వారు బంగపడతారు . ధన లాభం.

**వృశ్చికం:** ఉద్యోగం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి . వస్త్ర లాభం.

**ధనుస్సు:** లాటరి, చిట్లకు దూరంగా ఉండటం మంచిది. ఇల్లు మారతారు .

**మకరం :** మీకు సంబంధం లేని సమస్యలో చిక్కుకుంటారు. అప్పు తీసుకోవద్దు.

**కుంభం:** కొంత మందిని చేరదిస్తారు. శుభ వార్త వింటారు .

**మీనం :** ఆర్థిక వ్యవహారాలు పరిరక్షించుకోవడం కష్టం అవుతుంది .

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# అంగరంగవైభవంగా శ్రీకాళహస్తీశ్వరుని ధ్వజారోహణం

## శివరాత్రి బ్రహ్మోత్సవాలకు శ్రీకారం

**శ్రీకాళహస్తి, మార్చి 3 ప్రభాతవార్త** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలోని శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో సోమవారం స్వామి ధ్వజారోహణంతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి.ధ్వజారోహణం సోమవారం రావటంతో భక్తుల తాకిడి అధికంగా కనబడింది. ఉదయం నుంచి ఆలయంలో భక్తులు విశేష సంఖ్యలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకొనుటకు ప్రయత్నించారు. ప్రతి ఏటా నిర్వహించే బ్రహ్మోత్సవాలు 13రోజుల పాటు జరుగుతాయి. ఈ నేపధ్యంలో సోమవారం ఉదయం పట్టణంలో పంచమూర్తుల ఉత్సవం సాగింది. ఈ ఉత్సవంలో భోళాశంకరుడు శ్రీకాళహస్తీశ్వరుడు సోమా స్కంద మూర్తిగా (గంగాదేవి సమేతుడై) దేవేరి పార్వతి దేవి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారుగా పురప్రదర్శన జరిపిన తరువాత ఆలయంలో స్వామి వారి గర్భగుడి ఎదురుగా పంచమూర్తుల్ని నాలుగుదిక్కుల్లో ప్రతిష్ఠించారు. వెండిపల్లకిలో భోళాశంకరుని, దేవేరి జ్ఞానప్రసూనాంబ అమ్మవారిని పడమటి ఉత్తరాభిముఖులై ప్రతిష్ఠించగా ఎదురుగా ధ్వజస్థంభం తూర్పు అభిముఖంగా దర్శన మిచ్చింది. అలాగే ఉత్తరాభిముఖంగా వల్లదేవసేన సమేత సుబ్రమణ్యం స్వామిని దక్షిణాభిముఖంగా వినాయకుని ప్రతిష్ఠించారు. వేదపండితులు వేదమంత్రాల్ని పఠిస్తుండగా ఆలయ ప్రధానాచార్యులు ఎస్ఎంకె స్వామినాధన్, ఎస్ఎంకె అచ్చితా గురుకుల్ శాస్త్రోక్తంగా హోమాలు, కలశాల్ని ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. అనంతరం ధ్వజస్థంభంపై భక్తులు సమర్పించిన చీరల్ని అధిరోహించారు.ఈ ఏడాది మూడువేలకు పైగా చీరల్ని భక్తులు సమర్పించారు. ధ్వజా రోహణం కార్యక్ర మాల్లో ఆలయ ఇఇ వి.యస్ నాగేశ్వరరావు దంపతులు, బోర్డు మాజీ ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,డెప్యూటీ ఇఒ ఏకాంబరం,ఎసి మల్లి కార్జున్ ప్రసాద్, ఆలయ ఎఇఒలు ధనపాల్, సతీష్ మాలిక్, లోకేష్‌రెడ్డి, విజయసారధి, నాగభూషణం,టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్, తదితరులు పాల్గొన్నారు. ఆర్చకులు వేదపండితులకు ఆలయ మర్యాదలతో 16మూరల పంచెలను అందించారు. ధ్వజా రోహణకు పట్టణానికి చెందిన మహిళా భక్తులు విశేష సంఖ్యలో హాజరయ్యారు. ఏర్పాట్లను ఇఇ నూకారత్నం డిఇఇ శ్రీనివాసులు రెడ్డి పర్యవేక్షణలో టెంపుల్ ఇన్స్పెక్టర్లు హరియాదవ్, నాగభూషణం, సతీ ష్‌మాలిక్‌లు పర్య వేక్షించారు.

**పట్టణంలో స్వామి అమ్మ వార్ల ఊరే గింపు:** శ్రీకా ళహస్తీ శ్వరాలయంలో ప్రారంభమైన మహాశివరాత్రి బ్రహ్మో త్సవా ల్లో శివయ్య మొదటి పూ జలు తన భక్తుడు భక్త కన్నప్పకు అం దించి రెండవ పూజలను తాను అందు కు న్నా రు. ఈ సందర్భంగా స్వామి ధ్వజారోహణం తరువాత పంచమూర్తుల్ని పట్టణం ఘనంగా ఊరేగించారు.ఈ కార్యక్రమాల్ని టెంపుల్ ఇన్స్పెక్టర్లు హరియాదవ్,నాగభూషణం పర్య వేక్షించారు. ఉత్సవాల ముందు సంప్రదాయ నృత్యాలు కోలాటాలు భక్తుల్ని ఆకట్టు కుంటున్నాయి.



శ్రీకాళహస్తీశ్వరుని ధ్వజారోహణ దృశ్యం

# వెబ్‌సైట్‌లో టెన్త్ విద్యార్థులకు హాల్ టిక్కెట్లు

**విజయవాడ,మార్చి3,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో పదో తరగతి పబ్లిక్ పరీక్షల హాల్ టిక్కెట్లును పరీక్షల నిర్వాహణ విభాగం వెబ్‌సెట్‌లో అందుబాటులో ఉంచారు.సోమవారం మధ్యాహ్నం 12గంటల నుంచి పాఠశాలల లాగిన్‌తో పాటు విద్యార్దులే నేరుగా డౌన్‌లౌడ్ చేసుకోనే అవకాశాన్ని కల్పించారు.పరీక్షల ఈ నెల 18 నుంచి 30వ తేది వరకు జరుగనున్నాయి.ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 12.45గంటల వరకు ఈ పరీక్షలు జరుగుతాయి.హాల్ టిక్కెట్లును డౌన్‌లోడ్ చేసు కొనేందుకు విద్యార్ది పేరు,జిల్లా పేరు,పాఠశాల పేరు,పుట్టిన తేది వివరాలను ఎంటర్ చేయాల్సి ఉంటుంది. డబ్ల్యుడబ్ల్యు డబ్ల్యు.బిఎస్ఇ. ఎపీ.ఐఎన్ (ఆంగ్లంలో)అనే వెబ్‌సైట్ ద్వారా విద్యార్దులు హాల్ టిక్కెట్లును డౌన్‌లోడ్ చేసుకోవాల్సి ఉంటుంది. వెబ్‌సైట్‌లోకి వెళ్ళిన తరువాత హోమ్ పేజీలో ఎపీ ఎస్ ఎస్‌సి(ఆంగ్లంలో) టికెట్లు డౌన్‌లోడ్ లింకుపై క్లిక్ చేయాల్సి ఉంటుంది.అక్కడ అడిగిన అన్ని వివరాలను ఎంటర్ చేసి సబ్మిట్ చేయాలి.హాల్ టిక్కెట్లును డౌన్‌లోడ్ చేసుకుని ప్రింటవుట్ తీసి భద్రపరుచుకోవాల్సి ఉంటుందని టెన్త్ పరీక్షల నిర్వాహణ విభాగం అధికారి దేవానంద్‌రెడ్డి తెలిపారు.2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి 6,232,092 మంది రెగ్యూలర్ విద్యార్దులు 10వ తరగతి పరీక్షలకు హాజరవుతారు.వీరిలో 3,17చ939 మంది బాలురు,3,05,153 మంది బాలికలున్నారు. గత ఏడాది టెన్ తప్పి మళ్ళీ రాసున్న వారు 1,02,528 మంది రెగ్యూలర్ పరీక్షలు రాయనున్నారు.ఈ విద్యా సంవత్సరంలో మొత్తంగా 7,25,620మంది పరీక్షలకు హాజరుకానున్నారు.

# తిరుమల సమాచారం



## కల్యాణ వెంకన్నకు తిరుమలేశుని లక్ష్మీకాసుల హారం

### - శోభాయాత్రగా భక్తితో సమర్పణ

**తిరుమల,మార్చి 4ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానంకు అనుబంధంగా ఉన్న శ్రీనివాసమంగాపురంలోని కల్యాణ వేంకటేశ్వర స్వామికి జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో సోమవారం రాత్రి నిర్వహించిన గరుడసేవలో స్వామివారికి అలంకరించేందుకు లక్ష్మీకాసులహారాన్ని ఊరేగింపుగా తీసుకెళ్ళారు. తిరుమల శ్రీవేంకటేశ్వరునికి లక్ష్మీకాసుల హారం ఎంతో విలువైనది...విశిష్టమైంది. ఈ లక్ష్మీకాసుల హారం స్వామివారికి ఏడాదిలో జరిగే బ్రహ్మోత్సవాలలో ఐదవరోజురాత్రి గరుడ వాహనసేవలో అలంకరింపజేస్తారు. ఈ హారాన్ని టిటిడికి అనుబంధంగా ఉన్న అన్ని ఆలయాల్లోనూ గరుడసేవ రోజు స్వామివారికి అలంకరింపజేయడం ఆనవాయితీ. సోమవారం రాత్రి శ్రీనివాసమంగాపురంలో జరిగిన గరుడసేవలో కల్యాణవెంకన్నకు లక్ష్మీకాసుల హారాన్ని అలంకరించేందుకు ఉదయం టిటిడి పరిపాలన భవనం వద్ద నుండి ఊరేగింపుగా మంగళవాయిద్యాల నడుమ,చత్రచామరలతో అత్యంత భక్తిశ్రద్ధలతో తీసుకెళ్ళారు. టిటిడి జెఇఒ వీరబ్రహ్మం దంపతులు, తిరుమల ఆలయ పేష్కార్ శ్రీహరి తిరుమల ఆలయం నుండి ఈ లక్ష్మీకాసుల హారాన్ని తిరుపతికి చేర్చారు. ఇక్కడ నుండి ఆలయ ప్రత్యేకశ్రేణి డిప్యూటీ ఇఒ వరలక్ష్మి, ఆలయ సూపరింటెండెంట్ చెంగల్‌రాయలు, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి తదితరులు శ్రీనివాస మంగాపురం తీసుకెళ్ళి స్వామివారికి సమర్పించారు. ఈ సందర్భంగా భక్తులు గోవిందనామస్మరణ చేసుకుంటూ ఊరేగింపులో పాల్గొన్నారు.

## వెంకన్న ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి

### కర్ణాటక మంత్రి రామలింగారెడ్డి



**తిరుమల,మార్చి 4ప్రభాతవార్తప్రతినిధి:**కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి కరుణాకటాక్షాలతో తెలుగుప్రజలు, కర్నాకటవాసులు సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు కర్నాటక మంత్రి రామలింగారెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఆయన తిరుమలేశుని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## రూ.లక్ష విలువైన ఫోన్ తిరిగిచ్చేసిన టిటిడి సిబ్బంది నిజాయితీ

**తిరుమల,మార్చి 4ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవారి దర్శనానంతరం అన్నప్రసాదం స్వీకరించిన హర్యానారాష్ట్ర భక్తులు హడావిడిలో వారి చేతిలోని విలువైన సెల్‌ఫోన్‌ను మరచి పోయారు. అన్నప్రసాదం స్వీకరించిన తరువాత వెలుపలకు వెళ్ళడంతో అక్కడే ఉన్న సిబ్బంది పి.వెంకటరమణ 1.20లక్షలు విలువైన సెల్‌ఫోన్‌ను గుర్తించారు. వెంటనే ప్రసాం



సాధనం ద్వారా సమాచారం అందించి భక్తులకు అందజేయడంతో సంతోషం వ్యక్తం చేశారు.

# పిల్లల కోసం 'భారత రాజ్యాంగ ప్రవేశిక'

## ఆవిష్కరించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహార్‌రెడ్డి

**సచివాలయం. మార్చి 4. ప్రభాతవార్త.** శాసనమండలి సభ్యులు కెఎస్.లక్ష్మణరావు ప్రచు రించిన బాలల కోసం భారత రాజ్యాంగ ప్రవేశిక అనే పుస్తకాన్ని సోమవారం వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహార్‌రెడ్డి ఆవిష్కరించారు. భారత రాజ్యాంగ ప్రవేశిక విశిష్టతపై బాలబలికల్లో అవగాహన కల్పించేందుకు దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ప్రచురించగా దానిని ఎంఎల్సి లక్ష్మణరావు ఆద్వర్యంలో తిరిగి ప్రచురించగా దానిని సిఎస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఎల్సి లక్ష్మణరావుని ప్రత్యేకంగా సిఎస్ అభినందించారు. సిఎస్ మాట్లాడుతూ విద్యార్ధులకు ఈ పుస్తకం ఎంతో ఉపయోగపడు తుందన్నారు. రాజ్యాంగ ప్రవేశికలో పొందు పరిచిన పలు ముఖ్యంశాలను ఈ పుస్తకంలో పొందుపరిచారన్నారు. మన రాజ్యాంగ ప్రవేశికలో పౌరులందరికి సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని, ఆలోచనల్లోను, భావప్రకటనల్లోను, విశ్వాసంలోను, నమ్మకంలోను, ఆరాధనల్లోను, స్వేచ ్ఛల్లోను, అవకాశల్లోను, సమానత్వాని ్న చేకూర్చడానికి, అందరిలో వ్యక్తి గౌరవాన్ని, జాతీయ సమైక్యతను, సంరక్షిస్తూ, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడానికి 1949, నవంబర్ 26న రాజ్యాంగ పరిషత్‌లో తీర్మాణం చేసుకొని శాసనంగా రూపొందించుకున్న ఈ రాజ్యాంగాన్ని మాకు మేము సమర్పించుకుంటున్నామని రాజ్యాంగ ప్రవేశికలో పొందుపర్చడం జరిగిందని సిఎస్ జవహార్‌రెడ్డి తెలిపారు. ఈ పుస్తకంలో మన జాతీయ గీతం జనగన మన, జాతీయ చిహ్నం, జాతీయ పతాకం, మన జాతీయ జంతువు, జాతీయ పక్షి,జాతీయ పుష్పం వంటివి చిత్రాలతో సహా ఉదహరించి ఈ పుస్తకంలో పొందుపరా ్చరని సిఎస్ పేర్కొన్నారు. శాసనమండలి సభ్యులు కెఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలులో కి వచ్చి 74 ఏళ్ళు పూర్తి చేసుకొని 75వ వసంతంలోకి అడుగుడిన సందర్భంగా బాల బాలికల్లో మన రాజ్యాంగ ప్రవేశిక గొప్పదనాన్ని తెలియజేసి వారిలో రాజ్యా ంగం పట్ల అవ గాహనను పెంపొందించే లక్ష్యంతో ఈ బాలల కోసం భారత రాజ్యాంగ ప్రవేశిక అనే పుస ్తకాన్ని రచించి ప్రచురించడం జరిగిందన్నారు. భిన్నత్వా నికి నిలయమైన భారతదేశం ఏకత ్వంలో కొన సాగడానికి రాజ్యాంగం దోహదపడిందన్నారు. భారత రాజ్యాంగ లక్ష్యాలను పరిరక్షించు కోవాలసిన భాద్యత అందరిపైనా ఉందన్నారు.

# చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి.. సంక్షేమం సాధ్యం

## - కుప్పంలో లక్ష ఓట్ల మెజార్టీ సాధనకు కృషి !

### ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్



ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్

**కుప్పం, మార్చి 4 ప్రభాతవార్త** తెదేపా అధినేత చంద్రబాబునాయుడుతోనే రాష్ట్రాభివృద్ధి, ప్రజల సంక్షేమం సాధ్యమవుతుందని ఎమ్మెల్సీ, సమన్వయ కమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. సోమవారం కుప్పం, గుడుపల్లె మండలాల్లో ఆయన విస్తృతంగా పర్యటించారు. ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా ఆయన ప్రజలను నేరుగా కలసి గతంలో చంద్రబాబు పాలనలో జరిగిన అభివృద్ధి గురించి వివరించారు. తెదేపా, జనసేన ప్రభుత్వం అధికారంలో రాగానే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. తల్లికి వందనం పేరిట చదివే ప్రతి పిల్లాడికి 15వేలు, 18-59ఏళ్ల మహిళలకు ప్రతినెలా రూ 1500లు, ఏటా మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తామన్నారు. అలాగే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రైతులకు ఏటా రూ 20వేల సాయం, నిరుద్యోగ యువతకు ప్రతినెలా 3వేల నిరుద్యోగ భృతితో పాటు ఏటా నాలుగు లక్షల ఉద్యోగాలు ప్రభుత్వ, ప్రైవేట్ సెక్టార్లలో కలి ్పంచడం జరుగు తుందన్నారు. 2014-19మధ్య కాలంలో ఒక్క కుప్పం నియోజకవర్గంలోనే దాదాపు రెండువేల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. మరలా చంద్రబాబు సిఎం కాగానే గతంలో కంటే రెట్టింపు అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. కుప్పం ప్రాంతంలో మరిన్ని పరిశ్రమలు తెచ్చి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు.కుప్పంలో చంద్రబాబుకు లక్ష మెజార్టీ వచ్చేందుకు ప్రజలు ఆదరించాలని కోరారు. ప్రజలు కూడా చంద్రబాబుపాలన, జగన్ పాలన బేరీజు వేసుకోవాలన్నారు. కార్యక్రమంలో చంద్రబాబు వ్యక్తిగత కార్యదర్శి మనోహార్, కన్వీనర్ ఆర్. చంద్రశేఖర్, నేతలు రామచంద్ర, బాబునాయుడు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపారులపై ప్రభుత్వం కక్షసాధింపు చర్యలు

## - టిడిపి వాణిజ్య విభాగం అధ్యక్షుడు డూండీ రాకేశ్ ఆగ్రహం

**అమరావతి, మార్చి 4, ప్రభాతవార్త ప్రతినిధి:** బాధలు పడుతూ, ఉదయం నుంచి రాత్రి వరకు నిజాయితీగా వ్యాపారంచేసుకునే వాణిజ్య వర్గాలపై పోలీసుల్ని ఉసిగొల్పటం ప్రభుత్వం కక్షసాధింపు చర్యలే అని టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డూండీ రాకేశ్ దుయ్యబట్టారు. సోమవారం ఆయన టిడిపి కార్యాలయంలోమీడియాతో మాట్లాడారు. నెల్లూరులో పెద్దారెడ్లు తనను ఛీకొట్టారన్న అక్కసుతోనే జగన్ టిడిపి సానుభూతిపరుల వ్యాపారులపై పోలీసులతో తనిఖీలు చేయించారన్నారు. తప్పుచేశారనే ఆధారాలు లేకుండా, ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా తనిఖీల పేరుతో ఇళ్లు కార్యాలయాల్లోకి వెళ్లమని పోలీసులకు ఎవరుచెప్పారు? అని ప్రశ్నించారు.. రాష్ట్రంలో వ్యాపార వర్గాలపై జరుగుతున్న దాడులు, అధికార పార్టీ వైధింపులపై ఎన్నికల కమిషన్ వెంటనే స్పందించాలని కోరారు.. పాలకుల మాట విని నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే పోలీసులు, ఇతర అధికారులు కోర్టుల్లో సమాధానం చెప్పక తప్పదని రాకేశ్ పేర్కొన్నారు. వ్యాపార వర్గాలపై దాడులు, వేధింపులు ఆపాలని గతంలోఎన్నోసార్లు వాణిజ్య సంఘాలు వైకాపా ప్రభుత్వాన్నికోరినా ఫలితం లేకుండా పోయిందన్నారు. ఎన్నికల తరుణంలో పార్టీకి అండగా నిలిచేవ్యాపారులపై పోలీసులను ఉసిగొల్పిందన్నారు.

# బాబు గ్యారంటీలు చెత్తబుట్టదాఖలు జగనన్న పథకాలతో ఓట్ల జల్లులు

## ఉపముఖ్యమంత్రి నారాయణ స్వామి

**శ్రీకాళహస్తి,మార్చి 4 ప్రభాతవార్త** రానున్న ఎన్నికలకు తెలుగుదేశం అధినేత నారాచంద్రబాబునాయుడు అరచేతిలో స్వర్గం చూపుతూ ఆరుపథకాలు, జాబ్ గ్యారంటీ ప్రజల మధ్యకు వస్తున్నారని అయితే ఆయన పథకాలను జనం నమ్మటం లేదని అయితే ముఖ్యమంత్రి జగనన్న ఐదేళ్ళుగా అందిస్తున్న పథకాలు ఓట్ల వర్షం కురిపిస్తాయని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి నారాయణ స్వామి అన్నారు.సోమవారం శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి కుటుంబంతో వచ్చిన ఆయనకు దక్షిణ గోపురం వద్ద ఆలయాధికారులు,వైకాపా నాయకులు ఆలయమర్యాదలతో ప్రోటోకాల్‌మేరకు వేదపండితులతో స్వాగతం పలికారు.స్వామి అమ్మవార్లను దర్శించుకొనుటకు వైపాకా నాయకుడు అంజూరు తారక శ్రీనివాసులు సారధ్యంలో అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. స్వామి అమ్మవార్ల దర్శనానంతరం ఆయనకు గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు.

**రాబోయేది జగనన్న పాలనే:రాజకీయాలకు అతీతంగా ఉత్సవాలు జరపాలి:** త్వరలో జరగనున్న ఎన్నికల్లో మళ్ళీ విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేసేది జగనన్నయే అని నారాయణస్వామి తెలిపారు.ఐదేళ్ళ పాటు నవరత్నాలను ఆమలు చేసారని నిరుపేదలకు గూడు వసతి కల్పించారని అన్ని వర్గాల ప్రజల ఖాతాల్లో నగదు జమచేసి వారిని ఆర్థికంగా నిలబెట్టారని నారాయణ స్వామి అన్నారు. ఏ వర్గం కూడా ప్రభుత్వంపై వ్యతిరేకతతో లేదన్నారు. మరో పాతికేళ్ళు జగనన్నే రాష్ట్రాన్ని పరిపాలిస్తారన్నారు.ఎన్నికల్లో ప్రజలు ఏ పార్టీ ప్రజాసంక్షేమాన్ని కాంక్షించి ఆదుకుంటుందో ఆ పార్టీని జనం ఆదరిస్తారన్నారు. చంద్రబాబునాయుడు ఉమ్మడ పార్టీల అజెండాతో బిజెపితో పొత్తు పెట్టు కోవటానికి ఉవ్విళూరుతున్నారని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎవరి పొత్తు లేకుండా ప్రజలత సరా సరి పొత్తుపెట్టుకొని ముందుకు వెళుతున్నారని జనమే ఆయన బలమని నారాయణస్వామి అన్నారు



శ్రీకాళహస్తీశ్వరాలయంలో విలేకరులతో మాట్లాడుతున్న డిప్యూటీ సిఎం నారాయణస్వామి

# రాష్ట్ర టిడిపి అనుబంధ కమిటీల్లో నియామకాలు

**అమరావతి, మార్చి 4, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారాచంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు పార్టీ అనుబంధ కమిటీలో నూతననియామకాలు జరిగినట్లు రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడుతెలిపారు.వివరాలిలా ఉన్నాయి. తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర కమిటీ (అదనం) నియామకం చేపట్టినట్లు పేర్కొన్నారు. వీరిలో ఉమా సాయికుమార్ గుప్తా, లక్ష్మి బొంతు, కళ్లం ఫణికుమార్‌రెడ్డి, బొడ్డపాటి శ్రీనివాసరావు, దాది శ్రీనివాసులు, జుత్తూరు కుళ్లయ్యప్ప, ముదుమంచి రాంబాబు,షేక్ బాషా, చీమల రాంబాబు ఉన్నారు. తెలుగు మహిల రాష్ట్ర కమిటీలో అదనపు నియామకాలు జరిగినట్లు అచ్చెన్నా యుడు తెలిపారు. వీరిలో తెలుగు మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా మన్నవ శారద దేవి (సత్తెనపల్లి), రాష్ట్ర అధికారప్రతినిధిగా అడారి జానకి (యలమంచిలి), రాష్ట్రకార్యదర్శిగా పోతుగంటి అలేఖ్య (కావలి), రాష్ట్ర కార్యదర్శిగా మెట్ల పద్మావతి (టెక్కలి) ఉన్నారు. తెలుగుదేశం పార్టీ ఐటిడిపి విజయవాడ పార్లమెంట్ అధ్యక్షునిగా చిరుమామిళ్ల కృష్ణారావు (నందిగామ),ఐటిడిపి విజయవాడ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శిగా బుగత రవితేజ (విజయవాడ సెంట్రల్) నియమితులయ్యారు. నర్సాపురం తెలుగుయువత పార్లమెంట్ అధ్యక్షుడిగా పసుమర్తి వీరవెంకట లక్ష్మణ వర్మ (తాడేపల్లిగూడెం) నియమితులయ్యారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర తొగట, తొగటి సాధికార సమితి కన్వీనర్‌గా మడక చంద్రర్ (కడప) నియమితులయ్యారు.. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కుర్ని, కరికాల, భక్తుల, నిస్సి కన్వీనర్‌గా టంకశాల హనుమంతప్ప (రాయదుర్గం), తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అరెకటిక కన్వీనర్‌గా హనుమంత కారి హరికృష్ణారావు (తాడిపత్రి) ఎంపికయ్యారు. మొహమ్మదన అబ్దుల్ ఖలీల్ (ఉపాధ్యక్షుడు), షేక్ మొహిద్దీన్, సయ్యద్ మహబూబ్, పర్వీన్ భాను (జనరల్ సెక్రటీలు), హాజీ ముఖార్రమ్ హుస్సేన్, షేక్ మొహమ్మద్ అక్రమ్ (అధికారప్రతినిధులు), నియమితులయ్యారు.

# శృంగవరపుకోటలో వైఎస్సార్సీకి ఎదురుదెబ్బ

## -ఎమ్మెల్సీ రఘురాజు భార్య సుధారాణి సహా వైఎస్సార్సీ ముఖ్యనేతలు టిడిపిలో చేరిక -పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన లోకేష్



సోమవారం ఉండవల్లిలో లోకేష్ సమక్షంలో పార్టీలో చేరిన ఎమ్మెల్సీ రఘురాజు సతీమణి సుధారాణి

**అమరావతి, మార్చి 4, ప్రభాతవార్త ప్రతినిధి:** అధికార పార్టీలోఇమడ లేకపోతున్నామంటూ పలువురు నాయకులు తెదేపా చేరుతున్నారు.. తాజాగా శృంగవరపుకోట నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు సతీమణి సుధారాణి నేతృత్వంలో వివిధ స్థాయిల వైకాపా నేతలు టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ సమక్షంలోసోమవారం టిడిపిలో చేరారు.. 15 మంది సర్పంచ్‌లు,17 మంది ఎంపిటిసిలు, 5గురు కన్వీనర్లతో సహా 150 మంది పార్టీ ముఖ్యనేతలు భారీకాన్వాయ్‌తో ఉండవల్లిలోని చంద్రబాబు నివాసం వద్దకు చేరుకున్నారు. వీరందరికీ లోకేష్ పసుపు కండువాలుకప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.. రాష్ట్ర భవిష్యత్తుకోసం టిడిపితో కలిసి పనిచేసేవారికి ద్వారాలు తెరిచేఉంటాయని లోకేష్ పేర్కొన్నారు.. పార్టీలో ఇప్పటికే పనిచేస్తున్న సీనియర్లు కొత్తగా వచ్చినవారిని కలుపుకుని రాబోయే టిడిపి గెలుపుకోసం కృషిచేయాలని కోరారు.. పార్టీలో చేరిన వారిలోఎస్‌కోట ఎంపిపి సంది కోటేశ్వరరావు, ఎంపిటిసి లాగుడు లక్ష్మి ఎంపిటిసి మోసాద గైరీశ్వరి,ఎంపిటిసి-1 దారా గిరి, ఎంపిటిసి2 మజ్జి దేవి, ఎంపిటిసి 4 వాకాడ సింహాచలం, ఎంపిటిసీ5 మెపాడ సునీత, ఎంపిటిసి 6 బి.ఆదిలక్ష్మి , ఎంపిటిసి బోజంకి వెంకటలక్ష్మి, మండల కోఆప్షన్ మెంబర్ షేక్ బషీర్, సర్పంచ్‌లు సోలుబొంగు కనకం, రామకృష్ణ, సంతోషి కుమారి, వొచ్చిన త్రినాధమ్మ, లాగుడు సూర్యనారాయణ, ఎర్ర సన్యాసిరావు తదితరులు ఉన్నారు.

**అందరం కలసి అభివృద్ధి చేసుకుందాం: లోకేష్ పిలుపు:** గత ఎన్నికల్లో జగన్‌ను ప్రజలు నమ్మి 151 సీట్లతో అధికారమిస్తే, కోట్లాది ప్రజల ఆశలు, ఆశయాలకు గండికొడుతూ, ప్రజావేదిక కూల్చివేతతో విధ్వంస పాలనను ప్రారంభించారని లోకేష్ మండిపడ్డారు. యువగళం పాదయాత్ర ద్వారా అన్ని వర్గాల ప్రజలకు చేరువయ్యానని, వారి కష్ట, సుఖాలను ప్రత్యక్షంగా తెలుసుకున్నానని అనాననరు.. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషిచేస్తానని అనాననరు. చంద్రబాబు వస్తున్నామీ కోసం పాదయాత్రలో పేదలు పడుతున్న కష్టాలు, ఇబ్బందులు తెలుసుకుని 2014-19 మధ్య అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని అనాననరు. పాదయాత్రచేసిన జగన్ ప్రజలకు మంచి చేస్తాడని అందరూ భావిస్తే ఆయన మాత్రం విధ్వంసం, వేధింపులు, కక్షసాధింపులకు ప్రాధాన్యత ఇచ్చారన్నారు. జగన్ తన పాలనలో స్థానిక సంస్థలను నిర్వీర్యం చేశారన్నారు.. టిడిపి-జనసేన ప్రభుత్వం వచ్చాక సర్పంచ్‌లు, ఎంపిపిలు, ఎంపిటిసీలు, జడ్పీటిసీలకు తగిన గౌరవంతోపాటు గౌరవ వేతనం పెంచుతామన్నారు. అభివృద్ధి వికేంద్రీకరణ చేస్తామని లోకేష్ తెలిపారు. అందరం కలిసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు.శంఖారావం కార్యక్రమంలో భాగంగా శృంగవరపుకోట నియోజకవర్గానికి ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నానని లోకేష్ అన్నారు.

**ఎస్‌కోటను కబ్జాల కోటగా మార్చారు: సుధారాణి:** ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు నియోజకవర్గాన్ని కబ్జాలకోటగా మార్చేశారని ఎమ్మెల్సీ రఘురాజు సతీమణి సుధాకారి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.. లోకేష్ సమక్షంలో టిడిపి చేరిన తర్వాత సుధారాణి మాట్లాడారు.. వైకాపాలో ఎన్నో అవమానాలు, ఇబ్బందులు ఎదుర్కొన్నామని చెప్పారు. మాకు అక్కడ ఎలాంటి ఆత్మగౌరవం లేదని, మా సమస్యలనుజగన్‌రెడ్డి ఏనాడూ పట్టించుకోలేదన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు కబ్జాల కడుబండిగా పేరు గడించారని అన్నారు. తెదేపాతోనే అభివృద్ధి సాధ్యమనినమ్మి ఇక్కడు వచ్చామన్నారు. రాబోయే రోజుల్లోచంద్రబాబు విజయానికి మనస్ఫూర్తిగా పనిచేస్తామని సుధారాణి తెలిపారు. కార్యక్రమంలో శృంగవరపు కోట నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి కోళ్ల లలితకుమారి, టిడిపి రాష్ట్రకార్యదర్శి గొంప కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ విభాగంలో అవార్డుకు ఎంపికైన ఎపిఎస్ఆర్‌టిసి డిజిటల్ టెక్నాలజీ

**సచివాలయం. మార్చి 4. ప్రభాతవార్త.** 2024వ సంవత్సరానికి గాను ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ విభాగంలో వరుసగా 6వ సారి ఏపిఎస్ఆర్‌టిసి డిజిటల్ టెక్నాలజీ సభ అవార్డుకు ఎంపికై 2.3.2024వ తేదిన కోల్‌కతాలో జరిగిన అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో జాతీయ స్థాయిలో వివిధ ప్రభుత్వ సంస్థలతో పోటీపడి అవార్డు గెలుచుకున్న సంస్థ ఐ.టి విభాగం అధికారులను, సిబ్బందిని ఆర్టీసీ ఎండి సిహెచ్ ద్వారకా తిరుమలరావు ప్రత్యేక ంగా అభినందించారు. ఈ సందర ్భంగా ఆర్టీసీ ఎండి తిరుమలరావు మాట్లాడుతూ దేశంలో ఏ ఇతర రాష్ట్ర రోడ్డు రావాణా సంస్థలలో లేని విధంగా ఏపిఎస్ఆర్‌టిసి మాత్రమే ప్రత్యేకంగా రూపొందించిన యాప్ ద్వారా నగదు రహిత లావాదేవీలు మరియు కాగిత రహిత టిక్కెట్లను సులభంగా జారీ చేసే సౌలభ్యాన్ని ప్రవేశపెట్టినందుకు ఈ అవార్డు గెలవడం చాలా సంతోషంగా ఉందన్నారు. మారు తున్న టెక్నాలజీకి అనుగుణంగా ఏపిఎస్ఆర్‌టిసి ముందుకు దూసుకెళ్తుందన్నారు.ప్రయాణికులకు ఉత్తమ సేవలు అందించేందుకు ఆర్టీసీ ఎల్లప్పుడూ కృషి చేస్తూనే ఉంటుందన్నారు. ఇదే ఉత్సాహంతో భవిష్యత్తులో మరిన్ని అవార్డులు సొంతమయ్యేలా కృషి చేయాలన్నారు.

# గంజాయి అక్రమ రవాణాలో ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

## - 16 కిలోల గంజాయి స్వాధీనం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి 4, ప్రభాతవార్త :** గోకవరం తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు నార్త్‌జోన్ డిఎస్పి కె శ్రీనివాసులు, కోరుకొండ సిఐ అడపా మురళి, గోకవరం ఎస్సై కే. నాగరాజు గంజాయి అక్రమ రవాణా జరుగుతుందని సోమవారం ఉదయం రాబడిన పక్కా సమాచారంతో గోకవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్తపల్లి గ్రామం పెద్ద చెరువు వద్ద రామన్నపాలెం నుండి కొత్తపల్లి గ్రామానికి వచ్చే రోడ్డు వద్ద నిందితులు గంజాయిని తరలించడానికి ప్రయత్నిస్తుండగా వారిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి ఎనిమిదది ప్లాస్టిక్ సంచుల్లో ఉన్న 16.467 కేజీల గంజాయిని, మూడు సెల్‌ఫోన్‌లను, 830 నగదును స్వాధీనం చేసుకున్నారు. డిపూ ్యటీ తహసీల్దార్ సమక్షంలో జరిగిన ఈ దాడిలో నిందితులు ఒరిస్సాకు చెందిన అక్షయ్ రైటా, జి బిట్ రైటా అరెస్ట్ చేయడం . జరిగింది. గంజాయి సరఫరా చేసిన మూడో నిందితుడు రవి, ముంబైకి చెందిన ఇద్దరు నిందితులు ఆచూకీ తెలియవలిసి ఉంది. అరెస్టు కాబడిన నిందితులను రిమాండ్‌కు పంపించినట్లు గోకవరం ఎస్సై నాగరాజు తెలిపారు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు
నిట్ నెం.130/EE/R&B/VZM/2023-24 తేది:02.03.2024
విజయనగరం జిల్లాలో (ఆర్& బి)డివిజను, విజయనగరం పరిధిలో అత్యవసర మరమ్మతుల క్రింద 1 పని కొరకు టెండరు పిలువబడినది. పని విలువ: రూ.10.00 లక్షలు. టెండరు స్వీకరణ కొరకు ఆఖరు తేది : 07.03.2024 సా.4.గం. వరకు. వివరాలను www.tender.apeprocurement.gov.in లో చూడవచ్చును. సం/- కార్యనిర్వాహక ఇంజనీరు(ఆర్& బి), విజయనగరం.
DIPR.No.13337/CL/Advt/1/1/2022-23 తేది:04.03.2024

వార్త


మనస్సును ఆరోగ్యకరమైన ఆలోచనలతో నింపండి. అవే జీవితాన్ని సుఖమయం చేస్తాయి.

-విల్‌కిన్స్

# అవి'నీతి'ఎంపి, ఎమ్మెల్యేలకు కళ్లెం!

అవినీతి, ఆశ్రితపక్షపాతం, కుంభకోణాల్లో కూరుకున్న ప్రజాప్రతినిధుల స్వేచ్ఛావిహారానికి సుప్రీం కళ్లెం వేసింది. ఇప్పటివరకూ ఉన్న వారికి చట్టపరమైన భద్రతను సర్వోన్నత న్యాయస్థానం ప్రశ్నించింది. అవినీతి, లంచాల కేసుల్లో ప్రజాప్రతినిధులకు ఎలాంటి మినహాయింపు ఉండదని సుప్రీం ధర్మాసనం స్పష్టంచేసింది. రాజ్యాంగంలోని 105, 194 అధికరణలను అనుసరించి ఎంపిలు, ఎమ్మెల్యేలకు ప్రాసిక్యూషన్ నుంచి మినహాయింపును ఇచ్చింది. అంతేకాకుండా వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారన్న భయాందోళనలు లేకుండా స్వేచ్ఛగా విధులు నిర్వహించుకునేందుకు వారికి ఈ అధికరణలు రక్షణ నిచ్చాయి. అయితే ఇకపై ఇలాంటి కేసులనుంచి ఎంపి, ఎమ్మెల్యేలకు ప్రాసిక్యూషన్ నుంచి ఎలాంటి మినహాయింపు ఉండదని స్పష్టంచేసింది. మహిళా, లేదా పురుషప్రజాప్రతినిధులు ఎవరైనా సరే చట్టసభలో ఓటువేసేందుకు లంచం తీసుకోవడం, లేదా సభలో ప్రసంగించడం, ప్రశ్నలు వేసేందుకు లంచాలు తీసుకున్న సంఘటనలపై విచారణలో ప్రాసిక్యూషన్ నుంచి ఎలాంటి మినహాయింపు ఉండదని స్పష్టంచేసింది. సుదీర్ఘకాలంగా నలుగుతున్న ఈ వ్యవహారానికి సుప్రీం ధర్మాసనం ముగింపు చెప్పింది. రాజ్యాంగంలోని 105, 194 అధికరణ లు అవినీతి కేసుల్లో మాత్రం ప్రజాప్రతినిధులకు ఎలాంటి రక్షణ కల్పించవని స్పష్టంచేసింది. ఇప్పటివరకూ ఈ అధికరణలను అనుసరించి ఎంపికానీ, ఎమ్మెల్యేకాని ఎలాంటి పరువునష్టంకేసును ఎదుర్కొనే అవకాశం లేదు. ఎవరైనా ప్రజాప్రతినిధి అభ్యంతరకరమైన వ్యాఖ్యలుచేసినా స్పీకర్ తప్ప కోర్టులు ఎలాంటి చర్యలు తీసుకోలేవని ఈ అధికరణలు స్పష్టంచేస్తున్నాయి. సోమవారం సుప్రీం ధర్మాసనం ఇచ్చిన తీర్పు పాతతరం కోర్టు తీర్పును అనుసరించి భవిష్యత్తులో తీర్పులిచ్చే అవకాశం లేకుండా ఆ తీర్పును పక్కనపెట్టింది. 1998లో సుప్రీం కోర్టు పివి నరసింహారావు కేసులో సుప్రీం ఇచ్చిన మినహాయింపు పరిగణనలోనికి తీసుకోవడంలేదని వెల్లడించింది. 1993 జులైలో మాజీ ప్రధాని పివీ ఉన్న మైనార్టీ ప్రభుత్వంపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంలో ఓటు వేసేందుకు లంచాలు తీసుకున్నారన్న అభియోగాలు నమోదయ్యాయి. ఆయన ప్రభుత్వానికి 265 ఓట్లు రావాల్సి ఉండగా 251 ఓట్లు వ్యతిరేకంగా వచ్చాయి. ఏడాది తర్వాత జార్ఖండ్ ముక్తిమోర్చా ప్రజాప్రతినిధులు ఓటువేసేందుకు లంచం తీసుకున్నారని అభియోగాలు నమోదయ్యాయి. సీతాసోరెన్ మరో నలుగురు లంచం తీసుకుని ఓట్లువేసారని సిబిఐ కేసులు నమోదుచేసింది. 1998లో ఈ కేసులో ఐదుగురు సభ్యుల ధర్మాసనం 3:2 మెజార్టీతో తీర్పు ఇచ్చింది. ఇలాంటి కేసుల్లో ఎంపి ఎమ్మెల్మేలకు చట్టపరమైన రక్షణ ఉందని ఆనాడు స్పష్టంచేసిన సుప్రీం నేటికేసులో ఎంపిలు, ఎమ్మెల్యేలు ఏమీ అతీతులు కారని స్పష్టంచేసింది. లంచం అనేది వ్యక్తిగత నేరం కిందకు వస్తుందని, ప్రజాప్రతినిధి లేదా ఎవ్వరైనా సరే అది వ్యక్తిగత నేరపూరిత వైఖరికి పాల్పడినట్లే అవుతుందని, రాజ్యాంగపరంగా ఉన్న రక్షణ ఇలాంటి కేసులకు వర్తింప చేయలేమని తెలిపింది. వాస్తవానికి 105, 194 అధికరణాలు లంచం కేసులనుంచి మినహాయింపు ఇవ్వలేదని, ఇలాంటి కేసుల్లో చట్టసభ్యులుగా వారి విధులకు సంబంధం ఉండదని అభిప్రాయం వ్యక్తంచేసింది. ఇలాంటి రక్షణవల్ల అవినీతి ప్రజాప్రతినిధులకు అప్రకటిత మినహాయింపును ఇచ్చినట్లవుతుందని, దీనితో మరింతగా రెచ్చిపోయే ప్రమాదం ఉందని వెల్లడించింది. అవినీతికర ప్రజాప్రతినిధులు ఉంటే భారతీయ పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ చెడిపోతుందని స్పష్టంచేసారు. దీనితో ఇప్పుడు కేసులు ఎదుర్కొంటున్న ప్రజాప్రతినిధుల గొంతుల్లో పచ్చివెలక్కాయ పడినట్లయింది. ఈతీర్పుప్రకారం ఇప్పుడు కేసులు విచారణచేస్తే దేశంలోని 60శాతానికి పైగా ప్రజాప్రతినిధులందరూ అవినీతికేసుల విచారణను ఎదుర్కొనాల్సిందే. సుదీర్ఘ కాలం తర్వాత ఎట్టకేలకు భారత ప్రజాస్వామ్య వ్యవస్థలు చరిత్రాత్మక తీర్పు వెలువడిందనే చెప్పాలి. కొన్ని దశాబ్దాలుగా ఓటుకు నోటు వ్యవస్థ నిరాఘాటంగా నడుస్తున్న సంగతితెలిసిందే. ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన పవిత్రమైన తీర్పులకు ఈ వ్యవస్థ భంగం కలిగిస్తోంది. ఇప్పటివరకూ ప్రాసిక్యూషన్ నుంచి మినహాయింపును పొందేహక్కు ఉన్న ప్రజాప్రతి నిధులకు ఇప్పుడు ఈతీర్పుతో ఎలాంటి మినహాయింపు లేకుండా పోయింది. ఐదుగురు సభ్యులున్న ధర్మాసనం ఏకగ్రీవ అభిప్రాయంతో ఈతీర్పును వెలువరించి ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల తీర్పుకు విలువఇంకా ఉందనే భావనను స్ఫూరింపచేసిందనే చెప్పాలి. ఎన్నికైన మరుసటిరోజు నుంచే ఎంతమేర సంపాదించాలి? ఎన్ని ఆస్తులు కూడ బెట్టుకోవాలి అనే ధ్యాసతోనే ఉంటున్న ప్రజాప్రతి నిధులు సామాజిక ఆర్థిక అభివృద్ధికంటే, వ్యక్తిగత అభి వృద్ధి శ్రేయస్సు పైనే దృష్టిపెడుతున్నారు. అంతేకాకుండా చిత్తశుద్ధి, నిజాయితీ, అంకితభావం, రాజ్యాంగ పరిరక్షణతోను, దేశభక్తితోపనిచేసినా ఎంపిలకు రాజకీయ ప్రతీకారాలతో ఎదురయ్యే తీర్పులకు కూడా ఇలాంటి కేసుల్లో రక్షణ లభిస్తుందనే చెప్పుకోవచ్చు. ఇప్పటికే దేశంలో లెక్కలేనన్ని కేసులు ఎంపి, ఎమ్మెల్యేలపై నమోదైన సంగతి తెలిసిందే. కొందరు ఇప్పటికే జైళ్లలో కొనసా గుతుంటే మరికొందరు ముందస్తు బెయిల్‌తో కొనసాగుతున్నారు. ఇకపై భవిష్యత్తులో ఏప్రజాప్రతినిధికైనా ఇక లంచంతీసుకోవాలంటేనే వణుకుపుట్టించేదిగా వెలువరించిన ఈ తీర్పు రానున్నకాలంలో అయినా ప్రజాస్వామ్య వ్యవస్థలో అవినీతిని ప్రక్షాళనచేస్తుందని నిస్సంకోచంగా భావించవచ్చు.

అభిప్రాయాలను మార్చుకోలేని వ్యక్తి తన తప్పుల్ని సరిదిద్దుకోలేడు. నేటి కంటే రేపు ఎక్కువ వివేకం ప్రదర్శించాలనుకుంటే మనిషిలో మార్పు అవసరం.



ఎడ్వర్డ్

ఎక్కువగా చదవడం కాదు. ఉపయోగకరమైన పుస్తకాలు చదవడం ద్వారానే మనిషి శ్రేష్టతను సాధించగలడు.



వర్డ్స్‌వర్త్

# ప్రజావాక్కు



### చారిత్రక కట్టడాలను గుర్తించాలి

తెలంగాణలోని ములుగు జిల్లాలోని రామప్ప దేవాలయాన్ని యునెస్కో గుర్తించింది. దీంతో ఈ దేవాలయానికి అంతర్జాతీయ గుర్తింపు లభించి, సందర్శకులు పెరిగారు. ఇటువంటి చారిత్రక ప్రాధాన్యం ఉన్న కట్టడాలు ఆంధ్రప్రదేశ్‌లో 129 ఉన్నాయి. చిత్తూరు జిల్లాలోని గుడిమల్లం దేవాలయానికి దాదాపు రెండువేల సంవత్సరాల చరిత్ర ఉందని చరిత్రకారులు చెప్తున్నారు. దీంతోపాటు గండికోట, లేపాక్షి, నాగార్జున కొండ తదితర కట్టడాలు, దేవాలయాలు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నాయి. ఇంకా ఉత్తరాంధ్రలో బొర్రాగుహలతోపాటు, పలుచారిత్రక కట్టడాలున్నాయి. వీటిలోకొన్నిశిథిలావస్థలోఉన్నాయి. అమరావతిలో వీటి గురించి తెలియాలంటే వీటినిరక్షించుకోవాలి. యునెస్కో వీటిలోకొన్నింటినైనా ప్రపంచవారసత్వ సంపదగాగుర్తించాలి.

-యం.రాం.ప్రదీప్, తిరువూరు

### దీక్ష వినియోగంలో ఎపి టాప్

విద్యాసంబంధిత అంశాల పోర్టల్‌దీక్ష వినియోగంలో ఆంధ్రప్రదేశ్ ప్రథమస్థానంలో నిలిచింది. రాష్ట్రం నుంచి 67 లక్షల మందిఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ పోర్టల్ వినియోగించారు. నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్, కేంద్ర మానవ వనరుల అభివృద్ధిశాఖ సంయుక్తంగా రూపొందించిన డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫర్ స్కూల్ ఎడ్యుకేషన్ నాలెడ్జ్ షేరింగ్ దీక్ష యాప్ రూపొందించింది. ఇందులో అన్నితరగతులు, అన్నిపాఠ్యాంశాలకు సంబంధించి ఇ-కంటెంట్ అందుబాటులో ఉంచారు. వీడియో, ఆడియో, పిడిఎఫ్ రూపంలో పాఠాలు అందుబాటులో ఉన్నాయి. అలాగే దీక్ష ఫ్లాట్‌ఫామ్ ద్వారా ఉపాధ్యాయులకు ఆన్‌లైన్ శిక్షణ అందిస్తున్నారు. లక్షలాది ఉపాధ్యాయులు దీక్షపోర్టల్ ద్వారా తమబోధనను మెరుగుపరుచుకున్నారు.

-చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### సమయం ఇవ్వండి

డిఎస్సీ పరీక్షల సిలబస్ ఎక్కువ, పోస్టులు తక్కువ, పోటీ ఎక్కువ, సమయం తక్కువ. దీని కారణంగా అభ్యర్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. గతంలో ఎన్నడూ ఏ ప్రభుత్వమూ టెట్, డిఎస్సీ వెంట వెంటనే సమయం ఇవ్వకుండా నిర్వహించలేదు. అభ్యర్థులకు న్యాయం చేసేలా సమయం పెంచండి.

-తూలుగు రమణారావు, అక్కరాపల్లి

### ఒంటిపూట బడులు నిర్వహించాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రాష్ట్రంలో వాతావరణ పరిస్థితులు వేగంగా మారుతున్నాయి. ఎల్‌నినో ప్రభావంతో ఈ యేడాది వేసవిలో ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదు అయ్యే అవకాశాలు ఉన్నాయని భారత వాతావరణశాఖ తెలిపింది. అంతేగాక అనేక ప్రాంతాల్లో వడగాలులు ఎక్కువగా వీచే అవకాశాలు ఉన్నాయని అంచనా వేసి, ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో విద్యార్థుల శ్రేయస్సు దృష్ట్యా ముందుగానే స్కూళ్లకు ఒంటిపూట బడులు ప్రకటించాలి. అంతేగాక స్కూళ్లలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నాడు, నేడు విడత నిర్మాణపు పనులు చేపడుతున్నది. తరగతి గదుల్లో మరమ్మత్తులు చేస్తుండటం వల్ల విద్యార్థులు ఆరుబయట కూర్చోవడం జరుగుతున్నది. కొన్ని పాఠశాలల్లో కనీస వసతులు లేకపోవడం వల్ల ఎండ తీవ్రతకు విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం పాఠశాలలకు ఒంటిపూట బడులు నిర్వహించేలా చేయాలి.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

### ఏం చేసినా ప్రజలే

కాంగ్రెస్ ముక్త్ భారతే తన లక్ష్యమని నరేంద్రమోడీ 2014 నుంచి అంటూనే ఉన్నారు. అయితే ఆయన లక్ష్యం ఇంతవరకు నెరవేరలేదు. కాంగ్రెస్ ముక్త్ భారత్ అవలేదు. అయితే ఏ పార్టీ అయినా ముక్త్‌భారత్ చేసేవారు. ఓడించేవారు తుడిచి పెట్టేసేవారు నరేంద్రమోడీనో, రాహుల్‌గాంధీనో లేక మరో నాయకుడోకాదు ప్రజలు. ప్రజలే ఈ పనులు చేయగలరు. రాజకీయ పార్టీల భవిష్యత్తు మొత్తం ప్రజల చేతుల్లోనే ఉంటుంది. ప్రజాస్వామ్యదేశంలో ప్రజలే కర్త, కర్మ, క్రియ.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### బాండ్ల వివరాలు బయటపెట్టాలి

ఎన్నికల బాండ్ల వివరాలు బయటపెట్టాలి అని సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం సంతోషకరం అయితే అసలు బాండ్ల వివరాలు బయటపెడతారా అనేది అసలు ప్రశ్న. ఇటీవల రిజర్వుబ్యాంకు స్వయానా సమాచార కమిషనర్ ఇచ్చిన తీర్పుని బుట్టదాఖలు చేసి సమాచారం తొక్కిపెడుతున్న తరుణంలో ఈ బాండ్ల వ్యవహారం బయటకు వస్తే సంతోషంతోపాటు రాజకీయ పార్టీల్లో పారదర్శకత కొంతవరకు అయిన వచ్చే అవకాశం ఉంది.

-భారత అవినాష్, జనగామ

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ఎరువుల కొరత ఎవరి పాపం!

సమృద్ధిగా నిల్వలు ఉన్నప్పటికి డిమాండ్‌కు తగ్గ సప్లయ్ లేక ప్రైవేట్ డీలర్లను రైతులు ఆశ్రయించి ఎక్కువ డబ్బులుపెట్టి రసాయన ఎరువులను కొంటున్నారు. దీన్ని ఆసరాగా తీసుకున్నటువంటి ప్రైవేట్ డీలర్లు సైతం జింక్ బస్తా లేదా ఘంట గోలీలు కొంటేనే యూరియా ఇస్తామని పెట్టడం, లేనిచో ఎక్కువ ధరకు యూరియాను మార్కెట్లో అమ్ముకోవడం చేస్తున్నారు. అందుకే ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితులలో యూరియాకు లైన్లు కట్టి నిలుచునేటువంటి పరిస్థితి దాపురించింది. కేంద్రం పెట్టినటువంటి ఆదేశాలతో రాష్ట్ర వ్యవసాయశాఖ రసాయన ఎరువులలో చర్యలు చేపట్టాలని నిర్ణయించి, పచ్చరొట్ట, కంపోస్ట్ ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించాలని భావించింది. ఇప్పుడు ఏర్పడినటువంటి ప్రభుత్వం దూరదృష్టితో ఆలోచించి, సకాలంలో రైతులకు ఎరువులు అందించి, రైతులకు అన్యాయం జరగకుండా అధిక దిగుబడి వచ్చేలా ఎరువుల కొరతను అధిగమించాలని ఆశిద్దాం.



మోటె చిరంజీవి

రాష్ట్రంలో ఎరువుల కష్టాలు మళ్లీ మొదలయ్యాయి. ఉమ్మడి రాష్ట్రంలో అనుభవించినటువంటి రైతుల కష్టాలు స్వరాష్ట్రమైన తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మళ్లీ మొదలయ్యాయని చెప్పకనే చెప్పవచ్చు. యూరియా కోసం రైతులు బారులు తీరుతున్న పరిస్థితి రాష్ట్రంలో రానేవచ్చింది. సరిపడినంత యూరియా లేదని ఒక్కొక్కరికి కేవలం రెండు బస్తాలు మాత్రమే ఇస్తున్నారు అధికారులు. రైతులు చేసేది ఏమీ లేక ప్రైవేట్ డీలర్లను ఆశ్రయించాల్సిన పరిస్థితి దాపురించింది. రాష్ట్రాలకు సరఫరా చేస్తున్న ఎరువుల్లో కేంద్రం భారీగా కోత పెట్టింది. ఎంత తక్కువ ఎరువులు వాడితే అంత ప్రోత్సాహకాలు ఇస్తామంటూ స్పష్టంచేసింది. కేంద్ర ప్రభుత్వం ఎరువుల సబ్సిడీని భారీగా తగ్గించింది. నత్రజని, భాస్వరం, పొటాషియం, సల్ఫర్‌లకు కిలో గ్రాముకు ఇప్పుడు ఇస్తున్న సబ్సిడీకి భారీగా కోతలు పెట్టింది. 2023-24లో సబ్సిడీని తగ్గించడంతోపాటు 2023 జనవరి నుంచి ఏప్రిల్ కాలానికి సబ్సిడీని సైతం సవరించింది. ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో అంతర్జాతీయంగా ఎరువుల తయారీకి ఉపయోగించే ముడిపదార్థాలు, ఇంధన ధరలు గణనీయంగా తగ్గడమే సబ్సిడీ కోతకు కారణమని పేర్కొంది. గత యేడాది యూరియా ధర టన్నుకు 627 డాలర్లు ఉంటే ప్రస్తుతం 339 డాలర్లుగా ఉంది. అదే విధంగా డిఎపి గత యేడాది 925 డాలర్లు కాగా, ఈ సంవత్సరం 450 డాలర్లకు తగ్గింది. నిరుడు కంటే ఈ యేడు 42 శాతం మేర తగ్గిందని చెప్పవచ్చు. డిఎపి ధర నిరుడు టన్నుకు 1030 డాలర్లకు పెరిగింది. ఫాస్పరిక్ యాసిడ్, అమోనియా ధరలు యేడాది వ్యవధిలో 35 శాతం తగ్గాయి. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఈ యేడాది ఎరువులపై ఇచ్చే సబ్సిడీ నిధుల్లో కేంద్రం 22.25శాతం కోత విధించింది. దీనికి ప్రధాన కారణం రాష్ట్రాలకు ఎరువుల కోటాను కుదించిన కేంద్రం రసాయనాల వాడకం తగ్గించాలంటూ ఆదేశాలు ఇచ్చింది. ఎంత తగ్గిస్తే అంత ఎక్కువ ప్రోత్సాహకాలు ఇస్తామని తెలిపింది. అందుకే అటు కేంద్రం, ఇటు రాష్ట్రం రైతులను మోసం చేస్తుందని చెప్పొచ్చు. గత యాసంగి పంట సీజన్‌కు నత్రజని, భాస్వరం, పొటాష్, సల్ఫర్ వంటి ఎరువులకు అక్టోబరు 1, 2022 నుండి మార్చి 31, 2023 వరకు సబ్సిడీ కింద రూ. 51,875 కోట్లను కేటాయిస్తే ఈసారి రూ. 22,303 కోట్లు కేటాయించింది. అనగా 57 శాతం కోత విధించింది. ఒకవైపు అంతర్జాతీయంగా ఎరువుల ధరలు తగ్గుతున్నప్పటికీ ఆ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దాచిపెడుతున్నది. రైతుల్లో 95 శాతం చిన్న, సన్నకారు రైతులే ఉంటారు. వీరిపై ఎరువుల భారం పడకుండా చూసేందుకు ప్రభుత్వాలు ఎరువులను సబ్సిడీపై అందించాలి. కానీ కొన్ని సంవత్సరాలు పాలించినటువంటి కాంగ్రెస్ ఇప్పుడు పాలిస్తున్నటువంటి బిజెపి రైతులను పట్టించుకున్న పాపాన పోలేదు. సబ్సిడీలను ఎత్తివేయడం జరిగింది. కొన్ని యేళ్లుగా దేశంలో సాగుభూమి విస్తీర్ణం పెరగడంతో వాణిజ్య పంటల సాగు కూడా పెరగడంతో రసాయన ఎరువుల వాడకం కూడా పెరిగింది. సేంద్రీయ సాగును ప్రోత్సహించే పిఎం ప్రణామ్ పథకాన్ని తీసుకువచ్చి ఇందులో యాసంగి సీజన్‌కు 57 శాతం కోత విధించడం మూలాన రైతులు ఇబ్బందిపడుతున్నారు. 2022-2023 ఆర్థిక సంవత్సరంలో ఎరువులపై మొత్తంగా సబ్సిడీ రూ. 2.54 లక్షల కోట్లు ఉండగా, ఆర్థిక సంవత్సరం రూ.



1.75 లక్షల కోట్లకు తగ్గించినట్లు కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు కూడా సబ్సిడీని భారీగా తగ్గించింది. పి.ఎం ప్రణామ్ పథకం అమలు ద్వారా క్రమంగా ఎరువుల పంపిణీకి కోత పెట్టేందుకు ప్రోత్సాహిస్తుందనే ఆరోపణలు ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు పరోక్షంగా సంకేతాలు ఇచ్చి ఎరువుల వినియోగాన్ని తగ్గించి, సబ్సిడీ మొత్తాన్ని ఇతర అవసరాల కోసం కేటాయిస్తామని ఆశచూపింది. ఎక్కువ రాష్ట్రాలతో పోల్చినప్పుడు తెలంగాణలో భూగర్భ జలాలు పెరగడంతోపాటు కాళేశ్వరం ప్రాజెక్టుతోపాటు కెసిఆర్ ప్రభుత్వ వ్యవసాయ సంక్షేమ చర్యలతో రాష్ట్రంలో సాగు విస్తీర్ణం, పంటల ఉత్పత్తి బాగా పెరిగింది. గత ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం రైతుబంధు, రైతు బీమా, రుణమాఫీ, వ్యవసాయానికి 24గంటల నిరంతర నాణ్యమైన విద్యుత్, రైతు వేదికలు, రైతుబంధు సమితిలను ఏర్పాటు చేసి 75 సంవత్సరాల భారతదేశ చరిత్రలో 65 లక్షల మంది రైతులకు 65వేల కోట్ల రూపాయల భారీ మొత్తాన్ని పంట పెట్టుబడి సాయంగా అందించిన ఏకైక ప్రభుత్వం కెసిఆర్ ప్రభుత్వం. కాబట్టి రైతులకు కావలసినటువంటి ఎరువులను, విత్తనాలను సకాలంలో అందించి రైతులకు అన్ని విధాలుగా తోడుగా నిలిచింది. అందుకే పంట విస్తీర్ణం ఎప్పుడూ లేని విధంగా గణనీయంగా పెరిగింది. అలాగే రాష్ట్రంలో ఇప్పుడున్న ప్రభుత్వం ముందస్తుగా మేలుకోలేదు. ముందుగానే ఎరువుల గురించి ఆలోచిస్తే రైతులకు ఈ ఇబ్బంది వచ్చేదికాదు. ఏదిఏమైనప్పటికీ కూడా లైన్లో నిలవడం గాని, చెప్పులు పెట్టి ఎరువుల కోసం ఎదురుచూడడం గత ప్రభుత్వ హయాంలో చూడలేదు. కానీ ఇప్పుడు రైతులు ఇబ్బందిపడుతున్నారు. ఇప్పుడున్న ప్రభుత్వ హయంలో బారులు తీరడం జరుగుతుంది. అందుకే అనుకూలంగా ఎరువుల వినియోగం కూడా పెరిగింది. ఇలాంటి పరిస్థితుల్లో సేంద్రియ ఎరువుల వినియోగాన్ని పెంచి రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గిస్తే రైతులు ఇబ్బంది పడే అవకాశం ఉంటుంది. రసాయన ఎరువులను తగ్గించి సేంద్రియ ఎరువుల వినియోగాన్ని పెంచాలని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం పిఎం ప్రణామ్ పథకాన్ని అమలు చేస్తున్నది. అంతర్జాతీయ మార్కెట్‌లో రికార్డు స్థాయిలో ఎరువుల ధరలు పెరుగుతున్నప్పటికీ ఆ భారాన్ని రైతులపై మోపట్లేదని, ఎరువుల ధరలు ఎంత మాత్రం పెంచట్లేదని అంటుంది కేంద్ర ప్రభుత్వం. గత యేడాదిలో ఎరువుల సబ్సిడీ కోసం కేంద్ర ప్రభుత్వం రూ.1.05 లక్షల కోట్లు కేటాయించగా రూ. 2.25 లక్షల కోట్లు సబ్సిడీ ఇవ్వాల్సి వచ్చింది. ఈ ఆర్థిక భారాన్ని తగ్గించుకునే ప్రయత్నంలో భాగంగానే పిఎం ప్రణామ్‌ను తెరపైకి తీసుకొచ్చిందని వాదనలు వినిపిస్తున్నాయి. ఫలితంగా ఎరువుల ధరలు తగ్గడంతో రైతులకు చేరాల్సిన ఆర్థిక ప్రయోజనం కేంద్ర ఖజానాకు మల్లుతున్నట్టు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. భారతీయ రైతులకు ఎరువుల ఉత్పత్తులు ప్రభావితం చేస్తున్న సమయంలో ఈ కోతలు వచ్చాయి. సమృద్ధిగా నిల్వలు ఉన్నప్పటికీ డిమాండ్‌కు తగ్గ సప్లయ్ లేక ప్రైవేట్ డీలర్లను రైతులు ఆశ్రయించి ఎక్కువ డబ్బులుపెట్టి రసాయన ఎరువులను కొంటున్నారు. దీన్ని ఆసరాగా తీసుకున్నటువంటి ప్రైవేట్ డీలర్లు సైతం జింక్ బస్తా లేదా ఘంట గోలీలు కొంటేనే యూరియా ఇస్తామని పెట్టడం, లేనిచో ఎక్కువ ధరకు యూరియాను మార్కెట్లో అమ్ముకోవడం చేస్తున్నారు. అందుకే ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితులలో యూరియాకు లైన్లు కట్టి నిలుచునేటువంటి పరిస్థితి దాపురించింది. కేంద్రం పెట్టినటువంటి ఆదేశాలతో రాష్ట్ర వ్యవసాయశాఖ రసాయన ఎరువులలో చర్యలు చేపట్టాలని నిర్ణయించి, పచ్చరొట్ట, కంపోస్ట్ ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించాలని భావించింది. ఇప్పుడు ఏర్పడినటువంటి ప్రభుత్వం దూరదృష్టితో ఆలోచించి, సకాలంలో రైతులకు ఎరువులు అందించి, రైతులకు అన్యాయం జరగకుండా అధిక దిగుబడి వచ్చేలా ఎరువుల కొరతను అధిగమించాలని ఆశిద్దాం. ●

# వినికిడి పట్ల అవగాహన అవసరం

రామ కిష్టయ్య సంగన భట్ల

మాట్లాడడానికి, వినికిడికి అవినాభావ సంబంధముంది. చెవులు వినిపిస్తేనే మాటలు వస్తాయి. మనకు వినిపించే శబ్దాలు మెదడులోకి వెళ్లి నిక్షిప్తం అవుతాయి. ఆయా మాటలను వినటం, వాటిని అనుకరించడం ద్వారానే మాటలు నేర్చుకుంటామనే సంగతి చాలా మందికి తెలియదు. పుట్టిన వెంటనే ఏడుపుతోపాటు చుట్టుపక్కల శబ్దాలనూ వినటం జరుగుతుంది. తద్వారా పరిసరాలను, ప్రపంచాన్ని అర్థం చేసుకోవటం మొదలెడతాం. మాటలు రావడానికి వినికిడి అత్యంత కీలకం. అన్నింటికీ వినికిడే మూలం. వినికిడి లేకపోతే జీవితమే నిశ్శబ్దంగా మారిపోతుంది. దీన్ని సకాలంలో గుర్తించలేకపోవడం మూలంగానే ఎంతోమందిచెవిటి, మూగ పిల్లలుగా మిగిలిపోతుండటం విషాదం. పిల్లలు తల్లి కడుపులో ఉండగానే 16 వారాల గర్భం సమయంలోనే శబ్దాలను వినగలుగుతారు. పుట్టిన వెంటనే తల్లి గొంతును గుర్తించగలుగుతారు కూడా. అయితే కొందరుపిల్లలకు పుట్టుకతోనే వినికిడి లోపం ఉంటుంది. కొందరికి మాటలు వచ్చిన తర్వాత రకరకాల సమస్యలతో వినికిడి దెబ్బతినొచ్చు. దురదృష్టవశాత్తు మనదేశంలో ప్రతివెయ్యి శిశువుల్లో 5-6మంది వినికిడి లోపంతో పుడుతున్నారని వీరిలో తీవ్ర వినికిడి లోపం గలవారు 1-2 మంది ఉంటున్నారని అంచనా. గర్భిణులు వేసుకొనే కొన్నిరకాల యాంటీబయాటిక్ మందులతోనూ పిల్లల్లో వినికిడి లోపం తలెత్తొచ్చు. పుట్టిన వెంటనే ఏడ్వకపోవటం వల్ల మెదడుకు తగినంత ఆక్సిజన్ అందక మాటలు, వినికిడికి సంబంధించిన భాగాలు దెబ్బతినవచ్చు. వినికిడి లోపానికి దారితీయొచ్చు. ప్రపంచ ఆరోగ్యసంస్థ అంచనా ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 46.6 కోట్ల మంది పిల్లలు, పెద్దలు 110కోట్ల మంది యువత వినికిడి లోపంతో బాధపడుతున్నారు. దీంతో ఎంతో మంది శారీరకంగా, మానసికంగా సామాజికంగా ఇబ్బందులకు గురవుతున్నారు. వినికిడి లోపాన్ని సరిదిద్దడానికి ఇప్పుడు మంచి చికిత్సలు, సాధనాలు అందుబాటులో ఉంటున్నాయి. సరైన సమయంలో గుర్తించి చికిత్స తీసుకుంటే చాలావరకు ఇబ్బందుల పాలుకాకుండా చూసుకోవచ్చు. అందువల్ల వినికిడి లోపం గురించి తెలుసుకొని ఉండటం, అవగాహన కలిగుండడం ప్రతి ఒక్కరిబాధ్యత. పుట్టిన వెంటనే శ్రవణ పరీక్ష చేయడం ద్వారా సమస్యను ముందే గుర్తించే వీలుంది. అవసరమైన చికిత్స చేయడానికి వీలుంటుంది. ప్రతి శిశువుకూ పుట్టిన వెంటనే వినికిడి పరీక్ష చేయించాలి. ప్రతి బిడ్డకూ పుట్టగానే ఆటోఎకోస్టిక్ ఎమిషన్ పరీక్ష చేసి, వినికిడి సామర్థ్యాన్ని గుర్తించడం తప్పనిసరి. సమస్య 30డెసిబెల్స్ కన్నా ఎక్కువ ఉంటే వినికిడి లోపం ముప్పు ఉందనే అర్థం. ఇలాంటి వారికి బ్రెయిన్‌స్టెమ్ ఎవకోడ్ రెస్పాన్స్ ఆడియోమెట్రీ పరీక్ష ద్వారా వినికిడి లోపం ఎంతఉందని తెలుసుకోవాల్సి ఉంటుంది. తీవ్రతను బట్టి చికిత్సతీరు తెన్నులను నిర్ధారిస్తారు. వినికిడి లోపాన్ని ముందే గుర్తించి వినికిడి సాధనాలను, కాక్లియర్ ఇంప్లాంట్లను అమర్చగలిగితే వీరిని అందరి పిల్లలా ఎదిగేలా చేయొచ్చు. చక్కటి జీవితాన్ని అందించవచ్చు. వినికిడి లోపం ఒక మాదిరిగా ఉన్న పిల్లలకు వినికిడి సాధనాలు బాగా ఉపయోగపడతాయి. ఇవి శబ్దాలు పెద్దగా వినిపించేలా చేస్తాయి. అనంతరం పిల్లలకుస్పీచ్ థెరపీ చేయడం ద్వారా మాటలు బాగా వచ్చేలా చేయొచ్చు సమస్యనుఎంత త్వరగాగుర్తించి చికిత్సచేస్తే అంత త్వరగామాటలు వస్తాయి. తీవ్రం, మరీ తీవ్ర సమస్య గలవారికి కాక్లియర్ ఇంప్లాంట్‌ను అమర్చాల్సి ఉంటుంది. వీరికి ఆడిటర్ వెర్బల్ థెరపీ కూడా అవసరం. శబ్దాలు వినిపించడం, అవి మెదడులో నిక్షిప్తమయ్యేలా చూడడం, తిరిగి మాట్లాడేలా చేయడం దీనిలోని ముఖ్యాంశం. దీన్ని కూడా వీలైనంత త్వరగానే చేయాలి. ఆలస్యమైనకొద్దీ మాటల స్పష్టత దెబ్బతినే ప్రమాదముంది. వయసు తోపాటు వచ్చే మార్పుల్లో ఎలాంటి తేడా కనిపించినా వినికిడి లోపాన్ని అనుమానించాల్సి ఉంటుంది. మళ్లీ మళ్లీ చెప్పమని అడుగుతుండడం, టీవీసౌండ్ పెంచుతుండటం, చదువులో వెనుకబడిపోతుండడం, ప్రవర్తన సమస్యలు కనిపిస్తుండటం, చెవిలో చీము కారుతుండటం, చెవి నొప్పితో జ్వరం వంటివి ఉన్నా వినికిడి లోపాన్ని అనుమానించాలి. భారత ప్రభుత్వం 2000 ఫిబ్రవరి 14న శబ్దకాలుష్యం చట్టం తీసుకువచ్చింది. నిశ్శబ్దప్రాంతాల్లో వైద్యశాలలు, విద్యా సంస్థలు, న్యాయస్థానాల వద్ద వాటికి వంద మీటర్ల దూరం వరకూ నిశ్శబ్ద జోన్లుగా ప్రభుత్వం తీర్మానించింది. ●

# గాజాలో నరమేధాన్ని నిలువరించాలి

జె.జె.సి.పి బాబూరావు

గత ఐదు నెలలుగా ఇజ్రాయిల్ పాలస్తీనా ప్రజానీకంపై నరమేధాన్ని నిరాటంకంగా కొనసాగిస్తూనే ఉంది. గాజాలో భీకరపోరు సాగిస్తూ భారీగా పౌర మరణాలకు ఇజ్రాయిల్ కారణమవుతూనే ఉంది. యుద్ధ నేరాలకు పాల్పడుతోంది. యావత్ ప్రపంచం ఆక్షేపిస్తున్నా కూడా ఏకపక్షంగా ముందుకెళుతోంది. హమాస్ అంతమే లక్ష్యమని మారణహోమాన్ని సమర్థించుకుంటోంది. ఇజ్రాయిల్ యుద్ధోన్మాద బాంబుదాడులతో నేడు గాజా ఒక 'మృత్యుకూపం'గా మారిపోయింది. లక్షలాది మంది ప్రజానీకం అనేక సమస్యలతో విలవిల్లాడుతుండడం హృదయవిదారకం. శాంతిభద్రత పరిస్థితులు రోజురోజుకు మరింతగా క్షీణిస్తుండడంతో నేడు గాజా అంతటా అమానవీయ విషమ పరిస్థితులు నెలకొని ఉండడం కడు విషాదకరం. గాజాలో 2023, అక్టోబరు7 నుండి నేటి వరకు ఇజ్రాయిల్ జరిపిన దాడుల్లో 30వేల మందికిపైగా పాలస్తీనియన్ ప్రజలు చనిపోగా 70వేల మందికిపైగా ప్రజలు గాయపడడం ఇజ్రాయిల్ నరహంతక యుద్ధోన్మాదానికి నిదర్శనంగా నిలుస్తుంది. వీరిలో మూడింట రెండొంతుల మంది మహిళలు, బాలలు ఉండడం గమనార్హం. ఇజ్రాయిల్ యుద్ధోన్మాద క్రూరత్వాలకు గాజా ప్రజలు బలికావడం కడు విషాదకరం. గాజాలో చాలా మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. అనేకం మంది ప్రజలు తప్పిపోయారు. గాజా స్ట్రిప్ అంతటా తీవ్రమైన పోషకాహార లోప సమస్యలు తలెత్తుతూనే ఉన్నాయి. గాజా భూభాగం చాలావరకు నాశనం చేయబడింది. ఇప్పుడు అంతిమంగా గాజా డెత్‌జోన్‌గాను మారింది అని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యు.హెచ్.ఒ) డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనామ్ ఆవేదనను వ్యక్తం చేయడం గమనార్హం. అమెరికా అండదండలతో ఇజ్రాయిల్ మరింతగా పేట్రేగిపోయి గాజాను 'డెత్‌జోన్'గా మార్చడం అత్యంత హేయమైన చర్యగా పేర్కొనవచ్చు. ఈ రకంగా ఇజ్రాయిల్ యుద్ధోన్మాదంతో రగిలిపోతూ గాజాను 'డెత్‌జోన్'గాను మార్చడం ఏమాత్రం సహేతుకం కాదు. ఇజ్రాయిల్ సాగిస్తున్న నరమేధం మూలంగా నేడు గాజాలో పరిస్థితులు అత్యంత దయనీయంగా ఉన్నాయి. అక్కడ సాగుతున్న విధ్వంసకాండ వల్ల మరణాలు ప్రపంచాన్ని నివ్వెరపరుస్తున్నాయి. ఈ యుద్ధం సరిహద్దులు దాటి కూడా విస్తరిస్తోంది. అంతిమంగా గాజాలో సాగుతున్న నరమేధం చిన్నాభిన్నమైన ప్రపంచ వ్యవస్థను నొక్కి చెప్తుంది అని ఐక్యరాజ్యసమితి చీఫ్ ఆంటానియో గుటెరస్ మ్యునిక్ భద్రతా సమావేశంలో ప్రస్తావించడం గాజా కడు దుర్భర పరిస్థితులకు అద్దం పడుతుంది అని చెప్పవచ్చు. ఇజ్రాయిల్ యుద్ధం నుండి వెనక్కు తగ్గకపో



వడంతో మిలియన్ల మంది శరణార్థులు తీవ్ర విపత్తుకర పరిస్థితులను ఎదుర్కోవాల్సి రావడం కడువిచారకరం. గాజాలో తక్షణమే కాల్పుల విరమణ పాటించాలి అని కోరుతూ ఇటీవల అరబ్ దేశాల మద్దతుతో అల్జీరియా ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మండలిలోని మెజార్టీ దేశాలు బలపరచగా అమెరికా తన వీటో అధికారాన్ని ఉపయోగించి అడ్డుకోవడం అంతర్జాతీయ సమాజాన్ని తీవ్ర నిరాశకు గురి చేసింది అని చెప్పవచ్చు. ఈ రకంగా అమెరికా వైఖరి అంతిమంగా అంతర్జాతీయ వ్యవస్థ విశ్వసనీయతను దెబ్బకొట్టింది అని చెప్పవచ్చు. ఒక రకంగా ఇజ్రాయిల్ సాగిస్తున్న నరమేధంలో అమెరికా కూడా ఒక పాత్రధారి అని నిస్సందేహంగా చెప్పవచ్చు. అమెరికా వీటో చర్యను ఫ్రాన్స్, నార్వే, రష్యా, ఖతార్, సౌదీ అరేబియా, ఈజిప్టు, సిరియా, జోర్డాన్, తదితర దేశాలు తీవ్రంగా విమర్శించడానికి స్పష్టంగా గమనించవచ్చు. యుద్ధోన్మాదాన్ని నరనరాన జీర్ణించుకున్న బైడెన్ ప్రభుత్వం. భద్రతా మండలిలో ఈ తీర్మానాన్ని అడ్డుకోవడం ద్వారా తన యుద్ధోన్మాద రక్కసిని బహిర్గతపరచుకుంది అని చెప్పవచ్చు. గాజాపై ఇజ్రాయిల్ ఏకపక్షంగా యుద్ధం ప్రకటించినప్పటి నుండి కాల్పుల విరమణ తీర్మానాన్ని అమెరికా ఇలా అడ్డుకోవడం ఇది మూడవసారి కావడం గమనార్హం. ఐక్యరాజ్యసమితి 1945లో స్థాపించబడినప్పటి నుండి భద్రతామండలి నుండి ఇజ్రాయిల్‌ను రక్షించడానికి యునైటెడ్ స్టేట్స్ 40కంటే ఎక్కువసార్లు వీటోను ఉపయోగించడాన్ని సైతం సునిశితంగా గమనించవచ్చు. కాల్పుల విరమణని పాటించి నరమేధాన్ని ఆపాలి అని అంతర్జాతీయంగాను ఒత్తిడి వస్తున్ననూ కూడా వాటన్నింటిని తోసిపుచ్చుతూ ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు దుందుడుకుగా వ్యవహరించడం ఏమాత్రం సరైనది కాదు. ఆవిధంగా ఇజ్రాయెల్ ప్రధానమంత్రి నెతన్యాహు ఒకపక్క యుద్ధాన్ని కొనసాగిస్తూనే మరోపక్క యుద్ధానంతర ప్రణాళిక ప్రతిపాదించి వెస్ట్‌బ్యాంక్, గాజా, జోర్డాన్ పశ్చిమ భాగం తమ ఆధీనంలోకి వస్తాయి అని, గాజా-ఈజిప్టు సరిహద్దులోనూ ఇజ్రాయెల్ ఉనికిఉంటుంది అని, ఐరాస నేతృత్వంలోని పాలస్తీనా శరణార్థి ఏజెన్సీని కూడా మూసివేయాలి అని ప్రతిపాదించడం తద్వారా పాలస్తీనాను ప్రత్యక్ష దేశంగా గుర్తించేందుకు నిరాకరిస్తున్నాడు అని చాలా స్పష్టంగా వెల్లడి అవుతుంది అని చెప్పవచ్చు. పాలస్తీనా రాజ్యం ఏర్పాటును అడ్డుకునేందుకే నెతన్యాహు ప్లాన్‌చేసినట్లు పాలస్తీనాఆథారిటీ సైతంపేర్కొనడాన్ని స్పష్టంగా గమనించవచ్చు. గాజాలో మానవ హననానికి స్వస్తిపలకాలి అని అంతర్జాతీయ న్యాయస్థానం ఇజ్రాయిల్‌ను ఆదేశించిననూ ఆ దేశాన్ని పెడచెవిన పెట్టడం ఏమాత్రం సరైనదికాదు. పాలస్తీనా ప్రజలపై అన్యాయంగా నరమేధానికి పాల్పడుతూ దురాక్రమిస్తున్న ఇజ్రాయిల్ యుద్ధోన్మాదాన్ని నిలువరించే లక్ష్యంగా ఇజ్రాయిల్‌కు మద్దతిచ్చే పశ్చిమ దేశాలపై ఒత్తిడిని పెంచేవిధంగా అంతర్జాతీయస్థాయిలో నిరసనలు చేపట్టడం యుద్ధ విరమణకు ఒక గొప్ప ముందడుగుగా చెప్పవచ్చు. ఏదిఏమైననూ అంతిమంగా గాజాలో నరమేధాన్ని నిలువరించేంత వరకు అంతర్జాతీయంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య శక్తులు నిరవధికంగా ఉద్యమించాల్సిన అవసరం తప్పకుండా ఉంది. ●

# అంతటా 'మోడీకా పరివార్' ప్రచారం

## తామంతా ప్రధాని కుటుంబమే అన్న కేంద్రమంత్రులు

**న్యూఢిల్లీ, మార్చి 4:** ప్రధాని మోడీని ఉద్దేశించి ఆర్జెడి అధినేత లాలూప్రసాద్ యాదవ్ చేసిన వ్యాఖ్యలపై బిజెపి నేతలంతా ఏకమయ్యారు. సామాజిక మాధ్యమాల వేదికగా ఆయనకు అండగా నిలిచారు. బిజెపి నేతల ఎక్స్ (ట్విటర్) ఖాతాల్లో ఇప్పుడు 'మోడీ కా పరివార్' అనే పదం ప్రత్యేకంగా కనిపిస్తోంది. ఆర్జెడి అధినేత, బీహార్ మాజీ సిఎం లాలూప్రసాద్ యాదవ్ చేసిన వ్యాఖ్యలే ఇందుకు కారణమయ్యాయి. ఇంతకీ ఏం జరిగిందంటే..? బీహార్ మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వీయాదవ్ చేపట్టిన 'జన విశ్వాస యాత్ర'లో ఆయన తండ్రి లాలూ మాట్లాడుతూ ప్రధాని మోడీపై అనుచిత




వ్యాఖ్యలు చేశారు. 'ప్రధానికి కుటుంబం లేదు. అందుకే వారసత్వ, కుటుంబ రాజకీయాలపై విమర్శలు చేస్తున్నారు' అని అన్నారు. దీనికి బిజెపి నేతలు ఎక్స్ వేదికగా కౌంటర్ ఇచ్చారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్‌సింగ్, నిర్మలా సీతారామన్, నితిన్ గడ్కరీ వంటి అగ్రనేతలతో సహా పలువురు తమ ఖాతాల్లో 'మోడీ కా పరివార్' అనే పదాన్ని జోడించారు. తామంతా మోడీ కుటుంబమే అంటూ ఆయనకు అండగా నిలిచారు.

2019 ఎన్నికల ముందు కూడా ఈ తరహాలో బిజెపి నేతలు స్పందించారు. అప్పట్లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ.. 'కాపలాదారు ఓ దొంగ' అంటూ ప్రధాని మోడీని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దానికి కౌంటర్‌గా కమలం పార్టీ నేతలంతా 'మై భీ చౌకీదార్' (నేను కూడా కాపలాదారుడినే) అంటూ తమ సోషల్ మీడియా బయోల్లో మార్పులు చేశారు. ఇదిలా ఉంటే.. లాలూ ప్రసాద్‌యాదవ్ చేసిన వ్యాఖ్యలపై ప్రధాని మోడీ స్పందించిన సంగతి విదితమే. '140 కోట్ల మంది భారతీయులు నా కుటుంబమే. కోట్లాది మంది తల్లులు, కుమారులు, సోదరీమణులు.. వీరంతా నా కుటుంబసభ్యులే. దేశంలోని ప్రతి పేదవ్యక్తి నా కుటుంబమే. ఎవరూ లేనివారికి మోడీ ఉన్నారు. మోడీకి వారంతా ఉన్నారు. 'మేరా భారత్ - మేరా పరివార్' అనే భావనతోనే నేను జీవిస్తున్నా' అంటూ దీటుగా బదులిచ్చారు.

# నిక్కీ హేలీకి తొలి విజయం

## డిసి ప్రైమరీలో ట్రంప్‌పై గెలుపు

**వాషింగ్టన్, మార్చి 4:** అమెరికాలో రిపబ్లికన్ పార్టీ తరపున అధ్యక్ష అభ్యర్థిత్వానికి పోటీ పడుతున్న భారత సంతతి నాయకురాలు నిక్కీ హేలీ ఎట్టకేలకు తొలి విజయం సొంతం చేసుకున్నారు. డిస్ట్రిక్ట్ ఆఫ్ కొలంబియా ప్రైమరీ ఎన్నికల్లో ఆమె గెలుపొందారు. దీంతో రేసులో దూసుకుపోతున్న డొనాల్డ్‌ట్రంప్ విజయ పరంపరకు బ్రేక్ పడినట్లయింది. అయితే ఆయన్ను అధిగమించడానికి వచ్చే మంగళవారం జరగనున్న పలు ప్రైమరీల్లో నిక్కీ భారీ గెలుపు నమోదు చేయాల్సి ఉంటుంది. సొంత రాష్ట్రమైన దక్షిణ కరోలినాలోనూ నిక్కీ ఓడిపోయిన విషయం తెలిసిందే. అయినప్పటికీ రేసు నుంచి వైదొలగడానికి నిరాకరించారు. ఓ వైపు ట్రంప్ ఆధిపత్యం కొనసాగుతున్నప్పటికీ ఆయనకు ప్రత్యామ్నాయం తానేనంటూ నిక్కీ ప్రచారం చేస్తున్నారు. డిస్ట్రిక్ట్ ఆఫ్ కొలంబియా డెమొక్రాట్లకు కంచుకోట. అక్కడ నమోదిత రిపబ్లికన్ల సంఖ్య 23,000 మాత్రమే. 2020లో అధ్యక్షుడు జో బైడెన్ తమ పార్టీ ప్రైమరీలో 92



శాతం ఓట్లు పొందారు. మరోవైపు ట్రంప్ మసోరి, మిషిగన్, ఐడహో ప్రైమరీల్లోనూ నిక్కీపై ఘన విజయం సాధించారు. ఆయన నెగ్గిన ప్రతినిధుల సంఖ్య 244కు చేరుకుంది. హేలీ ఖాతాలో 24 మంది మాత్రమే ఉన్నారు. నవంబరులో జరిగే అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా నిలవాలంటే 1,215 మంది ప్రతినిధులను సొంతం చేసుకోవాలి. ప్రస్తుతం ట్రంప్ దూకుడు చూస్తుంటే ఈ సంఖ్యను ఆయన మంగళవారం జరిగే 15 రాష్ట్రాల ప్రైమరీల్లో సాధించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## కోర్టులో లొంగిపోయిన సీనియర్ నటి జయప్రద



**లక్నో, మార్చి 4:** సీనియర్ నటి బిజెపి మాజీ ఎంపి జయప్రద ఉత్తరప్రదేశ్‌లోని రాంపూర్ కోర్టులో లొంగిపోయారు. గత ఎన్నికల సమయంలో ఎలక్షన్ కోడ్‌ను ఉల్లంఘించారంటూ జయప్రదపై రెండు కేసులు నమోదయ్యాయి. అయితే ఈ కేసుల విచారణకు ఆమె హాజరు కాలేదు. పలుమార్లు ఆమెకు కోర్టు నోటీసులు, నాన్ బెయిలబుల్ వారెంట్లు జారీ చేసినప్పటికీ ఆమె స్పందించలేదు. దీంతో ఫిబ్రవరి 27న ఆమెకు సిఆర్పీసి 82 కింద మరో నాన్ బెయిలబుల్ వారెంట్‌ను రాంపూర్‌లోని ఎంపి, ఎమ్మెల్యే కోర్టు జారీ చేసింది. ఆమె ఎక్కడున్నా వెంటనే అరెస్ట్ చేయాలని పోలీసులను కోర్టు ఆదేశించింది. జయప్రద పరారీలో ఉన్నట్లు కోర్టు ప్రకటించింది. ఈ నేపథ్యంలో జయప్రద కోర్టులో లొంగిపోయారు.

# ఢిల్లీలో మహిళలకు ప్రతినెలా రూ.వెయ్యి

## బడ్జెట్‌లో ప్రకటన

**న్యూఢిల్లీ, మార్చి 4:** ఢిల్లీ ఆర్థిక మంత్రి ఆతిశీ సోమవారం 'ముఖ్యమంత్రి మహిళా సమ్మాన్ యోజన' పథకాన్ని ప్రకటించారు. దీనికింద 18 యేళ్లు నిండిన మహిళలకు ప్రతినెలా రూ.వెయ్యి అందించనున్నట్లు తెలిపారు. దీని కోసం ప్రత్యేకంగా రూ.2వేల కోట్లు కేటాయించనున్నట్లు వెల్లడించారు. 2024-25కుగానూ బడ్జెట్ ప్రవేశపెడుతూ ఈ ప్రకటన చేశారు. మొత్తం రూ.76వేల కోట్ల వార్షిక పద్దును అసెంబ్లీ ముందుంచారు. తమ ప్రభుత్వం రామ రాజ్యం ఆదర్శాల నుంచి స్ఫూర్తి పొందిం దన్నారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్‌లో 'బిజినెస్ బ్లాస్టర్స్' అనే పథకాన్ని విశ్వవిద్యాలయాలు, ఐటిఐలకూ విస్తరిస్తున్నట్లు ఆతిశీ ప్రకటించారు. ఇప్పటివరకు దీన్ని స్కూళ్లలో మాత్రమే అమలు




చేస్తున్నారు. జి20 సన్నాహాల్లో భాగంగా గత యేడాది ప్రభుత్వం మొత్తం తొమ్మిది పథకాలను ప్రవేశపెడుతూ రూ.78,800 కోట్ల బడ్జెట్‌ను ప్రకటించింది. అంతకుముందు రెండు ఆర్థిక సంవత్సరాల్లో ఈ మొత్తం వరుసగా రూ.75,800 కోట్లు, రూ.69వేల కోట్లుగా ఉంది. గత యేడాది ఆర్థిక శాఖ బాధ్యతలు చేపట్టిన ఆతిశీ తొలిసారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆమె విద్యాశాఖ మాజీ మంత్రి మనీశ్ సిసోడియా, ఆరోగ్య శాఖ మాజీ మంత్రి సత్యేందర్‌జైన్‌ను గుర్తు చేసుకున్నారు. విద్య, ఆరోగ్య రంగాలకు ఒక రూపునివ్వడంలో వారు విశేషంగా కృషి చేసినట్లు తెలిపారు. విద్యారంగానికి తాజా బడ్జెట్‌లో రూ.16,396 కోట్లు కేటాయించారు. ఆరోగ్యశాఖకు రూ.8,685 కోట్లు ప్రకటించారు. సాంఘిక సంక్షేమం, మహిళ-శిశు అభివృద్ధి, ఎస్సీ, ఎస్టీ, ఒబిసి విభాగాలకు రూ.6,216 కోట్లు, ఢిల్లీ జల బోర్డుకు రూ.7,195 కోట్లు కేటాయించారు. ఢిల్లీలో ఓటు ఉండి ఇతర ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధిపొందని మహిళలకు మాత్రమే 'ముఖ్యమంత్రి మహిళా సమ్మాన్ యోజన' వర్తిస్తుందని ఆతిశీ స్పష్టం చేశారు. అలాగే ఆదాయ పన్ను చెల్లింపుదారులూ ఈ కొత్త పథకం ద్వారా లబ్ధి పొందలేరని తెలిపారు. ఈ యేడాది జనవరిలో వెలువడిన తుది ఓటర్ల జాబితా ప్రకారం ఢిల్లీలో 67,30,371 మంది మహిళా ఓటర్లు ఉన్నారు.

## పాకిస్థాన్ 24వ ప్రధానిగా షెహబాజ్ షరీఫ్ పదవీ స్వీకారం

**ఇస్లామాబాద్, మార్చి 4:** పాకిస్థాన్ 24వ ప్రధానిగా షెహబాజ్ షరీఫ్ సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. దేశాధ్యక్షుడు అరిఫ్ అల్వీ ఆ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి నవాజ్ షరీఫ్, మాజీ అధ్యక్షుడు అసిఫ్ అలీ జర్దారి, పీపీపీ ఛైర్మన్ బిలావాల్ భుట్టో హాజరయ్యారు. అధ్యక్ష భవనంలో ఈ ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది.



పీఎంఎల్-ఎన్, పీపీపీ మధ్య అధికారం కోసం డీల్ జరిగిన తర్వాతే ప్రధానికిగా షెహభాజ్ ప్రమాణం చేశారు. కొత్తగా దేశాధ్యక్ష బాధ్యతలను అసిఫ్ అలీ జర్దారి చేపట్టనున్నారు. గతంలోనూ షెహబాజ్ పాక్ ప్రధానిగా చేశారు. ఏప్రిల్ 2022 నుంచి ఆగస్టు 2023 వరకు ఆయన తొలిసారి ప్రధాని బాధ్యతలు నిర్వర్తించారు.

గతనెలలో జాతీయ అసెంబ్లీకి ఎన్నికలు జరిగిన నేపథ్యంలో ఇప్పుడు కొత్త ప్రభుత్వం ఏర్పడింది. ప్రధానిగా బాధ్యతలు చేపట్టే ముందు షెహబాజ్‌క గార్డ్ ఆఫ్ హానర్‌ను ఇచ్చారు.

# హైకోర్టు స్థలంలో ఆప్ కేంద్ర కార్యాలయం

## జూన్ నాటికి ఖాళీచేయాల్సిందేనన్న సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, మార్చి 4:** ఆమ్ ఆద్మీపార్టీ ఢిల్లీలోని కేంద్ర కార్యాలయాన్ని వెంటనే తరలించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. పార్టీ కేంద్రకార్యాలయం ఉన్న స్థలం హైకోర్టుకు కేటాయించిందని, జూన్15వ తేదీలోపు ఖాళీచేయాలని సూచించింది. ఒకవిధంగా చెప్పాలంటే ఆప్ హైకోర్టు స్థలాన్ని కబ్జాచేసినట్లుగానే భావించాల్సి ఉంటుందని, లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా జూన్‌వరకూ గడువు ఇస్తున్నట్లు వెల్లడించింది. ప్రత్యామ్నాయ స్థలం కోసం ఆమ్ ఆద్మీపార్టీ కేంద్ర భూమి అభివృద్ధి కార్యాలయాన్ని సంప్రదించాలని కోరింది. నాలుగువారాల్లోపు ఎల్‌అండ్ డిఒ కార్యాలయం కూడా ఆప్ దరఖాస్తునుపరిశీలించి తన నిర్ణయాన్ని తెలియజేయాలని కూడా చెప్పుతామని జస్టిస్ వైవిచంద్రచూడ్, జెబిపార్దీవాలా, మనోజ్‌మిశ్రాలతోకూడిన బెంచ్ స్పష్టంచేసింది. ఆభూమిలో ఇప్పటికీ కొనసాగేందుకుఆమ్ ఆద్మీపార్టీకి ఎలాంటి హక్కులు లేవని స్పష్టం చేసింది. ఫిబ్రవరిలో కోర్టు ఆప్ తమ భూమిని కబ్జాచేసినట్లు గుర్తించామని ఢిల్లీ హైకోర్టు విస్తరణ ప్రాజెక్టుకోసం ఈ స్థలాన్ని కేటాయించారని, అదనపు కోర్టు గదులు నిర్మించేందుకు నిర్ణయించారు. రౌస్ అవెన్యూ




కోర్టుకోసం కేటాయించిన స్థలం మౌలికవనరుల వేదికలను ఎలా తమ అధీనంలోకి తీసుకుంటారని, దేశవ్యాప్తంగా న్యాయవ్యవస్థ మౌలిక వనరులపైనా పరిశీలన చేస్తామని న్యాయమూర్తులు పేర్కొన్నారు. కోర్టు ఉత్తర్వులతో గతనెల 15వ తేదీ సమావేశం కూడా నిర్వహించింది. రెండునెలల్లోపు ఆ స్థలాన్ని ఖాళీచేస్తామని కూడా ప్రకటించింది. ప్రత్యామ్నాయ స్థలంచూపిస్తే వెంటనే ఖాళీచేస్తామని కూడా పార్టీపరంగా ప్రకటించింది. ఎవ్వరూ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోలేరని, ఒక రాజకీయ పార్టీ ఎలా ఇలా స్థలంలో కొనసాగుతుందని, అన్ని ఆక్రమణలను కూడా తొలగించాల్సిందేనని స్పష్టంచేసింది. హైకోర్టుకు వెంటనే ఈ స్థలాన్ని అప్పగించాలని, ప్రజాప్రయోజనాలకు ఈస్థలం వినియోగంలోకి రావాలని జస్టిస్ చంద్రచూడ్ అన్నారు. అన్ని సమస్యల పరిష్కారం కోసం ఢిల్లీప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పిడబ్ల్యుడి కార్యదర్శి, ఆర్థికశాఖ కార్యదర్శులు హైకోర్టు రిజిస్ట్రార్‌జనరల్‌తో సమావేశం నిర్వహించి పరిష్కరించాలని ఆదేశించారు. సొలిసిటర్‌జనరల్ తుషార్‌మెహతా ఈ సందర్భంగా ఆప్‌కు ప్రత్యామ్నాయ స్థలం ఎందుకు ఇవ్వాలని ప్రశ్నించారు. ఖాళీచేయాలంటే చేయమనండి మళ్లీ ఈ షరతులేమిటని ప్రశ్నించారు. దేశ రాజధానిలో ఆరు జాతీయ పార్టీలకు ప్రభుత్వం స్థలాలు కేటాయించిందని, ఆప్ కూడా స్థలం పొందే హక్కు ఉందని పార్టీ తరపున వాదించిన అభిషేక్‌మనుసింఘ్వి స్పష్టంచేసారు. అంతకుముందు వాదనల్లో సర్వోన్నత న్యాయస్థానం ఢిల్లీప్రభుత్వ వైఖరిని తప్పుపట్టింది. 2021 మార్చినెలలోనే మూడునాలుగుప్రాజెక్టులకు అనుమతులు మంజూరు చేసామని, అయితే వీటికి నిధులు విడుదల కావాల్సి ఉందన్నారు.

## నితిన్‌గడ్కరీకి తొలిజాబితాలో నో ఛాన్స్

### బిజెపిపై ఉద్ధవ్‌ఠాక్రే మండిపాటు

**ముంబై, మార్చి 4:** రానున్న లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసే 195 మంది అభ్యర్థుల్లో బిజెపి ప్రకటించిన తొలి జాబితాలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ పేరు లేకపోవడంతో బిజెపిపై శివసేన (యుబిటి) చీఫ్ ఉద్ధవ్‌ఠాక్రే మండిపడ్డారు. నితిన్ గడ్కరీ 2014 నుంచి నాగపూర్ లోక్‌సభ స్థానానికి ప్రాతినిథ్యం వహిస్తున్నారు. తొలిజాబితాలో నితిన్‌గడ్కరీకి చోటు కల్పించకపోవడం పట్ల కాషాయ పార్టీ తీరును ఠాక్రే ఎండగట్టారు. తొలి జాబితాలో గడ్కరీ పేరు లేకపోవడం తనను విస్మయానికి గురిచేసిందని అన్నారు. ఇక తన తండ్రి బాల్‌ఠాక్రే తలపెట్టిన ముంబై-పుణే ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణం పూర్తి చేయడంలో గతంలో నితిన్ గడ్కరీతో తాను పనిచేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఉద్ధవ్‌ఠాక్రే గుర్తు చేసుకున్నారు. ప్రతిపక్షాలను అణిచివేసే రాజకీయాలు తగవని ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర



హోంమంత్రి అమిత్‌షా తీరును ఉద్ధవ్‌ఠాక్రే ఎండగట్టారు. నకిలీ హామీలకు గ్యారంటీ అనే పేరు పెట్టి ప్రజలను మభ్యపెడుతున్నారని మండిపడ్డారు.

మరోవైపు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న బిజెపి నేత కృపాశంకర్ సింగ్‌ను అందలం ఎక్కించారని, మహారాష్ట్ర ప్రభుత్వం నేతలను ప్రాసిక్యూట్ చేసే తీరును ఇది ఎత్తిచూ పుతున్నదని శివసేన (యుబిటి) ఎంపి సంజయ్‌రౌత్ ఎద్దేవా చేశారు.

## ఇస్రో ఛైర్మన్ సోమనాథ్‌కు కేన్సర్!

### ఆదిత్యఎల్-1 ప్రయోగించిన రోజునే ఆయన రుగ్మత వెల్లడైనట్లు సమాచారం



**శ్రీహరికోట (తడ), మార్చి 4 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఛైర్మన్ ఎస్. సోమనాథ్ క్యాన్సర్ బారిన పడ్డారా ? ప్రసార మాధ్యమాలలో సోమవారం ఈ ఆసక్తికర సంఘటన వెలుగులోకి వచ్చింది. గత ఏడాది సెప్టెంబర్ 2న శ్రీహరికోట నుంచి పిఎస్ఎల్‌వి సి-57 రాకెట్ ద్వారా సూర్య పరిశోధనల కోసం ఆదిత్య ఎల్1 ఉపగ్రహాన్ని ప్రయోగించిన రోజే సోమనాథ్‌కు క్యాన్సర్ లక్షణాలు ఉన్నట్లు చెప్తున్నారు. తొలి సోలార్ మిషన్ చేపట్టిన రోజు సోమనాథ్ ఆరోగ్య సమస్యలతో చెన్నైకి వెళ్లి అక్కడ స్కానింగ్ చేయించుకున్నట్లు సమాచారం. ఆయన కడుపులో కణితి పెరిగినట్లు డాక్టర్లు తెలిపారని, రెండు రోజుల్లో నిర్ధారణ కావడంతో నెలరోజుల వ్యవధిలో ఆపరేషన్ కీమో థెరపి చేయించుకున్నట్లు సోమనాథ్ ఇటీవల తన సొంత మళయాళ ప్రాంతానికి చెందిన తార్మాక మీడియా హౌస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. అయితే ఆదిత్య ఎల్1 ప్రయోగం తర్వాత సోమనాథ్ ఆరోగ్యం కొంత దెబ్బతిన్నట్లు ఇస్రో వర్గాల్లో ప్రచారం ఉంది. అధికారికంగా ప్రస్తుతం ఆయనే నిర్ధారించారు. గత ఏడాది ప్రతిష్టాత్మకమైన చంద్రయాన్-3 ప్రాజెక్టు ప్రారంభం అనంతరం అనేక రోజుల పాటు ఆ పరిశోధనలతో ఒత్తిడికి గురైన సమయంలోనే సోమనాథ్ ఆరోగ్యం దెబ్బతిన్నట్లు పేర్కొంటున్నారు. అప్పట్లో ఆయన అనేక ఆలయాలకు వెళ్లి పూజలు చేశారు. చంద్రయాన్-3 ప్రపంచ రికార్డు సాధించడం, అనంతరం ఆదిత్య ఎల్1, ఇతర రాకెట్ల ప్రయోగాలను విజయవంతంగా చేపట్టిన ఇస్రో ఛైర్మన్ ఈ సంచలన నిజాన్ని ఇప్పుడు ప్రస్తావించారు. తమిళనాడులో మరో రాకెట్ ప్రయోగ కేంద్రాన్ని ఏర్పాటు చేసిన అనంతరం భారీ ఇస్రో ప్రాజెక్టులకు శ్రీకారంచుడుతున్న సమయంలో ఇస్రో వర్గాల్లో ఇది కలకలం రేపింది. ఆయన ప్రస్తుతానికి కోలుకున్నారని, అయితే పూర్తిస్థాయిలో ఆరోగ్యవంతులు కావాలని దేశ ప్రజలు కూడా ఆశిస్తున్నారు.



# సంక్షోభంలో నేపాల్ ప్రభుత్వం

## మాజీ ప్రధాని ఓలీతో కలిసి కొత్త ప్రభుత్వం: ప్రధాని ప్రచండ

**కాఠ్మండు, మార్చి 4:** భారత్ పొరుగుదేశమైన నేపాల్‌లో రాజకీయ సంక్షోభం కొనసాగుతోంది. ఈ క్రమంలో నేపాల్‌లో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి. నేపాల్ ప్రధాని ప్రచండ నేపాలీ కాంగ్రెస్ నుంచి విడిపోయిన తర్వాత మాజీ ప్రధాని ఓలీ పార్టీతో కలిసి కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు తెలుస్తోంది. ఓలి నేతృత్వంలోని సిపిఎన్- యుఎంఎల్ పార్టీతోపాటు, రబీ లామిచానే పార్టీ ఆర్ఎస్‌పి, జెఎస్‌పి, జన్మత్ పార్టీ ప్రచండ ప్రభుత్వంలో చేరనున్నాయి.

నేపాలీ ప్రధాని ప్రచండ నేపాలీ కాంగ్రెస్‌తో కలిసి ప్రభుత్వాన్ని నడుపుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కాస్త హెచ్చుతగ్గులు వచ్చినా ప్రభుత్వం పడిపోవచ్చు. ఇప్పటివరకు, నేపాల్‌లో మావోయిస్టు సెంటర్, నేపాలీ కాంగ్రెస్ సంకీర్ణ ప్రభుత్వం ఉంది. జాతీయ అసెంబ్లీ ఛైర్మన్ ప్రశ్నపై దేశంలోని రెండు ప్రధాన పార్టీల మధ్య దూరం పెరగడం ప్రారంభమైంది. ఫలితంగా ఈ కూటమిలో కొనసాగడంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

ప్రధానమంత్రి ప్రచండ నేపాలీ కాంగ్రెస్ నుంచి విడిపోయి మాజీ ప్రధాని ఓలీ పార్టీతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నారని సమాచారం. నేపాల్‌లో సాధారణ ఎన్నికలను నవంబరు 2022లో నిర్వహించారు. ఆ తర్వాత పుష్ప కమల్ దహాల్ 'ప్రచండ' డిసెంబరు 26, 2022న కఠ్మాండులో ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆ తర్వాత 2020, 2023 జనవరిలో రెండు కమ్యూనిస్ట్ పార్టీలు విచ్ఛిన్నమైన తర్వాత భాగస్వామ్యాన్ని ఏర్పరచుకోవడం ఇది మూడోసారి కావడం విశేషం.

# ఉదయనిధి స్టాలిన్‌పై సుప్రీం కోర్టు ఆగ్రహం

**న్యూఢిల్లీ, మార్చి 4:** తమిళనాడు మంత్రి ఉదనియధి స్టాలిన్‌పై సుప్రీం కోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. సనాతన ధర్మంపై చేసిన వ్యాఖ్యల కేసుకు సంబంధించిన ఆయన వేసిన ఓ పిటిషన్‌పై సోమవారం విచారణ జరిపింది కోర్టు. ఆ సమయంలో ఆయన తీరును తీవ్రంగా తప్పు బట్టిన సర్వోన్నత న్యాయస్థానం..పరిణామాలు ఎలా ఉంటాయో తెలిసి కూడ అలా మాట్లాడడం ఏంటి? అని ప్రశ్నించింది. తమిళనాడు సహా దేశ వ్యాప్తంగా ఆరు రాష్ట్రాలోలన తన వ్యాఖ్యలపై నమోదైన కేసులన్నింటిని ఒకేచోట విచారించేందుకు అనుమతించాలంటూ ఉదయనిధి స్టాలిన్ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. అయితే స్టాలిన్ పిటిషన్‌పై విచారణ చేపట్టి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన బెంజ్ ఉదనిధి స్టాలిన్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది.



'రాజ్యాంగం మీకు అందించిన ఆర్టికల్ 19(1)(ఎ)ను మీరే అగౌరవపర్చుకున్నారు. అలాగే.. ఆర్టికల్ 25 మతస్వేచ్ఛను కూడా మీరే ఉల్లంఘించుకు న్నారు. ఇప్పుడు మీ హక్కును రక్షించాలనంటూ మీరు ఆర్టికల్ 32 ప్రకారం హక్కులు భంగం కలిగినే సుప్రీం కోర్టును ఆశ్రయించడం. మీరు చేసిన వ్యాఖ్యలకు ఎలాంటి పరిణామాలు ఉంటాయో మీకు తెలియందా. మీరు సామాన్యులే కాదు. మీకు ఒక మంత్రి జరగబోయే పరిణామాలన్నీ కూడా మీకు తెలిసే ఉంటుంద్ది అని మందలించింది. ఎఫ్ఐఆర్‌లను ఒకే చోట విచారించే అంశంపై ఆయా రాష్ట్రాల హైకోర్టులను ఆశ్రయించాలని ఉదయనిది స్టాలిన్ తరఫు వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవారి అభిషేక్ మను సింఘ్వికి బెంచ్ సూచించి. అయితే..సింఘ్వీ వాదనలు వినిపిస్తూ.. ఇప్పటికే ఆయా హైకోర్టులను ఆశ్రయించామని గతంలో అమిష్ దేవగన్, అర్నాబ్ గోస్వామి, సుపూర్‌శర్మ, మొహహమ్మద్ జుబెర్ల్ కేసుల్లో నిందితు న్యాయస్థానాలు ఊరట కలిగించే అంశాన్ని ప్రస్తావించారు. దీంతో ఉదయనిది స్టాలిన్ పిటిషన్ పరిశీలిస్తామని చెబుతూ మార్చి 15కి వాయిదా వేసింది సుప్రీం కోర్టు.

# తమిళనాడులో రెండు స్కూళ్లకు బాంబు బెదిరింపులు

**కోయంబత్తూరు, మార్చి 4:** పద్మశేషాస్త్రి బాలభవన్ మిల్లీనియమ్ స్కూలుకు బాంబు బెదిరింపు వచ్చిందని పోలీసులు తెలిపారు. వాడవల్లి ప్రాంతంలో ఉన్న పిఎస్‌బిబి స్కూలుతోపాటు మదిపక్కమ్‌లో ఉన్న మరో ప్రైవేటు స్కూలుకు కూడా బాంబు బెదిరింపు వచ్చిందని పోలీసులకు ఫిర్యాదులు అందాయి. ఆదివారంరాత్రి పిఎస్‌బిబి మిల్లీనియమ్ స్కూలుకు ఈమెయిల్‌ద్వారా ఈ బెదిరింపు వచ్చింది. ఇదే ఈమెయిల్‌లో రెండో పాఠశాల పేరును కూడాప్రకటించింది. పిఎస్‌బిబి స్కూలుకు ఇటీవలి కాలంలో రెండోసారి బాంబు బెదిరింపు హెచ్చరికలు వచ్చాయి. కోయంబత్తూరుపోలీసులు ఇందుకోసం స్కూలు ప్రాంతానికి ఒక ప్రత్యేక బృందాన్ని పంపించారు. తెల్లవారుఝామున రెండు గంటలనుంచి కూడా తనిఖీలుప్రారంభించారు. అయితే ఎలాంటి అనుమానిత వస్తువులు లభించలేదు. ఈ సంఘటనతో విద్యార్థులు, తల్లితండ్రులు కూడా భయాందోళనలకు లోనయ్యారు. ప్రస్తుతం పరీక్షలు జరుగుతున్నాయి. 11వ తరగతి పరీక్షల సందర్భంగా ఇప్పటికే విస్తృత తనిఖీలుచేస్తున్నారు. గతనెలలో కూడా పరీక్షల సమయంలోనే 13 స్కూళ్లకు బాంబు బెదిరింపులు ఈమెయిళ్లద్వారానే వచ్చాయి. పోలీస్




బృందాలు, బాంబు తనికీ స్క్వాడ్‌లు పోలీస్ జాగిలాలను కూడా పాఠశాలలకు పంపించి తనిఖీలు చేయించారు. తర్వాత ఇది కేవలం బోగస్ బెదిరింపు కాల్ అని తేలింది. అయితే గ్రేటర్‌చెన్నై పోలీస్‌సైబర్‌క్రైమ్ విభాగంలో ఇందుకు సంబంధించి కేసును నమోదు చేసారు.

## అమెరికాలో విచక్షణా రహితంగా కాల్పులు: నలుగురు మృతి

**వాషింగ్టన్, మార్చి 4:** అమెరికాలోని కాలిఫోర్నియాలో బహిరంగంగా జరుపుకుంటున్న వేడుకగుర్తు తెలియని వ్యక్తులు జరిపిన కాల్పుల్లో నలుగురు మృతి చెందారు. మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసుల వివరాల ప్రకారం సెంట్రల్ కాలిఫోర్నియాలోని కింగ్ సిటీలో ఏర్పాటు చేసిన ఓ అవుట్‌డోర్ పార్టీకి పలువురు హాజరయ్యారు. అంతలోనే ముసుగులు ధరించి, కారులో చేరుకున్న ముగ్గురు దుండగులు ఒక్కసారిగా వారిపై కాల్పులకు తెగబడ్డారు. ఈ దాడిలో ముగ్గురు వ్యక్తులు అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయారు. తీవ్రంగా గాయపడిన నలుగురిని ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ ఓ మహిళ మృతిచెందారు. అనంతరం దుండగులు అదే కారులో పరారయ్యారు. సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. నిందులను పట్టుకునే దిశగా గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

## తృణమూల్ కాంగ్రెస్‌కు 'తపస్‌రాయ్' గుడ్‌బై!

**కలకత్తా, మార్చి 4:** మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్‌కు ఎదురు దెబ్బత గిలింది. ఆ పార్టీ సీనియర్ నేత 'తపస్ రాయ్' ఈ రోజు లోక్‌సభ ఎన్నికల షెడ్యుల్ ప్రకటనకు ముందే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు. జనవరిలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తన నివాసంపై దాడి చేసినప్పుడు పార్టీనాయకత్వం తనకు అండగా నిలవలేదని, పార్టీ పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. తపస్‌రాయ్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి, తన రాజీనామాను అసెంబ్లీ స్పీకర్‌కు సమర్పించానని, ఇప్పుడు నేను 'ఫ్రీబర్డ్' అని అన్నారు. తపస్ రాయ్ తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయడంతో ఆయన బీజేపీలో చేరతారా? లేదా మరేదైనా ప్రతిపక్ష పార్టీలో చేరతారా అనే దానిపై తీవ్రమైన ఊహాగానాలు వస్తున్నాయి.

## రామేశ్వరం కెఫే పేలుడు కేసుపై ఎన్ఐఎ దర్యాప్తు!

**బెంగళూరు, మార్చి 4:** బెంగళూరు బ్రూక్‌ఫీల్డ్‌లోని 'రామేశ్వరం కెఫే పేలుడు' కేసు దర్యాప్తులో కీలక పరిణామాలు చోటు చేసుకొన్నాయి. తాజాగా ఈ కేసును జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ)కు హోంశాఖ అప్పగిస్తూ సోమవారం నిర్ణయం తీసుకొంది. మరోవైపు బెంగళూరులో పోలీసు దర్యాప్తు బృందాలు నిందితుడు ఏ మార్గంలో కెఫేలోకి వచ్చాడు. బాంబు అమర్చిన తర్వాత ఎలా వెళ్లిపోయాడు అనే అంశంపై దృష్టిపెట్టాయి. ఇప్పటికే ఆ ప్రాంతంలోని దుకాణాలకు అమర్చిన సిసికెమేరాల రికార్డులను సేకరించాయి. అనుమానితుడు టోపీ పెట్టుకొని, కళ్లజోడు, కర్చీఫ్‌తో ముఖాన్ని కవర్ చేసుకొన్నట్లు గుర్తించారు. అతడు కెఫే సమీపంలోని రూట్ నంబర్ 500-డి బస్సు దిగినట్లు సిసి



కెమేరా దృశ్యాలను సంపాదించారు. పేలుడుకు దాదాపు గంట ముందు 12.56 సమయంలో అతడి కదలికలను గుర్తించారు. శనివారమే కెఫేలోని ఉన్న డిజిటల్ వీడియో రికార్డర్‌ను కూడా స్వాధీనం చేసుకొన్నారు. తాజాగా ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ మాట్లాడుతూ నిందితుడిని గుర్తించినట్లు వెల్లడించారు. అతడి వయస్సు 28-30 మధ్యలో ఉంటుందని త్వరలోనే అరెస్టు చేస్తామన్నారు. శివమొగ్గ, మంగళూరు పేలుళ్లకు దీనికి సంబంధం ఉండే అవకాశాలున్నాయని పోలీసులు అనుమానం వ్యక్తం చేసినట్లు తెలిపారు.

5-3pg6exHMNWJQE.qxd:5-3pg6exHMNWJQE.qxd 1/1/02 6:18 AM Page 1



# ఎన్నికల్లో 100 శాతం ఓటింగ్ నమోదు కావాలి

## ఓటింగ్ శాతం పెంచేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి

## ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఓటును ఉపయోగించుకోవాలి

## - కలెక్టర్‌ఎం.గౌతమి




**అనంతపురం, మార్చి 4 ప్రభాతవార్త బ్యూరో**
సార్వత్రిక ఎన్నికల్లో 100 శాతం ఓటింగ్ నమోదుకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఆదేశించారు. సోమవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో స్వీప్ యాక్టివిటీల్లో భాగంగా ఓటింగ్ శాతం పెంచడంపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎన్నికల కమిషన్ ఇచ్చిన సూచనల మేరకు జిల్లాలో ఓటింగ్ శాతం పెంచేందుకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఓటింగ్ శాతం పెంచడం అనే అంశాన్ని చాలా సీరియస్‌గా తీసుకోవాలన్నారు. స్వీప్ యాక్టివిటీల్లో భాగంగా కేటాయించిన షెడ్యూల్ మేరకు జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా ఇంతకు ముందు తక్కువ ఓటింగ్ నమోదైన చోట ఓటింగ్ శాతం పెంచేందుకు కృషి చేయాలన్నారు. ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో తక్కువ ఓటింగ్ నమోదైన మొదటి 10 పోలింగ్ స్టేషన్ల పరిధిలో అధికారులు పరిశ్రలన చేసి ఓటింగ్ శాతం పెంచేందుకు ఎలాంటి చర్యలు తీసు కుంటున్నారు అనేది తెలియ జేయాలన్నారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకూడదు అనే అంశంపై విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఓటు హక్కు కల్పించిన ప్రతి ఒక్కరూ కచ్చితంగా ఓటును ఉపయోగించుకోవాలని తెలపాలన్నారు. డిఆర్‌డిఏ, మెప్మా పరిధిలో మహిళా సంఘాల సభ్యులతో ఏ సమావేశం నిర్వహించినా ఓటు హక్కుపై అవగాహన కల్పించాలన్నారు. విద్యా సంస్థల్లో, పాఠశాలల్లో లిటరసీ క్లబ్‌లు ఏర్పాటు చేశామని, క్యాంపస్ అంబాసిడర్స్ ఏర్పాటు చేసి వారికి జాబ్ చార్ట్ ఇచ్చామని, క్యాంపస్ అబాసిడర్స్ టీచర్లు, వారి కుటుంబాలు, విద్యార్థులు ఓటు హక్కు నమోదు చేసుకున్నారా లేదా అనే చూడాలన్నారు. సంబంధిత రిటర్నింగ్ అధికారులు సోషల్ మీడియా టీంలను ఏర్పాటు చేసుకొని ఇన్‌స్ట్రాగ్రామ్, ఫేస్‌బుక్, ట్విట్టర్ అకౌంట్స్ ప్రారంభించాలని, ఓటింగ్ శాతం పెంచడం, ఓటు వేయడంపై విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఆర్టిసి అధికారులు బస్సుల వెనకాల ఓటు వేయడంపై పోస్టర్లను అతికించాలని, బస్టాండ్‌లో ఆడియో విజువల్స్, స్క్రోలింగ్ ఇవ్వాలన్నారు. జిల్లాలోని గుత్తి, గుంతకల్లు తదితర రైల్వే స్టేషన్లలో టివిలలో ప్రచారంచేయాలని, హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలన్నారు. మున్సిపల్ కార్పొరేషన్‌లలో కూడా ఎలక్షన్ హోర్డింగ్స్ పెట్టాలన్నారు. ప్రైవేట్, జూనియర్ కళాశాలల్లో, పాఠశాలల్లో పిల్లల్లో అవగాహన తీసుకురావాలని, వారు వారి తల్లిదండ్రుల్లో అవగాహన తీసుకువచ్చేందుకు అవకాశం ఉంటుందని, స్వీప్ యాక్టివిటీల కింద పోస్టర్లను వేయాలన్నారు. ఆల్ ఇండియా రేడియోలో కూడా ఎన్నికల ఓటింగ్‌పై ప్రచారం చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో మాల్‌ప్రాక్టీస్ ఎక్కడైనా జరుగుతున్న సమాచారం అందించాలన్నారు. ట్రాన్స్ జెండర్స్, సెక్సువల్ వర్కర్స్‌ను గుర్తించి వారి చేత ఓటు వేయించాలన్నారు. పోలింగ్‌బూత్ వారీగా అవగాహన కల్పించాలని, అర్బన్ ప్రాంతాల్లో ఓటింగ్ తక్కువ ఉన్న చోట ఓటు వేయడంపై అవగాహన మరింత పెంచాలన్నారు. జిల్లాకు కేటాయించిన ఐకాన్‌తో మాట్లాడి ఓటింగ్ నమోదుపై అవగాహన కల్పించాలన్నారు. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే వారిని గుర్తించి వారి చేత ప్రచారం చేయాలన్నారు. ఎన్నికల కమిషన్ సూచనలు పాటించి జిల్లాలో ఓటింగ్ శాతం పెంచడంపై అన్ని విధాలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ లలితా భాయి, డ్వామా పిడి వేణుగోపాల్‌రెడ్డి, డిఆర్‌డిఏ పిడి నరసింహారెడ్డి, మెప్మా పిడి విజయలక్ష్మి, ఈఆర్‌ఓలు జి.వెంకటేష్, రాణి సుస్మిత, వి.శ్రీనివాసులురెడ్డి, కరుణకుమారి, రాంభూపాల్‌రెడ్డి, వి.శ్రీను, వసంతబాబు, డివిఈఓ వెంకటరమణనాయక్, డిపిఓ ప్రభాకర్‌రావు, ఆకాశవాణి కేంద్రం ప్రోగ్రాం అధికారి నాగేశ్వరరెడ్డి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వరదాపురం సూరి-పరిటాల వర్గీయుల మధ్య ఘర్షణ

## - సూరి వర్గానికి చెందిన 15 నుంచి 20 వాహనాలు ధ్వంసం

## - పరిటాల వర్గానికి చెందిన ఐదు వాహనాలు ధ్వంసం

**ధర్మవరం రూరల్, మార్చి 4 ప్రభాతవార్త**
మండల కేంద్రమైన బత్తలపల్లిలో ధర్మవరం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ వర్గీయులు, ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ వర్గీయుల మధ్య ఘర్షణ చోటు చేసుకోవడంతో ఇరు వర్గాలకు చెందిన 20 నుంచి 25 వాహనాలు ధ్వంసం అయ్యాయి. సోమవారం తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో చంద్రబాబునాయుడు అధ్యక్షతన పెనుకొండ సమీపాన జరిగే రా కదలిరా బహిరంగ సభకు ధర్మవరం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ, టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ పోటాపోటీగా వాహనాలను ఏర్పాటు చేయడంతో ఉద్రిక్తతలకు దారి తీసింది. పరిటాల శ్రీరామ్‌కు ధీటుగా వరదాపురం సూరి కూడా బహిరంగ సభకు నియోజకవర్గ వ్యాప్తంగా తమ తమ వర్గీయులను తరలించడానికి వందలాది వాహనాలను ఏర్పాటు చేయడంతో ఘర్షణ వాతావరణం తలెత్తింది. ముదిగుబ్బ, తాడిమర్రి మండలాల నుంచి బత్తలపల్లి మీదుగా చంద్రబాబు బహిరంగ సభకు వెళ్తున్న వరదాపురం సూరికి చెందిన వాహనాలను అడ్డుకునే ప్రయత్నంలో బత్తలపల్లి కూడలిలో ఘర్షణ చోటు చేసుకుంది. వరదాపురం సూరి వర్గీయులకు చెందిన పలు వాహనాలను పరిటాల వర్గీయులు ధ్వంసం చేశారు. పరిటాల వర్గీయుల దౌర్జన్యం నశించాలంటూ వైసీపీ కోవర్ట్ పరిటాల డౌన్‌డౌన్ అంటూ బత్తలపల్లి కూడలిలో వరదాపురం సూరి వర్గీయులు నిరసనకు దిగారు. కూడలిలో అరుపులు, కేరింతలతో, కవ్వింపు చర్యలతో యుద్ధ వాతావరణం నెలకొంది. ఒకానొక సమయంలో టిడిపి కార్యాలయం వద్ద గుమిగూడిన పరిటాల వర్గీయులతో తలపడటానికి ఈలలు వేస్తూ అరుపులతోదూసుకెళ్లడంతో పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. అదే సమయంలో బత్తలపల్లికి చెందిన పరిటాల వర్గీయుల వాహనం రావడంతో వరదాపురం సూరి వర్గీయులు ధ్వంసం చేశారు. చంద్రబాబునాయుడు బహిరంగ సభకు తాము వెళ్తే తప్పేమిటంటూ సూరి వర్గీయులు ప్రశ్నించారు. ఎవరి అభిమానం వారిదని, గోనుగుంట్ల సూర్యనారాయణ అభిమానులమైన మేము ధర్మవరం నియోజకవర్గం నుంచి వందలాది వాహనాల్లో తరలి వెళ్తుండడంతో ఓర్వలేక పరిటాల వర్గీయులు దౌర్జన్యానికి పాల్పడ్డారంటూ విమర్శించారు. అదే సందర్భంలో పరిటాల వర్గీయులు మాట్లాడుతూ.. వరదాపురం సూరి వర్గీయులు ఉద్దేశ పూర్వకంగానే పార్టీ కార్యాలయం వద్దకు రాగానే రెచ్చగొట్టేలా ప్రవర్తించారంటూ విమర్శించారు.




ఇరు వర్గాల ఘర్షణలో ధ్వంసమైన వాహనాలు

ఇరు వర్గాలకు చెందిన దాదాపు ఆరు మందికి స్వల్ప గాయాలయ్యాయి. ఇరువర్గాలకు చెందిన వాహనాలకు తీవ్ర నష్టం వాటిల్లింది. బత్తలపల్లి సిఐ, ఎస్ఐ, పోలీస్ సిబ్బంది చంద్రబాబు బహిరంగ సభ బందోబస్తుకు వెళ్లడంతో ఏఎస్ఐ, ముగ్గురు పోలీస్ సిబ్బందితో ఉద్రిక్తతలను అడ్డుకునే ప్రయత్నం చేశారు. ముదిగుబ్బ, ధర్మవరం టౌన్ సిఐలు యతీంద్ర, సుబ్రహ్మణ్యం తమ సిబ్బందితో బత్తలపల్లికి చేరుకుని ఇరు వర్గాలను చెదరగొట్టారు. విషయం తెలియగానే చంద్రబాబు బందోబస్తుకు వెళ్లిన బత్తలపల్లి ఎస్సై శ్రీనివాసులు తమ సిబ్బందితో టిడిపి కార్యాలయం వద్ద బత్తలపల్లి కూడలిలోను ఇరు వర్గాలు లేకుండా పంపించి వేయడంతో సమస్య సద్దుమణిగింది. ప్రస్తుతానికి ప్రశాంతంగా ఉన్న ఇరు వర్గాల మధ్య నెలకొన్న ఘర్షణ వాతావరణం ఎటు దారి తీస్తుందోనని ఇరు వర్గాలకు చెందిన వర్గీయులు ఆందోళన చెందుతున్నారు.

# మన గ్యాస్ మనకే దక్కాలని అఖిలపక్షం పోరాటం

## - మత్స్యకారులకు నష్టపరిహారం చేయవలసిందే - లేకుంటే పనులు జరగనివ్వం - అఖిలపక్ష నాయకుల డిమాండ్



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి 4, ప్రభాతవార్త :** కాకినాడ సముద్ర తీర ప్రాంతంలో పడిన చమురు గ్యాస్ మన ఆంధ్రప్రదేశ్‌కే దక్కాలని గ్యాస్ వెలికితీత కారణంగా నష్టపోతున్న మత్స్యకారులకు నష్టపరిహారం అందించాలని కోరుతూ కాకినాడ జిల్లా అఖిలపక్ష పార్టీల బృందం సోమవారం జిల్లా కలెక్టర్ కృతికా శుక్లాను కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది. అనంతరం పాత్రికేయులను ఉద్దేశించి కాకినాడ జిల్లా అభివృద్ధి పోరాట కమిటీ చైర్మన్, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా కాకినాడ సముద్ర తీర ప్రాంతంలో ఓఎన్జిసి చమురు గ్యాస్ నిక్షేపాల కోసం సముద్ర గర్భంలో ప్రతిపాదించిన సీసీమిక్ సర్వే కాకినాడ మత్స్యకారులకు తీవ్ర నష్టం జరుగుతుందని ఈ సర్వే జరిగే సమయంలో కాకినాడ మూడు దిక్కుల 500 చదరపు కిలోమీటర్ల పరిధిలో మత్స్యకారులు వేటకు వెళ్ళనివ్వకుండా నియంత్రించాలని ఇప్పటికే ఓఎన్జిసి సంస్థ మత్స్యకారులకు లేఖ ఇచ్చిందన్నారు. సముద్రన్నే నమ్ముకున్న మత్స్యకారులు వారి జీవన ఉపాధి దెబ్బతింటుందని వారన్నారు. ఇలాంటి సమయంలో మత్స్యకారులకు నష్ట పరిహారం అందజేయాలని వారన్నారు. గంగమ్మ తల్లిని నమ్ముకున్న మత్స్యకారులకు ప్రభుత్వం తగిన నష్టపరిహారం చెల్లించాలని ఆయన అన్నారు. ఓఎన్జిసి ద్వారా చమురు గ్యాస్ తీసి పైప్‌లైన్ ద్వారా తరలిస్తే మరలా తీసుకువెళ్తే ఆంధ్రప్రజలు తీవ్రంగా నష్టపోతారని, ప్రమాదాలు జరిగితే ఆంధ్ర ప్రజలకు నష్టం అని లాభాలు మాత్రం బడా కార్పొరేట్‌లకా అంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మత్స్యకారు కుటుంబాలకు న్యాయం చేయకపోయనా, ఆంధ్రప్రదేశ్‌కు రావాల్సిన వాటా దక్కకపోయినా ఒక్క పైపులైను పనులు ప్రారంభం కాకుండా అఖిలపక్ష ఆధ్వర్యంలో అడ్డుకుంటామని మధు అన్నారు. టిడిపి నగర అధ్యక్షులు వీరేంద్ర, తుమ్మలపల్లి బాబు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్లిపూడి రామచంద్రమూర్తి, జనసేన నాయకులు సుంకర రమేష్, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు కృష్ణమోహన్, ఆర్పీఐ జాతీయ కార్యదర్శి పిట్ట వరప్రసాద్, సిపిఐ జిల్లా కార్యదర్శి కామిరెడ్డి బోడకొండ మాట్లాడుతూ కేజీ బేసిన్ చమురులో 12వ ఆర్థిక సంఘం సిఫార్సు వరకు 50 శాతం వాటా ఇవ్వాలని కాకినాడ సముద్ర తీర ప్రాంతంలో గ్యాస్ వెలికితీత కారణంగా వేట నిషేదానికి గురై నష్టపోతున్న మత్స్యకారులకు నష్టపరిహారం అందించి ఉపాధి కల్పించాలని కాకినాడ ప్రజలకు అతి తక్కువ ధరకు ఇంటింటా గ్యాస్ సరఫరా చేయాలని వారన్నారు. కాకినాడ 30 కిలోమీటర్ల దూరంలో సముద్ర గర్భం నుండి 2024 జనవరి 7న ముడి చమురు ఉత్పత్తి ప్రారంభమైందని ఈ విలువ సుమారు కొన్ని లక్షల కోట్లు మించి ఉంటుందని వారన్నారు. ఈ చమురు నిక్షేపాలు మన రాష్ట్రానికి 50శాతం వాటా ఇస్తే రాష్ట్రం సర్వముఖాభివృద్ధిగా మారుతుందని ముఖ్యంగా కాకినాడ జిల్లా రూపురేఖలు మారిపోతాయని అదేవిధంగా లీటర్ పెట్రోల్ పది రూపాయలు గ్యాస్ సిలిండర్ వంద రూపాయలకే ఇవ్వచ్చని ఇంటింటికి గ్యాస్ సరఫరా చేయవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ మత్స్యకార సంఘం జేఏసీ చైర్మన్ సైకం రాజశేఖర్, పిసిసి మెంబర్ ఆకుల వెంకటరమణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దాట్ల గాంధీరాజు, తాళ్లూరి రాజు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్, పెద్దిరెడ్ల సత్యనారాయణ, పిఎస్ నారాయణ, టిఎన్‌టియుసి నాయకులు గదులు సాయిబాబా, ఏటిమొగ మత్స్యకార నాయకులు అద్దటి శివ, వలమాటి పెద్ద ధర్మారావు, సంగడి వీరబాబు, ఈ కార్యక్రమానికి పౌరు సంక్షేమ సంఘం కన్వీనర్ దుసర్లపూడి రమణ రాజు సంఘీభావం తెలియజేశారు.

# ఐదుగురిని బలిగొన్న అతివేగం

## - మృతుల్లో ముగ్గురు చిన్నారులు

## - వనపర్తి జిల్లా కొత్తకోట జాతీయ రహదారిపై అర్ధరాత్రి ఘటన

## - మృతులంతా ఒకే కుటుంబానికి చెందిన కర్ణాటక వాసులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, కొత్తకోట మార్చి 4, ప్రభాతవార్త :** అతివేగం, నిద్రమత్తు ఐదుగురిని ప్రాణాలను బలిగొన్నది. వివరాల్లోకి వెళ్తే..వనపర్తి జిల్లా కొత్తకోట టెక్కలయ్య దర్గా సమీపంలోని జాతీయ రహదారిపై సోమవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురు దుర్మరణం చెందగా మరో ఏడు మందికి గాయాలయ్యాయి. కర్ణాటక రాష్ట్రంలోని బల్లారి జిల్లా బసవన్నకుంట గ్రామానికి చెందిన ఆలీ కుటుంబ సభ్యులు మొత్తం 12 మంది కారులో హైదరాబాద్‌కు బయలుదేరారు. మార్గమధ్యంలో తెల్లవారుజామున రెండున్నర గంటల సమయంలో కొత్తకోట బైపాస్ సమీపంలో టెక్కలయ్య దర్గా వద్ద డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తగా నడిపి చెట్టుకు ఢీకొట్టడంతో ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందారు. సంఘటనలో ఫాతిమాబి (85)అబ్దుల్ రహమాన్(65), బస్ర(2), మర్యాబి,(5), వసిత రఫిల్ (7) నెలల పాప మృతి చెందగా, షాజహాన్ బేగం,అబిబ్ హసన్, హూస్సేన్ అని,ఖురిమున్నిసా,షఫీ వాహనం నడుపుతున్న ఆలీకి తీవ్రగాయాలు కాగా మరొకరు ప్రమాదం నుండి బయటపడ్డారు. సమాచారం అందుకున్న కొత్తకోట పోలీస్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులకు వనపర్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలించారు. సోమవారం హైదరాబాద్‌లో పెళ్లిచూపులు జరగవలసి ఉండడంతో వారు తమ వాహనంలో బయలుదేరి మార్గమధ్యంలో ప్రమాదానికి గురయ్యారు. ఘటన స్థలాన్ని ఎస్పీ రక్షిత కె మూర్తి సందర్శించి విచారించారు. నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేసి నిండు ప్రాణాలను బలి తీసుకుంటున్న డ్రైవర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



ప్రసంగిస్తున్న టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు

# అనంత రైతులకు చంద్రబాబు హామీలు

## - బత్తలపల్లిలో వరదాపురం సూరి, పరిటాల శ్రీరామ్ మద్దతు దారులు ఘర్షణ - వాహనాలు ధ్వంసం

**అనంతపురం, మార్చి 4 ప్రభాతవార్త బ్యూరో** ఉమ్మడి అనంతపురం జిల్లా రైతులకు టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు హామీలు గుప్పించారు. తేదేపా అధికారంలోకి వస్తే ఏం చేస్తాడన్నది కూడా పెనుకొండ సభలో వెల్లడించారు. ఒకవైపు టిడిపి హయాంలో జరిగిన అభివృద్దిని ప్రస్తావిస్తూ మళ్లీ టిడిపి అధికారంలోకి వస్తే ఏం చేయబోతానన్నది కూడా ప్రకటించడం గమనార్హం. అనంత రైతులు సోలార్‌ను ఉత్పత్తి చేస్తే సోలార్ పంపు సెట్లను ఉచితంగా ఇస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు. సాగునీటి పరంగా టిడిపి హయాంలో హంద్రీనీవాకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చానని, డిటిపి, బైరవాని తిప్ప ప్రాజెక్టు తదితర నీటి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు సాగునీటి సౌకర్యాలను పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. సాగునీటి పరంగా రాయలసీమను సస్యశ్యామలం చేసేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. పెనుకొండ సభలో వాలెంటీర్లను కొనసాగిస్తామని తాము కూడా ఇంటింటికీ పెన్షన్లు పంపిణీ చేస్తామని చంద్రబాబు చెప్పడం విశేషం. పెనుకొండ సభలో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు పాల్గొంటున్నాడని భారీ ఎత్తున జన సమీకరణ చేసేందుకు ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్, మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్య నారాయణలు పోటీ పడ్డారు. బత్తలపల్లిలోని ధర్మవరం రోడ్డులో ఇటీవల పరిటాల శ్రీరామ్ టిడిపి కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ముదిగుబ్బ వైపు నుంచి గోనుగుంట్ల సూర్యనారాయణ మద్దతు దారులు ప్రత్యేక వాహా నాల్లో చంద్ర బాబు సభకు వెళ్తుండగా బత్తల పల్లి ధర్మ వరం రోడ్డులో ఏర్పాటు చేసిన టిడిపి కార్యాలయం వద్ద ఇరు వర్గాలకు చిన్నపాటి సంఘటన జరిగింది. ఇరు వర్గాలు కవ్వింపు చర్యలకు పాల్పడి వాహనాల అద్దాలను ధ్వంసం చేసుకున్నారు. దాదాపు 20 వాహనాల అద్దాలు పగలగా, నాలుగైదు వాహనాలు పెద్ద ఎత్తున దెబ్బతిన్నట్లు తెలియవచ్చింది. ఈ సంఘటనలో మీది తప్పంటే మీది తప్పని వాదించుకోవడం గమనార్హం. ధర్మవరం స్థానం నుంచి ఎన్నికల బరిలో దిగాలని ఓవైపు గోనుగుంట్ల సూర్యనారాయణ, మరోవైపు పరిటాల శ్రీరామ్ తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్న సమయంలో ఈ సంఘటన జరగడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది ఇదిలా ఉండగా పెనుకొండలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి టిడిపి నాయకులు తరలి వచ్చారు. సభలో జనసేన నాయకుడు చిలకం మధుసూధన్‌రెడ్డి, టిడిపి అధినేత చంద్రబాబునాయుడు కాళ్లకు దండం పెట్టడం కనిపించింది. సభలో తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి, చంద్రబాబును శాలువాకప్పి సన్మానించగా, టిడిపి అభ్యర్థిత జస్మిత్‌రెడ్డి వెండి ప్లేటును జ్ఞాపికగా అందజేయడం కనిపించింది. ఈ సభలో పాల్గొన్న వారి పేర్లను పరిశీలిస్తే.. హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ, శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు బి.కె.పార్థసారధి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్, కదిరి టిడిపి ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్, పెనుకొండ టిడిపి అభ్యర్థి సబిత, జనసేన నాయకులు చిలకం మధుసూదన్‌రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు జెసి దివాకర్‌రెడ్డి, మాజీ మంత్రులు కాలవ శ్రీనివాసులు, పరిటాల సునీత, మాజీ ఎ మ్మెల్యేలు జెసి ప్రభాకర్‌రెడ్డి, వైకుంఠం ప్రభాకర్‌చౌదరి, జితేంద్రగౌడ్, ఈరన్న, కందికుంట వెంకట ప్రసాద్, మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, తాడిపత్రి టిడిపి అభ్యర్థి జెసి అస్మిత్‌రెడ్డి, మడకశిర టిడిపి అభ్యర్థి డాక్టర్ సునీల్, శింగనమల టిడిపి అభ్యర్థి బండారు శ్రావణి, కళ్యాణదుర్గం టిడిపి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు, టిడిపి నాయకులు శ్రీధర్‌చౌదరి, గడ్డం సుబ్రహ్మణ్యం, విజయ్‌కుమార్, నరసనాయుడు, వెంకట శివుడు యాదవ్ తదితరులు హాజరయ్యారు.

# మానవ మనుగడకు చిత్రకళలు దర్పణం

## రామకృష్ణమిషన్ కార్యదర్శి స్వామి నిశ్చలానంద

**విజయవాడ, మార్చి 4, ప్రభాతవార్త :** మానవమనుగడకు ఎం .ఎస్.మూర్తి చిత్రకళలు దర్పణంగా నిలుస్తాయని రామకృష్ణమిషన్ కార్యదర్శి స్వామి నిశ్చిలానంద పేర్కొన్నారు. ఆంధ్రాఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో విజయావాడ మూత్యాలంపాడులోని లలితకళా ఆర్ట్స్ గ్యాలరీలో సోమవారం ఉదయం ఎం.ఎస్.మూర్తి చిత్రకళాప్రదర్శనను నిశ్చిలానంద ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ లలితకళలు మానవ అభ్యుదయానికి శాంతి సహనములకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. మానవ సమాజానికి లలితకళల అవశ్యకత ఉందన్నారు. వీటిని సంరక్షించుకోవాల్సిన బాద్యత ప్రభుత్వంతోపాటు ప్రతిఒక్కరిపై ఉందన్నారు. ప్రతి ఒక్కరిలో కళాకారుడు ఉంటాడని ఆకళను బయటకు తీసుకురావటానికి తగు విధంగా ప్రయత్నించాలని సూచించారు. అకాడమి కార్యదర్శి మంచిరాజు సాయిబాబు మాట్లాడుతూ చిత్రకళకు ఎం.ఎస్.మూర్తి అందించిన సేవలును కొనియాడారు. ప్రముఖ చిత్రకారుడు ఉస్మాన్‌ఖాన్, కార్టూనిస్ట్ 64 కళలకామ్ సంపాదకుడు కళాసాగర్‌ను ఈసందర్భంగా అక్షరమాలతో ఘనంగా సత్కరించారు. వివిద కళాశాలల్లో జరిగిన చిత్రకళల పోటీల్లో విజేతలకు బహుమతులు అందచేసారు. ఈకార్యక్రమంలో బెజవాడ పాపారావు, యలమంచిలి అంజనీ, సామాజికవేత్త సన్నాలు సత్యన్నారాయణ, అకాడమీ సిబ్బంది పాల్గొన్నారు.

# విశ్వహిందీపరిషత్ జాతీయ అధ్యక్షుడుగా యార్లగడ్డ లక్ష్మీప్రసాద్



**విజయవాడ, మార్చి 4, ప్రభాతవార్త :** ప్రపంచ వ్యాప్తంగా హిందీ విని యోగంలో అగ్రభాగాన ఉన్న విశ్వహిందీపరిషత్ జాతీయ అధ్యక్షునిగా మన రాష్ట్రానికి చెందిన అచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్‌ను నియమించారు. ఈసంస్థ వివిధ దేశాల్లో హిందీభాష ద్వారా భారతీయ సంస్కృతి సంప్రదాయాలను వ్యాపింప చేసేందుకు కృషిచేస్తుంది. మన దేశంలోని ప్రాంతీయ భాషలన్నిటిని సమన్వ యం చేస్తూ హిందీ శబ్దశక్తిని పెంచటం ద్వారా భాషాపరంగా జాతీయ సమైఖ్యతను సాధించటం ఈసంస్థ ప్రధాన లక్ష్యం. ఈ లక్ష్యాలను నెరవేర్చేందుకు హిందీయే తరుడైన లక్ష్మీప్రసాద్‌ను రెండేళ్ళ కాలానికి ఈ పదవిలో నియమించారు. యార్ల గడ్డ మన దేశంలో తెలు గు, హిందీ భాషల వ్యా ప్తికి చేస్తున్న కృషికి గుర్తింపుగా ఈపదవి ఆయనకు దక్కింది. యార్లగడ్డను అధ్యక్షునిగా నియమిస్తూ విశ్వ హిందీపరిషత్ కార్యవర్గం ఏకగ్రీవంగా తీర్మానించింది.

# ఇంద్రకీలాద్రిలో శివరాత్రికి ఏర్పాట్లు

**ఇంద్రకీలాద్రి, మార్చి 4, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయంలో ఈనెల 8న శివరాత్రి సందర్భంగా ఆలయ ఇఓ కెఎస్ రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 6 బుధవారం ఉదయం శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల ఉత్సవర్లకు మంగళస్నానములు, వధూవరులుగా అలంకరిచుట, సాయంత్రం 4 గంటలకు విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనం, అంకరార్పణ, కలశస్థాపన, అగ్ని ప్రతిష్టాపన, మండపారాధన, ధ్వజారోహణం, బలిహరణ, హారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వినియోగం వుంటాయన్నారు. 7వ తేదీ గురువారం నాడు మండపారాధన, ఔపోసనలు, బలిహరణ, మూలమంత్ర హవనము, హారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వినియోగం, 8వ తేదీ శుక్రవారం శివరాత్రి నాడు త్రికాల అభిషేకములు, రాత్రి 9.30 గంటలకు మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, 12.30 గటలకు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల కళ్యాణోత్సవం నిర్వహిస్తామన్నారు. ఈనెల 9న ఉదయం 8 గంటలకు మండపారాధన, ఔపోసనలు, బలిహరణ, మూలమంత్ర హవనము, సదస్యం, వేదస్వస్తి, , తీర్థప్రసాద వినియోగం, రథోత్సవం నిర్వహిస్తామన్నారు. 10వ తేదీన ఉదయం పూర్ణాహుతి, ధాన్యకోట్నోత్సవం, వసంతోత్సవం, అనంతరం దుర్గాఘాట్‌నందు అవభృథోత్సవం, సాయంత్రం 6.30 గంటలకు ధ్వజారోహణం, 11వ తేదీ సాయంత్రం 7 గంటలకు ద్వాదశ ప్రదక్షణలు, అనంతరం పవళింపు సేవ, పుష్పయాగ శయనోత్సవం, 12వ తేదీన మంగళవారం నుండి 13వ తేదీ బుధవారం వరకు రాత్రి 8 గంటకు పవళింపు సేవలు నిర్వహిస్తామని కార్యక్రమాల్లో పాల్గొనాలనుకున్న బక్తులు రు.1116 ల టికెట్‌కొనుగోలు చేసి పాల్గొనాలన్నారు. 9వ తేదీ రథోత్సవం సందర్భంగా సాయంత్రం 3.30 గంటలకు శ్రీ మల్లేశ్వర స్వామివారల ఆలయంనుండి శ్రీ స్వామి అమ్మవార్ల ఊరేగింపు రథోత్సవం కనకదుర్గానగర్, రథం సెంటర్, కెనాల్‌రోడ్డు లో నిర్వహిస్తామన్నారు. తిరిగి అక్కడినుండి ఆలయంకు చేరుకున్న తరువాత శ్రీ స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తామన్నారు.



దాతలకు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

దుర్గమ్మ ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి హైదరాబాద్‌కు చెందిన లక్కిరెడ్డి సుదా మరియు కుటుంబ సభ్యులు రు.1లక్షను విరాళంగా సోమవారం చైర్మన్ కర్నాటి రాంబాబుకు అందించారు. అలాగే హైదరాబాద్‌కు చెందిన పర్వతరెడ్డి తేజదీప్ రు.1,00,001ల విరాళాన్ని అధికారులకు అందజేయగా వారికి దుర్గమ్మ దర్శనం, ప్రసాదం, శేషవస్త్రం లను అందించారు. వేదాశీర్వచనాలను వేదపండితులు వారికి అందించారు.

# బ్రహ్మోత్సవాలలో ఏడు వారాల నగలతో అమ్మవారికి ప్రత్యేకాకర్షణ

**శ్రీకాళహస్తి, మార్చి 4 ప్రభాతవార్త** ఏడాది పొడవునా బ్యాంకు లాకర్లలో కునుకు తీసే స్వామి అమ్మవార్ల ఏడు వారాల నగలు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలంటే వెలుగు చూస్తాయి. వాటితో అలంకరించటం విగ్రహాలకే ప్రత్యేకత సంతరించుకుంటుంది. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో కైలాసనాథునికి రాజులు చేయించిన విలుక కట్టలలేని, కోట్ల రూపాయల విలువ కల్గిన నగలతో ముస్తాబు చేయనున్నారు. ఈ మేరకు ఆలయ ఇఓ ఎస్‌వి నాగేశ్వరరావు,బాధ్యులు రాజేష్‌గురుకుల్, సూరి గురుకుల్,అకౌంటెంట్ యుగంధర్,బాలాజి బ్యాంకులోంచి ఏడు వారాల నగల్ని బయటకు తీసారు. వాటిని అలంకార గురుకుల్స్‌కు అప్పగించారు. 1999లో అప్పటి ట్రస్టుబోర్డు చైర్మెన్ కొండుగారి శ్రీరామమూర్తి మొదటి సారి లాకర్లలోని నగల్ని బయటికి తీయించి భక్తులకు చూపించారు. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించి రాజులు పరిపాలించిన కాలంలో ఏడు వారాల నగలు విలువ కట్టలేనివి అందించారు. ఈ నగలు మిరాసి ఉన్నంత కాలం ఆలయ ప్రధానార్చకుల చేతుల్లో ఉండేవి. 1984 తరువాత ఈ నగల్ని దేవస్థానంకు అప్పగించారు.అలాగే శ్రీకాళ హస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న ప్రసన్న వరదరాజస్వామి ఆలయానికి సంబంధించి కూడా కోట్ల విలువ చేసే ఏడు వారాల నగల్ని రాజులు బహుకరించారు. అయితే మిరాసి విధానం రద్దు అయిన తరువాత వీటిని దేవస్థానం స్వాధీనం చేసుకుంది. వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరచారు. 1998 వరకు ఈ నగలకు సంబంధించి భక్తులకు జనానికి తెలియదు. ఆ సంవత్సరం ధర్మకర్తల మండలి చైర్మెన్‌గా ఉన్న కొండుగారి శ్రీరామమూర్తి చొరవ చూపి బ్యాంకు లాకర్లో మూలుగుతున్న కోట్ల విలువ చేసే బంగారు ఆభరనాల్ని బయటకు తీసారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
మంగళవారం, 5 మార్చి, 2024




# కోరమండల్ సౌజన్యంతో రూ.పది లక్షలతో వాటర్‌ప్లాంట్

శ్రీహరిపురంలో రూ.22లక్షలతో జీవీఎంసీ హైస్కూల్ తరగతి గదులు -శంకుస్థాపన చేసిన ఆడారి ఆనంద్‌కుమార్





8లో

# దేవరాపల్లి సమాజానికి మరో బహుమతి

## 90లక్షల నిధులతో ఆడిటోరియం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన : డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు



విశాఖపట్నం, మార్చి 4, ప్రభాతవార్త

ఇప్పటికే మెరుగైన రోడ్లు రవాణా వ్యవస్థ పార్కు నిర్మాణం బస్ స్టాప్ ఆధునీకరణ, రోడ్ల విస్తరణ వంటి మౌలిక సదుపాయాలతో అంచెలంచెల అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న మండల కేంద్రానికి డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు మరో బహుమతి అందించారు. దేవి తల్లి ఆలయం ఎదురుగా ఉన్న ప్రాంగణంలో సుమారు 90లక్షల రూపాయల ప్రభుత్వ నిధులతో ఆడిటోరియం సామాజిక భవన నిర్మాణానికి డిప్యూటీ సిఎం శంకుస్థాపన చేశారు. ఈ ఆడిటోరియం అందుబాటులోకి వస్తే రానున్న రోజులలో దేవరాపల్లి సమాజానికి వేడుకలు, సభలు, సమావేశాలను నిర్వహించడానికి వెసులుబాటు కలుగుతుందని స్థానికులు హర్షం వ్యర్తం చేసు_న్నారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట జెడ్పిటీసీ కర్రీ సత్యం ఎంపిపి కిలపర్తి రాజేశ్వరి జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు భాస్కరరావు ఉన్నారు.

# నేడు సీఎం జగన్ రాక



విశాఖసిటీ, మార్చి 4 ప్రభాతవార్త

రాష్ట్రభివృద్ధికోసం విజన్ విశాఖ పేరుతో పారిశ్రామికవేత్తలకు వివరించడానికి రాష్ట్రముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం నగరానికి రానున్నరు. ఉదయం 9.10 గంటలకు ముఖ్యమంత్రి ఇంటినుండి బయలుదేరి గన్నవరం విమానాశ్రయంకు చేరుకుంటారు. అక్కడ నుండి 9.30 గంటలకు విమానంలో 10.30 గంటలకు విశాఖ విమానాశ్రయానికి చేరుకొని హెలికాప్టర్ లో 10.45 గంటలకు మధురవాడలోగల హిల్ -3కి చేరుకుంటారు. 10.50 ప్రజాప్రతినిధులతో సమావేశం అవుతారు. తరువాత రోడ్డు మార్గాన రాడిసన్ బ్లూ రీసోర్ట్స్‌కు చేరుకొని 11 గంటల నుండి విజన్ విశాఖ కార్యక్రమంలో పాల్గొంటారు. 12.35 గంటలకు పి.ఎం పాలెంలో గల వైజాగ్ కన్వేన్షన్ సెంటర్‌కు రోడ్డు మార్గం గుండా చేరుకుంటారు.12.45 గంటల మిగతా 8లో

# పేదలకు, పెత్తందారులకు జరగబోయే ఎన్నికల యుద్ధం

బూత్ ఏజెంట్లు బాధ్యతగా పనిచేయాలి -భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి పిలుపు







8లో

# ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు విశాఖ

రాష్ట్ర అభివృద్ధిని విజన్ విశాఖ పేరుతో పారిశ్రామికవేత్తలకు వివరించనున్న సీఎం -2వేల మందికి పైగా హాజరు కానున్న ప్రముఖులు -రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్



8లో

# కాలుష్య రహిత విశాఖకు సహకరించండి

నగర మేయర్ గొలగాని, కమిషనర్



8లో

# ప్రజలతో మమేకమవుతూ... వారిని అప్యాయంగా పలకరిస్తూ..

వారితో కలిసి భుజిస్తూ పర్యటించిన ఎంపీ ఎంవివి



8లో

# జనసేన దక్షిణంకు వంశీకృష్ణ శ్రీనివాస్ ?



విశాఖసిటీ, మార్చి 4 ప్రభాతవార్త

ఇటీవల వైసీపీ నుండి జనసేన పార్టీలో చేరిన ఎమ్మెల్సీ వంశీకృష్ణశ్రీనివాస్‌కు దక్షిణ నియోజవర్గం ఎమ్మెల్యే టికెట్ వరించే అవకాశం ఉన్నట్లు విశ్వాసనీయ సమాచారం. ఆంధ్ర ప్రదేశ్‌లో 151 నియోజకవర్గంకి ఇప్పటికే టీడీపీ 99, జనసేన 24 మందికి ప్రకటించిన సంఘతి తెలిసిందే అయితే మిగిలిన నియోజవర్గలు ప్రకటించాల్సి ఉంది. విశాఖలో తూర్పు నియోజకవర్గం తప్పా మూడు నియోజవర్గాలతోపాటు భీమిలీ కూడా ప్రకటించాల్సి ఉంది దీంతో దక్షిణ నియోజవర్గం ఎమ్మెల్యే టికెట్టు జనసేనకు కేటాయిస్తారని వార్తలు వినబడుతున్నాయి. సీనియర్ నాయకుడు బీసీ కులస్తుడైన వంశీకే కేటాయిస్తే గెలుపు నల్లేరు మీద నడకే అవుతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తూన్నారు. గతంలో మిగతా 8లో

# ప్రపంచ వ్యాప్తంగా మహిళా సాధికారతే సీఎం జగన్మోహన్‌రెడ్డి లక్ష్యం

సీఎంగా బాధ్యతలు స్వీకరించిన మొదటి రోజునే మహిళలకు అధిక ప్రాధాన్యత -ప్రభుత్వ పథకాలు అధిక శాతం మహిళలకే... : ఎంపీ వై.వి.సుబ్బారెడ్డి



8లో

51వ వార్డులో పేడాడ ఆధ్వర్యంలో మహిళ దినోత్సవ వేడుకలు 8లో

# విశాఖలో మాజీ సైనికులకు ఎంపిల్యాడ్స్ నిధులు అందించిన ఎంపీ జీవీఎల్ నరసింహారావు

అంబులెన్స్ ఆరోగ్య పరికరాలు మందుల నిల్వ సౌకర్యాలు ఫర్నిచర్ అందజేత -ఎంపీ జీవీఎల్‌కు కృతజతలు తెలిపిన నేవీ అధికారులు మాజీ సైనికులు




8లో

# సివిల్ తగాదాలో పోలీసులు జోక్యం ...!

ఇంట్లో నుంచి బయటకు లాగేశారు -బాధితురాలు కోనేటి మౌనిక ఆరోపణలు

విశాఖ క్రైం - ప్రభాతవార్త

పోలీసులు శాంతి భద్రతలను పరిరక్షించి నేరాలను నియంత్రించడం మానేసి సివిల్ తగాదాల్లో జోక్యం చేసుకొంటున్నారు. ఐదేళ్లగా ఉంటున్న ఇంట్లో నుంచి తమను బయటకు లాగేశారని బాధితురాలు కోనేటి మౌనిక ఆరోపించారు. బాధితురాలి సమాచారం మేరకు సిరిపురంలోని షిసెల్స్ ఎన్‌వ్ రోహౌస్‌లో కోనేటి మౌనిక కిషోర్ దంపతులు అద్దెకు నివాసం ఉంటునానరు. ఇంటి యజమాని రత్నకు ఉబ్బులిచ్చిఅద్దె లేకుండా ఇచ్చిన డబ్బులకు వడ్డీ లేకుడా పాతిపదికన అద్దెకు దిగారు. ఈ నేపధ్యంలో ఉన్నట్టుండి తమను ఖాళీ చేయించేశారని బాధితురాలు తెలిపారు. పోలీసులుకు తెలిపిన వాళ్లకే పోర్టుగా ఉన్నారని ఆరోపించారు. తిరిగి బయట ఉన్న తమపై పోలీసులు న్యూసెన్స్ సృష్టిస్తున్నారంటూ చర్యలు చేపడుతున్నారని ఆరోపించారు. సివిల్‌తగాదాల్లో పోలీసులు జోక్యమేమిటని ఆమె ప్రశ్నించారు. దాడి చేసిన వారికి పోలీసులు రక్షణ కల్పిస్తూ బయటే ఉంటున్న తమకు మాత్రం ఈసం ఇంట్లోని సామాన్లు తీసుకునేందుకు కూడా అవకాశం ఇవ్వలేదన్నారు. పోలీసులు మాత్రం తాము చట్ట ప్రకారం వ్యవహరిస్తున్నామన్నారు.

# లైన్ మేన్ దివాస్ కార్యక్రమాన్ని ఘనంగా జరిపిన ఈపీడీసిఎల్

ఢిల్లీలో అవార్డు తీసుకొన్న ముగ్గురు లైన్‌మేన్లు




8లో



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాంబిల్లి మండలం సోషల్ మీడియా కన్వీనర్‌గా ఉన్న కొత్తూరు గ్రామస్తుడు రేపాక రాము ఇటీవల బైక్ ప్రమాదానికి గురయ్యాడు. ఈ ప్రమాదంలో కుడికాలు పూర్తిస్థాయిలో దెబ్బ తినడం వల్ల ఆసుపత్రి వైద్యులు కాలును తొలగిండమైనది. ఈరోజు మాజీ డిసిసిబి చైర్మన్ యు.సి సి బి చైర్మన్ యు.సుకుమార్ వర్మ (తేజ) ఆసుపత్రిలతో చికిత్స పొందుతున్న రాముని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు రూ.30వేలు అందజేయడం జరిగింది -విశాఖపట్నం, ప్రభాతవార్త

# గాజువాక వైకాపాలో భగ్గుమన్న విభేదాలు....?

మహిళ నేతలపై.. కార్పోరేటర్ రాజాన వివాదాస్పద వ్యాఖ్యలు...? -దిగజారుపోతున్న చందు.. గ్రాఫ్..? -కార్పోరేటర్ స్థాయి వ్యక్తిని గెలుపించుకోలేం...? -పేలుతున్న మాటల తూటాలు...? -నాగిరెడ్డి లేదా మేయర్ హరివెంకటకుమారి..,! -ఎవిరికో ఒకరికే మా...ఓటు అంటున్న పార్టీ శ్రేణులు..? -అధిష్ఠానం గుర్తించకపోతే తప్పదు భారీ మూల్యం...!



8లో

## కాలుష్య రహిత విశాఖకు సహకరించండి

విశాఖపట్నం, మార్చి 4, ప్రభాతవార్త

వారంలో ఒక్కరోజు ప్రజా రవాణాను ఉపయోగించి విశాఖ నగరంలో కాలుష్యాన్ని అరికట్టేందుకు కాలుష్యాన్ని అరికట్టేందుకు కాలుష్య రహిత విశాఖను తీర్చిదిద్దేందుకు నగర ప్రజలు సహకరించాలని నగర మేయర్ గొలగాని, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ పేర్కొన్నారు. సోమవారం జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ తమ క్యాంపు కార్యాలయం నుంచి సైకిల్ పై జీవీఎంసీ కి చేరుకొని అందరికీ స్ఫూర్తినిచ్చారు. ఈసందర్భంగా వారిరువురు మాట్లాడుతూ నగరంలో కాలుష్యం విపరీతంగా పెరుగుతున్న దృష్ట్యా కాలుష్య నియంత్రణకు జీవీఎంసీ యం త్రాంగం వారంలో ఒక రోజు ప్రజా రవాణాలను ఉపయోగించాలనే నిర్ణయం మేరకు జీవీఎంసీ అధికారులు ఉద్యోగులు ప్రజా రవాణాలను ఉపయోగిస్తున్నారన్నారు. ఎకో వైజాగ్ అభివృద్ధి నేపధ్యంలో ఎకోజీరో పొల్యూషన్ కార్యక్రమంలో భాగంగా నగరంలో పర్యావరణ పరిరక్షణకు కాలుష్య నియంత్రణకు జీవీఎంసీ అనేక ఆహ్లాదకరమైన చర్యలు ఇప్పటికే చేపడుతుందన్నారు. కాలుష్య నియంత్రణకు ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు కళాశాలలు యాజమాన్యం పరిశ్రమల యాజమాన్యాలు స్వచ్ఛంద సంస్థలు నగర ప్రజలు సహకరించి వారంలో ఒక్కరోజు ప్రజా రవాణాను వ్యవస్థను ఉపయోగించడం వలన విశాఖ నగరంలో కాలుష్యాన్ని పూర్తిగా నియంత్రించుటకు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## పేదలకు పెత్తందారులకు జరగబోయే ఎన్నికల యుద్ధం

విశాఖపట్నం, మార్చి 4, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలతో భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆనందపురం మండలంలో బూత్ లెవెల్ ఏజెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో భాగంగా ఎలక్షన్ కోసం క్యాడర్‌లో జోష్ నింపేందుకు వైసీపీ ప్రభుత్వంలో జగనన్న తోడ్పాటుతో భీమిలిలో ముత్తంశెట్టి ఈ నాలుగున్నర ఏళ్లలో అందించిన సంక్షేమ పథకాలు అమలు అంచె అంచెలుగా చేసిన అభివృద్ధిని ఎల్ సి డి స్క్రీన్ పై చూపించడం జరిగింది. అనంతరం అవంతి రాబోయే ఎన్నికల్లో భీమిలిలో వైసీపీ గెలుపుకై మీరంతా సిద్ధమా అని అడుగగా క్యాడర్ మొత్తం సిద్ధం అని ముక్తకంఠంతో పలికి రావాలి జగన్ కావాలి అవంతి అంటూ నినాదాలతో హోరెత్తించారు. అనంతరం ముత్తంశెట్టి గ్రామ వార్డు స్థాయి బూత్ ఏజెంట్లతో మాట్లాడి వివిధ విధానాలను పై అవగాహన కల్పించడం జరిగింది. ఈకార్యక్రమంలో భాగంగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు బూత్ ప్రెసిడెంట్ లు ఏజెంట్లతో మాట్లాడుతూ ఈ నాలుగున్నర ఏళ్లలో కులం మతం ప్రాంతం పార్టీ చూడకుండా ఎలాంటి వివక్ష చూపకుండా పైసా కూడా లంచం లేకుండా సచివాలయం వాలంటీర్ వ్యవస్థ ద్వారా నేరుగా అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు మునుపెన్నడూ లేని విధంగా అభివృద్ధిని చేసి చూపామని మనకంటూ ఉన్నది దేవుడి దయ ప్రజాబలం కనుక మనం ప్రజలకు అయితే మంచి సేవలు అందించడం జరుగుతుంది కానీ వాటిని ప్రజలకు ప్రచారం చేసుకోలేకపోతున్నాం కనుక ప్రతీ గడపలో ఏదో ఒక పథకం అందించాం కనుక ప్రజల మధ్యకు మీరే క్యాంపెయినర్లుగా వెళ్లి వారికి మనం చేసిన మంచితో పాటు మరల వైసీపీ ప్రభుత్వం రాకపోయినా జగనన్న సీఎం కాకపోయినా భీమిలిలో ఎమ్మెల్యే రాకపోయినా గత ప్రభుత్వాల పాలనలో ఉన్న లంచాలు పార్టీ చూసి పథకాలు అమలు చేసే విధానం ప్రభుత్వం అధికారులు కార్యాలయాల చుట్టూ కాళ్ళు అరిగేలా తిరిగే పరిస్థితి వస్తుందని వాలంటీర్ వ్యవస్థను సుపరిపాలన సచివాలయాలు పూర్తిగా ఉండవని చెప్పాలి. మళ్ళీ జగనన్న అందించే సుపరిపాలన కావాలంటే మళ్ళీ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి భీమిలిలో వైసీపీని గెలిపించాలని ప్రతీ ఒక్కరు బాధ్యతతో పని చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం అవంతి ఏర్పాటు చేసిన ఆత్మీయ విందును ఆయన ప్రారంభించారు చివరి వరకు అందరికీ వడ్డించడం చేశారు. ఈకార్యక్రమంలో ఆనందపురం మండలం వైసీపీ శ్రేణులు బూత్ లెవెల్ ఏజెంట్లు పాల్గొన్నారు.

## ప్రజలతో మమేకమవుతూ...వారిని అప్యాయంగా పలకరిస్తూ...

విశాఖపట్నం, మార్చి 4, ప్రభాతవార్త

విశాఖ పార్లమెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ సోమవారం వినూత్నరీతిలో స్థానిక వ్యాపారుల వద్దకు,చిరువర్తకుల వద్దకు నేరుగా వెళ్లి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈక్రమంలో సోమవారం ఉదయం స్థానిక జీవీఎంసీ 19వ వార్డు పెద జాలరి పేటలో వార్డు పర్యటన చేసి ఈక్రమంలో వారి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విశాఖ తూర్పు నియోజకవర్గంలోని పెదజాలరి పేటలో కోట్ల సామాజిక భవనాలు, దేవాలయాలు అభివృద్ధి కళ్యాణ మండపాల అభివృద్ధి కొరకు కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి కొరకు కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధిచేశామని ఆయన ఈసందర్భంగా స్థానికులకు తెలిపారు. తూర్పు నియోజకవర్గం అభివృద్ధి కేవలం ఏపీ ప్రభుత్వం వైఎస్ జగన్మోహన్‌రెడ్డితోనే సాధ్యమని ఈ సందర్భంగా ఆయన అన్నారు. రానున్న ఎన్నికలలో విశాఖ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించి ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మరల ముఖ్యమంత్రిగా మద్దతు తెలపాలని ఈ సందర్భంగా ఎంవివి సత్యనారాయణ స్థానికులను కోరారు. అనంతరం ఎంవివి ఆయన అల్పాహారం చేశారు. ఈకార్యక్రమంలో వార్డు వైసీపీ ఇన్చార్జి సూరాడ వెంకటలక్ష్మి, దాస్, వార్డు అధ్యక్షుడు వాడమోదుల గణేష్, పిల్లా పరదేశి స్థానికులు మహిళలు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## కోరమండల్ సౌజన్యంతో పది లక్షల రూపాయలతో వాటర్‌ప్లాంట్

విశాఖపట్నం, మార్చి 4, ప్రభాతవార్త

పిలకవానిపాలెంలో కోరమండల్ వారి సౌజన్యంతో సోమవారం 58వ వార్డులోని పది లక్షల రూపాయలతో నిర్మించి తలపెట్టిన వాటర్ ప్లాంట్ శ్రీహరిపురంలో ని 22లక్షల రూపాయలతో జీవీఎంసీ హైస్కూల్ అదనపు తరగతి గదులు నిర్మాణానికి వార్డు కార్పొరేటర్ గులిగిందల లావణ్య వార్డు అధ్యక్షులు దాట్ల శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో వైఎస్ఆర్‌సీపీ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని ఆయన తెలియజేశారు. మిగిలి ఉన్న పనులు కూడా త్వరలోనే పూర్తి చేయడం జరుగుతుందని ఆయన ప్రజలకు స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గంలోని కార్పొరేటర్లు అధ్యక్షులు ఇన్చార్జిలు మండల పార్టీ అధ్యక్షులు సచివాలయ కన్వీనర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు వైఎస్‌ఆర్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

## లైన్ మేన్ దివాస్ కార్యక్రమాన్ని ఘనంగా జరిపిన ఈపీడీసీఎల్

విశాఖపట్నం, మార్చి 4, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థకు విద్యుత్ ప్రమాదరహిత సంస్థగా గుర్తింపు తీసుకురావాలని ఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి సంస్థ సిబ్బందికి పిలుపునిచ్చారు. సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ వారి నేతృత్వంలో టాటా పవర్ ఢిల్లీ డిస్ట్రిబ్యూషన్ లిమిటెడ్ (టాటా పవర్ డిడిఎల్) మార్చి 4వ తేదీన ఢిల్లీలో 'సేఫ సురక్ష స్వాభిమాన్' పేరుతో లైన్ మెన్ల నిస్వార్థ సేవను గుర్తించి దేశవ్యాప్తంగాలైన్ మేన్ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా విశాఖ సర్కిల్ కార్యాలయం నుంచి సీఎండీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొని లైన్ మాన్ దివాస్ ఏపీఈపీడీసీఎల్ నుంచి ఉత్తమ లైనెమాన్‌గా అవార్డు తీసుకున్న బుట్టాయిగూడెం లైన్‌మెన్ మీసాల రామస్వామి సంపత్‌నగర్ లైన్ మేన్ టేకి కొండబాబులకు శుభాకాంక్షలు తెలిపారు. లైనెమెన్ లు ఉద్యోగంలో నిత్యం ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ ఉంటారని ఎండ వాన రాత్రి పగలు అనే తేడా లేకుండా పనిచేయడమే కాకుండా ఎన్నో తుఫాన్లు, వరదల కారణంగా విద్యుత్ వ్యవస్థ అతలాకుతలమైన సందర్భాల్లో సైతం అధికారుల దిశానిర్దేశం మేరకు విద్యుత్ పునరుద్ధరణ చర్యల్లో పాల్గొని ఎటువంటి విపత్కర పరిస్థితుల్లోనూ పని చేసేందుకు ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటారని ప్రశంసించారు. వాలిపోయిన విద్యుత్తు స్తంభాలను, తెగిపడిన విద్యుత్ తీగలను పడిపోయిన ట్రాన్స్‌ఫార్మర్ల ప్రత్యర్థుల పార్ట్ స్విచ్ల్ కారణంగా ఏర్పడిన విద్యుత్ అంతరాయాలను యుద్ధప్రాతిపదికన సరిచేసి త్వరితగతిన విద్యుత్ సరఫరాలను వినియోగదారులకు అందించడమే సరఫరాను వినియోగదారులకు అందించడమే లైన్మెన్ల లక్ష్యమన్నారు.



ఇందులో భాగంగా ప్రధాన మంత్రి జన్ మన్ యోజన పథకంలో భాగంగా విద్యుత్ సౌకర్యం లేని గిరిజన ఆవాసాల్లో అతితక్కువ సమయంలో 14వేల ఇళ్లకు విద్యుత్ కనెక్షన్లు బిగించి దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందన్నారు.అదే విధంగా సంస్థ పరిధిలోని మరి కొంతమంది లైన్‌మెన్ల పనితీరు గురించి వివరిస్తూ వారిని కూడా అభినందించారు. ఈ ప్రయత్నంలో సంస్థ కూడా కీలక భాగస్వామిగా వ్యవహరించి లైనెమెన్‌లకు అవసరమైన పరికరాలను సకాలంలో అందిస్తూ తగిన సూచనలివ్వడం ద్వారా సహకరిస్తుందటమే కాకుండా కోవిడ్ మహమ్మారి సమయంలో లైన్‌మెన్‌లందరికి సేఫ్టీ కిట్లు అందించి సిబ్బందికి ఎప్పటికప్పుడు అవసరమైన వృత్తి శిక్షణాకార్యక్రమాలు నిర్వహిస్తూ వినియోగదారులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా లైనెమెన్ల పనిని అన్ని భద్రతా ప్రమాణాలతో అనుసరించేందుకుసహకరిస్తున్నామన్నారు సేఫ్టీ పద్ధతులు పాటించకపోవడం వలన తొందరగా పని పూర్తి చేయాలనే ఉద్దేశంతోను ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని వాటిని తగ్గించేందుకు ఓ ఎం స్టాఫ్ నుంచి అవసరమైన సూచనలు సలహాలు తీసుకోనేందుకు ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటున్నారని. వినియోగదారులందరికి నాణ్యమైన నిరంతరాయ విద్యుత్‌ను అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఓ ఎం సిబ్బందికి అభినందనలు ఇదే స్ఫూర్తితో పని చేస్తూ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. విశాఖ సర్కిల్ పరిధిలోని వినియోగదారులకు విశిష్ట సేవలందించడంలో విశేష ప్రతిభ కనబరిచిన 17మందికి ఉత్తమ లేన్ మేన్ అవార్డులను అందజేశారు. ఈకార్యక్రమంలో డైరెక్టర్ ఆపరేషన్స్ సి శ్రీనివాసమూర్తి ఎస్‌ఈఎల్ మహేంద్రనాథ్ పాల్గొన్నారు.

## జనసేన దక్షిణంకు వంశీకృష్ణ శ్రీనివాస్ ?

7వ పేజీ తరువాయి..

టీడీపీ తరుపున పోటీ చేసి విజయం సాధించిన ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు, తరువాత ఆనియోజకవర్గంలో సరైన నాయకుడు కావాలని భావించిన తెలుగుదేశం అధినేత చంద్రబాబు దృష్టిసారించి టీడీపీ సీనియర్ నాయకుడు,మాజీ ఎమ్మెల్యే గండిబాబ్జీ ని రంగంలోకి దింపారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు బాబ్జీ అంతాతానై పార్టీ బాధ్యతలు తన భుజాన వేసుకొని ముందుకు నడిపించారు. ఆ నియోజకవర్గంలో టీడీపీ కేడర్ ఎక్కడకు వెళ్లకుండా కాపాడటంలో పాటు పార్టీమంది వాసుపల్లితో వెళ్లిన వారిని కూడా ఆయన తిరిగి పార్టీలోకి తీసుకురాగలిగారు. ..దీంతో జనసేన పార్టీకూడా కలవడంతో దక్షిణం కు మరింత బలం పెరిగింది. టీడీపీ, జనసేన పార్టీల పొత్తులో భాగంగా దక్షిణనియోజకవర్గం జనసేనకు కేటాయిస్తారనే వార్తలు వినిపిస్తున్ననేపధ్యంలో వంశీ పేరు తెరమీదకు వచ్చింది.

## ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు విశాఖ

విశాఖపట్నం, మార్చి 4, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు విశాఖ నగరం అని ఈ నగరం ఏపీకి గ్రోత్ ఇంజన్ అని రాష్ట్ర పరి శ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. స్థానిక రాడిసన్ బ్లూహోటల్‌లో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మంగళవారం రాష్ట్రంలోని వివిధ రంగాలకు చెందిన ప్రముఖులతో రాష్ట్ర అభివృద్ధి మరీ ముఖ్యంగా విశాఖ నగర ప్రాముఖ్యత ఈ నగరానికి ఉన్న ఉజ్వల భవిష్యత్తు గురించి చర్చింయటమే కాకుండా ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం వివిధ రంగాల సర్వతో ముఖాభివృద్ధికి తీసుకున్న చర్యలు గురించి కూడా తెలియజేయనున్నారని మంత్రి అమర్నాథ్ చెప్పారు. ఈకార్యక్రమంలో పాల్గొనేందుకు మంత్రి అమర్నాథ్ సోమవారం పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ పరిశ్రమల పర్యాటకం హాస్పిటల్స్ హోటల్స మౌలిక సదుపాయాలు తదితర రంగాలకు చెందిన సుమారు 2వేల మంది ఈకార్యక్రమానికి హాజరవుతున్నారని తెలియజేశారు. విశాఖ విజన్ డాక్యుమెంటును ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వీరికి తెలియజేయునన్నారని వివరించారు.విశాఖ నగరాన్ని గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్కిడ అడుగులు ముందుకు వేస్తున్నారని అన్నారు. దేశంలోని ప్రముఖ నగాలకు దీటుగా ఈస్ట్‌కోస్ట్‌కు గేట్ వే గా విశాఖను తీర్చిదిద్దాలని జగన్మోహన్‌రెడ్డి ఆలోచన చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని పారిశ్రామిక ప్రాంతాలలో కల్పించిన మౌలిక సదుపాయాలు గురించి విశాఖ నగరంలో పర్యాటక రంగానికి ఉన్న అవకాశాల గురించి ముఖ్యమంత్రి ఈసందర్భంగా తెలియజేస్తారని ఆయన చెప్పారు. విశాఖలో జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్ సమిట్‌లో తీసుకున్న నిర్ణయాల గురించి కూడా అతిధులుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వివరించనున్నారని చెప్పారు.ఎన్ టి పి సి లక్ష కోట్ల రూపాయల పెట్టబడితో గ్రీన్ హైడ్రోజన్ హబ్బును ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చిందని 15సంవత్సరాలలో ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలని లక్ష్యాన్ని నిర్ధేశించుకుందని చెప్పారు. అలాగే విశాఖ వచ్చిన బల్క్ డ్రగ్ పార్కు గురించి ఫార్మా రంగంలో ఈ ప్రాంతానికి వస్తున్న పెట్టుబడులు గురించి పారిశ్రామికివేత్తలకు ముఖ్యమంత్ర జగన్మోహన్‌రెడ్డి వివరిస్తారని చెప్పారు. ఇది ఇలా ఉండగా ప్రపంచ స్థాయి మాల్స్ కూడా విశాఖలో అడుగు పెట్టనున్నాయని ఇందులో భాగంగానే ఇనార్బిట్ మాల్ రూపుదిద్దుకుంటుందని ఆయన చెప్పారు. ప్రముఖ ఐటీ కంపెనీలు ఇప్పటికే విశాఖ నగరంలో తమ కార్యకలాపాలు ప్రారంభించాయని త్వరలోనే మరిన్ని కంపెనీలు ఈ ప్రాంతానికి రాబోతున్నాయని చెప్పారు. పర్యాటక రంగంలో మరికొన్ని ఫైవ్ స్టార్ హోటల్స్ కూడా విశాఖకు రానున్నయని ఆయన తెలిపారు. అంతేకాకుండా విశాఖలో ఫైఓవర్ మెట్రో సదుపాయాలు కల్పించడానికి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు గురించి కూడా జగన్మోహన్‌రెడ్డి ఈసందర్భంగా సబికులకు తెలియజేస్తారని అమర్నాథ్ చెప్పారు.

### 1500కోట్ల రూపాయలు జీవీఎంసీ ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు:

ఇదిలా ఉండగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గ్రేటర్ విశాఖ నగరపాలక సంస్థ చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్స వాలు చేయనున్నారని మంత్రి చెప్పారు సుమారు 100కోట్ల రూపాయలు ముడసర్లోవలో నిర్మించనున్న జీవీఎంసీ నూతన భవనానికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేస్తారని చెప్పారు. అలాగే సుమారు 9 నుంచి 10కోట్ల రూపాయలు వేయడంతో టెర్టెల్ బీచ్‌ను ఏర్పాటు చేయనున్నారని దీనికి కూడా ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తారని తెలియజేశారు. వెంకోజిపాలెం నుంచి మారియట్ హోటల్ వరకు నిర్మించనున్న ఆల్టర్నేటివ్ డబల్ రోడ్డుకు సీఎంశంకుస్థాపన చేయనున్నారని మంత్రి అమర్నాథ్ ఈసందర్భంగా తెలియజేశారు. మధురవాడకు కనితి బ్యాలెన్సిం గ్ రిజర్వాయర్ నుంచి ఏర్పాటు చేయనున్న వాటర్ సప్లై ప్రాజెక్టుకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టంకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేస్తారని చెప్పారు. కాగా రాష్ట్రంలో ఐటిఐ పాలిటెకి న్కల్ కళాశాల అభివృద్ధికి సంబంధించి భవత పేరుతో చేపట్టనున్న అభివృద్ధి గురించి ముఖ్యమంత్రి తెలియజేస్తారని అలాగే 98కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసిన ఐటిఐలు పాలిటెక్నిక్ కళాశాలలను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వర్చువల్గా ప్రారంభిస్తారని మంత్రి తెలిపారు.

### సచివాలయం పైరాసిన రాతలు పచ్చి అబద్దాలు:

అమరావతిలోని సచివాలయ భవనాన్ని తాకట్టు పెట్టారంటూ వస్తున్న వార్తలపై మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం చెబుతూ కొన్ని పత్రికలు కావాలని అటువంటి వార్తలు రాస్తున్నాయిని ఆ రాతలు అన్ని పచ్చి అబద్దాలను మంత్రి స్పషం చేశారు. ఈ తప్పుడు వార్తలపై ప్రభుత్వం ప్రెస్ కౌన్సిల్‌కి ఫిర్యాదు చేయబోతుందని అమర్నాథ్ తెలియజేశారు 2016-17సంవత్సరాల మద్య సిఆర్‌డి ఏ తీసుకున్న 1900కోట్ల రూపాయలు అప్పు తప్పు తామేమి కొత్తగా అప్పు తీసుకురాలేదని వివరించారు. విశాఖ నగరం అభి వృద్ధి చెందకూడదు అన్న దురుద్దేశంతో ప్రతిపక్షాలు ప్రభుత్వంపై 600తప్పుడు కేసులు పెట్టాయని అయిన ప్పటికీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అభివృద్ధి లక్ష్యాలను కొనసాగిస్తూ ముందుకు వెళ్తున్నారని మంత్రి అమర్నాథ్ చెప్పారు.

## నేడు సీఎం రాక

7వ పేజీ తరువాయి..

నుండి 1.50 వరకు భవిత కార్యక్రమంలో పాల్గొంటారు. 1.55 గంటలకు రోడ్డుమార్గం గుండా మధురవాడలో గల ఐటి హిల్-3 కు చేరుకుంటారు. 2.10 గంటలకు అక్కడ నుండి విశాఖ విమానాశ్రయానికి హెలికాప్టర్‌లో చేరుకుంటారు. 2.30 గంటలకు విశాఖపట్నం ఎయిర్‌పోర్టునుండి గన్నవరం విమానాశ్రయానికి వెళ్ళతారు.

## విశాఖలో మాజీ సైనికులకు ఎంపిల్యాడ్స్ నిధులు అందించిన ఎంపీ జీవీఎల్ నరసింహారావు

విశాఖపట్నం, మార్చి 4, ప్రభాతవార్త

తూర్పు నౌకాదళ కమాండ్ విశాఖలో నిర్వహించిన అధికారిక కార్యక్రమంలో ఈసిహెచ్ఎస్ పాలీక్లినిక్ విశాఖలో నమోదు చేసుకున్న మాజీ సైనికుల ప్రయోజనం కోసం తన ఎంపీల్యాడ్స్ నిధుల నుంచి అనేక సౌకర్యాలను మంజూరు చేసినందుకు బిజెపి ఎం జీవీఎల్ నరసింహారావు ఎన్కో అధికారులు వైద్యులు, మాజీ సైనికుకల సంఘాల ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీ జీవీఎల్ నరసింహ రావు మాజీ సైనికుల ప్రయోజనం కోసం అందించిన వివిధ ఆస్తులు, సౌకర్యాలలో అంబులెన్స్ మెడికల్‌డాయగ్నస్టిక్ పరికరాలు మందుల నిల్వ పౌకర్యాలు కార్యాలయం ఫర్నిచర్ సీటింగ్ ఇతర సౌకర్యాలు ఉన్నాయి. ఈ సందర్భంగా నేవీ సీనియర్ అధికారులు పాలీక్లినిక్ వైద్యులు మాజీ సైనికులు ప్రతినిధులు ఎంపీ జీవీఎల్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మాజీ సైనికుల సంక్షేమానికి గతంలో ఏ ఎంపీ మాజీ సైనికులు సంక్షేమానికి గతంలో ఏ ఎంపీ ఎంపీల్యాడ్స్ నిధులు ఇవ్వలేదన్నారు. ఈసందర్భంగా ఎంపీ జీవీఎల్ నరసింహారావు మాట్లాడుతూ మాజీ సైనికుల సంక్షేమానికి ఎంపీల్యాడ్స్ నిధులను అత్యంత సమర్ధంగా అర్థవంతంగా వినియోగించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈసిహెచ్ఎస్ పాలిక్లినిక్‌ని మోడ్రన్ ఇన్స్ కళ్యాణి హాస్పిటల్ నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని ఎంపీ జీవీఎల్ హామీ ఇచ్చారు.

## ప్రపంచ వ్యాప్తంగా మహిళా సాధికారతే సీఎం జగన్మోహన్‌రెడ్డి లక్ష్యం

విశాఖపట్నం, మార్చి 4, ప్రభాతవార్త



ప్రపంచ వ్యాప్తంగా మహిళల సాధికారతే సీఎం జగన్మోహన్‌రెడ్డి లక్ష్యం అని సీఎంగా బాద్యతలు స్వీకరించిన మొదటి రోజునే మహిళలకు అధిక ప్రాధా న్యత ఇచ్చారని ఎంపీ ఉత్తరాంధ్ర జిల్లాల కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అధిక శాతం మహిళ లకే...అని మహిళలకు ఆర్దిక చేయూత నిచ్చే విధంగా 5ఏళ్లలో 27వేల కోట్లు డ్వాక్ర ఋణాలు సీఎం జగన్ మాఫీ చేశారు.చూయూత పథకం ద్వారా ప్రతి మహిళకు 5ఏళ్లలో 75వేల రూపాయలు అందే విధిగా చర్యలు చేపట్టిన సీఎం జగన్ అని అన్నారు. చేయూత పథకం ద్వారా ప్రతి మహిళకు 5ఏళ్లలో 75వేల రూపాయలు అందే విధిగా చర్యలు చేపట్టిన సీఎం జగన్ అని.. మహిళా రక్షణకు దేశంలో ఎక్కడ లేనివిధంగా దిశ యాప్ ను ప్రవేశపెట్టిన సీఎం జగన్...ప్రతి ఇంట్లో మహిళలదేపై చేయి ఉండాలనే ఉద్దేశంతో మహిళల పేరు మీదే ఇళ్ల పట్టాలు ...అమ్మవడి, చేయూత డ్వాక్రా రుణమాఫీతో మహిళలకు ఆర్దిక లబ్ది చేకూరుతుంది. అని అన్నారు. మేయర్ గొలగాని హరివెంకటకుమారి మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలకు ప్రాధాన్యత కల్పించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించిన అనంతరం బాలిక దశ నుండే వారికి మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వ పాఠశాలలను ఆధునికరించి ముఖ్యంగా బాలికలకు సంబందించి మౌలిక వసతులు కల్పనలో భాగంగా ఆయా పాఠశాలల్లో టాయిలెట్స్ తరగతి గదులు ఆధునికరించారన్నారు. దాంట్లో భాగంగా యుక్త వయస్సులో మహిళల సమస్యలను తెలుసుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాఠశాతలల్లో న్యాప్తిన్స్ అందే విధంగా ప్రత్యేక చొరవ చూపించారన్నారు.

## 51వ వార్డులో పేడాడ ఆధ్వర్యంలో మహిళ దినోత్సవ వేడుకలు

జీవీఎంసీ 51వ వార్డు మాధవధార వద్ద వైసీపీ మహిళా నాయకురాలు పేడా డ రమణికుమారి ఆధ్వర్యంలో మహిళా దినోత్స వ వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన ఉమ్మడి జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ వై వి సుబ్బారెడ్డి నగర మేయర్ గొలగాని హరివెంకట కుమారి, వైసీపీ ఎంపి అభ్యర్థి బొత్స ఝాన్సి ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు, మహిళలు హాజరయ్యారు.



## గాజువాక వైకాపాలో భగ్గుమన్న విభేదాలు....?

గాజువాక మార్చి04,ప్రభాతవార్త

మరో 50రోజులలో సార్వత్రిక ఎన్నికలు ముంచుకొస్తున్న వేళ...గాజువాక వైకాపాలో విభేదాలు తారా స్థాయికి చేరాయి. గాజువాక వైకాపా కో-ఆర్డినేటర్‌గా ఉన్న తిప్పల దేవన్ రెడ్డిని తొలగించి 70వ వార్డు కార్పొరేటర్ ఉరుకూటి రామచంద్రరావు (చందు)ను వైకాపా అధిస్థానం ఇంచార్జ్‌గా ప్రకటించినప్పటినుంచి నియోజకవర్గంలో మొదలైన ఈ విభేదాలతో కేడర్ అంతా నిస్తేజానికి చేరింది. నిన్న మొన్నటి వరకు గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ఆధ్వర్యంలో...తిప్పల దేవన్‌రెడ్డి నాయకత్వంలో ఒక్కతాటిపై నడుస్తూ ప్రతిపక్షాలకు నిద్రలేకుండా చేసిన వైకాపా శ్రేణులు, నేడు కార్పొరేటర్ స్థాయి వ్యక్తి చందు వైకాపా సమన్వయ కర్తగా నియామాకంతో ప్రత్యర్థులకు చులకనైపోవడంతోపాటు, పార్టీ శ్రేణులు సైతం నీరుగారిపోయారు. అంతర్గత విభేదాలు మొదలైయ్యాయి. దీంతో గాజువాక వైకాపా కంచుకోటకు బీటలు వారాయి. తాజాగా గాజువాకలో ఆదివారం నిర్వహించిన సమీక్షాసమావేశంలో ఈ విభేదాలు మరింత భగ్గుమన్నాయి. సమీక్షా సమావేశంలో గాజువాక వైకాపా సమన్వయ కర్త ఉరుకూటి చందూ తోపాటు మాజీ ఎమ్మెల్యే చింతలపూడి, కార్పొరేటర్లు కేబుల్ మూర్తి, రాజానరామారావులు, వార్డు ఇంచార్జ్ దొడ్డి రమణలు మాట్లాడిన మాటల తూటాలు విభేదాలకు మరింత ఆజ్యం పోసాయి. పైగా వైకాపా బలోపేతానికి మొదటి నుంచి కష్టబడుతున్న కొంతమంది మహిళా నేతలపై అసభ్యపద జాలలతో రాజాన రామారావు నోరుజారడం చందూ గ్రాఫ్... దిగజారే పరిస్థితి నెలకొంది. నిజానికి సామాజిక సమీకరణలో భాగంగా గాజువాక నియోజకవర్గాన్ని యాదవులకు కేటాయించాలనే నేపద్యం లో ఉరుకూటి చందుకి గాజువాక వైకాపా సమన్వయ కర్తగా వైకాపా అధిస్థానం నిలబెట్టడం జరిగింది. అయితే గాజువాక నుంచి జనసేన..తెదేపా ఉమ్మడి అభ్యర్థిగా ప్రతిపక్ష పార్టీకి చెందిన పల్లా శ్రీనివాస రావు బరిలో నిల్చుంటే చందూ తట్టుకోలేడని వైకాపా అధిస్థానం గుర్తించడంతో పునరాలోచనలో పడింది. దింతోపాటు విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గం వైకాపా ఎంపి అభ్యర్థిగా బరిలో దిగనున్న మంత్రి బొత్స సత్యన్నారాయణ సతీమణీ బొత్సఝాన్సి కూడా చందూ అయితే భారీ నష్టం జరిగే అవకాశం ఉందని గుర్తించి ప్రస్తుత ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి లేదా యాదవ సామాజికి వర్గానికి చెందిన నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని అధిస్థానానికి సూచించినట్లు సమాచారం. దీనిని దృష్టిలో పెట్టుకొని సమీక్షా సమావేశంలో చందు,తన వెనుకఉన్న మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామాయ్య వివాదాస్పద వ్యాఖ్యలు చేసారు. కార్పొరేటర్లు బొడ్డు నరసింహా పాత్రుడు, రాజానరామారావు, వార్డు ఇంచార్జ్ దొడ్డిరమణ ఒకింత దూకుడు పెంచి ఏకంగా ఆ పార్టీలోని మహిళా నేతలను సైతం దుర్భాషలతో వెంటాడారు. నాన్ లోకల్ వ్యక్తులను నియోజకవర్గంలోకి అడుగు పెట్టనీయం అని మేయర్‌ను ఉద్దేశించి మాట్లాడిని చందూ ఎమ్మెల్యే నాగిరెడ్డి పక్క నియో జకవర్గంలోని వారిని ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు. అలాగే చందూ సాక్షిగా సమావేశంలో మద్యం మత్తులో సంఘీ భావంగా ఒకరినొకరు చేతులు పైకిఎత్తిపెట్టి, డ్యాన్స్‌లు చేస్తూ పోటోలలకు ఫోజులు ఇస్తూ వెకిలి చేష్టలతో నోరుపారేసుకున్నారు. వైకాపా అభ్యర్థి ఎవరనేది తేలకమందే తామే ఎమ్మెల్యే అభ్యర్థి అంటూ చందు అనుచరులు ఇటు ఎమ్మెల్యే నాగిరెడ్డి అనుచరులపై మాటల తుటాలు పేల్చారు. సమావేశాలు సయితం నిర్వహించుకొని దుమ్మెత్తిపోసుకునే పరిస్థితికి చేరాయి. కొంతమంది మహిళా నేతలనుద్దేశించి చెవులకు అసహ్యం అనేలా తిట్ల పురాణాన్ని వినిపించారు. నాగిరెడ్డి వెనుక ఉన్నవారే అవినీతి పరులన్న చందూ వ్యాఖ్యలు మరింత దుమారం లేపాయి. నాగిరెడ్డి వర్గీయులు ఇందుకు ధీటుగా స్పందించారు. 15ఏళ్లుగా వైకాపాను భుజాన మోసుకొని ఇంతటి స్థాయికి తెచ్చింది. నాగిరెడ్డి కుటుంబం అన్నది జగమెరిగిన సత్యం అని, 2019ఎన్నికలలో సాక్షాత్తు జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌నే మట్టి కరిపించి రియల్ హిరో అని పించుకొని అసెంబ్లీలో అడుగు పెట్టిన వ్యక్తి తిప్పల నాగిరెడ్డి అని, ఇప్పటకి గాజువాక ప్రజలకు నాగిరెడ్డి కుటుంబం అంటే ఎనలేని అభిమా నం, నమ్మకం అది అందరికి తెలిసిన విషయమని అన్నారు. అదే అడుగు జాడలలో నడుస్తున్న తన యుడు తిప్పల దేవన్ రెడ్డికి గాజువాక ప్రజలు నిరాజనాలు పలుకుతున్న విషయం మరిచిపోకూడదని అన్నారు. ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి వర్గీయులుగా మేయర్ గొలగాని హరివెంకటర కుమారి గాజువాక బరిలోకి దిగడాన్ని చందూ వర్గం జీర్జించుకోలేకపోతుందని, మేయర్ హరివెంకటకుమారి మచ్చలేని నాయకురాలని,ప్రోటోకాల్ ప్రకారం ప్రభుత్వం ఏర్పాటు చేసిన బంగ్లాను సైతం కాదని సొంత ఇంటినుంచి జీవీయంసీ కార్యాలయంలోనికి వస్తున్నారని, విద్యావంతురాలు,సౌమ్యులు, వివాదరహితురాలు, ప్రతీ సమస్యను తన సమస్యగా భావించి తక్షణమే నెరవేర్చే అంకిత భావం కల్గిన వ్యక్తి అని సమాదానం ఇచ్చారు. ఎటువంటి అంగు ఆర్భాటం లేని వ్యక్తి అని, గాజువాక, పెందుర్తి ఇతర నియోజకవర్గాలలో అభివృద్దే లక్ష్యంగా ప్రజా నిర్ణాయాలు తీసుకునే వ్యక్తి మేయర్ అని అన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రవేటీకరిణకు వ్యతిరేకంగా కౌన్సిల్ లో తీర్మాణం చేసిన మొట్ట మొదటి వ్యక్తి మేయర్ అని అన్నారు. 2009లో విశాఖ తూర్పు నుంచి బరిలో దిగిన చందూ తండ్రి ఉరుకూటి అప్పారావు అప్పుడు నాన్ లోకల్ కాదా..?అని ఎన్నికల మద్యలోనే పార్టీ ఫండ్‌ను తస్కరించి వస్తుండగా ఎన్ఏడి కూడలిలో దొరుకుపోవడం మర్చిపోయారా అని ప్రశ్నించారు. సమన్వయకర్త గా ప్రకటించి మూడు నెలలు కావస్తున్న కనీసం పార్టీని కాదుకదా కేడర్‌ను కూడా బలోపేతం చేసుకోలేని దద్దమ్మ చందు అని, పైగా నాగిరెడ్డి పై నిందలు మోపడం దారుణమని, కార్పొరేటర్ స్థాయి వ్యక్తికి ఎమ్మెల్యే అభ్యర్థి స్థాయికి అధిస్థానం తీసుకొస్తే బుడ్డోడు ఆలోచనలు నుంచి బయటపడకపోవడం అసమర్ధతకు తార్కాణం అని కొంత మంది వైకాపా శ్రేణులు మండిపడ్డారు. నాగిరెడ్డి పెట్టిన బిక్షతో కార్పొరేటర్ స్థాయికి ఎదిగినవారు గురివిందగింజ సామెతను మర్చిపోయారని నాగిరెడ్డి అభిమానులు ఎదురుతిరిగారు. కాగా ఈ విభేదాలతో కొంతమంది చేస్తున్న సంచలన వ్యాఖ్యలు పార్టీ పరువును బజారుకు ఈడ్చుతున్నాయని, ఇకనుంచైన గాజువాకలో వర్గ పోరుకు అడ్డుకట్ట వేసి వైనాట్ 175 అన్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి మాటలను నిజం చేస్తూ గెలుపు గుర్రాన్ని నిలబెట్టాలనే అప్పుడే తామంతా మద్దతు పలికి గెలిపించుకుంటామని, కార్పొరేటర్ స్థాయి వ్యక్తిని ఎమ్మెల్యేగా గెలుపించుకోవడం అంత సులభం కాదన్న విషయాన్ని అధిస్థానం గుర్తించాలని, లేదంటే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని పార్టీ శ్రేణులు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## వైసీపీ దిగజారుడు రాజకీయాలు చేస్తూన్నాయి.

### మాజీ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు

విశాఖసిటీ, మార్చి 4 ప్రభాతవార్త





గత నాలుగ రోజులుగా తాడేపల్లిలో రాజకీయాలు ఎంతో దిగజారి పోతున్నాయని జనసేన నాయకులు మాజీ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు అన్నారు. సోమవారం ఆశీల్‌మెట్టలో గల ఒక హోటల్‌లో జరిగిన విలేకరుల సమావేశం లో ఆయన మట్లాడుతూ తాము ఎప్పుడు కులాలకోసం మాట్లాడలేదని వైసీపీలో కొంతమంది నాయకుల వలన తాము కూడా మాట్లాడక తప్పడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పవన్‌కళ్యాణ్ ఏ బహిరంగ సభలో నైనా మాట్లాడుతున్నారంటే ముందుగా వైసీపీ కొంత మంది నాయకులు టీవీల వద్ద కు చేరుకొని వనన్‌కళ్యాణ్ ఏమి మాట్లాడుతున్నారు చూస్తూ సమావేశం అయిన మరుక్షణమే విరుచుకు పడుతున్నారని ఆయన తెలిపారు. జగన్ ముఖ్యమంత్రి అయిన తరువాత ఏ కలస్తూలు ప్రభుత్వానికి వ్యతిరేఖంగా మాట్లాడతారో ఆ కులస్తూలతోనే దుర్భాషలు ఆడిస్తూన్నారని ఆయన ఆరోపించారు. పవన్ కళ్యాణ్‌కు కాపుకులస్తూలపై ప్రేమలేదని వారికి పట్టించుకోవడం లేదని వారు కాపులను నమించే ప్రయత్నంచేస్తూన్నారని వైసీపీ ప్రభుత్వానికి కాపులపై ఎంత ప్రేమ ఉందో ఎక్కడ చూపించారని కేవలం ఓటు బ్యాంకుగా నే చూస్తూన్నారని ఆయన దుయ్యబట్టారు. హరిరామజోగయ్య ముందు ఆయన కుమారుడుని కట్టుదిట్టం చేయ్యాలని తరువాత అందరికీ నీతులు చెప్పాలని సూచించారు. ఆయన అంటే కాపులకు ఎంతో ప్రేమ ఉందని అది నిలబెట్టుకోవాలని తెలిపారు. 2019 లో తన సర్వే ద్వారా వైసీపీ ని అధికారంలోకి తీసుకొని రావటానికి ముఖ్యకారకుడైన ప్రశాంత్‌కిషోర్ రానున్న ఎన్నికలల్లో వైసీపీ ఘోరంగా ఓడిపోబోతుందని చెప్పారని రాష్ట్రంలో జరగబోయేది అదే అని ఆయన తెలిపారు.



సర్వం శ్రీ సాయి సేవ ట్రస్ట్ వ్యవస్థాపకులు పూజ గురుదేవులు శ్రీ సాయిరాం సకుటుంబ సమేతంగా షిరిడి నుంచి విచ్చేసి సోమవారం శ్రీసింహాచలం లక్ష్మీనృసింహస్వామి వారిని దర్శనం చేసుకున్నారు.విశాఖపట్నం, ప్రభాతవార్త

# కృష్ణా కళాశాల జాబ్ డ్రైవ్ ఎంపికైన విద్యార్థులు

విశాఖపట్నం, మార్చి 4, ప్రభాతవార్త



స్థానిక డాక్టర్ వి ఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు సోమవారం జరిగిన జాబ్ మేళా నందు వివిధ రంగాలకు చెందిన 15కంపెనీలు పాల్గొన్నాయి.ఈ జాబ్ మేళాకు 611మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకుని హాజరు కాగా 252మంది విద్యార్థులు వివిధ కంపెనీలలో ఉద్యోగాలు పొందారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఐ విజయబాబు తెలియజేశారు.ఈకార్యక్రమంలో పాల్గొన్న వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులకు, ఉద్యోగ అవకాశాలు పొందిన విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ భవిష్యత్తులో జరగబోయే ఇతర జాబ్ మేళా లకు హాజరై మిగతా విద్యార్థులు కూఆ ఉద్యోగాలు సాధించాలని జవహర్ నాలెడ్జ్ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ జి శ్రీనివాసరావు తెలియజేశారు. ఈకార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి జయ, డాక్టర్ పి గోపాలనాయుడు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పోలా ఉమామహేశ్వరరావు ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# స్లైస్ బ్రాండ్ అంబాసిడర్‌గా నయనతార

విశాఖపట్నం, మార్చి 4, ప్రభాతవార్త

ప్రముఖశీతల పానీయ బ్రాండ్ స్లైస్ తమ తాజా బ్రాండ్ అంబాసిడర్‌గా దిగ్గజ నటి నయనతారను నియమించినట్లు ప్రకటన చేసింది పెప్సికో ఇండియా స్లైస్ అండ్ ట్రోపికానా అసోసియేట్ డైరెక్టర్ అనూజ్ గోయల్ ఈ భాగస్వామ్యం గురించి మాట్లాడుతూ నయనతారతో కలిసి స్లైస్ మామిడి పండు ప్రియులకు ప్రముఖ పానీయంగా దాని స్థితిని పునరుద్ఘాటిస్తూ ప్రేక్షకులతో దాని అనుబంధాన్ని బలోపేతం చేసుకోవాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. సంవత్సరాలుగా మామిడి కోరికలను తీర్చడానికి సమానమైనదిగా దేశవ్యాప్తంగా స్లైస్ తన స్థానాన్ని సుస్థిరం చేసుకుందన్నారు. మరోవైపు నయనతార భారతీయ సినిమాలో విమర్శకుల ప్రశంసలు పొందిన నటీమణులలో ఒకరిగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకుందని లేడీ సూపర్‌స్టార్ గా పేరు తెచ్చుకున్నారని, ఆమె సమ్మర్ సీజన్ కు మరింత ఆహ్లాదకరమైన ఉత్సాహాన్ని జోడించే వాగ్దానంతో స్లైస్ ఈ కొత్త భాగస్వామ్యం మనోహరమైన కథనాలను అందించడంలో ముందు వరుసలో కొనసాగుతొందన్నారు.ఈ వేసవిలో బ్రాండ్ కొత్త ప్రచారాన్ని ఆవిష్కరించనుందన్నారు.స్లైస్ ఆర్ యొక్క నూతన ప్రచారకర్తగా తెరపైకి రావడంపై అంతరికి నచ్చుతుందని ఆశాస్తున్నాం అన్నారు.

# గిరిజన ఉద్యోగులకు ఘన సన్మానం

విశాఖపట్నం, మార్చి 4, ప్రభాతవార్త



గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నగర పరిధిలో పలు ప్రాంతాల్లో నివాసముంటున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ శాఖలలో పనిచేసి పదవి విరమణ పొందిన గిరిజన ఉద్యోగులను పెందుర్తి ఏరియా గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నగరంలో ఘనంగా సత్కరించారు.ఈకార్య క్రమానికి ముఖ్య అతిధులుగా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ డీఐజీ బాలకృష్ణ హాజరైయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల శాఖలలో పనిచేసిన గిరిజన ఉద్యోగులు అందించిన సేవలు అమోఘం అని కొనియాడారు.వారి శేష జీవితం సాఫీగా సాగిపోవాలని ఆశాభావం వ్యక్తం చేసారు. అదే విధంగా వారికున్న మేధాసంపత్తి ని అందించాలని ఈ విషయంలో పదవీ విరమణ చెందిన ఉద్యోగులంతా ఒక ఆలోచన చేయాలన్నారు.గిరిజనాభివృద్ధికి ప్రభుత్వాలతో పాటు మనవంతు సాయం కూడా నిత్యం అందించాలన్నారు.ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని రాయితీలను సద్వినియోగం చేసుకుంటూ మరింత అభివృద్ధి సాధించాలన్నారు.ఈసందర్భంగానే సుదీర్ఘకాలం పలు ప్రభుత్వ సంస్థల్లో సేవలందించిన తాంగుల రంగారావు,తలారి చిట్టమ్మ,లంపిముఖి సత్యారావు ,జంపరింగి నారాయణరావులను ఘనంగా సత్కరించారు ఈకార్యక్రమంలో నగరంలోని గిరిజన ఉద్యోగులు వారి కుటుంబా సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బిసిలకు రాజకీయం కాదు,రాజ్యాధికారం కావాలి



## మాజీ డిజిపి జె.పూర్ణచంద్రరావు

జగదాంబ, మార్చి 4, ప్రభాతవార్త

బిసిలకు, బహుజనులకు కావాల్సింది రాజకీయంకాదని, రాజ్యాధికారం కావాలని మాజీ ఐపిఎస్ అధికారి, మాజి డిజిజి జె.పూర్ణచంద్రరావు పేర్కొన్నారు. సోమవారం ద్వారకానగర్ పౌరగ్రంధాల యంలో జరిగిన బిసి ఆత్మీయసభకు ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ రెండు కులాల పాలనలో ఆంధ్రప్రదేశ్ అడుగంటిందని, ఈ ధోరణి ప్రజాస్వామ్యానికి గొడ్డలి వేటని ఆయన ఆవేదనను వ్యక్తం చేసారు. చైతన్యవంతులు, మేధావులు, కుల సంఘాల పెద్దలు చైతన్యవంతులై రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు బి.పరంజ్యోతి మాట్లాడుతూ రానున్నది బహుజనవాదమని, బహుజనులే ప్రజాస్వామ్య పరిరక్షకులని, అందుకు ముఖ్యంగా బిసిలు చైతన్యవంతులు కావాలన్నారు. మాజీ ఎమ్మెల్యే బిఎస్పీరాష్ట్ర కో ఆర్డినేటర్ లకే రాజారావు మాట్లాడుతూ రాజకీయాలను నోట్లుకాకుండా, ఓట్లు శాసించే సామాజిక పరిణామాలు బిసి, బహుజనులు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన్‌సమాజ్‌పార్టీ ప్రధానకార్యదర్శి కరణం తిరుపతిరావు, రాష్ట్ర కార్యదర్శి కాదిరారాము, పెదపెంకి శవప్రసాదరావు, బహుజన సమాజ్ పార్టీ నాయకులు పీరుబండి ప్రకాశరావు, సోము రాంబాబు, ఎం.చిన్నారావు,సిహెచ్.ప్రభాకర్‌రావు, బోనిక్రిష్ణ, కొమ్ముసోమలు, బోకర నారాయణరావుతోపాటు బహుజన సంఘాల నాయకులు తెప్పల శాంతారామ్,ప్రొఫెసర్ సూరప్పడు,కుప్పిల మురళీధర్ తదితరులు పాల్గొని ప్రసంగించగా, బిసి సంఘాల నాయకులు, బహుజనవాదులు, పులేయులు, అంబేద్కరీయులు పాల్గొన్నారు.

# ఉత్తమ క్లెయిమ్ సెటిల్మెంట్ నిష్పత్తిని నిర్వహించిన ఐసిఐసిఐ ప్రుడెన్షియల్

జగదాంబ, మార్చి 4, ప్రభాతవార్త

క్లెయిమ్ సెటిల్మెంట్ రేషియోక్లెయిమ్‌ను సెటిల్ చేయడానికి తీసుకున్న తక్కువ సమయం తీసుకోవడం ద్వారా తమ జీవిత బీమా సంస్థ ఉత్తమ పనితీరు కనబరిచినట్లు ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ ఉత్తరాంధ్ర ప్రతినిధి వెల్లడించారు. ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ స్థిరమైన క్లెయిమ్ సెటిల్మెంట్ రేషియో ట్రాక్ రికార్డును కలిగి ఉందన్నారు. ఎఫ్‌వై-2024 ప్రారంభ తొమ్మిది నెలలకు వ్యక్తిగత రీతిలో 98.6 శాతం క్లెయిమ్ సెటిల్మెంట్ నిష్పత్తిని కల్గి ఉందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి తొమ్మిది నెలలకు ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ క్లెయిమ్ ఫర్ మ్యూర్ కింద 3,070 క్లెయిమ్‌లకు రూ.214.70 కోట్లను చెల్లించిందన్నారు.అలాగే క్లెయిమ్‌లలో గణనీయమైన మెజార్టీ ఎలక్ట్రానిక్ గా పరిష్కరించబడిందన్నారు.లబ్దిదారులు క్లెయిమ్ పనుల్లకు వాస్తవంగా తక్షణ ప్రయోజనం కల్గి ఉంటారని, క్లెయిమ్ సెటిల్మెంట్‌రేషియోతో స్థిరత్వం ముఖ్యం అన్నారు.

# హాయి గొలిపిన సినీ చిత్ర గీతాలు

జగదాంబ, మార్చి 4, ప్రభాతవార్త



సాయిశ్రీస్వర సంగీత సేవా సంస్థ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం డాబా గార్డెన్‌కస అల్లూరి విజ్ఞాన కేంద్రంలో నిర్వహిం చిన సినీ సంగీత విభావరి అందరిని ఆకట్టుకు ంది. కార్యక్రమానికి సోషల్ మీడియా స్టేట్ చైర్మన్ సన్‌మూర్తి, విశాఖ గాయనీగాయకుల సాంస్కృతిక సంఘం అధ్యక్షుడు భయ్యాశ్రీనివాస్ ముఖ్యఅతిథులుగా హాజరై జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. నగరానికి చెందిన ఔత్సాహిక గాయనీ ఆశమధు నిర్వహణలో గాయకులు పసుపులేటి శ్రీనివాస్,లోకేష్ సంయుక్త సంగీత నిర్వహణలో నగరానికిచెందిన గాయనీ గాయకులు హుషారైన గీతాలతో అలరించారు. ఈకార్యక్రమంలో గంటి ఉసా, సురేసకన్నా, వెంకటేష్ మాస్టర్, శ్రీనివాస్, అప్పారావు,పోలీస్ వెంకట్, గుణశ్రీరమణ తదితరులు పాల్గొని పలు సినీ గీతాలను మధురంగా ఆలపించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ రమణమూర్తి దంపతులు, పత్తిప్రసాద్ సంగీత ప్రియులు పాల్గొన్నారు.

# కోర్టు ఫైలింగ్‌పై విద్యార్థులకు గీతం వర్క్‌షాప్

విశాఖపట్నం, మార్చి 4, ప్రభాతవార్త



న్యాయ విద్యను అభ్యసించే విద్యార్థులకు క్లినికల్ లీగల్ ఎడ్యుకేషన్ ప్రాక్టికల్ శిక్షణ అవసరమని తద్వారా వృత్తిలో రాణించవచ్చునని ప్రముఖ న్యాయవాది నమ్మి శ్రీనివాసరావు పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ లా ఆధ్వర్యంలో నిర్వహించిన కోర్టు ఫైలింగ్ ప్రత్యేక వర్క్‌షాప్ లో సోమవారం ముఖ్య అతిదిగా పాల్గొని ప్రసంగించారు. గీతం ప్రొవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు మాట్లాడుతూ న్యాయ విద్యాను అభ్యసించే విద్యార్థులు నూతన చట్టాలపై అవగాహన పెంచుకవడంతో పాటు లీగల్ డాక్యుమెంట్ లను అధ్యనం చేయాలని సూచించారు గీతం స్కూల్ ఆఫ్ లా డైరెక్టర్ డాక్టర్ ఆర్ అనితారావు మాట్లాడుతూ శిక్షణలో భాగంగా విద్యార్థులకు ప్రముఖ న్యాయవాదులతో నైపుణ్యశిక్షణతో పాటు వివిధ న్యాయ పరమైన డాక్యుమెంట్‌లను అర్థం చేసుకుని వాటిని కోర్టు కేసుల సందర్భంలో న్యాయస్థానంలో సమర్పించే పద్దతులు న్యాయ సంబంధ ధరాఖాస్తుల పై అవగాహన కలి ్పంచడం జరుగుతుందన్నారు. ఈసందర్భంగా న్యాయ విద్యార్థులకు త్వరలో జరగన్ను ఆలిండియా బార్ ఎక్జామినేషన్ (ఎఐబిఇ) పరీక్షలకు ఎలా సిద్ధం అవ్వాలి అనే అంశంపై న్యాయ నిపుణులు సూచనలు సలహాలు అందించారు.

# ఘనంగా ఐడియల్ గంధర్వ లోగో ఆవిష్కరణ

## అలరించిన ఘంటసాల మధుర గీతాలు

జగదాంబ, మార్చి 4, ప్రభాతవార్త



ఘంటసాల స్మారక పీఠం వ్యవస్థాపకులు డా.శరత్స్చంద్ర సారథ్యంలో సోమవారం డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో ఐటియల్ గంధర్వ లోగో ఆవిష్కరణ మంగళధ్వని వేద మంత్రాలతో ప్రముఖుల సమక్షంలో సినీ నటుడు సుమన్,జి.దాము ఆవిష్కరించారు.అనంతరం డా.టి.శరత్స్చంద్ర సంగీత సారథ్యంలో పలువురు గాయనీ, గాయకులు ఘంటసాల ఆలపించిన తెలుగు చిత్రాల్లోని పలు సినీ గీతాలను మధురంగా ఆలపించారు. అనంతరం అమెరికా వస్తువులు అంతర్జాతీయ స్థాయి స్వరపోషకులు జి.దాముకి జీవితసాఫల్య పురస్కారం సినీ నటుడు సుమన్ ,అతిథుల చేతుల మీదుగా అందచేసారు. సినీ నటుడు సుమన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ గానగంధర్వుడు పద్మశ్రీ ఘంటసాల తన గాత్రంతో తెలుగు చలనచిత్ర సినీ రంగానికిచేసిన సేవలను కొనియాడారు. ప్రముఖ మిమిక్రీ కళాకారుడు శివారెడ్డి ధ్వన్యనుకరణతోప్రేక్షకుల మన్ననలను అందుకున్నారు. కార్యక్రమంలో ఘంటసాల స్మారక పీఠం స్వరపోషకులు ఎమ్మెస్ రాజు, వంకాయల సన్యాసిరాజు, అమెరికా వాస్తవ్యులు జి.రాము, ఎన్నారై కె.సుధారాణి,ఉపాధ్యాయుల సుబ్రహ్మణ్యశర్మ,ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, పి.నాగేశ్వరరావు,మెలోడి సత్యనారాయణ,కందర్పరాధ,న్యాయనిర్ణేతలు, నిర్వాహకులు, కళాభిమానులు, సంగీతప్రియులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విప్లవాత్మక మార్పులే లక్ష్యంగా నైపుణ్యాభివృద్ధిలో భవితకు శ్రీకారం

## సిఎం వైఎస్ జగన్‌మోహనరెడ్డి చేతుల మీదుగా నేడు ప్రారంభం

జగదాంబ, మార్చి 4, ప్రభాతవార్త



నైపుణ్యాభివృద్ధిలో విప్లవాత్మక మార్పులే లక్ష్యంగా భవితకు శ్రీకారం చుడుతున్నారు. శ్రామికవ్యక్తికి పరిశ్రమల నైణ్యాలను అందించాలన్నదే దీని ఉద్దేశ్యం అనిస్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ట్రైనింగ్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.సురేష్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం నగరంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగావకాశాలను ప్రోత్సహించడం దీని అంతిమ లక్ష్యం అన్నారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎపిఎస్ఎస్డీసీ) సహకారంతో 'ది కాస్కేడింగ్ స్కిల్స్ ప్యారడిగ్మ్ భవితను నగరంలోని వైజాగ్ కన్వెన్షన్ సెంటర్‌లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం ప్రారంభించనున్నారని తెలిపారు. ప్రభుత్వం వ్యూహాత్మకం బాగస్వామ్యాలు, సృజనాత్మక కార్యక్రమాల ద్వారా ఈ పోటీ మార్కెట్‌లో విజయం సాధించడానికి అవసరమైన నైపుణ్యాలను అందించాలని ఆకాంక్షిస్తోందన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి సంబందించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. కాస్కేడింగ్ స్కిల్స్ ప్యారడిగ్మ్-భవిత' ప్రాజెక్ట్ ఆంధ్రప్రదేశ్‌లో సమ్మిళిత వృద్ధికి, ఆర్థిక విజయానికి తోడ్పడటానికి మా నిబ్దతను ఉదహరిస్తుందన్నారు. నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమ భాగస్వామ్యానికి ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా మా శ్రామికశక్తికి మంచి భవిష్యత్‌కోసం ఇది ఏర్పాటు చేస్తున్నామనా ్నరు.కమ్యూనిటీలు స్థాపించబడిన అవసరాలను అధిగమించడం ఒక ఆనవాయితీగా మారిందన్నారు. ఇది ప్రతిభావంతులను అర్థవంతమైన ఉపాధిగా మార్చడంలో రాష్ట్రం తాలుకా నైపుణ్యాన్ని సూచిస్తుందని తెలిపారు. ఈ స్కిల్‌కాస్కేడింగ్‌లో 192 నైపుణ్యకేంద్రాలు, 26 నైపుణ్య కళాశాలలు ఉన్నాయన్నారు. ఈ కేంద్రాలు కళాశాలలు, విద్యాసంస్థలు పరిశ్రమ భాగస్వాముల మధ్య పరిశ్రమ-సంబంధిత శిక్షన, ప్రోత్సాహక సహకారాన్ని అందిస్తూ అత్యుత్తమ కేంద్రాలుగా పనిచేస్తాయన్నారు.ఈ కార్యక్రమం ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు, విద్యాసంస్థలు, పారిశ్రామిక భాగస్వాములు,కమ్యూనిటీ సంస్థలను నిమగ్నం చేస్తు బహుళస్థాయి పద్దతిలో నిర్వహించబడుతుందని తెలిపారు. అధిక నిరుద్యోగం, నిరుద్యోగిత జిల్లాలపై దృష్టి సారించడం ద్వారా ఆంధ్రప్రదేశ్‌యువత అందరికి నైపుణా ్యభివృద్ధి అవకాశాలకు సమాన ప్రాప్తిని అందించడం దీని లక్ష్యమన్నారు.

# శ్రీ ఎరుకుమాంబ ఆలయంలో మహాశివరాత్రి వేడుకలకు విస్తృత ఏర్పాట్లు

విశాఖపట్నం, మార్చి 4, ప్రభాతవార్త



దొండపర్తిలో శ్రీ ఎరుకుమాంబ అమ్మవారి దేవాలయంలో ఈనెల ఎనిమిదో తేదీన మహాశివరాత్రి వేడుకల నిర్వహణకు విస్తృతమైన ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు సోమవారం సాయంత్రం దేవస్దానంలో వివిధ విభాగాల అధికారలతో జరిగిన సమన్వయ కమిటీ సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నారు. సీతమ్మధార తహసీల్దార్ ఆద్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ముఖ్యంగా భక్తులకు శ్రీ అమ్మవారి దర్శనం సులువుగా జరిగేలా తగిన క్యూలైన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అదేవిధంగా భక్తులకు త్రాగునీరు మజ్జిగ వంటివి సరఫరా చేయాలన్న సూచనలు ఇచ్చారు. మహాశివరాత్రి రోజున భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని ట్రాఫిక్ క్రమబద్ధీకరణ శాంతి భద్రతలు ఎప్పటికప్పుడు పరిశుభ్రతా చర్యలు చేపట్టాలని ప్రమాదాలు జరిగితే వెంటనే అగ్నిమాపక శాఖ సేవలను వినియోగించుకోవాలని నిర్ణయించారు. అనంతరం సంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వ హించాలని అన్నారు.ఈసమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ ఎస్‌ప త్రినాధరావు, నాల్గవ పట్టణ పోలీస్‌స్టేషన్ ట్రాఫిక్ ఎస్ ఐ గంగాధర్ ఫైర్‌స్టేషన్ హెచ్ సీ గోవిందరావు, శాంతి భద్రతల విభాగం కానిస్టేబుల్ రవికుమార్,జీవీఎంసీ ఎఎంహెచ్ ఓ సునీల్‌కుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్ ఎం ఎస్ దొర వీఆర్‌ఓ ఇబ్రహీం,దేవస్దానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డి వి సురేష్,బాబా ధర్మ కర్తల మండలి చైర్మన్ నీలాపు సర్వేశ్వర్ రెడ్డి,ధర్మకర్తలు బ్రహ్మాజీ పిల్లి స్వాతి, పిల్లి దుర్గా దళాయి అన్నపూర్ణ సరగడం నర్సింగరావు,బంటుపల్లి సూర్యనారాయణ పి లక్ష్మినారాయణమ్మ, పెద్దాడ రమణమ్మ, ఎక్స ఆఫీసియో సభ్యులు,ఆలయ అర్చకులు శ్రీనివాసరావు వివిధ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజన విద్యార్థులు ఉన్నత చదువులు చదివి విద్యారంగంలో రాణించాలి

## పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్

గూడెంకొత్తవీధి, మార్చి 4 ప్రభాతవార్త




గిరిజన విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకొని విద్యారంగంలో రాణించాలని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్ స్పష్టం చేశారు. సోమవారం దారకొండ ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన విద్యార్థులు సాధారణ డిగ్రీలతోపాటు, ఇంజనీరింగ్ మెడికల్ వంటి వృత్తి విద్యా కోర్సులను అభ్యసించాలని విద్యార్థులకు సూచించారు. బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని స్పష్టం చేశారు. 9వ తరగతి విద్యార్థులకు ఆంగ్ల పాఠ్యాంశాలను, పదవ తరగతి విద్యార్థులకు సాంఘిక శాస్త్రం పాఠ్యాంశాలను బోధించారు. విద్యార్థులకు పాఠ్యాంశాలపై పలు ప్రశ్నలు వేసి సంతృప్తి వ్యక్తం చేశారు. స్టోర్ రూమ్ను, నిత్యవసర సరుకులను తనిఖీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారాన్ని అందించాలని సూచించారు. విద్యార్థులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు. రెండు రోజులకు పైబడి జ్వరం ఉంటే ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం అందించాలన్నారు.విద్యార్థిని పరామర్శించిన పిఓకడుపునొప్పితో కేజీహెచ్‌లో చేరి ఆపరేషన్ చేయించుకున్న పదో తరగతి విద్యార్థి సీస చందును పరామర్శించారు. సిక్ రూంలో ఉండి విశ్రాంతి తీసుకుంటూ చదువుకోవాలని సూచించారు. ధైర్యంగా ఉండాలని మీకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఎస్ సహాయ ప్రాజెక్టు అధికారి వివిఎస్ ప్రభాకర్‌రావు, సహాయ గిరిజన సంక్షేమ అధికారి తదితరులు పాల్గొన్నారు.

# దారాలమ్మ నూతన ఆలయ నిర్మాణానికి 50 లక్షల మంజూరు

## నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి

గూడెంకొత్తవీధి, మార్చి 4 ప్రభాతవార్త



గిరిజన ఇలవేల్పు దారకొండలో వెలసిన శ్రీ శ్రీ దారాలమ్మ అమ్మ వారి నూతన ఆలయ నిర్మాణానికి రూ.50 లక్షల నిధులను పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి మంజూరు చేశారు. ఆలయ నిర్మాణ పనులకు సోమవారం ఆమె కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో భాగ్యలక్ష్మి మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి సమస్యకూ పరిష్కారం చూపుతూనే సంక్షేమం అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తుందన్నారు.మరోపక్క ఆధ్యాత్మిక అంశాలకు కూడా అధిక ప్రాధాన్యం ఇస్తుందనేందుకు ఈరోజు దారాలమ్మ అమ్మవారి ఆలయ నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయడమే సాక్ష్యం అన్నారు. స్థానికుల ఆకాంక్షలకు అనుగుణంగా ఆలయ నిర్మాణానికి మన ప్రభుత్వం హయాంలో ప్రయత్నం జరగాలని స్థానికులందరూ కోరిన మేరకు ఈ ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరిగిందని భాగ్యలక్ష్మి ప్రకటించారు. ఇది మాత్రమే కాకుండా గిరిజనులు ఏ సమస్యలను ఎదుర్కోబోతున్నారు వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి వాటికి పరిష్కారం చూపడంలో ముందుంటుంది అన్నారు. ఈరోజు 2019కి ముందు 2019 తర్వాత అనే పరిస్థితులను ఏర్పడ్డాయని అంటే దానికి జగన్మోహన్ రెడ్డి వెజినరీ నాయకత్వంలో అమలు చేసిన సంస్కరణలే కారణమని భాగ్యలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాజు స్థానిక ఎంపీటీసీ, రామన్న ఎంపీపీ కుమారి, జడ్పిటిసి శివరత్నం, సర్పంచ్ కమల ఎంపీటీసీ సాంబమూర్తి సర్పంచ్ బీసీ సెల్ అధ్యక్షులు బుజ్జి, సీనియర్ నాయకులు బొజ్జ, స్వర్ణలత వెంకట్రావు, ఎంపీటీసీ జయలక్ష్మి, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కట్టడాలు కూల్చాలని చేస్తున్న రిలే దీక్షలకు వైస్ ఎంపీపీ కొండలరావు మద్దతు

హుకుంపేట, మార్చి 4, ప్రభాతవార్త



మండల కేంద్రంలో గిరిజ నేతరాలు బుడ్డిగా కొండమ్మ ఇల్లు,షాపులు కట్టడాన్ని నిరసిస్తూ గిరిజనుల చేస్తున్న రిలే దీక్షలకు హుకుంపేట వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండలరావు సందర్శించి మద్దతు పలికారు. ఈ కార్యక్రమం సందర్భంగా మాట్లాడుతూ హుకుంపేట మండల కేంద్రంలో గిరిజనులు చిన్న బడ్డీ, పునాది వేస్తే, ఇదీ ప్రభుత్వ స్థలం అనీ బోర్డులు ఏర్పటు చేసే రెవెన్యూ సిబ్బంది అక్రమంగా ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి రెండంతస్తుల బిల్డింగు నిర్మాణం చేపట్టిన రెవెన్యూశాఖ, అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్టు వ్యవహరించడం సరికాదన్నారు. గ్రామంలో ఇప్పటికే 1/70 చట్టానికి విరుద్ధంగా, 3 ఇల్లులు, 3 షాపులు కట్టి అద్దెలకు ఇస్తూ, మళ్ళీ వెలుగు శాఖ ప్రభుత్వ స్థలంలో ఆక్రమించి రెండు అంతస్థుల స్లాబ్ ఇల్లు,రెండు షాపులు కట్టిన పట్టించుకోకుండా ఉండటాన్ని వైస్ ఎంపీపీ కొండలరావు తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో కొర్ర ఆనంద్, తడిగిరి వైస్ సర్పంచ్, గిరిజన సంఘం జిల్లా నాయకులు కిల్లో రామారావు, ఆదివాసీ సేన రాష్ట్ర అధ్యక్షుడు సీ హెచ్ రాజు, ఆదివాసీ గిరిజన నాయకులు పాడి సుమన్, కొర్ర నర్సింగరావు, కొర్ర నూకరాజు, నిఖిల్ కుమార్ జన్ని దిల్సన్ బాలన్న, పెద్ద బూరుగుల, నక్క గొయ్యి వార్డ్ మెంబర్‌లు పాంగి నర్సింగరావు, పాంగి సత్తిబాబు పాల్గొన్నారు.

# పోలింగ్ బూతులలో మౌళిక సదుపాయాలు పక్కగా కల్పించాలి

రంపచోడవరం, మార్చి 4, ప్రభాతవార్త



త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ బూతులలో మౌళిక సదుపాయాలు పక్కాగా ఉండాలని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత పేర్కొన్నారు, సోమవారం గంగవరం మండలంలోని జడేరు గ్రామంలో 34, 35 సర్వత్రిక ఎన్నికల సంబంధించిన పోలింగ్ బూతులను అల్లూరి సీతారామరాజు జిల్లా జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత, రంపచోడవరం సబ్ కలెక్టర్ ఎస్.ప్రశాంత్ కుమార్, ఆకస్మికంగా పర్యటించి పరిశీలించడం జరిగింది, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏజెన్సీలోని త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ బూత్లలో ఓటర్లకు, పోలింగ్ సిబ్బందికి ఎటువంటి ఇబ్బంది లేకుండా మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట తహశీల్దార్ శ్రీమన్నారాయణ, సెక్టర్ అధికారి విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ విజయ్ సునీత

రంపచోడవరం, మార్చి 4, ప్రభాతవార్త



ఏజెన్సీలోని ఇంటర్మీడియట్ పరీక్షలు రాసే విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందు లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసే విధంగా విద్యార్థులకు ప్రోత్సహించడం జరుగుతుందని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత పేర్కొన్నారు,సోమవారం రంపచోడవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ యం. విజయ సునీత, రంపచోడవరం సబ్ కలెక్టర్ ఎస్.ప్రశాంత్ కుమార్ పరిశీలించడం జరిగింది, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలు అయ్యేంతవరకు విద్యార్థులకు త్రాగునీరు సౌకర్యం ఏర్పాటు చేయాలని అదేవిధంగా పరీక్ష రూముల్లో లైట్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు, విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులతో పాసైన ఎడల మంచి భవిష్యత్తు ఉంటుందని జిల్లా కలెక్టర్ తెలిపారు, జిల్లా కలెక్టర్ అంట రంపచోడవరం తహశీల్దార్ ఎ.కృష్ణ జ్యోతి పాల్గొన్నారు,

# గిరిజనుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి : కలెక్టర్ విజయ సునీత

రంపచోడవరం, మార్చి 4, ప్రభాతవార్త




ఏజెన్సీలోని మారుమూల గ్రామాలకు సంబంధించిన సమస్యల దరఖాస్తులు. వ్యక్తిగతమునకు సంబంధించిన సమస్యల దరఖాస్తులను స్వీకరించి కొన్ని సమస్యలు వెంటనే పరిష్కరించి మరికొన్ని సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను పరిష్కార మార్గాల అన్వేషించి సమస్యలు పరిష్కారం కొరకు సంబంధిత అధికారులకు పంపడం జరుగుతుందని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఎం.విజయసునీత పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఐటిడిఎ సమావేశపు హాలులో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో స్పందన కార్యక్రమం జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత రంపచోడవరం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గానోరే, రంపచోడవరం సబ్ కలెక్టర్ ఎస్.ప్రశాంత్ కుమార్ ఇరువురు కలిసి స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఎం.సునీత మాట్లాడుతూ ఈ వారం 48 దరఖాస్తులు రావడం జరిగిందని తెలిపారు. అడ్డతీగల మండలంలోని పులి గోగులపాడు గ్రామంలో జీడిపిక్కల ప్రాసెసింగ్ యూనిట్ మంజూరు చేయాలని కోసూరి సత్యనారాయణ దరఖాస్తు సమర్పించారు. దేవీపట్నం మండలంలోని పోలవరం ప్రాజెక్టు ముంపునకు సంబంధించిన బాధితులకు 18 సం.ల ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ మంజూరు చేయాలని పట్టెం గంగాభవాని దరఖాస్తు సమర్పించారు. రంపచోడవరం మండలం భూపతిపాలెం ముంపు బాధితులకు ప్రాజెక్టులో టూరిజం శాఖ ద్వారా విహార బోట్లకు అనుమతి మంజూరు చేయాలని అదేవిధంగా మా సొసైటీ సభ్యులకు చేపలు పట్టుకునే విధంగా వలలు, లైఫ్ జాకెట్లు మంజూరు చేయాలని పల్లాల లచ్చిరెడ్డి, పల్లాల సోమిరెడ్డి, ఇళ్ల.జోగిరెడ్డి దరఖాస్తు సమర్పించారు, వై.రామవరం మండలం ఎగువ ప్రాంతంలోని గుర్తేడు, ధారగడ్డ, ఎడ్లకొండ గ్రామాలలోని ఆరు చెక్ డాములు నిర్మించిన ఎడల 150 ఎకరాలకు సుమారు 150 మంది గిరిజన రైతులు వ్యవసాయ చేసుకుంటామని అక్కపల్లి కోటేంద్రం దరఖాస్తు సమర్పించారు,ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ సిహెచ్.శ్రీనివాసరావు, మొబైల్ మెజిస్ట్రేట్. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జాన్‌రాజ్ గిరిజన సంక్షేమ శాఖ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ డిఎస్.శాస్త్రి, పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ షరీఫ్, ఏడిఎంహెచ్ఓ జి.ప్రకాశం, ఏజెన్సీ డీఈవో మల్లేశ్వరరావు, వెలుగు ఏపీడి ఎ. శ్రీనివాసరావు, ఏపీవో రబ్బర్ దుర్గేష్, డాక్టర్ ఇందిరా, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ లక్ష్మి, డాక్టర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు జి.డేవిడ్ రాజ్, ఎండి యూసఫ్, ఎ.రవి కుమార్ కుమార్, సుబ్బయ్య, ఏడిఏ పిహెచ్ఓ కె.చిట్టిబాబు, పిఏఓ ఎల్.రాంబాబు, సిడిపిఓ సంధ్యారాణి, జిసిసి డివిజనల్ మేనేజర్ జి.పార్వతీశ్వరరావు, జిసిసి సీనియర్ మేనేజర్ ముర్ల వెంకట రాజారెడ్డి ఎంపీడీవో హరికృష్ణ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సాయి సతీష్, రాజేంద్ర బాబు, మల్లికార్జునరావు, రామచంద్రమూర్తి, శ్రీనివాసరావు, ఎఇ. పి.వెంకటరమణ, లీగల్ సెల్ డిప్యూటీ తహశీల్దార్ స్వామి, ఏఎంఓ సి.శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# మాతా శిశు మరణాల నివారణకు ప్రత్యేక చర్యలు

## బర్త్ వెయిటింగ్ హాల్ ప్రారంభోత్సవంలో పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి


గూడెంకొత్తవీధి, మార్చి 4 ప్రభాతవార్త



గతంలో అవగాహన లేక హాస్పటల్‌కి వచ్చే మార్గాలు లేక డెలివరీ సమయంలో తల్లీబిడ్డ కూడా ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు అనేకమని వాటి నివారణకు వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరిగిందని పాడేరు శాసనసభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అరకు పార్లమెంటు సమన్వయకర్త కొటగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. జీకేవీధి మండలం దారకొండ లోని సోమవారం ఐటీడీఏ పీవో అభిషేక్‌తో కలిసి బర్త్ వెయిటింగ్ హాల్‌ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో భాగ్యలక్ష్మి మాట్లాడుతూ తమ ప్రభుత్వం గిరిజనుల సమస్యల పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యం ఇస్తుందనేందుకు ప్రతి మండల కేంద్రంలోనూ బర్త్ వెయిటింగ్ హాల్ నిర్మాణమే సాక్ష్యం అన్నారు. రహదారులు లేని హాస్పిటల్స్‌కు దూరంగా ఉన్న వారంతా ఈ బర్త్ వెయిటింగ్ హాల్‌లో నెల రోజులు ముందు వచ్చి ప్రభుత్వం అందించే పౌష్టికాహారం తీసుకొని ఇక్కడ వైద్యుల సహకారంతో డెలివరీ అయ్యాక తల్లీబిడ్డ ఎక్స్ ప్రెస్‌లో ఇంటికి చేరవేర్చే కార్యక్రమాన్ని ఈ ప్రభుత్వం తీసుకుందన్నారు. మండలాల పరిధి ఎక్కువగా ఉన్నటువంటి చోట రెండేసి బర్త్ వెయిటింగ్ హాల్స్‌ని కూడా ఈ ప్రభుత్వం నిర్మించిందన్నారు. ఇంకా చాలామందికి బర్త్ వెయిటింగ్ హాల్ పై అవగాహన రావడంలేదని ఇక్కడ ఉండే సదుపాయాలు ఇక్కడ అందుతున్న వైద్య సేవలపై ఆరోగ్య సిబ్బంది విస్తృత స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అప్పుడే మాత శిశు మరణాలు అరికట్టేందుకు బర్త్ వెయిటింగ్ హాల్స్ ప్రధాన వేదిక అవుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాజు, స్థానిక ఎంపీటీసీ రామన్న, ఎంపీపీ కుమారి, జడ్పిటిసి శివరత్నం, సర్పంచ్ కమల ఎంపీటీసీ సాంబమూర్తి, సర్పంచ్ బీసీ సెల్ అధ్యక్షులు బుజ్జి, సీనియర్ నాయకులు బొజ్జ, స్వర్ణలత, వెంకట్రావు, ఎంపీటీసీ జయలక్ష్మి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఉపసర్పంచ్‌కు గాయాలు

గూడెంకొత్తవీధి, మార్చి 4, ప్రభాతవార్త



మండలంలో అరటి చెట్ల వీధి సమీపంలో బైక్ అదుపుతప్పి ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో వంచుల పంచాయితీ ఉప సర్పంచ్ చల్లంగి శ్రీధర్‌కి గాయాలయ్యాయి. సోమవారం ఆర్వి నగర్ సంతకావడంతో సరుకులు తీసుకుని తిరుగు ప్రయాణంలో ఈ ప్రమాదం సంభవించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. బాధితుడి పరిస్థితి నిలకడగానే ఉందని వైద్యం అందిస్తున్నామని వైద్యులు తెలిపారు.

5-3pg7exHMNWJQE.qxd:5-3pg7exHMNWJQE.qxd 1/1/02 7:11 AM Page 1



## నేడు ఐసెట్ నోటిఫికేషన్ జారీ

### 7 నుంచి ఏప్రిల్ 30 వరకు దరఖాస్తుల స్వీకరణ

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఐసెట్-2024కి సంబంధించిన నోటిఫికేషన్ నేడు(మంగళవారం) జారీ కానుంది. ఇందుకు సంబంధించిన దరఖాస్తు లను మార్చి 7 నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. ఐసెట్- 2024 ను కాకతీయ యూనివర్సిటీ నిర్వహిస్తుంది. టీఎస్ ఐసెట్-2024 కన్వీనర్ ప్రొఫెసర్ ఎస్ నరసింహాచారి. నేడు నోటిఫికేషన్ జారీ కాగానే ఈ నెల 7 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఏప్రిల్ 30 వరకు అప రాధ రుసుం లేకుండా దరఖాస్తులను స్వీకరించ నున్నారు. అపరాధ రుసుం రూ. 250, రూ. 500తో మే 17 నుంచి 27 వరకు దరఖాస్తు లను స్వీకరిస్తారు. పరీక్షలను జూన్ 4, 5 తేదిల్లో రెండు సెషన్‌లలో నిర్వహి స్తారు. ఉదయం 10 గంటల నుంచి 12.30 గంటల వరకు.. మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5 గంటల వరకు నిర్వహించనున్నారు.

## 14 కేంద్రాల్లో ప్రారంభమైన ఇంటర్ సంస్కృతం మూల్యాంకనం

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు వార్షిక పరీక్షలు బుధవారం ప్రారంభమై కొనసాగుతున్నాయి. ఐదు రోజులుగా పరీక్షలు కొనసాగుతున్నాయి. పరీక్షలు కొనసాగుతున్నప్పటికీ.. ఎక్కువ జవాబు పత్రాలు ఉన సంస్కృతం జవాబు పత్రాల మూల్యాంకనం సోమవారం నుంచి ప్రారంభ మైంది. రాష్ట్రంలోని 14 కేంద్రాల్లో సంస్కృతం మూల్యాంకనం ప్రారంభం అయింది. రాష్ట్రంలోని 15 మూల్యాంకన కేంద్రాలు ఉండగా.. వాటిలో హైదరాబాద్‌లోని ఎంఏఎంలో ఒకేషనల్ విద్యార్థులకు సంబంధించిన జవాబు పత్రాల మూల్యాంకనం జరుగుతుంది. దీంతో రాష్ట్రంలోని 14 మూల్యాంకన కేంద్రాల్లో సంస్కృతం జవాబు పత్రాల మూల్యాంకనం సోమవారం ప్రారంభమయింది. సంస్కృతం జవాబు పత్రాలు రాష్ట్రంలో 7.60 లక్షల వరకు ఉన్నట్టు అధికారులు తెలిపారు. ఇక ఈ నెల 16 నుంచి విడతలవారీగా లాంగ్వేజెస్, సబ్జెక్టుల మూల్యాం కనాన్ని ప్రారంభించనున్నారు. మొత్తం 4 విడ తల్లో మూల్యాంకనాన్ని కొనసాగిస్తారు.

## రాజకీయాలకతీతంగా అందరికీ సంక్షేమ పథకాలు

### రామగుండం మేయర్, 20 మంది కార్పొరేటర్లు కాంగ్రెస్‌లో చేరిక

### పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు



**హైదరాబాద్, మార్చి 4,ప్రభాతవార్త:** రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరి వద్దకు అభివృద్ధి సంక్షేమం పథకాలు తీసుకెళతామని ఇప్పటికే నాలుగు గ్యారెంటీలు అమలు పరిచామని మిగితావి కూడా అమలు పరుస్తామని పరిశ్రమలు ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు అన్నారు. సోమవారం గాంధీభవన్‌లో రామగుండం మునిసిపల్ మేయర్ బంగి అనిల్‌కుమార్‌తోపాటు కార్పొరేషన్‌లో 20 మంది బిఆర్‌ఎస్‌కు చెందిన కార్పొరేటర్లు గాంధీభవన్‌లో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఏఐసిసి కార్యదర్శి తెలంగాణ ఇంచార్జ్ దీపాదాస్‌మున్షి, రోహిత్‌చౌదరి, ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ చేరిన ప్రజాప్రతినిధులకు కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ వచ్చేఎన్నికలలో ఎంపి సీటు గెలిపించుకోవడానికి పాత కాంగ్రెస్‌వాళ్ళం కొత్తవాళ్ళను కలుపుకొని ముందుకు వెళ్తామని ఆయన చెప్పారు.అభివృద్ధి విషయంలో ఏలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకుంటాం అని తెలిపారు.ప్రజలలో కాంగ్రెస్‌పార్టీ పట్ల విశ్వాసం ఉందని తెలంగాణ అభివృద్ధి కాంగ్రెస్‌తో సాధ్యమన్నారు. ప్రతినియోజకవర్గంకు నిధులు అందిస్తామని ఆయన తెలిపారు.

## నీటి వాటా తేల్చకుండా ఓట్లడికే హక్కు ప్రధాని మోడీకి లేదు

### కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతిపై ఎందుకు విచారణ చేయలేదు? :మంత్రి జూపల్లి కృష్ణారావు



సోమవారం సచివాలయంలోని మీడియా సెంటర్‌లో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** కృష్ణా నదీ పరీవాహక ప్రాంతాన్ని బట్టి తెలంగాణ వాటాను తేల్చడంలో కేంద్ర ప్రభుత్వం తాత్సారం చేస్తున్నదని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. నీటి వాటా తేల్చకుండా తెలంగాణ ప్రజల ఓట్లడిగే నైతిక హక్కు ప్రధాని నరేంద్ర మోదీకి లేదని వ్యాఖ్యానించారు. సోమవారం తెలంగాణ సచివాలయంలోని మీడియా సెంటర్‌లో మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ హడావుడిగా పార్లమెంటులో బిల్లు పెట్టి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 7 మండలాలను ఏపీలో క లిపిన బీజేపీ ప్రభుత్వం కృష్ణా జలాల్లో నీటి వాటాను ఎందుకు తేల్చడం లేదని ప్రశ్నించారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి ఎందకు జాతీయ హోదాను కల్పించడం లేదనీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలది అవినీతి, బంధుప్రీతి అని ప్రధాని మోదీ విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. కల్వకుంట్ల కుటుంబానిది అవినీతి, బంధుప్రీతి అంటే ఒక అర్థం ఉందనీ, కానీ, గాడిదను గుర్రాన్ని ఒకే గాటన కట్టడం సరికాదని వ్యాఖ్యానించారు. ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణలర్పించారరన గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ అవినీతి జరిగిందని తెలిసి కూడా ఎందకు దర్యాప్తు చేయించలేదో సమాధానం చెప్పాలని మోదీని డిమాండ్ చేశారు. తెలంగాణపై కక్ష సాధింపు చర్యలలో భాగంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు నిధుల కేటాయింపులో తెలంగాణ పట్ల వివక్ష ప్రదర్శిస్తున్నారనీ, రానున్న లోక్‌సభ ఎన్నికలలో బీఆర్ఎస్, బీజేపీ పార్టీకి రెండు సీట్లు గెలవడం కూడా కష్టమే అని సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు వ్యాఖ్యానించారు.

## ముగ్గురు కుమారులకు ఉరివేసి తండ్రి ఆత్మహత్య

### నలుగురుని మింగిన డబ్బు అత్యాశ

### రంగారెడ్డి జిల్లాలో దారుణం

**శంకర్‌పల్లి, మార్చి 4, ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం టంగు టూరులో ఘోరం జరిగింది. స్కీంల పేరుతో ధనం సంపాదించాలనే అత్యాశ ఆ కుటుంబాన్ని మింగేసింది. ముగ్గురు కుమారులకు ఉరివేసి తానూ వ్యవ సాయ క్షేత్రంలోని షెడ్డువద్ద ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం టంగుటూరు గ్రామానికి చెందిన నీరటి రవికుమార్ (35) భార్య శ్రీలత, ముగ్గురు కుమారులు సాయికిరణ్ (13), మోహిత్‌కుమార్ (12), ఉదయ్ కిరణ్ (6)తో కలిసి జీవిస్తున్నాడు. రెండేళ్ల కిందట ఎపిలోని విజయనగరం జిల్లా రాజాంలో ఉన్న జిఎస్ఎస్ ఫౌండేషన్ నడిపే వ్యక్తులతో రవికుమార్‌కు పరిచయం ఏర్పడింది. ఆ ఫౌండేషన్ ద్వారా స్కీంల పేరిట పలువురుతో పెద్ద మొత్తంలో డబ్బులు కట్టించాడు. లక్ష రూపాయలు కడితే నెల తర్వాత ఆ మొత్తం కట్టిన వ్యక్తికి రూ.50 వేలు ఇవ్వడం, ఇంకా ఇటువంటి పలు ఆకర్షణీయమైన స్కీంల ద్వారా పరిచయాలు ఉన్న ప్రతిచోట డబ్బులు కట్టించాడు. ఇలా రూ.75 కోట్ల వరకు ప్రజల నుంచి ఆ ఫౌండేషన్‌కు అందినట్లు తెలుస్తోంది. కొన్ని రోజులుపాటు తిరిగి చెల్లింపులు బాగానే జరిగినా గత ఏడాది డిసెంబర్ నుంచి డబ్బు కట్టివారికి నగదు చెల్లింపు జరగకపోవడంతో వారు ఒత్తిడి చేయడం ప్రారంభించారు. పైగా గత యేడాది డిసెంబర్‌లో ఫౌండేషన్ కార్యకలాపాలు నిలిచిపోయాయి. ఈ పరిస్థితిలో ఏం చేయాలో తెలియని రవికుమార్ బలవన్మరణానికి ఒడిగట్టాడు. రవికుమార్ కుటుంబంతో కలిసి శంకర్‌పల్లిలో ఇల్లుఅద్దెకు తీసుకుని ఉంటున్నాడు. కుమారులు సాయికిరణ్, మోహిత్‌కుమార్ చిలుకూరులోని గురుకుల రెసిడెన్సియల్ పాఠశాలలో చదువుకుంటున్నారు. మూడో కుమారుడు ఉదయ్‌కిరణ్ శంకర్‌పల్లిలోని రేవతి స్కూల్లో యుకెజి చదువుతున్నాడు. రవికుమార్ భార్య శ్రీలత ఈ నెల 3న తల్లిగారి ఇంటికి బుల్కాపూర్ వెళ్లింది. రవికుమార్ మూడో కుమారుడు ఉదయ్‌కిరణ్‌ను వెంటబెట్టుకుని చిలుకూరు గురుకుల రెసిడెన్సియల్ స్కూల్‌కు వెళ్లి మిగతా ఇద్దరు కుమారులను ఆదివారం సాయంత్రానికి ఇంటికి తీసుకువచ్చాడు. అదే రాత్రి ముగ్గురు పిల్లలకు ఉరివేసి, ఆ తర్వాత రవికుమార్ కూడా అర్ధరాత్రి తన పొలం వద్దకు వెళ్లి ఉరేసుకున్నాడు. సోమవారం ఉదయం పక్కింటి వారు ఇంట్లోకి వెళ్లి గమనించి మోకిల పోలీసులకు సమాచారం అందించారు. నలుగురు మృతదేహాలను పోస్టుమార్టంకు పంపించి క్లూస్ టీంతో దర్యాప్తు చేపట్టారు. నార్సింగ్ ఏసిపి రమణగౌడ్, మోకిల సిఐ వీరబాబు, శంకర్‌పల్లి సిఐ వినాయక్‌రెడ్డి, శంకర్‌పల్లి డిఐ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, ఎస్ఐలు కోటేశ్వరరావు, సంతోష్‌రెడ్డిలు సంఘటన ప్రదేశానికి చేరుకుని వివరాలు సేకరించారు.

## రేపటి నుంచి ఎడ్‌సెట్-2024 దరఖాస్తుల స్వీకరణ

### నోటిఫికేషన్ జారీ

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు బీఈడీ కాలేజీల్లో 2 సంవత్సరాల బీఈడీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎడ్‌సెట్-2024కి సంబంధించిన దరఖాస్తులను రేపటి(బుధవారం) నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరించను న్నారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ సోమవారం విడుదలైంది. ఇందకు సంబంధించిన దరఖాస్తులను రేపటి నుంచి మే 6 వరకు అపరాధ రుసుం లేకుండా ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరిస్తారు. మే 23న పరీక్షను నిర్వహించనున్నారు. ఎడ్‌సెట్-2024 పరీక్షను ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించనుంది. కన్వీనర్‌గా ప్రొఫెసర్ మృణాళిని నియమించారు. ఈ నెల 6 నుంచి ఎడ్‌సెట్ మే 6 వరకు ఎటువంటి అపరాధ రుసుం లేకుండా దరఖాస్తులను స్వీకరించనున్నారు. అపరాధ రుసుంతో మే 13 వరకు స్వీకరిస్తారు. మే 23న ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు.. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు రెండు సెషన్‌లలో పరీక్షను నిర్వహించనున్నారు.

## రాడిసన్ హోటల్ డ్రగ్స్ కేసు..

### హైకోర్టులో డైరెక్టర్ క్రిష్ పిటిషన్ ఉపసంహారణ

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపిన గచ్చిబౌలిలోని రాడిసన్ హోటల్‌లో వెలుగుచూసిన డ్రగ్స్ కేసులో సోమవారం మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో తనను అన్యాయంగా ఇరికిస్తున్నారని ఆరోపిస్తూ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేసిన టాలీవుడ్ డైరెక్టర్ క్రిష్ జా గర్లమూడి పిటిషన్‌ను ఉపసంహారించుకున్నారు. క్రిష్‌కు పోలీసులు రక్త, మూత్ర పరీక్షలు నిర్వహింగా నెగెటివ్ రిపోర్టు రావడంతో ఆయనకు ఊరట లభించింది. ఆయన పోలీసుల ఎదుట విచారణకు హాజరై నాలుగు గంటలపాటు వారి ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. అనంతరం ఆయన తన న్యాయవాదితో చర్చించి హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ఉపసంహారించుకున్నారు.

## విద్య, వైద్యానికి అత్యధిక ప్రాధాన్యం



సమావేశంలో ప్రసంగిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

### ముషీరాబాద్‌లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, ప్రభుత్వ ఆసుపత్రి నూతన భవనాలను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ (ముషీరాబాద్), మార్చి 4, ప్రభాతవార్త:** ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా విద్య, వైద్యంకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాల్సిందేనని బీసీ సంక్షేమం, రవాణాశాఖామంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. సోమవారం ఆయన ముషీరాబాద్ నియోజకవర్గంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, భోలక్‌పూర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ భవనాన్ని ఆయన స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్, రాజ్యసభ సభ్యులు ఎం.అనిల్‌కుమార్‌యాదవ్‌లతో కలసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో మన బస్తీ, మన బడి కార్యక్రమంలో భాగంగా అనేక పాఠశాలలను పునరుద్ధరిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు కార్పోరేట్ పాఠశాలలో ఉండే విద్య కన్నా మెరుగైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఫీజులు కట్టలేని తల్లి తండ్రులకు ఆసరాగా ఉండే విధంగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తామని అన్నారు. ఒక విద్యార్థి నాయకునిగా పేదలకు అందించే విద్య, వైద్యంలో ఎటువంటి రాజకీయాలకు తావివ్వబోమని, ప్రభుత్వ పాఠశాలలో, ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. డాక్టర్ విజయ్‌కుమార్ దాట్ల ఫౌండేషన్, బిఈ కంపెనీ యాజమాన్యం పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు మానవతా దృక్పధంతో మూడు కోట్ల రూపాయలు నూతన భవన నిర్మాణానికి ఇవ్వటమే కాకుండా ఆసుపత్రిలో ఎక్విమెంట్స్ కోసం మరో 12 లక్షలు ఇవ్వటం అభినందనీయమని కొనియాడారు. ఇటువంటి స్వచ్ఛంధ సంస్థలు ముందుకు వచ్చి ప్రభుత్వానికి, ప్రజలకు సహకరించాలని కోరారు. ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ ముషీరాబాద్ నియోజకవర్గంలో పేద ప్రజలకు ఉపయోగపడే విధంగా పాఠశాల భవనం, ఆసుపత్రి భవనాలను నిర్మాణం చేసుకోవటం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ప్రభుత్వాలు, స్వచ్ఛంధ సంస్థలు ప్రజల అవసరాలు తీర్చేందుకు సామాజిక బాధ్యతతో పనిచేయాలని కోరారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవన నిర్మాణం కూడా త్వరితగతిన పూర్తి చేసి, విద్యార్థులకు అందుబాటు లోకి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్‌కుమార్ దాట్ల ఫైండేషన్ కమిటీ చైర్మన్ ఐ.వి.ఆర్.కృష్ణారావు, ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఇంద్ర, భోలక్‌పూర్ కార్పొరేటర్ గౌసుద్దీన్, ఎస్ఆర్‌డి సంస్థ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి, బీఆర్ఎస్ యువనేత ముఠా జైసింహ, భోలక్‌పూర్ డివిజన్ అధ్యక్షులు వై.శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు శివముదిరాజ్, దీన్‌దయాళ్‌రెడ్డి, గోరక్‌నాథ్, మాజీ కార్పొరేటర్‌లు కల్పనాయాదవ్, వాజిద్ హుస్సేన్, కాంగ్రెస్ నాయకులు పట్నం నాగభూషణం, ఆసుప్రతి ఎస్‌పీహెచ్‌ఓలు డాక్టర్ పద్మజ, హేమలత, వైద్యాధికారులు డాక్టర్ దీప్తి ప్రియాంక, డాక్టర్ అనిల్, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**బ్యానర్‌పై ఫొటో లేదని కార్పొరేటర్ ఆగ్రహం:** ముషీరాబాద్ ప్రభుత్వ పాఠశాల ప్రారంభ కార్యక్రమంలో ఏర్పాటుచేసిన బ్యానర్‌పై తన ఫొటో లేదని భోలక్‌పూర్ కార్పొరేటర్ గౌసుద్దీన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రొటోకాల్ పాటించరా అంటూ అధికారులను నిలదీశారు. అధికారులు బ్యానర్ తీసివేసి, సర్దిచెప్పటంతో గొడవ సద్దుమణిగింది.

## ఇంటర్ పరీక్షల్లో 13 మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు

### సంగారెడ్డిలోనే 11 కేసులు నమోదు

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఫిబ్రవరి 29 నుంచి ప్రారంభమైన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. సోమవారం ఇంటర్ మొదటి సంవత్సరం గణితం పేపర్-1ఏ, బోటనీ పేపర్-1, పొలిటికల్ సైన్స్ పేపర్-1 పరీక్షలు జరిగాయి. రాష్ట్రంలో సోమవారం జరిగిన పరీక్షల్లో భారీగా మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా 13 కేసులు నమోదు కాగా.. ఒక్క సంగారెడ్డిలోనే 11 కేసులు నమోదయ్యాయి.. మరో రెండు కేసులు నిజామాబాద్‌లో నమోదైనట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం జరిగిన పరీక్షలకు 95.60 శాతం మంది విద్యార్థులు హాజరైనట్టు ప్రకటనలో తెలిపారు. సోమవారం జరిగిన పరీక్షలకు 5,32,683 మంది విద్యార్థులు రిజిష్టర్ చేసుకోగా వారిలో 5,09,194 మంది హాజరయ్యారు. పరీక్షకు దరఖాస్తు చేసుకున్న వారిలో 95.60 శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా .. 23,489 మంది గైర్హాజరు అయ్యారు. ఇంటర్ పరీక్షల పరిశీలనకు ఇంటర్ బోర్డు నుంచి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, సంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు అబ్జర్వర్స్‌ను పంపించినట్టు బోర్డు కార్యదర్శి తెలిపారు.

## టెట్, డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలి

### 25వేల టీచర్ పోస్టులు భర్తీ చేయాలి : ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్ (ధర్నాచౌక్), మార్చి 4, ప్రభాతవార్త:** టెట్ పాస్ కాకపోతే డిఎస్సీకి అర్హత లేదని, తక్షణమే టెట్ పరీక్ష నిర్వహించాలని, డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. సోమవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో టెట్ వేయాలని, 25వేల టీచర్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ పెద్దఎత్తున ర్యాలీ, ధర్నా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో 25వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు పీఆర్‌సీ కమిటీ రిపోర్ట్‌లో ఉన్న తరువాత కేవలం 11 వేల టీచర్ పోస్టుల భర్తీకై డిఎస్సీ ప్రకటించటం ఏమిటని ప్రశ్నించారు. తక్షణమే రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులన్నీ భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. టెట్ నోటిఫికేషన్ తక్షణమే ప్రకటించాలని, ఎయిడెడ్ పాఠశాలలో సంవత్సరాల తరబడి ఖాళీగా ఉన్న 4,900 పోస్టులు ఇప్పటికైనా భర్తీ చేయాలని సూచించారు. 25 సంవత్సరాలుగా జూనియర్ అసిస్టెంట్ పోస్టులు భర్తీ చేయటం లేదని, అదే స్వీపర్లు, అటెండర్లు లేరని, ఆ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ధర్నా కార్యక్రమంలో నాయకులు గువ్వల భరత్, నందగోపాల్, సుధాకర్, వేముల రామకృష్ణ, నర్సింహగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న ఆర్.కృష్ణయ్య తదితరులు

## లక్ష్యం.. పట్టుదలతో దూసుకెళ్తోన్న ప్రధాని మోడీ

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

### సైన్స్‌సిటీకి శంకుస్థాపనలు చేసిన కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, డా. జితేంద్రసింగ్



**హైదరాబాద్ (తార్నాక), మార్చి 4, ప్రభాతవార్త:** లక్ష్యం...గమ్యం... పట్టుదలతో ప్రధానమంత్రి నరేంద్రమోడీ దేశాన్ని అభివృద్ధి పథం లోకి తీసుకెళ్లుతున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొ న్నారు. తార్నాకలోని సీఎస్ఆర్ఆర్...ఐఐసీటీ ఆవరణంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న సైన్స్‌సిటీకి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి డా.జితేంద్ర సింగ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడిచినా కూడా దేశం ఎలాంటి అభివృద్ధి చెందలేదన్నారు. 140 కోట్ల మంది ప్రజల కోసం ప్రధాని నరేంద్రమోదీ వికసిత్ భారత్‌గా జెండాను పెట్టారని చెప్పారు. 2047 సంవత్సరం వరకు భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా కావాలని ప్రధాని కృషి చేస్తున్నారని చెప్పారు. నగరంలో ఎన్నో ఇనిస్టిట్యూట్‌లు ఉన్నాయని నేడు మరొక సైన్స్ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో సైన్స్ సిటీగా అభివృద్ధి చెందాలన్నదే మాలక్ష్యం అన్నారు. సైన్స్ సిటి ఏర్పాటు కోసం మాజీ సీఎం కేసీఆర్‌కు లేఖ రాస్తే భూమి ఇవ్వలేదని ఆరోపించారు. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్‌తో మాట్లాడి నేడు కేంద్రానికి సంభందించిన భూమిలో సైన్స్‌సిటీని నిర్మించుకోబోతున్నామని చెప్పారు. యువశక్తి విజ్ఞాన సామర్థ్యానికి పదును పెట్టి ప్రపంచాన్ని జయించడానికి సైన్స్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్లు దేశంలో చాల అవసరం అన్నారు. న్యూఎడ్యూకేషన్ పాలసీలో కేంద్రం విధాన పరమైన నిర్ణయాలు తీసుకుంటుందన్నారు. ఈ సెంటర్ తెలంగాణలో కీలక భూమిక పోషించబోతుందన్నారు. కేంద్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో స్కీం ఫర్ ప్రమోషన్స్ ఆఫ్ కల్చర్ ఆఫ్ సైన్స్‌లో భాగంగా సీఎస్ఐఆర్...ఐఐసీటీతో కలిసి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిడా. జితేంద్ర సింగ్ మాట్లాడుతూ 2047 వరకు వికసిత్ భారత్ కావడమే లక్ష్యంగా నరేంద్రమోది పనిచేస్తున్నారని చెప్పారు. సైన్స్‌ను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికతో ముందుకెళ్లుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ డైరెక్టర్ డా.శేఖర్, ఎన్‌సీఎస్ఎం డైరెక్టర్ జనరల్ ఎ.డి చౌదరి, సీఎస్ఆర్ఆర్ ఐఐసీటీ డైరెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## విత్తనాభివృద్ధి సంస్థ సేకరిస్తున్న ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించాలి

### సిఎం రేవంత్‌రెడ్డికి సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని లేఖ

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ కొనుగోలు చేస్తున్న ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్‌లో పండిన వరి ధాన్యానికి సంబంధించి బహిరంగ మార్కెట్‌లో ఎక్కువ ధర పలుకుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పౌరసరఫరాల శాఖ ద్వారా సేకరిస్తున్న ధాన్యానికి తక్కువ ధర చెల్లిస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. బహిరంగ మార్కెట్‌లో క్వింటాల్ రూ. 3200 చెల్లిస్తుండగా.. పౌరసరఫరాల శాక రూ. 2183 నుంచి రూ. 2203 మాత్రమే చెల్లిస్తున్నారని సీఎంకి రాసిన లేఖలో కూనంనేని పేర్కొన్నారు. తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ వారు విత్తనాల కోసం సేకరిస్తున్న ధాన్యానికి కేవలం రూ. 2140 మాత్రమే చెల్లిస్తున్నారు. 20 శాతం కోతపెట్టి రైతులను నష్టపరుస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. బహిరంగ మార్కెట్‌లో ఉన్న ధర ప్రకారం క్వింటాల్‌కి రూ. 3200 చెల్లించాలని లేదా ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు క్వింటాల్‌కి రూ. 500 బోనస్ ఇచ్చేందుకు తక్షణం చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రాసిన లేఖలో కూనంనేని సాంబశివరావు కోరారు.

## ఒయుకు పూర్వవిద్యార్థి గోపాల్ టి.కె.కృష్ణ రూ.5 కోట్ల విరాళం

### వర్సిటీలో మౌలిక సదుపాయాల మెరుగుదలకు పూర్వవిద్యార్థుల కృషి ప్రశంసనీయం: విసి ప్రొ.రవీందర్‌యాదవ్

**హైదరాబాద్ (తార్నాక), మార్చి 4, ప్రభాతవార్త:** ఉస్మానియా యూనివర్సిటీలో మౌలిక సదుపాయాలను మెరుగు పరుచడంలో పూర్వవిద్యార్థుల కృషి ఎంతో గొప్పదని ఒ.యూ వైస్‌చాన్స్‌లర్ ప్రొ.రవీందర్‌యాదవ్ పేర్కొన్నారు. ఒ.యూ పూర్వవిద్యార్థులు, సీఎస్ఆర్ కింద వచ్చిన నిధులతో మైనింగ్, ఎలక్ట్రికల్ డిపార్ట్‌మెంట్ భవనాలకు సోమవారం వైస్‌చాన్స్‌లర్ ప్రొ.రవీందర్ యాదవ్ పూర్వ విద్యార్థి అమెరికాలో ఉండే గోపాల్ టి.కె కృష్ణ, రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మీ నారాయణతో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఎలక్ట్రికల్ డిపార్ట్ మెంట్‌లో చదివిన పూర్వవిద్యార్థులు టి.కె.కృష్ణ ఇచ్చిన రూ. 5కోట్ల భారీవిరాళంతో తన గురువు ప్రొ.వై.నరసింహన్ పేరు మీద భవ నాన్ని నిర్మించేందుకు ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా వైస్ చాన్స్‌లర్ ప్రొ.రవీందర్‌యాదవ్ మాట్లాడుతూ అకాడమిక్ వాతావరణాన్ని మౌలికవసతులను బలోపేతం చేసేందుకు పూర్వవిద్యార్థులు కృషి చేయాలని కోరారు. రూ. 5కోట్ల విరాళంతో చరిత్ర సృష్టించిన గోపాల్ టి.కె.కృష్ణకు కృతజ్ఞతలన్నారు. పూర్వవిద్యార్థుల సంఘాలు, ఒయు ఫౌండేషన్ అవిశ్రాంతంగా కృషి చేస్తున్నాయని కొనియాడారు. అనంతరం గోపాల్ టి.కె కృష్ణ మాట్లాడుతూ తాను చదివిన విద్యాసంస్థకు ఏదైనా చేయాలనే తన చిరకాల వాంఛ నెర వేరిందన్నారు. అందుకు అవకాశం కల్పించిన ఒ.యూకు కృతజ్ఞ తలన్నారు. నాటి పేదరికం వల్లే ఈరోజు ఇలా నిలబడగలిగానని చెప్పారు. 77 యేళ్ల వయసు ఉన్న తాను ఇంకా రోజుకు 18 గంటలు పనిచేస్తున్నానని చెప్పారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అలుమ్మి అసోసియేషన్(యూసీఇ), ఒ.యూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఒ.యూ ఫౌండేషన్ సంయుక్తగా గోపాల్ టి.కె.కృష్ణ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మీనారాయణ, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొ. పి.చంద్రశేఖర్, ఉన్నత విద్యామండలి కార్యదర్శి ఆచార్య శ్రీరాం వెంకటేష్, ప్రొ.విద్యాసాగర్, ప్రొ.మంగు, పూర్వవిద్యార్థి సంఘం అధ్యక్షుడు విజయ్ దేవరకొండతోపాటు పలువురు పాల్గొన్నారు.



ఎలక్ట్రికల్, మైనింగ్ డిపార్ట్‌మెంట్ల నూతన భవనానికి శంకుస్థాపన చేస్తున్న విసి ప్రొ.రవీందర్ యాదవ్, విరాళాల దాత పూర్వవిద్యార్థి టి.కె.కృష్ణ దంపతులు

## గిరిజనోద్యోగుల 'కల'సాకారం.. 6న 'గిరిజనభవన్' ప్రారంభం

**అరకు ఎంపి మాధవికి ధన్యవాదాలు -అందరూ ఆహ్వానితులే : గిరినోద్యోగ సంఘం**

కొయ్యూరు, మార్చి4, ప్రభాతవార్త



మండలకేంద్రంలో గిరిజనభవన్ నిర్మించుకోవాలన్న మండల గిరిజనోద్యోగుల సంఘం ఏళ్లనాటి కల ఇన్నాళ్లకు సాకారం కాబోతుంది. రూ.25.5లక్షల అరకు పార్లమె ంటుసభ్యులు గొడ్డేటిమాధవి నిధులతో మండలకేంద్రంలో నిర్మించిన గిరిజనభవన్ ఈనెల6న ఎంపిమాధవి చేతులమీదుగా ప్రారంభానికి ముహూర్తం ఖరారైంది. ఈమేరకు అరకుఎంపి గొడ్డేటిమాధవికి ప్రత్యేకదన్యవాదాలు తెలియజేసుకుంటున్నట్టు మండలగిరిజనోద్యోగుల సంఘనేతలు నర్సిక్రిష్ణ, నర్సి పాపారావు, సురబోయిన సత్యారావు, ఫణీంద్ర, పి.సామ్యూల్‌పడాల్ తదితరులు హర్షం వ్యక్తం చేసారు. కాగా ఎంపి గొడ్డేటిమాధవి, ఎమ్మెల్యే కొట్టగుల్లిభాగ్యలక్ష్మి, జెడ్పీచైర్మన్ సుభద్ర తదితరులు ముఖ్య అతిధులుగా గిరిజనభవన్ ప్రారంభోత్సవాన్ని ఘనంగా వేడుకగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈమేరకు ఇప్పటికే ఆహ్వానపత్రికల ద్వారా అందరికీ ఆహ్వానాలు పలుకుతున్నారు. అన్ని రాజకీయపార్టీనేతలు, అనిప్రజాసంఘాలనేతలు, గిరిజనోద్యోగులు, నిరుద్యోగులు, కార్మికులు, కర్షకులు, విద్యార్థులు అందరూ ఆహ్వానితులేనని ఆహ్వానకమిటిసభ్యులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంకా వివిధసంఘాలనేతలు నర్సికిరణ్, జల్లిరాజుబాబు, దిబ్బాకుమారి, కాకరబాలరాజు, దిబ్బారాజుబాబు తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డవరం అంగన్వాడి కేంద్రానికి సామాగ్రి అందజేత

కొయ్యూరు, మార్చి4, ప్రభాతవార్త



మండలంలోని దొడ్డవరం అంగన్వాడి కేంద్రానికి సోమవారం సిడిపిఓ విజయకుమారి ఆధ్వర్యంలో సామాగ్రి అందజేసారు. మూన్ చైర్లు,టేబుళ్లు, ఆర్ఒవాటర్ ప్లాంట్ సామాగ్రి, టెలివిజన్ తదితర సామాగ్రి అందించారు. ఈ సంధర్భంగా కొయ్యూరు ఐసిడిఎస్ సిడిపిఒ విజయకుమారి మాట్లాడుతూ-కొయ్యూరు ప్రాజెక్టు పరిధిలోని 24అంగన్వాడికేంద్రాలకు ఈ సామాగ్రి అందజేసా మన్నారు. ఈ సామాగ్రిని కార్య కర్తలు సద్వినియోగపర్చుకుంటూ గ్రామంలోని అర్హులైన లబ్దిదారులందరికీ అంగన్వాడిసేవలు అందిం చాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు సర్పంచ్ మాదలసత్యవతి ,పాఠశాలఉపాధ్యా యులు,సూపర్‌వైజర్ కనకమహాలక్ష్మి ,అంగన్వాడికార్యకర్తలు ,బాలింతలు,గర్భిణీలు, పిల్లలు పాల్గొన్నారు.

## 'నాటుసారా'తో మహిళ అరెస్టు

కొయ్యూరు, మార్చి4, ప్రభాతవార్త



మండలంలోని మూలపేటపంచాయితీ మర్రిపాలెం గ్రామానికి చెందిన కారంగి కన్నాయమ్మ అనే మహిళను నాటుసారా విక్రయిస్తుండగా పట్టుకుని అరెస్టుచేసినట్టు కొయ్యూరు ఎస్ఐ రామకృష్ణ ఒకప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ రామకృష్ణ మాట్లాడుతూ-నాటుసారా తయారుచేసినా, విక్రయించినా, రవాణాచేసినా అటువంటివారిపై కఠినచర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. నాటుసారా క్రయ విక్రయాలకు దూరంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు పోలీసుసిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత మెగా పశువైద్య శిబిరం

చోడవరం, మార్చి 4, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం-పశుసంవతర్ధక శాఖ మరియు పశుగణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో చోడవరం మండలం వెంకన్నపాలెం గ్రామంలో సోమవారం రాష్ట్రీయ గోకుల్ మిషన్ పథకం ద్వారా మెగా పశు గర్భకోశ వ్యాధులు చికిత్సలు శిబిరాన్ని నిర్వహించారు. శిబిరాన్ని స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ తోపాటు సర్పంచ్ ఈశ్వరరావు ప్రారంభించారు. కార్యక్రమంలో సుమారు 56ఆవులు, మరియు గేదెలకు చికిత్సలు అందించి రైతులకు ఉచితంగా మందులు మరియు మినరల్ మిక్సర్‌ను సరఫర చేశారు. శిబిరంలో భాగంగా సంకరజాతి మరియు స్వదేశీ జాతుల ఆడ పెయ్యల ప్రదర్శన కూడా ఏర్పాఉ చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ధర్మశ్రీ మాట్లాడుతూ రాష్ట్రీయ గోకుల్ మిషన్ ద్వారా ఇటువంటి శిబిరాలను ఏర్పాటు చేసి రైతులకు ఉచితంగా సేవలు అందించి ప్రతి రైతు సంవత్సరానికి ఒక దూడ పుట్టేటట్టు సహకరించమరి పశుసంవర్ధక శాఖ అధికారులను కోరారు. మరియు లింగ నిర్ధారిత విర్యమును విరివిగా రైతులు వాటి మేలు జాతి ఆడ పెయ్యిలు ఉత్పత్తి చేసి రైతులకు పాడి అభివృద్ధి మరియు ఆర్థికంగా లాభాలు సాధించుటకు ఉపయోగించమని కోరారు. కార్యక్రమంలో భాగంగా ఉత్తతమ లేగదూడలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమానికి డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రామ్మోహన్‌రావు, సహాయ సంచాలకులు డాక్టర్ చిన్నంనాయుడు, స్థానిక డాక్టర్లు లిఖిత, ప్రశాంత్‌కుమార్, అయ్యత్ రామ్, రాము, శివకుమార్, ఉమామహేశ్వరి, సంధ్య సహాయకులు గోపాలమిత్రలు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉన్నతాధికారుల చొరవతో.. నేతల సహకారంతో..!

**క్షేమంగా ఇంటికి తిరిగొచ్చిన 'గాంబోడిదొర'**

కొయ్యూరు, మార్చి4, ప్రభాతవార్త



గతకొంతకాలంగా విశాఖపట్నం కెజిహెచ్‌లో చికిత్సపొందిన స్వాతంత్ర్యసమరయోధుడు, మన్నెంవీరుడు అల్లూరిసీతారామరాజు ప్రధానఅనుచరుడైన గాంమల్లుదొర మనవడు గాంబోడిదొర ఎట్టకేలకు క్షేమంగా సోమవారం స్వగ్రామం లంకవీధిలోని ఇంటికి తిరిగిచేరుకున్నారు. గతకొన్నిరోజులు క్రితం అనారోగ్యానికి గురైన బోడొదొరను తొలుత రాజేంద్రపాలెం పిహెచ్‌సికి తరలించిన బంధువులు అటుపై వైద్యులసలహామేరకు నర్సీపట్నం ఏరియాఆసుపత్రికి, అక్కడనుండి విశాఖకెజిహెచ్‌కు తరలించారు. అయితే బోడిదొర ఆరోగ్యంపట్ల అప్పటిజిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ సైతం ప్రత్యేకచొరవచూపి, సరైన వైద్యం అందించేలా ఆదేశాలు జారీచేయడంతోపాటు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ఎంపిడిఒ లాలంసీతయ్యను కూడా ఆదేశించడం జరిగింది. పలువురు అధికారులు ఎప్పటికప్పుడు బోడిదొర ఆరోగ్యాన్ని వాకబుచేస్తూ వస్తున్నారు. అలాగే అల్లూరిసీతారామరాజు యువజనసంఘసభ్యులు, పలువురు ప్రజాసంఘాలు, రాజకీయనేతలు బోడిదొరను పరామర్శిస్తూ తోచిన సాయమందిస్తూ వస్తున్నారు. ఐటిడిఎపిఒ అభిషేక్ కూడా కెజిహెచ్‌లో బోడిదొరను పరామర్శించడం జరిగింది. ఎట్టకేలకు బోడిదొర చికిత్సపొంది, ఆరోగ్యం కుదుటపడటంతో సోమవారం వైద్యసిబ్బంది హెచ్‌వి లక్ష్మి ఎఎన్ఎం లక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పి కృష్ణకుమారి సాయంతో ఇంటికి చేరుకున్నారు.

## వైవిసుబ్బారెడ్డితో ఎస్టీసెల్ రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్‌గిరి

కొయ్యూరు, మార్చి4, ప్రభాతవార్త



వైసిపిఉత్తరాంధ్రజిల్లాల ఇన్‌ఛార్జి, రాజ్యసభ సభ్యుడు వైవిసుబ్బారెడ్డితో వైసిపి ఎస్టీసెల్ రాష్ట్రకార్యదర్శి మద్దిగోవర్ధన్‌గిరి భేటీఅయ్యారు. ఇటీవల గోవర్ధన్‌గిరి రాష్ట్రఎస్టీసెల్ కార్యదర్శిగా నియమింపబడిన విషయం తెలిసిందే. ఈమేరకు వైవిసుబ్బారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన గోవర్ధన్‌గిరి పార్టీబలోపేతానికి తనవంతు కృషిచేయన్నుట్టు తెలిపారు. అంతేగాక రాను న్న సార్వత్రిక ఎన్నికల్లో గిరిజనులంతా వైసిపివైపే నడిచేలా ఎస్టీసెల్ కార్యదర్శిగా తనవంతు చర్యలు తీసుకోనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో పలువురు మండలవైసిపినేతలు పాల్గొన్నారు.

## సారా బట్టీపై పోలీసులు దాడులు.. 100 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం ఒకరి అరెస్టు.. రిమాండ్

రాజవొమ్మంగి, మార్చి 4, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం వాతంగి పంచాయతీ ఒకుర్తి గ్రామశివారున అటవీప్రాంతంలో సారా బట్టీపై సోమవారం ఉదయం జెడ్డంగి ఎస్ఐ టి.రఘునాధరావు ఆద్వర్యంలో పోలీసులు దాడులను నిర్వహించారు. 100 లీటర్లు బెల్లపు ఊటను ద్వంసం చేసి ఐదు లీటర్లు సారాతో అదే గ్రామానికి చెందిన ఓవ్యక్తిని పట్టుకుని అరెస్టు చేసి అడ్డతీగల కోర్టులో హాజరుపర్చగా 15 రోజులు రిమాండ్ విదించారని ఎస్ఐ తెలిపారు. ఈకార్యక్రమంలో కానిస్టేబుల్ ప్రసాద్‌రెడ్డి, హోంగార్డు అప్పారావు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలకు 12 మంది గైర్హాజరు : ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీలు

రాజవొమ్మంగి, మార్చి 4, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల బాలికోన్నత కళాశాల ఇంటర్ పరీక్షాకేంద్రంలో సోమవారం జరిగిన ఇంటర్ మొదటి సంవత్సర ఇంగ్లీషు పరీక్షకు 12 మంది జనరల్ విద్యార్ధులు హాజరు కాలేదని చీఫ్ సూపరిండెంట్ సలోమి తెలిపారు. ఒకేషనల్ 22 మంది విద్యార్ధులకు 22 మంది హాజరైనారన్నారు. జనరల్‌లో 312 మందికి 300 హాజరైనట్లు వెల్లడించారు. పరీక్షాకేంద్రాన్ని ఫ్లయింగ్ స్కాడ్ తనిఖీలు చేసారన్నారు. విద్యార్థులు పరీక్షలకు టీషర్టు వేసుకొని రావద్దని స్కాడ్ అధికారులు సూచించారన్నారు. 14 రూమ్‌లు, రెండు వరండాలుతో బాటు అన్ని ప్రాంతాలను చూపే విధంగా సిసి కెమోరాలు పనితీరుని పరీక్షించారన్నారు. రాజవొమ్మంగి ఎస్ఐ వెంకయ్య పరీక్షాకేంద్రాన్ని తనిఖీ చేసారు. రాజవొమ్మంగి మండల డిప్యూటీ తహశీల్ధారు అల్లు సత్యనారాయణ పరీక్షాకేంద్రాన్ని తనిఖీలను నిర్వహించారు.

## బాబు ష్యూరిటీ.. భవిష్యత్తు గ్యారంటీలో నియోజకవర్గంలో రాజవొమ్మంగి ప్రధమస్ధానం

రాజవొమ్మంగి, మార్చి 4, ప్రభాతవార్త




అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గంలో టిడిపి పార్టీ చేపట్టిన బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో రాజవొమ్మంగిమండలం ప్రధమస్ధానంలో నిలిచినట్లు అరకు పార్లమెంట్ టిడిపి ఉపాద్యక్షులు దంతులూరి శివరామచంద్రరాజు, మండల టిడిపి అద్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు తెలిపారు. సోమవారం రంపచోడవరంలో జరిగిన టిడిపి సమన్వయ కమిటీ సమావేశం నియోజక వర్గ ఇన్‌చార్జి వంతల రాజేశ్వరిఅద్యక్షతన జరిగిన సమావేశంలో 11 మండలాల్లో క్లష్టర్ ఇన్‌చార్జిల్లో ప్రధమస్ధానంలో నిలిచిన మండల టిడిపి ప్రధాన కార్యదర్శి ముప్పన కేశవ్‌ను నియోజకవర్గ పరిశీలకులు యర్రా వేణుగోపాలరాయుడు, మాజీ ఎమ్మెల్యేలు చిన్నం బాబూరమేష్, శీతంశెట్టి వెంకటేశ్వరరావులు సన్మానించారు. నియోజక వర్గ బూత్ ఇన్‌చార్జిల్లో ప్రధమస్ధానం సాదించిన అద్దేపల్లి చిన్నారావు, చెక్కా లోవరాజు, పెద్దాడ నూకరాజులను కూడా సన్మానించారు. ఈసందర్భంగా సన్మాన గ్రహీత, క్లష్టర్ ఇన్‌చార్జి కేశవ్ మాట్లాడుతూ మండలానికి ఈస్థానం దక్కడానికి ఐదుగురు యూనిట్ ఇన్‌చార్జులు, 52 మంది బూత్ ఇన్‌చార్జులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. యర్రా వేణుగోపాలరాయుడు, వంతల రాజేశ్వరి, చిన్నం బాబు రమేష్, శీతంశెట్టి వెంకటేశ్వరరావు, దంతులూరి శివరామచంద్రరాజు, గొల్లపూడి పెద్దిరాజు, 11 మండలాల పార్టీ అద్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భక్తజన సందోహంతో కామాక్షి సమేత నీలకంఠేశ్వరస్వామి విగ్రహాలు ప్రతిష్ఠ

రాజవొమ్మంగి, మార్చి 4, ప్రభాతవార్త





అల్లూరి సీతారామరాజుజిల్లా రాజవొమ్మంగి మండలం చికిలింత పంచాయతీ కరుదేవపాలెం గ్రామ సమీప నీలాద్రిరేవు వద్ద జరిగిన కామాక్షి సమేతనీలకంఠేశ్వరస్వామి విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం భక్తజనసందోహంతో 3తేదీన జరిగింది. సర్పంచ్ కోండ్ల సూరిబాబు ముఖ్య అతిధిగా గ్రామానికి చెందినకోసూరి చంటిబాబు, లక్ష్మి దంపతులుతో పురోహితులు ఈమని సత్యనారాయణ, ఈమని లక్ష్మీనరసింహాశర్మలు పూజలను చేయించారు. గణపతి పూజ, పుణ్యాహవచనం, కంకణధారణ, అదివాసీసేవ, ధాన్యాధివాసం, జలాధివాసం, క్షీరాధివాసం, ప్రతిష్ట, పూర్ణాహుతి, శాంతికళ్యాణంపూజలను చేయించారు. వినాయకుడు, నీలకంఠేశ్వరస్వామి, కామాక్షిదేవి, నందీశ్వరుని విగ్రహాలను ప్రతిష్ఠించారు. శివనామస్మరణతో పూజా ప్రాంగణం మారుమ్రోగింది. యువకులు, మహిళలు, గ్రామస్థులు అందరూ పాల్గొన్నారు.

## ఆసుపత్రికి వెళ్ళి పింఛను అందించిన వాలంటీరు

రాజవొమ్మంగి, మార్చి 4, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం చెరుకుంపాలెం గ్రామానికి చెందిన అనుపోజు సత్యవతి అనారోగ్యంతో రాజమహేంద్రవరంలో గల ఆసుపత్రిలో వైద్యసేవలను పొందుతోంది. పింఛను ఇవ్వడానికి అందుబాటులో లేని కారణంగా వలంటీరు కోటం ఆనంద్‌కుమార్ ఆసుపత్రికి వెళ్ళి సోమవారం పింఛను అందించడం జరిగింది. వలంటీర్లు స్ఫూర్తిని సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు, ఉపసర్పంచ్ సలాది సుబ్బారావు, పార్టీ నాయకులు అభినందించారు.

## బడదనాంపల్లి ఫ్యామిలీ డాక్టరులో 52 మందికి వైద్యసేవలు

రాజవొమ్మంగి, మార్చి 4, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం బడదనాంపల్లిలో సోమవారం జరిగిన ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమంలో పిహెచ్‌సి డా.సుష్మ52 మందికి వైద్యపరీక్షలను చేసి మందులను ఇచ్చారు. ఈకార్యక్రమంలో డా.సుష్మ, యం.యల్.హెచ్.పి సంపత్, హెచ్‌వి రమాబాయి, ఎఎన్ఎమ్ మహేశ్వరి, 104 డిఇఒ శ్రీనివాస్, పైలెట్ శివకనకరాజు ,ఆశవర్కరు రాజేశ్వరి పాల్గొన్నారు.

## నేడు దాకరాయిలో ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం

రాజవొమ్మంగి, మార్చి 4, ప్రభాతవార్త

మార్చి 5 తేదీ మంగళవారం రాజవొమ్మంగి పిహెచ్‌సి పరిధిలో గల దాకరాయి గ్రామంలో ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం జరుగుతుందని రాజవొమ్మంగి పిహెచ్‌సి డా.సుష్మ తెలిపారు. అనారోగ్య సమస్యలతో ఉన్నవారు వైద్యసేవలను పొందాలని డా.నాగార్జున కోరుతున్నారు.

## 6 తేదీకి మార్పు జరిగిన లోదొడ్డిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం


రాజవొమ్మంగి, మార్చి 4, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం లోదొడ్డిలో 5 తేదీన జరగాల్సిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పల్స్‌పోలియో వలన 6తేదీ బుధవారంకు మార్పు జరిగిందని డా.యామని ప్రియ తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్షలో అన్ని రకాల వైద్యపరీక్షలు చేసి మందులను ఇవ్వడం జరుగుతుందని డా.నాగార్జున అన్నారు.

## మాకు ఉపాధిలేకుండా చేసి మా పొట్టకొట్టకండి

**చింతూరు ఫారెస్టు కలప డిపో ఎదుట లారీ ఓనర్ల నిరసన -అండగా నిలిచిన బిజేపి నాయకులు**

చింతూరు డిశంబర్ 04ప్రభాతవార్త



చింతూరు కలప డిపో నుండి ఇతర ప్రాంతాలకు కలపను తరలించటానికి స్దానికంగా ఉన్న లారీలను కాదని ,ఇతర ప్రాంతాల నుంచి లారీలు తెప్పించి తమకు ఉపాధి లేకుండా చేసి తమ పొట్టలు కొడుతున్నారని, తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ చింతూరు అటవిశాఖ కలపడిపో ఎదుట చింతూరు లారీ ఓనర్స్ అసోషియేషన్ నిరసనకు దిగింది. ఈ సందర్బంగా బిజేపి జిల్లా కార్యదర్శి పాయం వెంకయ్య, చిట్టిబాబు ఆధ్వర్యంలో లారీ ఓనర్లు సిసియఫ్‌కు ఫిర్యాదు చేశారు. అడవుల నుండి కొండల పై నుండి చింతూరు లారీ యూనియన్ కలపను డిపోకు తరలిస్తుంటె దూరపు ప్రాంతాలకు చింతూరు యూనియన్ లారీలకు బాడుగలు రాకుండా కొందరు కమీషన్ ఏజెంట్లు ,కొందరు అధికారులతో కల్సి బయట లారీలకు కలపను ఇవ్వటం, బినామీ పేరుతో వేలం పాడి కలపను మార్ఫింగ్ చేసి క్లాస్4 కలపను పాడుకున్న వారికి క్లాస్1 కలపను రవాణా చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారని, ఈ విషయం బయటకు రాకుండా బయట లారీలకు అవకాశం కల్పిస్తున్నారని, దీనిపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపించి భాధ్యులపై చర్యలు తీసుకోవాలని, చింతూరు లారీ యూనియన్‌కు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## అల్లూరి జిల్లాలో ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

పాడేరు,మార్చి4,ప్రభాతవార్తా

అల్లూరిసీతారామరాజు జిల్లాలో ఇంటర్మీడియెట్ పరీక్షలు ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరుగుతున్నాయి. అల్లూరి జిల్లాలో 27 పరీక్షా కేంద్రాల్లో సోమవారం జనరల్ విద్యార్థులు 7,304 మంది విద్యార్థులు పరీక్షలు రాయవలసి ఉండగా 6,859 మంది పరీక్షలకు హాజరుకాగా 445 మంది పరీక్షలకు విద్యార్థులు గైర్హజర్ అయ్యారు. అలాగే జిల్లా వ్యాప్తంగా ఇంటర్ఒకేషనల్ గ్రూప్ విద్యార్థులు 1514 మంది పరీక్షలు రాయవలసి ఉండగా 1349 మంది పరీక్షలకు హాజరుకాగా 165 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హజర్ అయ్యారు. ఎక్కడా ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఇంటర్ పరీక్షా కేంద్రాల్లో విద్యాశాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు చేసారు. మాల్ ప్రాక్టీస్‌లు జరగకుండా పరీక్షా కేంద్రాలపై ప్రత్యేకనిఘా ఏర్పాటు చేసినట్టు ఇంటర్ విద్యావాఖ అధికారి అప్పలరాము పేర్కొన్నారు.

## సీఎం హెలిపాడ్ స్థలాన్ని పరిశీలించిన డిఐజి విశాల్ గున్ని

కశింకోట,మార్చి 4, ప్రభాతవార్త



ఈ నెల ఏడో తారీఖున అనకాపల్లి మండలం పిసినిగాడ వద్ద నాలుగో విడత చేయూత పంపిణీ కార్యక్రమానికి వస్తున్న ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి సభ వేదిక ఏర్పాటులలో భాగంగా సోవవారం మండల కేంద్రమైన కశింకోటలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద మురళితో కలసి డిఐజి విశాల్ గున్ని పరిశీలించారు. అలాగే వివిధ శాఖల అధికారులతో భద్రత ఏర్పాట్లు గురించి చర్చించారు. అనంతరం పిసినిగాడ వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో విశాల్ గున్ని మాట్లాడుతూ సభా స్థలం వద్ద ట్రాఫిక్ సమస్య లేకుండా నాలుగు పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ సభకు 50 వేల మంది కి ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. సభా ప్రాంగణంలో మహిళలకు వృద్ధులకు అసౌకర్యాలు కలగకుండా ఎక్కడెక్కడ మహిళ పోలీసులు చర్యలు తీసుకుంటారని తెలిపారు. ముఖ్యమంత్రి సభకు 1500 మంది పోలీసులను ఏర్పాటు చేశామని తెలిపారు. ఎక్కడ ట్రాఫిక్ సమస్య లేకుండా అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి సభకు సభా స్థలంలో అన్ని ఏర్పాట్లు అధికారులు సక్రమంగా తమ విధులను నిర్వహిస్తున్నారని సంతృప్తి వ్యక్తం చేశారు. మరో రెండు రోజులు సమయం ఉన్నందున ఇంకా పూర్తి ఏర్పాట్లు చేస్తామని విశాల్ గున్ని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఏస్పీ కేవీ మురళి తదితరులు అధికారులు పాల్గొన్నారు.

## అనంతగిరి ఉపాధి హామీ పథకం

**రహదారి నిర్మాణాలపై జిల్లా కలెక్టర్ విచారణ జరిపించాలి -అల్లూరి జిల్లా కలెక్టర్‌కు ఆదివాసీ వికాస్ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు అడపా బొంజునాయుడు విజ్ఞప్తి**

పాడేరు,మార్చి4,ప్రభాతవార్త:

గిరిజన ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజనులకు అలాగే గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నా మారుమూల గిరిజన గ్రామాల్లో అంతంత మాత్రంగానే రోడ్లు, త్రాగటానికి మంచినీరు లేక కలుషిత నీరు త్రాగుతూ రోగాల బారిన గిరిజనులు పడుతున్నారని, అలాగే వ్యవసాయానికి సాగు నీరు సక్రమంగా లేక అలాగే పాఠశాలలు విస్తరించి ఉన్నా సరైన సౌకర్యాలు లేక మౌలిక వసతులు లేక గిరిజనులు పలు సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆదివాసీ వికాస పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు అడపా బొంజునాయుడు ఆవేధన వ్యక్తం చేసారు .అలాగేఅనంతగిరి మండలంలో పలు గ్రామాల్లో ఉపాధి హామీ పనులకు నాలుగు కోట్ల రూపాయల నిధులతో రహదార్లు నిర్మిస్తే వాటిలో అక్రమాలు జరిగినట్టు అనంతగిరి మండల జెడ్పీటిసి గంగరాజు పత్రికాముఖంగా వెలుగులోకి తీసుకువచ్చారని కావునా జిల్లా కలెక్టర్ స్పందించి రోడ్ల నిర్మాణంపై జరిగిన అక్రమాలపై విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర అధ్యక్షులు అడపా బొంజునాయుడు విజ్ఞాప్తి చేసారు. అన్నిరంగాల్లో అవినీతి అక్రమాలు పేరుకుపోతున్నాయని వీటిని సరిచేయడానికి అందరూ భాగస్వామ్యం కావాలని బొంజునాయుడు పిలుపు నిచ్చారు.

**సోలార్ ప్యానల్స్ కోసం పోస్టల్ సబ్‌కార్యాలయాల్లో**

## పేర్లు నమోదు చేసుకోవాలి :పాడేరు సబ్‌డివిజన్ ఐపిఒ వై.దిలీప్

పాడేరు,మార్చి4,ప్రభాతవార్త



ప్రధాన మంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలీయోజన పథకం క్రింద ప్రతీ ఇంటికి 300 యూనిట్లు వరకూ ఉచిత విద్యుత్ అందించేందుకు అవసరమైన సోలార్ ప్యానల్స్ కోసం పోస్టల్ సబ్ బ్రాంచ్ కార్యాలయాల్లో లబ్దిదారుల పేర్లు నమోదు చేసుకోవాలని పాడేరు సబ్‌డివిజన్ ఐపిఒ వై.దిలీప్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామాలకు సమీపంలో ఉన్న పోస్టల్‌కార్యాలయాల్లో పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. 150 యూనిట్లు విద్యుత్ వినియోగానికి రెండు కిలోవాట్స్‌సామర్థ్యం ఉన్న సోలార్ ప్యానల్‌లను రూ/- 55 వేల నుంచి రూ/-65 వేల వరకూ అంచనా వ్యయం ఉంటుదని అందుకే కేంద్ర ప్రభుత్వం 30 వేల వరకూ రాయితీ కల్పిస్తుందన్నారు. సోలార్ ప్యానల్స్ కావలసిన వారు పోస్టల్ కార్యాలయాలను సంప్రదించాలని పాడేరు సబ్‌డివిజన్ ఐపిఒ వై.దిలీప్ సూచించారు.

## పాడేరు శ్రీ ఉమానీలకంఠేశ్వర స్వామి ఆలయంలో 6 నుంచి 8వ తేదీ వరకు మహాశివరాత్రి ఉత్సవాలు

పాడేరు,మార్చి4,ప్రభాతవార్త:

మహా శివరాత్రి ఉత్సవాలు పురస్కరించుకుని పాడేరు శివదేవుని మహాశివరాత్రి ఉత్సవాలు-2024 పాడేరు అతిపురాతన శ్రీ ఉమానీలకంఠేశ్వర స్వామి వారి దేవాలయంలో ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని శ్రీ ఉమానీలకంఠేశ్వర స్వామి దేవాలయం ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలంనాయుడు పేర్కొన్నారు. ఈనెల 6వ తేదీ బుధవారం తెల్లవారుజామునుంచి దేవాలయంలో అర్చనలు, అభిషేకాలు, పంచామృత అభిషేకాలు నిర్వహించనున్నామని అలాగే సాయంత్రం ఐదు గంటలకు మహాహోమం, పూర్ణహహృతి నిర్వహించనున్నామని అదే రోజు శివపార్వతులు కళ్యాణం లోక కళ్యాణార్థం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని ధర్మకర్త సింహాచలంనాయు తెలిపారు. అలాగే అదే రోజు సాయంత్రం ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత, మన్య ప్రజల ఇలవేల్పు శ్రీమోదకొండమ్మఅమ్మవారి ఆలయం తరుపున సారె, పట్టు వస్త్రాలను పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, డాక్టర్ తమర్బ నరసింగరావు దంపతులు, పాడేరు సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి, గ్రామపెద్దలు ఆధ్వర్యంలో స్వామివారికి సమర్పించనున్నారని ఆయన తెలిపారు. 7వ తేదీ ఉదయం తెల్లవారు జామున అర్చనలు, అభిషేకాలు, పంచామృతఅభిషేకాలు నిర్వహించడం జరుగుతుందని అదే రోజు స్వామి వారిని పాడేరు పట్టణ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించనున్నామన్నారు. 8వ తేదీ మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు, పంచామృత అభిషేకాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అదే రోజు మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శ్రీ ఉమానీలకంఠేశ్వర ఆలయం సమీపంలో మహాఅన్నప్రసాద కార్యక్రమం మధ్యాహ్నం నుంచి నిర్వహించనున్నామని సింహాచలంనాయుడు తెలిపారు. అదే రోజు మహాన్యాస పూర్వకరుద్రాభిషేక కార్యక్రమంరాత్రి తొమ్మిది గంటల నుంచి జరగనుందని కావునా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ మహాశివరాత్రి మహోత్సవాలను విజయవంతం చేయాలని ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలంనాయుడు కోరారు.

## భద్రత డ్రైవింగ్ సౌలభ్యంతో ఎంజీ వేరియంట్లు

ఆరిలోవ, మార్చి 4, ప్రభాతవార్త

ఇంటెర్నెట్ ఎస్ యూవి-ఎంజి హెక్టార్లో రెండు కొత్త వేరియంట్లను విడుదల చేస్తున్నట్లు ఎంజి మోటర్ ఇండియా ప్రకటించిందని మీడియా ప్రతినిధి తెలిపారు. షైన్ ప్రో, సెలక్ట్ ప్రో అనే పేర్లు కలిగిన ఈ కొత్త వేరియంట్లు భద్రత డ్రైవింగ్ సౌలభ్యంతో పాటు అనేక ఫీచర్లను, సర్వోత్కృష్టమైన సాంకేతికతను కలిగిఉన్నాయని చూడగానే ఆకర్షించే బయట లోపలి భాగాలను ఈ విభాగంలో అత్యుత్తమమైనవిశిష్టతలు, విలక్షణమైన డిజైన్ అంశాలతో ప్రామాణికీకరించడం జరిగిందన్నారు. తన డ్యూయల్ ప్లేన్ పనోరమిక్ సన్రూఫ్ లాంటి ఈ తరగదిలోను అత్యుత్తమమైన అంశాలను కలిగి ఉన్న ఎంజి హెక్టార్ తమ వాహనాలలో సాంకేతికతను, అత్యుత్తమ పనితీరును ఇష్టపడే కొనుగోలుదారులకు విలువైనఆవిష్కరణని మార్కెట్ పరిశోధన, పారిశ్రామిక విశ్లేషణ, వినియోగదారుల ఫీడ్బ్యాక్ లలోని లోతైన అంశాలను పరిగణనలోకి తీసుకొని ఈ రెండు సరికొత్త వేరియంట్లను ప్రవేశపెట్టడం అనేది అత్యున్నతమైన డ్రైవింగ్ అనుభవాన్ని, పనితీరునున పవర్ను అందించడానికి, తద్వారా ఎసువిలను కోరుకొనేవారికి సేవలు అందించడానికి అంకితభావాన్ని ఇది చాటి చెబుతోంది అని ఎంజి మోటార్ ఇండియా డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ గౌరవ్ గుప్తా తెలిపారు.

## లైంగిక వివక్షతతో వేధింపులు ఎదుర్కొంటున్న మహిళలు, బాలికలు

జగదాంబ, మార్చి 4, ప్రభాతవార్త



అంతర్జాతీయ లైంగిక దోపిడీకి వ్యతిరేకంగా పోరాడేదినం మార్చి 4..ఈ రోజు 2009 నుండి ప్రతి ఏటా ఇది పాటిస్తున్నారు. ఈ సందరా ్భన్ని పురస్కరించుకుని బాలవికాస్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ సోమవారం ఉదయం రూరల్ మండలం ఎమ్మార్వో ఆఫీసు దరిలో గల ప్రభుత్వ బాలికలవసతి గృహంలో అవగాహన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ వ్యవ స్థాపక కార్యదర్శి నరవప్రకాశరావు మాట్లాడుతూ మహిళలు, బాలికలు ప్రపంచ దేశాలలో అత్యధికంగా ఎదుర్కొంటున్న లైంగిక వేధిపులు గురించి అందరి దృష్టిని ఆకట్టుకోవడం కోసం ఈరోజును పాటిస్తున్నారు. లైంగిక వివక్షతతో కూడిన పేదరికం కారణంగా మహిళలు, బాలికలు రక్షణ లేకుండా నేరస్తుల పాలిటపడుతూఉండడంతోవారు వేధింపులకు గురౌత్నూరన్నారు. నిజానికి తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం పొందే పరిశ్రమగా పరిగణించడం జరుగుతుందన్నారు. ఇది ఒక ప్రపంచ దేశాలు స్పందించాలన్నారు. అంతర్జాతీయస్థాయిలో ఎదుర్కొనే పద్ధతులను అన్వేషించాలన్నారు. ఈ అంశం ప్రధాన స్రవంతిదృష్టికి తీసుకువచ్చి ప్రజలలో కలిగించే ప్రయత్నాలు జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో బాలికల వసతి గృహం అధికారిని ఎ.వి.సునీత, మహమ్మద్ హుస్సేన్, డాక్టర్ బాబ్జి, బాలికల వసతి గృహం సిబ్బంది పాల్గొన్నారు.

empty file:Layout 1 1/1/02 6:59 AM Page 1



# అతిపెద్ద మహిళల మార్కెట్ !



అందుకు సాధారణంగా సోదరి, కూతురు, కోడలు వంటి కుటుంబ సభ్యులను వాళ్లు ఎంచుకుంటారు.

**ఎలా ఏర్పడిందంటే...** 16శతాబ్దంలో కుంగ్లీపక్ సామ్రాజ్యంలో ఇది బహిరంగ మార్కెట్‌లా ఉండేది. అయితే, 1533లో పొరుగుదేశాలతో యుద్ధం కారణంగా, రాజ్యాన్ని రక్షించు కోవడం కోసం మణిపుర్‌లోని మగవారందరికీ సైనిక శిక్షణను తప్పనిసరి చేశారు. దాంతో నగరాన్ని కాపాడుకోవాల్సి న బాధ్యత అడవారిపైనే పడింది.

**ఇమా కైతల్.. ప్రపంచంలోనే అతిపెద్ద మహిళల మార్కెట్! మైతేయి భాషలో ఇమా కైతల్ అంటే..** అమ్మల మార్కెట్, ఇంఫాల్‌లోనే అత్యంత రద్దీగా ఉండే మార్కెట్ ఇది. సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకూ అమ్మే వారికి ఊపిరిసలపనంత బిజీ ప్రదేశమిది. మొత్తం మూడు అతిపెద్ద మల్టీ స్టోరీ భవనాల్లో 5వేలకు పైగా దుకాణాలతో నిత్యం కళకళలాడుతూ ఉంటుంది. దుకాణదారులందరూ మహిలలే అవడం ఇక్కడి ప్రత్యేకత. మగవారూ ఇక్కడికి రావొచ్చు. కానీ అమ్మడానికి కాదు, సరకులు కొనడానికీ, ఛాయ్ అందించడానికీ లేదా సెక్యూరిటీ గార్డ్స్‌గా మాత్రమే అయితే ఇక్కడి సంప్రదాయం ప్రకారం. పెళ్లయిన మహిళలకు మాత్రమే దుకాణాలు ఏర్పాటు చేసుకునేందుకు అనుమతి ఉంటుంది. వాళ్లనూ, రిటైర్ అవబోతోన్న మరో మహళ నామినేట్ చేయాల్సి ఉంటుంది.

అప్పుడే కూరగాయలు, చేపలు..ఇలా రకరకాల ఉత్పత్తులను వీరే అమ్మేవారు. అలా ఆ మార్కెట్ అనతి కాలంలోనే ఆ ప్రాంత ఎకనామిక్ హబ్‌గా మారింది. సామాజికంగా, రాజకీయంగానూ ఇలా కైతల్ మహిళలు మరింత ప్రభావవంతంగా మారారు. 500 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన ఇది. ప్రపంచంలోనే అతిపెద్దమహిళల మార్కెట్ !



**అంతర్జాతీయ మహిళా వారోత్సవాల సందర్భంగా..**

# ఆడవారికి గౌరవమేది ?



ఏటా మహిళా దినోత్సవం నాడు మహిళల గురించి, వారి స్థాయిని గురించి హోదా గురించి చాలాగట్టిగా చెబుతాం. అప్పటికే అది తర్వాత **మహిళలు అంటే కించిత్తు గౌరవం కూడ చూపరు.** చాలా మంది మగవాళ్ళు ఆడవారిని ఏక సంభోదనతో మాట్లాడటంక్షమించరాని నేరం మన భారతీయ సంస్కృతిలో ఆడవారిని అమ్మ అనటం కద్దు. ఒక ఆడ మగ మాట్లాడుతున్నప్పుడు మంచి వాతావరణంతో వారి సంభాషణ సాగాలి. అగౌరవంగా మాట్లాడటం ఎవరికీ తగదు. వెకిలి చేష్టలి ద్వంద అర్థాలు వచ్చేటట్లుగా మాట్లాడటం ఏ స్థాయి వారికయినామంచిది కాదు. ముఖ్యంగా చదువుకుంటున్న అమ్మాయిలు లైంగికంగా వివిధ వేధింపులకు గురి అవుతున్నారు. ఎక్కువగా అధ్యాపకుల అజమాయిషీ వారిని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. వివిధ కోర్సులు అభ్యసిస్తున్న అమ్మాయిల మార్కులు ఆయా అధ్యాపకుల చేతులలో అన్నప్పుడు అమ్మాయిలు పడే వేదన అంతా ఇంతా కాదు. చూపులతో, వెకిలి చేష్టలతో ఎంతో మంది అమ్మాయిలను పలువురు అధ్యపక బృందం వారు వేధించటం వార్త పత్రికలలో చూస్తున్నదే ఆడవారికి గౌరవం అన్నదీ కరువైయింది. ఎవరో మంచి అధ్యాపకులు కూడా ఉంటారు చాలామంది మడత పెట్టాలనే చూస్తారు ఇటువంటి వారిని ఏ విశ్వవిద్యాలయం అధికారులు చర్యలు తీసుకున్న పాపాన పోలేదు. కొన్ని రోజులు ధర్మాలు చేస్తారు అంతే తరువాత షరా మాములే. ఇంకా గుండెలను పిండి వేసే సంఘటనలు చుస్తే మనం ఎక్కడ ఉన్నాం అనిపిస్తోంది. అటు ప్రభుత్వ పాఠశాలు కావొచ్చు. కళాశాలలు కావొచ్చు ఇటు ప్రైవేట్ విద్యా సంస్థలు కావొచ్చు. చదువుకుంటున్న అమ్మాయిలపై లైంగిక వేధింపులకు గురి అవుతున్నారు. వారిని



అధ్యాపక, ఉపాధ్యాయ వర్గాలు కూడ ఆ పిల్లలు తమ సొంత పిల్లల మాదిరి గుర్తించాలి. వారి గౌరవానికి భంగం కలుగనీయరాదు. తల్లితండ్రి తరువాత వారికి ఎక్కువ చనువు ఉండేది ఉపాధ్యాయులతోనే పూర్వం తల్లితండ్రి ఇంటి పట్టున ఉండని పక్షంలో వారిని గురువుల దగ్గర పెట్టవారు. గురువు అంటే వారికి అంత నమ్మకం ఉండేది. నేడు ఆ నమ్మకాలు పోయాయి. మంచి నైతికత ఉన్న అధ్యాపక, ఉపాధ్యాయులను కూడ నమ్మడం లేదు. దాంతో వ్యవస్థ భ్రష్టు పట్టి పోయింది. అమ్మాయిలు కాని వివిధ రంగాలలో మహిళల కాని ఎవరితోనైనా అగౌరవం పొందుతున్నాం వారి మాటలలోని సంభోదన పసి గట్టి దూరంగా ఉంటే మంచిది. మన సమాజంలో స్త్రీని గౌరవిస్తేనే దేశం ముందుకు వెళుతుంది. ఏ దేశపు స్త్రీల అయినా మనం వారిని గౌరవించాలి. మన సంస్కృతి నేర్పేది అదే. కాని ఇటీవల స్పెయిన్ దేశానికి చెందిన మహిళ, భారత్‌లోని కొంతమంది కామాంధుల చెరలో చిక్కి అత్యాచారం చేయబడటం విశ్వంలో మన దేశ పరువు పోయినట్లు అయింది. సంస్కృతి, సంప్రదాయాలకు నిలయమైన మన దేశం. మన దేశ పౌరులు స్త్రీలను గౌరవించటం ముందు నేర్చుకోవాలి. స్త్రీలను అగౌరపరచిన వారు ఎంతటి వారైనా శిక్షకు గురి కావాలినఅనే సందేశం. ఏ దేశపు స్త్రీ అయినా వారికి గౌరవం ఇస్తే వారు ఇచ్చే కితాబు మాటలలో చెప్పలేనిది కనుక స్త్రీలు గౌరవించాలి అదే ప్రతి దేశానికి శ్రేయస్కరం.

చెప్పారని స్థలాలలో తాకుతున్నారు. పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారు. ఇంకా ఘోరం ఏమిటంటే వారిని గర్భిణీగా చేయడం దేనికి సాంకేతమో అర్థం కావడం లేదు. ఎందుకీ విపరీత బుద్ధులు, అటువంటి వారిని శిక్షించాలి అని కొంతమంది ఆడవాళ్లు మగవాళ్లు ఉద్యమాలు చేస్తుంటారు. అటువంటి మగవాళ్ళను ప్రైవేట్ సంస్థలలో అయితే ఏకంగా తొలగిస్తారు. అదే ప్రభుత్వ సెక్టార్‌లో అయితే సస్పెన్షన్, పలుకుబడి ఉంటే అది ఉండదు. ఇది జరగకూడదఅనుకుంటే విద్యార్థినిలకు కౌన్సిలింగ్ మేధావులతో ఇప్పించాలి.

**- కనుమ ఎల్లారెడ్డి .**

బుజ్జాయిల కలల ప్రపంచాన్నంతా కళ్ల ముందు ఆవిష్కరించేలా చేస్తుందీ 'స్క్రాచ్ బుక్' ఇందులో పేజీపై పాపాయి గీసే ప్రతి గీత రంగుల వారివిల్లుగా ఆరిపోతుంది. కళాప్రపంచాన్ని వారెదుట ప్రత్యక్షమయ్యేలా చేసే ఈ బుల్ల పుస్తకం గురించి తెలుసుకుందాం..

# సృజనకు.. స్క్రాచ్ బుక్

ఆర్ట్.. చిన్నా, పెద్ద సైజుల్లో మార్కెట్‌లో లభ్యమయ్యే 'ఆర్ట్ స్క్రాచ్ బుక్‌లోవన్నీ నల్లని పేజీలే. ఈ డ్రాయింగ్ బుక్‌పై చెక్క. పెన్సిల్‌నే ఉపయోగించాలి. కందేలు, ఏనుగు, ప్రకృతిదృశ్యం, సూర్యచంద్రులు, అంతరిక్షమంటూ మనసుకు నచ్చినవాటిని పెన్సిల్‌తో ఈ పేజీలపై గీస్తే చాలు. రంగురంగుల బొమ్మలు ప్రత్యక్షమవుతూయి. చిన్నారుల సృజనాత్మకతను వెలికి తీస్తాయి. పిల్లలు గీసే ఈ చినరతలేఖనాలను జ్ఞాపకాలుగా ఫ్రేమ్స్ చేసి వారి గదికి అలంకరణగా మార్చితే చాలు. వారి కళ్లల్లో ఆనందం ఇంటినంతటినీ కళకళలాడేలా చేస్తుంది.



**ప్రేమగా..** స్క్రాచ్ పేపర్‌నోట్ బుక్‌లో తమ మనసులోని మాటకు పిల్లలు రంగులద్దొచ్చు. ప్రత్యేక రోజుల్లో అమ్మానాన్నలకు, స్నేహితులకు ప్రేమగా ఈ పేజీలపై రంగురంగుల అక్షరాలతో శుభాకాంక్షలు రాయొచ్చు. ఆరి మనసులో భావాలను అందంగా తీర్చిదిద్ది మరీ కానుకగా అందించొచున. వీటిని తల్లిదండ్రులు ఫ్రేమ్‌లుగా మార్చి ఇంటి అలంకరణలోనూ భాగం చేసుకోవచ్చు.

**ఇంట్లోనే స్వయంగా..** చిన్నారుల ఆలోచనలను రంగులుగా మార్చే స్క్రాచ్ బుక్‌ను ఇంట్లోనూ తయారుచేసుకోవచ్చు. ముందుగా దళసరి షీట్‌ను సిద్ధం చేసుకొని దానిపై రంగురంగుల క్రేయాన్స్‌తో పేజి మొత్తంగా గీయాలి. రెండు చెంచాల సబ్బు నీటిలో నలుపు రంగు అక్రిలిక్ పెయింట్ గంటలు అరనిస్తేచాలు. ఆర్ట్ స్క్రాచ్ పేజీ సిద్ధమైనట్టే.



# ఇవి తినొద్దు సుమీ !

ఇంటిల్లిపాదినీ చక్కబెట్టే మన ఆడాళ్లు ఏం తింటారో, ఎప్పుడు తింటరో తెలియదు. అలా ఎక్కువ కాలం వేళాపాళా లేకుండా తినడం, అసలు తినకపోవడం వంటివన్నీ తరువాత జంక్‌ఫుడ్ మీదకు మనసు మళ్లేలా చేస్తాయి. ఫలితంగానే అజీర్తి, మలబద్ధకం, గ్యాస్, బరువుపెరగడం వంటి సమస్యలన్నీ.. మరి అలాకాకుండా ఉండాలంటే వీటికి దూరంగా ఉండమంటున్నారు నిపుణులు.

- కొవ్వు శాతం ఎక్కువగా ఉండే అహారాలు జీర్ణవ్యవస్థను దెబ్బతీస్తాయి. ఇతర ఆహారాలతో పోలిస్తే కొవ్వు పదార్థాలు జీర్ణం కావడానికి ఎకునకవ సమయం పడుతుంది. వినియోగించే కొవ్వు రకాన్ని బట్టి, అవి అరిగే సమయం మారుతుంది. అధిక కొవ్వు పదార్థాలు గ్యాస్, ఉబ్బరం, మలబద్ధకాలకి కారణవుతాయి. వీలైనంతవరకూ వీటికి దూరంగా ఉండటమే మంచిది. నట్స్, సీడ్స్, గుడ్లు, బీన్స్, చేపలు వంటి ఆరోగ్యకరమైన కొవ్వులు దొరికే పదార్థాలను తీసుకోండి.
- కారంగా, ఘాటుగా ఉన్న పదార్థాలు రుచికి భలే ఉంటాయి. కానీ, అతిగా తింటే జీర్ణాశయ ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. ఇవి పొట్ట, పేగు లైనింగ్‌పై ప్రభావం చూపిస్తాయి. ఫలితంగా దయేరియా కడుపులో మంట, నొప్పి వంటి ఇబ్బందులను ఎదుర్కోవాలి. అతి ఏదైనా సమస్యే అది గుర్తుంచుకోవాలి.
- స్వీట్లూ, కృత్రిమ స్వీటెనర్లు ఉన్న పదార్థాలను తీసుకోవడం అంత మంచిది కాదు. ఇందులో చక్కెరతో పాటు కెలొరీల మోతాదూ ఎక్కువే. ఇవి పేగుల్లోని ఆరోగ్యకరమైన బ్యాక్టీరియా సమతుల్యతను దెబ్బతీస్తాయి. ఫలితంగా గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి జీర్ణసమస్యలు రావచ్చు.
- బేకరీ ఐటెమ్స్ ప్రాసెస్ చేసిన పిండితోనే ఎక్కువగా చేస్తారు. వీటిని ఎక్కువగా తినడం వల్ల శరీరంలో చెడు కొలెస్ట్రాల్ లెవల్స్ పెరిగిపోతాయి. ఇవి పేగుల వాపునకు కారణమవుతాయి. బరువు పెరగడంతోపాటు టైప్ 2 డయాబెటిసన రిస్కనీ ఎదుర్కోవాల్సి వస్తుంది. బదులుగా చిరుధానానయలతో చేసిన చిరుతిళ్లు, పండ్ల ముక్కలు వంటివాటిని తీసుకోవచ్చు. ఇవి జీర్ణ ప్రక్రియను వేగవంతం చేయడంతోపాటు బరువూ, వాటి వల్ల వచ్చే ఇతరత్రా సమస్యల్నీ తగ్గిస్తాయి.



# గోళ్లు పదిలమేనా ?

చర్మ ఆరోగ్యానికి ఎన్నో జాగ్రత్తలు పాటిస్తాం. మరి గోళ్ల మాటేంటి? అవి ఆరోగ్యంగా ఉంటేనే అందం పరిపూర్ణమైనట్టు. కాబట్టి, వాటినీ పట్టించుకోండి.

- పదే పదే విరగడం, పొట్టులా లేచపోవడం జరుగుతోంటే వాటికీ శ్రద్ధ కావాలని అర్థం. పోషకాల సరిగా అందకపోయినా, రసాయనాలతో కూడిన నెయిల్ పాలిస్ వగైరా వాడుతున్నా ఇలా జరుగతుంది.
- పూజలు, వంట సమయాల్లో పసుపును ఎక్కువగా ఉపయోగిస్తుంటాం. అప్పుడు గోళ్లు పసుపు వర్ణంలోకి మారడం మామూలే అలాంటివేమీ లేకపోయినా రంగు మారుతోంటే ఫంగల్ ఇన్‌ఫెక్షన్లు అయ్యుండొచ్చు.
- గోరు మధ్యలో విరగడం, చర్మంలోని చొచ్చుకు పోతున్న ట్లుగా పెరగడం, పొడిబారి కళావిహీనంగా మారడం, ఎ(బడటం, నొప్పి వంటివన్నీ గోళ్లకు సరైన పోషణ అందడం లేదన్న దానికి చిహ్నలే అవి కనిపించినప్పుడు.
- ముఖానికిలాగే వీటికీ తేమ కావాలి. కాబట్టి, రోజూ రాత్రి కొబ్బరి, బాదం, అలివ్ నూనెల్లో నచ్చినదాన్ని గోళ్లకు పట్టించి, మృదువుగా రుద్దితే సరి. ఇంటి పనులన్నీ నీటితో ముడిపడినవే. శుభ్రత కోసం వినియోగించే సబ్బులు, డిటర్జెంట్లు వీటిపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయి. కాబట్టి, శుభ్రత సమయంలో గ్లవుజులు వాడటం మేలు.
- ఎప్పటికప్పుడు గోళ్లను కత్తిరించుకోండి. మురికి వగైరా చేరదు. ఇంకా గోళ్ల రంగులు, నెయిల్ పాలిష్ రిమూవర్లను నాణ్యమైనవే ఎంచుకోవాలి. డబ్బాల మూతలు తీయడానికీ, స్టిక్కర్లు వగైరా తొలగించడానికీ గోళ్లనే ఉపయోగిస్తుంటాం కదా! అదీ మానుకోవాలి. వాటిపై భారం పడటమే కాదు. ఆ పదార్థాల తాలూకూ చిహ్నలు గోళ్లలోకి చేరి అలర్జీలకు కారణమవుతుంటాయి. వీటితోపాటు విటమిన్లు, మినరల్స్‌తో కూడిన పోషకాహారానికీ చోటిసేనత అందమైన, ఆరోగ్యమైన గోళ్లు మీ సొంతం.



# శరీరాన్ని నిర్లక్ష్యం చేస్తే..



శరీరాన్ని నిర్లక్ష్యం చేస్తే.. ధర్మసాధనంబు తనువు అన్నారు. ఏ ధర్మాన్ని సాధించాలన్నా శరీరం ప్రధాన సాధనం. మోక్షం శారీరకమైంది కాకపోయినా దాన్ని సాధించటానికి శరీరం అవసరం. దేహం ఆరోగ్యంగా ఉంటే మనసు, హక్కు రెండూ నియంత్రణలో ఉంటాయి. ఈ మూడు కలిస్తేనే నరతికరణ శుద్ధి, యోగసిద్ధి ఇది మోక్షానికి మార్గం. కాబట్టి వీటన్నిటికీ మూలమైన శరీరాన్ని నిర్లక్ష్యం చేయకూడదు. 'శరీరమాద్యం ఖలు ధర్మసాధనమ్' అని కదా ఆర్యోక్తి. అంటే ఏ ధర్మాన్ని సాధించాలన్నా ముందుగా శరీరాన్ని జాగ్రత్తగా పరిరక్షించుకోవాలి అని అర్థం. శరీర పోషణ, మనసు నిలకడగా ఉంచుకోవడం, ఆత్మ స్వరూపం, పరతత్వ సాధన ఈ నాలుగూ జీవితంలో క్రమంగా సాధించవలసిన అంశాలు. వాటిని ఎలా సాధించాలో అనుగీత చెబుతుంది. అందువల్ల మోక్షసాదనలో శరీర ప్రాధాన్యాన్ని అశ్రద్ధ చేస్తే వచ్చే అనార్థలను విపులంగా వివరించింది అనుగీత. ఒక వ్యక్తి అత్యుత్సాహంతో తన స్థాయికి మించి కానీ, అలసత్వంతో తన స్థాయికి తగ్గి కానీ ప్రవర్తించకూడదు. శరీర పోషణకు ఎంతో ముఖ్యమైన ఆహార స్వీకరణలో కూడా స్థాయి. కాలం, గుణాలను దృష్టిలో ఉంచుకోవాలి. ఎవరికి వారు తమ శరీరం-వాత, పిత్త,కఫ ప్రకృతుల్లో ఏదో గుర్తించి. దానికి అనుగుణమైన ఆహారం తీసుకోవాలి. అందుకు విరుద్ధమైన ఆహారం తీసుకోవడం, అతిగా తినడం, సమయానికి తినకపోవడం-ఈ మూడింటిపై ఎవరు శ్రద్ధ పెట్టరో. వారికి ఆహారమే శత్రువు అవుతుంది. రుతుచర్యను (రుతువును బట్టి జీవనశైలి) పాటించని శరీరంలో త్రిదోషాలు (వాత, పిత్త, కఫ) విజృంభించి ఆయా భాగాలను దెబ్బతీస్తాయి. ఆ బాధను కొంతకాలం భరించినప్పటికీ శరీరం రోగగ్రస్తంగానే జీవిస్తుంది. ఆ ఒత్తిడిని తట్టుకోలేని నాడు శరీరంలోని ప్రాణ శక్తులు తమ తమ స్థానాల్ని విడిచిపెట్టి వెళ్లిపోతాయి. అదే మరణమంటే ఇలా త్రివిధ దోషాలు, ఒక్కొక్కదాని లక్షణం, అది విజృంభించినప్పుడు శరీరంలో వచ్చే మార్పులు, దాని పర్యవసానాలు తదితర అంశాలతో ముక్తికి మూలమైన శరీర తత్వాన్ని విస్పష్టం చేస్తుంది అనుగీత.

ఆధ్యాత్మికం

# కొవ్వును కరిగించాలా?

శొంఠి పొడి వేసి టీ కాస్తే.. ఆ రుచి భలే పసందుగా ఉంటుంది. జలుబు, దగ్గు నుంచి ఉపశమనం కూడా. ఇవే కాదు శొంఠితో మరిన్ని ప్రయోజనాలు కూడా ఉన్నాయండోయ్!

- రోజూ కాసింత శొంఠిపొడిని ఆహారంలో చేర్చుకుంటే నెలసరి సమయంలో అధిక రక్తస్రావంతో బాధపడే వాళ్లకి చక్కని ఉపశమనం దొరుకుతుంది. మొదటి మూడు రోజులు శొంఠిపొడి వేసిన అన్నం ్ణతింటే నొప్పి కూడా తగ్గుతుంది.
- కాలి పిక్కలు పట్టేయడం, కండరాల నొప్పులతో బాధపడటం వంటి సమస్యలుంటే ఇది మంచి ఔషధం.
- కొవ్వుని కరిగించడంలో శొంఠి ముందుంటుంది. ట్రైగ్లిజరాయిడ్ సమస్యతో బాధపడేవారు. కొన్ని రోజులు శొంఠి టీ తాగితే చక్కని ఫలితం కనిపిస్తుందట.



- శరీరం లోపలి వాపులకి, కీళ్లదగ్గర పట్టేసిట్టుగా ఉన్నా ఇది మేలు చేస్తుంది.

# ఇంటి బడ్జెట్‌కు పంచ ప్రణాళికలు !

ప్రభుత్వ బడ్జెట్ సంగతెలా ఉన్నా.. మన ఇంటి పద్దు మాత్రం మనమే రాసుకోవాలి. సంపాదనకు తగ్గట్లు ఖర్చులకు కత్తెర వేసుకోవాలి. ప్రత్యక్ష, పరోక్ష పన్నుల భారాన్నీ, నిత్యావసరాల ధరా ఘాతాన్నీ భరించాలి. ఆపదలూ, అవసరాల్ని సమన్వయం చేసుకుంటూ.. ఆ సెగ ఇంటిల్లిపాదికీ తగలకుండా చూసుకోవాలి. ఇంటి పద్దులు వేసే ఇల్లాళ్లకు ఆర్థిక క్రమశిక్షణ సూత్రాలివి..

**పొదుపు చేయాలి :** ఎంతసేపూ ఖర్చులేనా? ఏ నెల జీతం అప్పుడే ఖర్చయిపోతే భవిష్యత్తు ఎలా? అందుకే.. ఖర్చులు తగ్గించుకుంటూ కొంత పొదుపులకూ కేటాయించుకోవాలి. అలాగని నెలకు ఎంతో కొంత మొత్తాన్ని తీసి పొదుపు చేస్తే చాలు. అదే ఆర్థిక ప్రణాళిక అనుకుంటారు చాలామంది కానీ, కాదు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక లక్ష్యాల జాబితాను సిద్ధం చేసుకోవాలి. వచ్చే ఆదాయంలో కనీసం ముప్పై శాతమైనా పొదుపు కోసం కేటాయించుకోవాలి. మీ స్థాయికి తగ్గట్లు రూ.500 నుంచే క్రమానుగత పెట్టుబడులు పెట్టొచ్చు. ఏ యేటికేడు దీన్ని పెంచుకంటూ వెళ్లడం వల్ల ఆర్థిక స్థిరత్వమూ సాధ్యమవుతుంది. ఇలాకాకుండా అప్పు చేసి మదుపు చేయడం, అవసరానికి మించి ఖరీదైన వస్తువులు కొనడం వంటివి మీ జీవితాన్ని కల్లోలం చేస్తాయి. దాన్ని గుర్తించి లెక్కలు వేయండి.

**లెక్క తెలియాల్సిందే :** చాలామందికి డబ్బు లెక్కలు పెద్దగా పట్టవు. ఆదాయం, ఖర్చుల వివరాలు రాయడం అసలే ఇష్టం ఉండదు. విలాసాలు, అవసరాలకు మధ్య తేడానూ గుర్తించరు. ఇలాంటప్పుడే చిక్కుల్లో పడేది. మీ ఇంట్లోనూ అలాంటివారున్నారా? అయితే, ఆదాయం, వ్యయాల మధ్య సమతూకం కుదరాలంటే.. ప్రతీ ఖర్చు వివరమూ పద్దులో ఉండాలి.

**అవసరాలు-లక్ష్యాలు :** నేటి అవసరాలను తీర్చుకుంటూనే భవిష్యత్




వ్యయాలనూ అంచనా వేయాలి. ఉదాహరణకు ఇంట్లోకి కావాల్సిన వస్తువులు కొనడం స్వల్పకాలిక అవసరాలు. సొంతిల్లు, కారు కొనాలనుకోవడం మధ్యకాలిక లక్ష్యాలు. పదవీ విరమణ, పిల్లల వివాహం దీర్ఘకాలిక వ్యూహాలు. మీ ఇంటి పరిస్థితులకు అనుగుణంగా వాటిని మీరే నిర్ణయించుకోవాలి. వీటిపై స్పష్టత వస్తేనే.. మన దగ్గర ఉన్న వనరుల్ని ఎలా వినియోగించుకోవాలో తెలుస్తుంది. వాటిని ప్రతి రెండు నెలలకోసారి సమీక్షించుకోవాలి. ఖర్చుల నియంత్రణ సూత్రాన్ని ఇంట్లోని ప్రతి ఒక్కరూ పాటించేలా చూసుకోవాలి.

**అత్యవసర నిధి :..** ప్రణాళికబద్ధంగా పెట్టుబడులు పెట్టే క్రమంలో మధ్యలో ఏదో చిన్న కష్టమొచ్చిందని వాటిని వెనక్కి తీసుకుంటారు చాలామంది. అలా చేయొద్దు. ఈ తీరు మీ ఆర్థిక క్రమశిక్షణను దెబ్బతీస్తుంది. బదులుగా ఇలాంటి పరిస్థితుల్ని ముందుగానే ఊహించుకోవడం అలవాటు చేసుకోండి. వీటిని దాటేయడానికి కొంత అత్యవసర నిధిని ఏర్పరుచుకోండి. మీ కుటుంబ బడ్జెట్‌లో దీనికి ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వండి. దాన్ని ఆపత్కాలంలో ఆరునెలల పాటు రోజువారీ జీవితాన్ని గడపడానికీ, వాయిదాల చెల్లింపులకు ఉపయోగపడేలా సిద్ధం చేసుకోండి. అప్పుడే మీ లెక్క తప్పదు.

**ఖర్చుల నియంత్రణ :..** ఏ వస్తువు కొన్నా ఆచితూచి కొనడం మహిళలకు అలవాటే. కానీ, ఈ మధ్య ఆన్‌లైన్ షాపింగ్.. మనల్ని గాడి తప్పేలా చేస్తోంది. అవసరం లేకున్నా వస్తువుల్నీ దుస్తుల్నీ కొనేస్తున్నాం, ఇందుకు ఆకర్షణీయమైన చిత్రాలూ, ప్రకటనలూ, రాయితీలు వంటివి ఏవైనా కావొచ్చు. ఈ-వ్యాలెట్లలో డబ్బులు నింపి ఉంచడం, ఆయా షాపింగ్ వెబ్‌సైట్లలో కార్డుల వివరాలు నమోదు చేయడం ఆటోమేటిక్ డెబిట్ ఆప్షన్లు తీసుకోవడం వంటి సదుపాయం వల్ల కూడా త్వరపడి కొనేస్తుంటాం. వాటికి దూరంగా ఉండండి. ఒకవేళ ఏదైనా కొనాలనుకున్నా వాయిదాలు చెల్లించేలా కాకుండా పొదుపు చేసి కొనడానికి ప్రయత్నించండి. ఇవన్నీ మీ బడ్జెట్ పద్దుల్ని తలకిందులు కానివ్వవు.







ఆకాష్ అంబానీ ప్రీవెడ్డింగ్ సెలబ్రేషన్స్‌లో బాలీవుడ్, టాలీవుడ్ స్టార్స్ సందడి. చిత్రంలో ముఖేష్ అంబానీ

# నార్నే నితిన్, నయన్ సారిక జంటగా...ఆయ్...

ఎనర్జిటిక్ హీరో నార్నే నితిన్, నయన్ సారిక జంటా రూపొందుతున్న చిత్రం ఆయ్.. జీఏ2 పిక్చర్స్ ప్రొడక్షన్స్ నెం9గా హిలేరియస్ ఎంటర్‌టైనర్ టైటిల్‌ను వినూత్నంగా ప్రకటించారు.. వరుస విజయవంతమైన చిత్రాలను రూపొందిస్తున్న నిర్మాణ సంస్థ జీఏ2 పిక్చర్స్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నెంబర్ 9 చిత్రం 'ఆయ్'. త్వరలోనే ఈమూవీ ప్రేక్షకులను మెప్పించటానికి సిద్ధమవు తోంది.. ఎనర్జిటిక్ హీరో నార్నే నితిన్, హీరోయిన్ నయన్ సారిక జంటగానటిస్తున్నారు.



అంజి కంచిపల్లి ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. బన్నీవాస్‌తో విద్య కొప్పినీడి నిర్మిస్తున్నారు. ఆయ్ చిత్రీకరణ పూర్తయ్యింది.. ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుగు తున్నాయి.ప్రమోషన్స్‌ను స్టార్ట్‌చేశారు. అందులో భాగంగానే టైటిల్‌ను అనౌన్స్‌చేశారు. మేకర్స్ మధ్య జరిగే సరదా సంభాషణలతో టైటిల్‌ను వినూత్నంగా ప్రకటించటంవిశేషం ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో ఈ ప్రతిష్టాత్మక చిత్రం కోసం అత్యున్నత నటీనటులు, సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు. రామ్ మిర్యాల సంగీతం అందిస్తున్నారు. త్వరలో వివరాలను ప్రకటించనున్నారు.

**పాన్‌ఇండియా మూవీ రికార్డు బ్రేక్... మార్చి 8న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈసందర్భంగా హీరో నిహిర్‌కపూర్ మీడియాతో ముచ్చటిస్తూ, సినిమా గురించి ఎన్నో విషయాలు తెలిపారు.. ఆయన మాటల్లోనే.**

నేను ముందు గ్యాంగ్‌స్టర్ గంగరాజు సినిమా చేశాను.. ఆ సినిమా చేస్తున్న సమయంలో చదలవాడ శ్రీనివాసరావుగారు చాలా బాగాచేశావు.. ఒక కథ ఉంది ఆ కథకు నువ్వు యాప్ట్ అవుతావు అని అన్నారు.. కథ వినగానే చాలా ఎక్స్‌యిట్ అయ్యాను.. చేస్తానని ఒప్పుకున్నాను.. హీరోగా అని కాకుండా క్యారెక్టరైజేషన్ చాలా బాగుండటంతో ఈ కథ ఒప్పుకున్నాను. ఇద్దరు అనాధలు అడవిలో పెరుగుతూ ఉంటారు.. మేం ట్విన్స్. అడవినుంచి కుస్తీ పోటీలు నేర్చుకుని సిటీకి వచ్చి ఇంటర్నేషనల్ లెవల్‌లో డబ్ల్యూడబ్ల్యూ ఈ దాకా వెళ్లటం ఆ ప్రయాణాన్ని చాలా బాగా చూపించారు.. ఇది కూడ కమర్షియల్ సినిమానే . దంగల్‌తో కంపారిజన్ ఉండదు..అందులోకుస్తీ పోటీలు ఇవన్నీ డిటెయిల్‌గా



## ప్రతి భారతీయుడు చూసి గర్వించదగ్గ సినిమా.

ఉంటాయి... ఇందులో కుస్తీ పోటీల గురించి చెబుతూ, ఇద్దరు అనాధల జర్నీ ఇంటర్నేషనల్ లెవల్ దాకా వెళ్లింది.. అలాగే సెంటిమెంట్ ఎమోషనల్ అన్ని కలగలిపిన ఒక కమర్షియల్ సినిమాగా ఉంటుంది.. మంచి మదర్ సెంటి మెంట్ సాంగ్స్, ఫైట్స్ అన్ని ఎలిమెంట్స్ సినిమాలో ఉంటాయి. ఇందులో డబ్ల్యూడబ్ల్యూ పోటీలు చూపిస్తు న్నాము.. కుస్తీ పోటీల నుంచి డబ్ల్యూడబ్ల్యూకి దాకా జరిగే ట్రాన్స్‌ఫర్మేషన్ ఎలా ఉంటుంది.. అనేది మీకు సినిమా చూస్తే అర్థమవుతుంది. రాజస్థాన్ హర్యానా లాంటి ప్రాంతాల్లో కుస్తీ పోటీలు ఎక్కువగా జరుగుతాయి... ఆ డిటైలింగ్ మీద నార్త్‌వాళ్లు ఎక్కువ సినిమాలు తీస్తరు కాబట్టి మన సినిమాలో కుస్తీపోటీలతో పాటు మిగతా ఎలిమెంట్స్ కూడ ఉంటాయి... ఇది తెలుగు సినిమా అయినా ప్రతి భారతీయుడు చూసి గర్వించదగ్గ సినిమా. ఇలాంటి సినిమా తెలుగుతోనే ఆగిపోకూడదు.. అందుకే ఎనిమిది భాషల్లో వరల్డ్‌వైడ్‌గా సినిమా రిలీజ్ చేస్తున్నాం.. రీసెంట్‌గా కన్నడ చెన్నై వెళ్లి అక్కడ ప్రమోట్ చేయటం జరిగింది.. కన్నడలో స్పందన చాలా బాగుంది.. ముంబైలో కూడ ఇలాంటి కథలు ఎక్కువగా చూస్తారు అక్కడ కూడా చాలా మంచి స్పందన వస్తోంది.. ఇంకా మలయాళం ఒడియాలో కూడ నెక్ట్స్ ప్రమోట్ చేస్తున్నాం. కచ్చితంగా కంటిన్యూగా ఇంక సినిమాలు చేస్తూ ఉంటాను.. డైరెక్షన్ చేస్తాను కాకపోతే దానికి కొంచెం టైం ఉంది.. స్క్రిప్టులు రాసుకున్నాను. ఓటిటికి ఫ్యూచర్ ఫిలింకి రెండింటికీ ట్రైల చేస్తన్నాను.. టైం సెట్ అయితే కచ్చితంగా చేస్తాను.

# 'పారిజాత పర్వం' నుంచి పాట విడుదల

చైతన్యరావు, సునీల్, శ్రద్ధాదాస్, మాళవిక సతీశన్ ప్రధాన పాత్రల్లో వనమాలి క్రియేషన్స్ బ్యానర్‌పై సంతోష్ కంభంపాటి దర్శకత్వంలో మహీధర్‌రెడ్డి దినేష్ నిర్మిస్తున్న హిలేరియస్ క్రైమ్ కామెడీ ఎంటర్‌టైనర్ పారిజాత పర్వం.. ఇప్పటికే విడుదలైన ఈచిత్రం కాన్సెప్ట్ టీజర్, ఫస్ట్‌సింగిల్‌కు మంచి స్పందన వచ్చింది.. తాజాగా రంగ్ రంగ్ రంగీలా పాటను విడుదల చేశారు. కంపోజర్ రీ పాటను ఫ్యాషినేటింగ్ క్యాచీ క్లచ్ నెంబర్‌గా కంపోజ్ చేశారు ఈ పాలో నటించిన శ్రద్ధాదాస్ స్వయంగా పాటను ఆలపించటం విశేషం. ఈచిత్రానికి రీ సంగీతం అందిస్తున్నారు. అనంతసాయి సహనిర్మాత..

**మాచో హీరో గోపీచంద్ మోస్ట్ అవైటెడ్ యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ భీమా... ఈసినిమాకు ఎహర్ష దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీ సత్యసాయి ఆర్ట్స్‌పతాకంపై కెకె రాధామోహన్ లావిష్‌గా నిర్మించారు. ప్రియా భవానీ శంకర్, మాళవిక శర్మ హీరోయిన్స్‌గా నటించారు. టీజర్, ట్రైలర్ పాటలు ఇలా సినిమాకు సంబంధించిన ప్రతి ప్రమోషనల్ కంటెంట్‌కుమంచి స్పందన వస్తోంది.. మార్చి 8న మహాశివరాత్రి పండుగ సందర్భంగా ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ఈనేపథ్యంలో నిర్మాత కెకె రాధామోహన్ మీడియాతో మాట్లాడారు.**

**భీమా ప్రాజెక్టు ఎలా మొదలైంది?**

మా సహనిర్మాత శ్రీధర్‌గారు, దర్శకుడు హర్ష ఈ కథతో గోపీచంద్‌గారి దగ్గరికి వెళ్లారు. గోపీచంద్‌గారికి కథ చాలా బాగా నచ్చింది.. ఇంతకుముందు ఆయనతో పనిచేశాం... ఆ అనుబంధతో ఆయన నన్ను సజెస్ట్‌చేశారు. .తర్వాత నేనూ కథ విన్నాను. కొత్తదనం కన్పించింది.. కొత్త ఎలిమెంట్స్ ఉన్నాయి.. గోపీచంద్‌గారు ఇంతుకుముందు పోలీసు పాత్రలు చేశారు కానీ, ఈ పాత్ర చాలా డిఫరెంట్... చాలా కొత్త జోనర్‌లో ఉండే కథ ఇది.. ఈ జోనర్ గోపీగారు గతంలో చేయలేదు... ప్రస్తుతం ప్రేక్షకులు ఇలాంటి గొప్ప కథలను ఆదరిస్తున్నారు...

## 'భీమా' మూవీ డిఫరెంట్ జోనర్



తప్పకుండా ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచుతుందనే నమ్మకంతో ఈ ప్రాజెక్టును స్టార్ట్‌చేశాం.. కథలో చాలా సర్‌ప్రైజింగ్ ఎలిమెంట్స్ ఉంటాయి... ట్రైలర్‌లో పోలీసు కాకుండా గోపీచంద్‌గారు మరో గెటప్‌లో కన్పిస్తారు.. ఇది చూసి ప్రేక్షకులు థ్రిల్ అవుతున్నారు.

**ఫాంటసీ ఎలిమెంట్స్ గోపీచంద్‌గారి సెకండ్ లుక్ చూస్తుంటే అఖండతో పోలిక వస్తుంది... ఈ స్టయిల్‌లో ఉంటుందా?**

లేదు.. అఖండ కి భీమాకి మాత్రం పోలిక లేదు.. భీమాలో చూపించిన పరశురామక్షేత్రం బెంగళూరు, బాదామి పరిసర ప్రాంతాల్లో ఉంటుంది... అక్కడ జరిగే కథ.. శివాలయం , అఘోరాలను యాంబియన్స్ కోసం చూపించాం.. అఘోరాలకు కథతో సంబంధం లేదు.. కథ జోనర్ పరంగా ఇది చాలా డిఫరెంట్ మూవీ.

**భీమా సినిమా మీ బ్యానర్‌లో భారీ బడ్జెట్ మూవీ కదా?**


ఈసినిమా మంగుళూరు, బాదామి, ఉడిపి ,మారేడుమిల్లి, వైజాగ్ ఇలా చాలా డిఫరెంట్ లొకేషన్స్ లో షూట్ చేశాం... అన్నపూర్ణలో ఒక భారీ టెంపుల్ సెట్‌ను క్రియేట్ చేశాం... కథకు తగ్గట్టుగా ఎక్కడా రాజీపడకుండా తీశాం... మేం అనుకున్న క్వాలిటీ ఇవ్వగలిగాం... దాని కారణంగా బడ్జెట్ పెరిగింది.. భీమా బిజినెస్ పరంగా హ్యాపీగా ఉన్నాం.. టీజర్ ట్రైలర్ చాలా మంచి బజ్ క్రియేట్ చేశాయి.. అన్ని ఏరియాల నుంచి డిస్ట్రిబ్యూటర్ సినిమాపై చాలా ఆసక్తి చూపించారు.. పెద్దసంఖ్యలో రిలీజ్ చేస్తున్నారు.. గోపీచంద్‌గారి కెరీర్‌లో ఇది బిగ్గెస్ట్ రిలీజ్,, శాటిలైట్ బిజినెస్ కూడ క్లోజ్ చేశాం.

**హీరోయిన్స్ పాత్రలు ఎలా ఉంటాయి?**

ప్రియాభవానీ శంకర్, మాళవిక శర్మ పాత్రలు డిఫరెంట్‌గా ఉంటాయి.. పోలీసు క్యారెక్టర్, మాళవిక శర్మ పాత్రల మధ్య ఓ ప్రేమకథ ఉంటుంది.. ప్రియాభవానీ శంకర్‌ది పూర్తిగా భిన్నమైన పాత్ర.. అది ఇపుడు రివీల్ చేయకూడదు... చాలా పవర్‌ఫుల్ క్యారెక్టర్ ఇది.

**కొత్త సినిమాల గురించి?**

ఆయుష్ శర్మ హీరోగా ఒక హిందీ సినిమా జరుగుతోంది... ఏప్రిల్ 26న విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నాం. బెల్లంకొండ సాయి శ్రీనివాస్, విజయ్ కనకమేడల కాంబినేషన్‌లో ఓ సినిమా ప్రీప్రొడక్షన్ దశలో ఉంది.



### సుదీర్ఘ విరామం తర్వాత పార్టీలో మీటైన

# 'మన్మథుడు' జోడీ

కింగ్ నాగార్జున కెరీర్‌లో ఎంతో స్పెషల్ మూవీగా మన్మథుడు నిలిచింది... విజయభాస్కర్ దర్శకత్వం వహించారు.. త్రివిక్రమ్ కథ, మాటలు అందించారు.. ఈ కూల్ లవ్,ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ తెరపైకి వచ్చి 22 ఏళ్లపూర్తవుతోంది.. మన్మథుడు సినిమాలో అభిగా నాగార్జున,



మహి క్యారెక్టర్‌లో అన్షు జోడీ ప్రేక్షకులను ఆకట్టుకుంది... అన్షు పెళ్లయ్యాక కుటుంబంతో లండన్‌లో స్థిరపడిపోయింది.. ఇటీవల ఆమె ఇండియాకు వచ్చింది.. హైదరాబాద్‌లోని తన స్నేహితులను మీట్ అవుతోంది.. ఈ సందర్భంగా అన్షు ఫ్రెండ్ ఇచ్చిన పార్టీకి నాగార్జున , అమల హాజరయ్యారు.. ఇన్నేళ్ల తర్వాత ఈ పార్టీలో మన్మథుడు జంట నాగార్జున, అన్షు మీట్ అయ్యారు.. తాము కలిసి నటించిన మెమరీస్‌ను షేర్‌చేసుకున్నారు. నాగార్జున, అన్షు మీట్ అయిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి

# 'కన్నప్ప' కోసం లెజెండరీ కొరియోగ్రాఫర్ ప్రభుదేవా

డైనమిక్ స్టార్ విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్టు కన్నప్ప... రెండో షెడ్యూల్‌ను ఇటీవల ప్రారంభించారు.. కన్నప్ప సినిమా కోసం ఇండియాలోని స్టార్ క్యాస్ట్ అంతా రాబోతోంది.. టాప్ టెక్నీషియన్లు పనిచేస్తున్నారు.. ఈ మూవీకి కొరియోగ్రాఫర్‌గా ప్రభుదేవా రంగంలోకి దిగారు.. కన్నప్ప సినిమాలోని పాటలకు ప్రభుదేవా కొరియోగ్రఫీ చేయబోతు న్నారు.. ఈ మేరకు ప్రస్తుతం న్యూజిలాం డ్‌లో ప్రభుదేవాకు కన్నప్ప టీం స్వాగతం పలికింది.. ప్రభుదేవా రాకతో ఈ ప్రాజెక్టు మరో లెవల్‌కు వెళ్లింది.. రెండో షెడ్యూల్ న్యూజిలాండ్‌లో ప్రారంభమైందని టీం ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే.. న్యూజిలాండ్, థాయ్‌లాండ్, ఇండియాకు చెందిన అత్యంత ప్రతిభా వంతులైన ఆర్టిస్టులు, టెక్నీషియన్లతో షూటింగ్ జరుగుతోంది.. అందమైన ప్రదేశాల్లో షూటింగ్ నిర్వహిస్తున్నారు. విష్ణు మంచు టైటిల్ రోల్‌లో నటిస్తున్నారు.. మోహన్ బాబు, మోహన్ లాల్, ప్రభాస్ వంటి వారు నటిస్తున్నారు.. ముఖేష్ కుమార్ సింగ్ తెరకెక్కిస్తున్నారు. పాన్‌ఇండియా వైడ్‌గా రాబోతున్న ఈచిత్రాన్ని 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ, అవా ఎంటరటైన్‌మెంట్స్ బ్యానర్లపై మోహన్ బాబు నిర్మిస్తున్నారు.



**విశ్వక్‌సేన్ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు గామి. విద్యాధర్ కాగిత దర్శకత్వంలో కార్తీక్ కుల్ట్ క్రియేషన్స్‌పై కార్తీక్ శబరీష్ నిర్మించారు. ఈచిత్రంలో చాందినీ చౌదరి హీరోయిన్... ఈసినిమాకు క్రౌడ్ ఫండ్ చేశారు.. వి.సెల్యులాయిడ్ సమర్పిస్తోంది.. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వచ్చింది.. ఈచిత్రం మార్చి 8న విడుదల కానుంది.. ఈనేపథ్యంలో హీరోయిన్ చాందినీ చౌదరి మీడియాతో మాట్లాడారు.**

## ఆడియెన్స్‌కు నచ్చేలా ఉంటుంది



**గామి సుదీర్ఘ ప్రయాణం కదా.. మీరు ప్రాజెక్టులోకి ఎపుడు వచ్చారు?**

గామి ప్రాజెక్టులో మొదటి నుంచి ఉన్నాను.. మను సినిమా చేసినపుడు దర్శకుడు విద్యాధర్‌గారు పరిచయం అయ్యారు.. గామి అంటే సీకర్... తాను అనుకున్న గమ్యాన్ని గమనించేవాడు గామి.. వారణాసి, కుంభమేళ, కాశ్మీర్ ఇలా రియల్ లొకేషన్స్‌లో ఈసినిమా అద్భుతంగా చిత్రీకరించారు.. మాటీంలో నేను ఒక్కర్తే అమ్మాయిని... అందరం ఒక బస్‌లో వెళ్లి సూర్యాస్తమయం వరకు షూటింగ్‌చేసి వచ్చేవాళ్లం.. చాలా సవాల్‌తో కూడిన పరిస్థితులు కన్పించాయి..

**మీరు ఇంతగా ఈ ఛాలెంజింగ్ రూట్‌ను ఎంపిక చేసుకోవటానికి కారణం?**

కమర్షియల్ సినిమాలు చేయొచ్చు... నేను చేశానుకూడా.. అయితే సినిమా పరిశ్రమలోకి వచ్చిందే ఒక పాషన్‌తో కొన్ని కథలు విన్నపుడు నన్ను నేను నియంత్రించుకోలేను.. గామి కథ విన్నపుడు కూడ కచ్చితంగా అందులో భాగంకావాలని అన్పించింది.. నామనసుకుచాలా తృప్తినిచ్చిన సినిమా ఇది..

**ఇందులో మీ పాత్ర ఎలా ఉంటుంది?**

ఇందులో నాది , విశ్వక్ పాత్రల కథలు ఒకదాంతో ఒకటి మెర్జ్ అయ్యేలా ఉంటాయి.. ఎలా మెర్జ్ అవుతాయనేది తెరపై చూడాల్సిందే.. క్లైమాక్స్ చాలా బాగుంటుంది.. అందరికీ నచ్చుతుందనే నమ్మకం ఉంది.. గామి లాంటి సినిమా తెలుగులో ఇప్పటివరకూ రాలేదు..

**విశ్వక్‌సేన్‌తో వర్క్ చేయటం ఎలా అన్పించింది?**

విశ్వక్‌సేన్ కో యాక్టర్.. ఈసినిమా కోసం చాలా కష్టపడ్డారు. తనతో వర్క్‌చేయటం వండర్‌ఫుల్ ఎక్స్‌పీరియన్స్.

**పరిశ్రమలో మీ పదేళ్ల ప్రయాణం ఎలా గడిచింది?**

పరిశ్రమలు పదేళ్లు పూర్తి చేసుకోవటం నిజంగా అన్‌బిలీవబుల్. పరిశ్రమలోకి వచ్చినపుడు ఎలా మట్లాడాలో కూడ తెలియదు.. ఈ ప్రయాణంలో చాలా విషయాలు నేర్చుకున్నాను.. ఇక్కడ ఆపకుండా ఏదో ఒకటి చేయాలి.. కొన్నిసార్లు మనకి ఆప్షన్స్ వచ్చింది చేయాలి.. కొన్నిసార్లు ఆప్షన్ ఉండదు.. అపుడు ఉన్నది చేయాలి.. ఏదేమైనా పనిచేస్తూ ఉండాలి. పదేళ్ల పనిచేయటం నా దృష్టిలో చాలా పెద్ద డీల్

**కొత్త ప్రాజెక్టులు?**

ఈఏడాది నేను నటించిన నాలుగు సినిమాలు విడుదల కానున్నాయి. నిర్మాతలు వివరాలు చెబుతారు.. అలాగే ఝాన్సీ వెబ్‌సిరీస్ మరో సీజన్ కూడ రాబోతోంది.

## జగదీష్‌కు పదివేలు ఆర్థిక సహాయం

శృంగవరపుకోట, మార్చి 4 ప్రభాతవార్త



మండలంలోని కిల్తంపాలెం పంచాయతీ రాజీపేట గ్రామానికి చెందిన జుత్తాడ జగదీష్‌కు రాజీపేట గ్రామా టీడీపీ అధ్యక్షుడు, యూనిట్ ఇన్‌చార్జి తూర్పాటి ఆదిబాబు సోమవారం పది వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ నెల ఏడో తేదీన మలేషియాలో జరగనున్న ఇంటరేషనల్ కరాటే పోటీలకు జగదీష్ ఎంపికవ్వడంతో అతనిని అభినందిస్తూ ఆదిబాబు పది వేల రూపాయలు జగదీష్‌కు ఆర్థిక సహాయం అందజేశారు. కరాటే పోటీలలో మంచి ప్రతిభను కనబరచాలని ఆదిబాబు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ పెంటకోటి వెంకటరావు, తూర్పాటి నాయుడు, గోపిశెట్టి నాయుడు టీటీడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయిలో పెరుమాలి ఆదర్శ పాఠశాలకు నాల్గవ స్థానం

తెర్లాం, మార్చి 4 ప్రభాతవార్త



ఈ నెల 2వ తేదీన ప్రభుత్వం నిర్వహించిన ఎంటర్ ప్రే న్యూర్ మైండ్ సెట్ డెవలప్‌మెంటు ప్రోగ్రాంలో మొత్తం 256 ప్రాజెక్ట్సులో పాల్గొనగా జిల్లాస్థాయి ప్రాజెక్టు ప్రదర్శనలో పెరుమాలి మోడల్ స్కూల్ టాప్-4గా నిలిచింది. అగ్రిరోబోట్ ప్రాజెక్టు నేటి సమాజంలో వ్యవసాయ రంగంలో ఎంతగానో ఉపయోగపడుతుందని, వివిధ రకాల పనులను అతి తక్కువ సమయంలో, వేగంగా పని చేయడంలో ఈ అగ్రి రోబోట్ ప్రముఖ పాత్ర వహిస్తుందని గైడ్ టీచర్ లక్ష్మణ్ పేర్కొన్నారు. తొమ్మిదోతరగతి చదువుతున్న విద్యార్థులైన జి.దేవీశ్రీప్రసాద్, వి.కార్తీక్ ప్రాజెక్టులో సత్తా చాటారు. అలాగే ఈ ప్రాజెక్టు విజయం సాధించడంలో ప్రిన్సిపాల్ జ్యోతిలక్ష్మి ఎంతో కృషి చేశారని గైడ్ టీచర్ తెలిపారు. తప్పకుండా రాబోయే రోజుల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఈ ప్రాజెక్టును ఎంపిక చేసే విధంగా తయారు చేయడం జరిగిందని వీటితో పాటు సమాజానికి ఉపయోగపడే మరికొన్ని ప్రాజెక్టులకు తయారు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టును తయారు చేసిన విద్యార్థులను, గైడ్ టీచర్‌ను ప్రిన్సిపాల్ జ్యోతి లక్ష్మి అభినందించారు.

## టెన్త్ పరీక్షలకు సర్వం సిద్ధం

రామభద్రపురం, మార్చి 4 ప్రభాతవార్త



మండల పరిధిలో రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఎంఈఓ ఎ.తిరుమలరావు తెలిపారు. ఒకటి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల రామభద్రపురం -2, గ్లోబల్ వ్యూహైస్కూల్ రామభద్రపురం మొత్తం 469 మంది విద్యార్థులు పరీక్ష రాస్తారు.ఇందులో 250 మంది బాలురు,బాలికల 219 పరీక్షలు రాస్తారు.విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరాలన్నారు.విద్యార్థులు అందరూ హాల్‌టిక్కెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలని ఎంఈఓ తిరుమలప్రసాద్ కోరారు.

## లోకేష్ సమక్షంలో టీడీపీలో చేరిన ఎస్.కోట వైసిపి నేతలు

శృంగవరపుకోట, మార్చి 4 ప్రభాతవార్త



ఎస్.కోట నియోజకవర్గంలో వైసిపి పార్టీకి తేరుకోలేని దెబ్బ తగిలింది.నియోజకర్గంలో పలువురు వైసిపి నేతలు,కార్యకర్తలు టీడీపీ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.ఎస్.కోట మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇన్‌చార్జి కోళ్ళలలిత కుమారి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు సతీమణి ఎస్.కోట వైస్ ఎంపిపి ఇందుకూరి సుధారాణి,ఎస్.కోట ఎంపిపి సోమేశ్వరరావు ,మాజీ ఎంపిపి ఒంటి అప్పారావుతో పాటు 15 మంది సర్పంచ్‌లు, 17 మంది ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్‌లు,ఎంపటిసిలు, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు వార్డుమెంబర్లు సోమవారం మంగళగిరిలోని టీడీపీ పార్టీ కేంద్ర కార్యాలయంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్‌బాబు సమక్షంలో పార్టీలోకి చేరారు. వీరికి లోకేష్‌బాబు కండువాకపిప పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న ఎన్నికల్లో ఎస్.కోట నియోజకవర్గంలో టీడీపీ పార్టీని బారీ మోజారిటీతో గెలిపిస్తామని వైస్‌ఎంపిపి సుధారాణితో పాటు నాయకులు కార్యకర్తలు లోకేష్‌బాబుకు హామీ ఇచ్చినట్లు సమాచారం. గత రెండేళ్ళుగా ఎమ్మెల్యే కడుబండి తీరు బాగోలేకపవడం పార్టీ నాయకులు,కార్యకర్తలు గౌరవించకపోవడం వారిని చినన చూపు చూడటంతో పలువురు నాయకులు,కార్యకర్లఉ అసహనానికి గురయ్యారు. దీంతో ఇక పార్టీలో ఇమడలేక నాయకులు,కార్యకర్తలు, టీడీపీ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మొత్తం మీద రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే కడుబండిని ఓడించేందుకు వారందరూ యుద్ధానికి సిద్దమైనట్లు తెలుస్తోంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యదర్శి గొంపకృష్ణ కూడా తన టీడీపీ అనుచరులతో పాల్గొన్నట్లు సమాచారం.ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ళ అప్పలరాం ప్రసాద్,నియోజకవర్గానికి చెందిన పెద్ద ఎత్తున టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మేము సిద్దం!.. మాబూత్ సిద్దం!!

పార్వతీపురం, మార్చి 4 ప్రభాతవార్త



ప్రతి కుటుంబానికి బూత్ కమిటీ సంప్రదించి వైసిపి ప్రభుత్వంలో ఆ కుటుంబానికి అందిన లబ్దిని వివరించాలని స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు బూత్ కన్వీనర్లకు సూచించారు. సోమవారం స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో మేము సిద్దం మా బూత్ సిద్దం కార్యక్రమంలో భాగంగా పార్వతీపురం పట్టణ, మండల పరిధిలో గల బూత్ కన్వీనర్లతో సమావేశం ఆయన అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో ఎక్కడ లోటుపాట్లు ఉండరాదనే లక్ష్యంతో బూత్ కమిటీలను పక్కాగా నియమించామని ప్రతి ఇంటితోను పార్టీ క్యాడర్ మమేకం అవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి బూత్ స్థాయిలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు సచివాలయ కన్వీనర్లు గృహ సారధులు, వాలంటీర్లు కలిసి మేము సిద్దం మా బూత్ సిద్దం అనే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. పార్టీ శ్రేణులు అంతా ప్రతి ఇంటికి వెళ్ళి వైసిపి ప్రభుత్వం ద్వారా చేకూరిన లబ్దిని ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని వివరించి మరో నెల 15 రోజుల్లో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ముఖ్యమంత్రి అత్యధిక మోజారిటీతో గెలిపించేందుకు ప్రతీ ఒక్కరూ కంకణం కట్టుకుని విశేషంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతినిదులు మున్సిపల్ చైర్‌పర్సన్ బోను గౌరీశ్వరి, వైస్ చైర్మన్లు కొండపల్లి రుక్మిణి, ఇండుపూరు గున్నేశ్వరరావు, ఎఎంసి చైర్‌పర్సన్, పట్టణ పార్టీ అధ్యక్షుడు కొండపల్లి బాలకృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు బొమ్మి రమేష్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు స్టేట్ డైరెక్టర్లు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ సిబ్బంది నిరసన

కురుపాం, మార్చి 4 ప్రభాతవార్త



దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం చేయాలని సమస్యలు పరిష్కరించాలంటూ జాతీయ రగామీణ ఉపాధి హామీ పథకం సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు. సోమవారం వారి సమస్యలు డిమాండ్ చేస్తూ నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేసి అనంతరం ఎంపిడిఓ అప్పారావుకు వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఎన్నికలు ముందు పాదయాత్రలో ఉపాధి హామీ పథకం సిబ్బంది సమస్యలు తెలుసుకుని అన్ని శాఖలతోనే రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చార న్నారు. ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. అలాగే జీతాలు పెంపు కోసం గత నాలుగు సంవ త్సరాలుగా ఎదురు చూస్తున్న కనీస స్పందన లేకపోవడం ఆవేదన వ్యకం చేశారు. ఉద్యోగులను ఎప్‌టిఈలుగా గుర్తించాలని కోరుతూ నల్లబ్యాడ్జిలతో విదులకు హాజరై కంప్యూటర్ ఆపరేటర్‌ను,టెక్నికల్ అసిస్టెంట్‌లు నిరసన తెలిపారు. అనంతరం ఎంపిడిఓ అప్పారావుకు వినతి పత్రం అందజేశారు.

## నేడు నూతన పోలీస్టేషన్ భవనం ప్రారంభం

కురుపాం, మార్చి 4 ప్రభాతవార్త



కురుపాం పోలీస్టేషన్ నూతనంగా నిర్మించిన భవనాన్ని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర, కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి మంగళవారం ప్రారంభించనున్నట్లు కురుపాం ఎస్.ఐ షణ్ముఖరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ పోలీస్ విశాఖపట్నం రేంజ్ విశాల్ గున్ని, పార్వతీపురం మన్యం జల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పాల్గొనున్నారు.

## టీడ్కో గృహాలకు నిరంతర విద్యుత్ డిప్యూటీ సీఎం

సాలూరు, మార్చి 4 ప్రభాతవార్త



సాలూరు మున్సిపల్ పరిధిలో ఉన్న టిడ్కో ఇల్లు సముదాయం పక్కన ఏపీఈపిడిసిఎల్ వారిచే టిడ్కో నిధులు మూడు కోట్ల 85 లక్షల 33/11 కె.వి విద్యుత్ సబ్‌స్టేషన్‌ను డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర ప్రారంభించారు. సోమవారం ఉదయం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు హాజరయ్యారు. ముందుగా అక్కడ ఏర్పాటు చేసిన శిలాఫలకం డిప్యూటీ సీఎం చేతుల మీదుగా ఆవిష్కరించి విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభించారు. రాజన్నదొర మాట్లాడుతూ టిట్కో గృహాల నివసించే ప్రజలకు అలాగే జగనన్న కాలనీలో ఇల్లు నిర్మించి ఉండే లబ్దిదారులకు ఈ సబ్‌స్టేషన్ ద్వారా నిరంతరం విద్యుత్ సరఫరా చేయడం స్పష్టం చేశారు. జిల్లా ఎలక్ట్రికల్ ఎస్ఈ మువ్వల లక్ష్మణరావు, ఏడి రంగారావు, ఈఈ త్రినాథరావు, ఏఈ సింహచలం, మున్సిపల్ కమిషనర్ ప్రసన్నవాణి చైర్మన్ ఈశ్వరమ్మ, వైస్ చైర్మన్ దీప్తి, మావుడి వాసునాయుడు, దండి అనంతకుమారి, శ్రీను ఎలక్ట్రికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ ఉత్తమ గురువైనా సాగు క్షేత్రంలోనే సత్యం మాస్టార్

గరివిడి, మార్చి 4 ప్రభాతవార్త



ఆయన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, ఉపాధ్యాయల ఉద్యామాలకు ఊరిపిపోసిన నాయకులు, రాష్ట్ర ఉపాధ్యాయ సంఘానికి నాయకునిగా వ్యహరిస్తూ పలు సూచనలు, సలహాలతో తన మేదా సంపత్తిని చాటిచెప్పిన ఉపాధ్యాయ సంఘ నాయకుడు తరగతి గదిలో ఉత్తమ బోదనలత అనేక మందిని ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దిన ఉత్తమ గురువు అబ్దుల్ కలాం చేతుల మీదుగా జాతీయస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న ఉన్నత విలువలు గల బోదకులు రంగ స్థలంపై తన హావభావాలతో పౌరాణిక పాత్రలో నటించే ఉత్తమ కళాకారులు కళామ్మతల్లి ముద్దు బిడ్డ ఉపాధ్యాయ వృత్తిలో అత్యున్నత జాతీయ స్థాయిలో అనేక అవార్డులు అందుకున్న దీశాలి. అత్యున్న రైతు బిడ్డగా సత్యం మాస్టార్ నిలవడం అభినందనీయమం.

## బాల్య వివాహాలతో మహిళల్లో ఆరోగ్య సమస్యలు

గరివిడి, మార్చి 4 ప్రభాతవార్త



బాల్య వివాహాలు వల్ల మహిళల్లో అనేక ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయని మాజీ ఎఎంసి చైర్మన్, ఎంపిపి ప్రతినిధి మీసాల విశ్వేశ్వరరావు అన్నారు. బాల్య వివాహాలపై అవగాహన సదస్సు సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగింది. సదస్సులో విశ్వేశ్వరరావు మాట్లాడుతూ మహిళలు చిన్న వయస్సులోనే పెళ్లి వల్ల తల్లి, బిడ్డలు అనారోగ్యంతో బాధపడతారన్నారు. ప్రధానంగా తల్లి అనేక రుగ్మతలకు గురయ్యే స్థితి ఏర్పడుతుందని ఆయన పేర్కొన్నారు. బాల్య వివాహాలిక తల్లిదండ్రులు దూరంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ అధికారులు, ఎంపిడిఓ, తహశీల్దార్, ఎంఈఓ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలకు మేము సిద్దం...! మా బూత్ సిద్దం!

సాలూరు, మార్చి 4 ప్రభాతవార్త



రాబోయే ఎన్నికలు పేదవాడి ఆర్థిక అభివృద్ధికి, పెత్తందారి ఆలోచనలకు మధ్య జరిగే యుద్ధమని, ఉత్తరాంధ్ర ప్రాంత అభివృద్ధి సీఎం జగన్‌తోనే సాధ్యమని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం డిప్యూటీ సీఎం నివాస సమీపంలో రాజన్నదొర అధ్యక్షతన నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బూత్ కన్వీనర్లు, బూత్ కోర్ కమిటీ సభ్యులతో మేము సిద్దం- మా బూత్ సిద్దం అనే కార్యక్రమం నిర్వహించారు. దీనికి ప్రత్యేక అతిథిగా హాజరైన జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో పార్టీకి సంబంధించిన ప్రతీ ఒక్కరూ సైనికుల్లా కష్టపడాలని, మళ్ళీ ముఖ్యమంత్రిగా జగన్‌ను, ఎమ్మెల్యేగా రాజన్నదొరను గెలిపించాలని కోరారు. డిప్యూటీ సీఎం రాజన్నదొర మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వం చేసిన మోసాలను గుర్తు తెచ్చుకోవడంతో పాటు ఫ్యాన్ గుర్తును గుర్తు పెట్టుకోవాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ ఈశ్వరమ్మ, వైస్ చైర్మన్ దీప్తి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డి పద్మావతి,ఎఎంసి చైర్మన్ దండి అనంతకుమారి, రంగునాయుడు,మావుడి శ్రీనివాసనాయుడు, రెడ్డి సురేష్,ఈశ్వర రావు ,సూరిబాబు,రాపాక మాధవరావు,గిరి రఘు, నియోజకవర్గంలో గల జడ్పీటీసీ లు,ఎంపిపిలు, కౌన్సి లర్లు,వివిధ హోదాల్లో ఉన్న ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## బాబుష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ


విజయనగరం అర్బన్, మార్చి 4 ప్రభాతవార్త



విజయనగరం పట్టణంలో 44వ డివిజన్ అయ్యన్నపేట, రాజవీధి, చిన్నవీధి, మండల వీధి, బీసీ కాలనీ తదితర ప్రాంతాల్లో నియోజకవర్గ ఇన్‌చార్జి, తెలుగుదేశం-జనసేన విజయనగరం ఎమ్మెల్యే అభ్యర్థి అదితి గజపతి రాజు ఇంటింటా ప్రచారం నిర్వహించి నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన సూపర్-6 హామీలను ప్రజలకు వివరించారు.రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం, జనసేన ప్రభుత్వం ఏర్పడాలని ప్రజలందరికీ తెలియజేశారు. యువతకు, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు రావాలంటే నారా చంద్రబాబు నాయుడు రావాలని యువత అంటున్నారన్నారు. మహిళలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యతనిచ్చిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదేనన్నారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కుతో పాటు వారికి డ్వాక్రా సంఘాల ఏర్పాటు ద్వారా ఆర్థిక పురోగతి, దీపం పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్లు, రాజకీయాల్లో రిజర్వేషన్లు తదితరాలు రూపొందించి మహిళాభ్యుదయానికి కృషి చేసింది చంద్రబాబేనన్నారు. వైసీపీ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ కరువైందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో నిరుద్యోగులకు ఇచ్చిన నిరుద్యోగ భృతి కూడా వైసీపీ ప్రభుత్వం ఇవ్వడం లేదన్నారు. ఇటువంటి అసమర్థ ముఖ్యమంత్రిని ఎన్నడూ చూడలేదన్నారు. ప్రజలందరూ జగన్‌ను ఇంటికి పంపించేందుకు ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. తెలుగుదేశం, జనసేన ప్రభుత్వాన్ని ఏర్పాటుకు ప్రజలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక


దత్తిరాజేరు, మార్చి 4 ప్రభాతవార్త



మండలంలోని 35 గ్రామ పంచాయతీలో జరిగే మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో జరుగు పనులపై 17వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదికను మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఏప్రిల్ 1 నుంచి 31 వరకు జరిగే పనులపై గ్రామాల్లో డిఆర్‌పిలు సామాజిక తనిఖీలు నిర్వహించారు. కొన్ని గ్రామాల్లో మస్తర్లు సీట్లో తేడాలు ఉన్నాయని వేలిముద్రలు తప్పిదాలు జరిగాయి. కాబట్టి ఫీల్డ్ అసిస్టెంట్లు సక్రమంగా విధులు నిర్వహించాలని చేయని పక్షంలో వారిపై తగు చర్యలు తీసుకోబడతాయని పిడి ఉమా పరమేశ్వరి ఆగ్రహం వ్యక్తం చేశారు. కొన్ని పంచాయతీలో మొక్కలు నాటకుండా వేసినట్లు రికార్డులలో నమోదు చేశారని క్షేత్ర సహాయకులు ఎటుంటి మొక్కలు నాటకుండా వేసినట్లు రికార్డులలో నమోదు చేశారని క్షేత్రసహాయకులు ఎటువంటి తప్పులు జరగకుండా చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అంబ డ్స్‌మెన్ అన్నపూర్ణాదేవి,విజిలెన్స్ అధికారి వెంకటరమణ,,ఏడి జనార్థనరావు,ఎంపిపి రమేష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఆహార భద్రత విజిలెన్స్ కమిటీ సభ్యురాలు పద్మలత

గుర్ల, మార్చి 4 ప్రభాతవార్త



విజిలెన్స్ సభ్యురాలుగా స్వచ్ఛంద సంస్థల నుంచి మహిళా విభాగంలో గుర్ల మండలానికి చెందిన వాహినీ పతి పద్మతలను నియమితులయ్యారు.ఈ మేరకు ఆమెకు ఉత్తర్వులు అందుకున్నారు.పలు సేవా కార్యక్రమంలో నిర్వహిస్తూ ఉంటారు.జిల్లా బ్రాహ్మణ సంఘ మహిలా సంఘ ప్రతినిధిగా గతంలో పని చేశారు. అదేవిధంఅ గ్రామస్థాయిలో బ్రాహ్మణ సంఘసభ్యురాలుగా ఆర్గనైజర్ సెక్రటరీ పని చేశారు. జిల్లాస్థాయిలో అమలవుతున్న పౌర సరఫరా సంస్థ ద్వారా పంపిణీ అవుతున్న ఆహారం సంబందించి పథకాలను పర్యవేక్షించడం, అంగన్వాడీ కేంద్రాలు, మద్యాహ్న భోజన పథకం, వసతి గృహాల్లో ఆహారం, తదితర విభాగాలతో సమర్థవంతంగా పథకాలను అమలు చేయడంలో కీలకపాత్ర పోషించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని తనకు ఇచ్చిన వారికి కృతజ్ఞతలె తెలిపారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## ఎస్.కోటని కబ్జాల కోటగా మార్చారు..!.

**ఇందుకూరి సుధారాణి**

విజయనగరం, మార్చి 4 ప్రభాతవార్త ప్రతినిధి



వైసీపీని వీడి టీడీపీలో చేరిన ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు సతీమణి, ఎస్.కోట వైస్ ఎంపీపీ ఇందుకూరి సుధారాణి ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావుపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తా రు..సోమవారం టీడీపీ కండువా కప్పుకున్న ఆమె లోకేష్ సమక్షంలోనే కడుబండిపై ఘాటైన విమర్శలు, తీవ్ర స్థాయిలో ఆరోపణలు గుప్పించారు.కడుబండి శ్రీనివాస రావు ఎస్.కోటని కబ్జాల కోటగా మార్చేశారని సుధారాణి మండిపడ్డారు. వైసీపీలో ఎన్నో ఇబ్బందులు పడ్డామని, అవమానాలు కూడా ఎదుర్కొన్నామని ఆమె పేర్కొన్నారు. వైసీపీలో తమకు ఎలాంటి ఆత్మ గౌరవం లేదని, తమ సమస్యలను జగన్ రెడ్డి ఏనాడూ పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.



ఎమ్మెల్యే కడుబండిని కబ్జాల కడుబండిగా ఆమె ఈ సందర్భంగా అభివర్ణించా రు. తెలుగుదేశం పార్టీతోటే అభివృద్ధి సాధ్యమనే నమ్మకంతో ఇక్కడికి వచ్చామని పేర్కొంటూ కార్యకర్తలకు పార్టీలో సముచిత స్థానం,గౌరవం లభిస్తాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు. విజనరీ లీడర్ చంద్రబాబు నేతృత్వంలో సమిష్టిగా పనిచేద్దామని, వచ్చే ఎన్నికల్లో ఆయన విజయానికి మనస్ఫూర్తిగా కృషి చేద్దామని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గొంప కృష్ణతో పాటు టీడీపీ ఎస్.కోట నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోళ్ళ లలితకుమారి, పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కోళ్ళ అప్పల రామ్ ప్రసాద్ తదితరులు కూడా పాల్గొన్నారు.

## చంద్రన్నను ముఖ్యమంత్రి చేయటమే లక్ష్యం

విజయనగరం మార్చి 4 ప్రభాతవార్త ప్రతినిధి



జిల్లాలో టీడీపీ నాయకులు అందరూ బాబు సూపర్‌సిక్స్ పథకాలను ప్రజలకు వివరించాలని విజయనగరం జిల్లా టీడీపీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున అన్నారు. సోమవారం చీపురుపల్లి కార్యాలయం వద్ద విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ,జనసేన కూటమి అధికారంలోకి వస్తుందన్నారు.బాబు సూపర్‌సిక్స్ పథకాలు వల్ల పేద ప్రజలు మేలు జరుగుతుందన్నారు. మహిళా శక్తి పథకం ద్వారా 18 ఏళ్ళను చంఇ 59 ఏళ్ళ మధ్య ఉన్న మహిళలకు నెలకు రూ.1600 చొప్పున ఇవ్వటం జరుగుతుందన్నారు. అన్నదాత పథకం ద్వారా ప్రతి రైతులకు యేటా ఇరవై వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరుగుతుందన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా స్కూల్‌కు వెళ్ళే విద్యార్థి సంవత్సరానికి 15 వేల రూపాయలు తోడ్పాటు అందించడం జరుగుతుందన్నారు. దీపం పథకం ద్వారా మహిళలకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం ఇవ్వనున్నారు. ఉచిత ప్రయాణం పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించనున్నారు. నిరుద్యోగులకు ప్రతి నెల మూడు వేల రూపాయలు నిరుద్యోగ భృతి అందిస్తామని తెలియజేశారు.

## బూత్ కన్వీనర్లు రాబోయే ఎన్నికల్లో క్రియాశీలకంగా వ్యవహరించాలి

గరివిడి, మార్చి 4 ప్రభాతవార్త



రాబోయే ఎన్నికల్లో వైకాపా బూత్ కన్వీనర్‌లు క్రియాశీలకంగా వ్యవహరించి అభ్యర్థులు గెలుపునకు దోహదపడాలని జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, విజయనగరం పార్లమెంటు సభ్యుడు బెల్లాన చంద్రశేఖర్ కోరారు. సోమవారం సాయంత్రం స్థానిక మంత్రి బొత్స సత్యనారాయణ క్యాంపు కార్యాలయంలో మేము సిద్దం మా బూత్ సిద్దం సమావేశం జరిగింది. కార్యక్రమంలో మజ్జి, బెల్లానలు మాట్లాడుతూ బూత్ కన్వీనర్‌లు పాత్ర కీలకమైన నేపథ్యంలో వార్డు అప్రమత్తంఅ వ్యవహరించాలని సూచించారు. కాగా ఎస్.కోట నియోజకవర్గానికి చెందిన జుత్తడ జగదీష్ అనే క్రీడాకారుడు అంతర్జాతీయ పోటీలకు ఎంపికైన నేపథ్యంలో జగదీష్‌కు 75 వేలు రూపాయల ఆర్థిక సాయాన్ని మజ్జి శ్రీనివాసరావు అందించారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు బొత్స సందీప్, కె.వి.సూర్యనారాయణరాజు, ఇప్పిలి అనంతంత్, వలిరెడ్డి శ్రీనివాసులనాయుడు, వాకాడ శ్రీనివాసరావు, మీసాల విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## దళితులు గిరిజనులు రిలే నిరాహారదీక్షలు

మెంటాడ, మార్చి 4 ప్రభాతవార్త



మెంటాడ తహశీల్దార్ కార్యాలయం వద్ద గిరిజనులు, దళితులు రిలే నిరాహారదీక్షలు ప్రారంభించారు. మండలంలో దళితులు, గిరిజనులు సాగు చేస్తున్న ప్రభుత్వ భూములను సర్వేచేసి, పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రిలేనిరాహదీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం పార్వతీపురం మన్యం జల్లా గౌరవ అధ్యక్షుడు సీదరపు అప్పారావు, వ్యవసాయ కారి ్మకం సంఘం జల్లా కార్యదర్శి మ్రరి శ్రీనివాసరావు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాకోటి రాములు తదితరులుమ ఆట్లాడుతూ డిప్యూటీ సీఎం గిరిజన సంక్షేమ శాఖ మంత్రి రాజన్నదొర పేదలకు పట్టాలు ఇప్పించకపోగా ఉద్యమాలు చేయడం తప్ప అన్నట్లు మాట్లాడటం సరికాదన్నారు. చేతనైతే పేదలకు సాయం చేయాలని డిమాండ్ చేశారు.

## వైభంగా శ్రీ దుర్గమాంబ తీర్థం

లక్కవరపుకోట, మార్చి 4 ప్రభాతవార్త

మండలంలోని సంతపేట గ్రామంలో గ్రామ సర్పంచ్ గురు సన్యాసమ్మ గ్రామ పెద్దల ఆధ్వర్యంలో గ్రామ దేవత దుర్గ మాంబ తీర్థం సోమవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి గ్రామస్తులు పసుపుకుంకుమలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం సోమవారం రెండు రోజులు తీర్థం నిర్వహించగా రెండవ రోజు నిర్వహించిన జిల్లాస్థాయి ఎడ్ల పందాలు ఉల్లాసంగా ఉత్సాహంగా జరిగాయి. వీటిని చూసేందుకు చుట్టూ పక్కల గ్రామాల ప్రజలు అదిక సంఖ్యలో తరలి వచ్చారు. ఇది 24వ తీర్థంగా పట్టాలు మాస్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి భర్త వైసిపి నాయకులు కె.జగన్నదొర, ఎఎంసి డైరెక్టర్ కొట్యాడ శ్రీను, రామారావు మాస్టర్ రమేష్ సన్నిబాబు తదితరులు పాల్గొన్నారు.

## రెండవ రోజు కొనసాగిన పల్స్‌పోలియో కార్యక్రమం

గరుగుబిల్లి, మార్చి 4 ప్రభాతవార్త




పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని రావివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో రెండవ రోజు సోమవారం ఆయా గ్రామాల్లో వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్ళి సర్వే చేపట్టారు. ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఇంకా చుక్కలు వేయని పిల్లలకు ఇంటింటి సర్వే నిర్వహించామని డాక్టర కార్తీక్ వెల్లడించారు. ఇంకా పల్స్ పోలియో చుక్కలు వేయని వారికి వైద్య సిబ్బంది ఎస్.ప్రకాష్, గుంట్రెడ్డి సరేష్‌కుమాల ఆధ్వర్యంలో వేయడం జరుగుతుందన్నారు.

## అర్హులందరికీ పెన్షన్ అందించడమే ప్రభుత్వ ధ్యేయం

ఆముదాలవలస, మార్చి 4 ప్రభాతవార్త



పంచాయతీ పరిధిలో ఉన్న గ్రామాల్లో ఉన్న అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలతో పాటు పెన్షన్లు అందించడమే వైకాపా ప్రభుత్వ ధ్యేయమని సర్పంచ్ ఎన్ని రామచంద్రరావు అన్నారు. సోమవారం కల్యాణపుపేట గ్రామంలో నూతనంగా మంజూరైన పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి నేరుగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి శాసన సభాపతి తమ్మినేని సీతారాం అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్తున్నారని అన్నారు. గ్రామాల్లో మౌళిక సదుపాయాలు కల్పించిన ఘనత తమ్మినేనికే సాధ్యమన్నారు. సంక్షేమ పథకాలను నేరుగా లబ్దిదారులకి అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. వైఎస్సార్ పెన్షన్ కానుక కొత్త పెన్షన్లు ముగ్గురికి సర్పంచ్ ఎన్ని రామచంద్రరావు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి గృహకల్పన

**జగనన్న లేఅవుట్ల ద్వారా పట్టాలు పంపిణీ -ఇండ్ల ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం**

ఆముదాలవలస, మార్చి 4 ప్రభాతవార్త



శ్రీకాకుళం జిల్లా ఆముదాలవలస నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ఉండాలన్నదే తన అభిమతమని ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. నియోజకవర్గానికి వివిధ లేఅవుట్ 8978 గృహాలు నిర్మాణంలో ఉన్నాయన్నారు. అర్హులైన వారికి వాటిని మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. ఆ లేఅవుట్‌లలో పనులు పూర్తి చేసిన ఇండ్లను సభాపతి ప్రారంభించారు. ఆముదాలవలస మండలంలో సైరాడ మున్సిపాలిటీ పరిధిలోని గాజుల కొల్లివలస మరియు తిమ్మాపురం గ్రామాల్లో ఉన్న జగనన్న లేఅవుట్‌లో ఉన్న నిర్మాణం పూర్తి చేసుకున్న ఇళ్లను సోమవారం సభాపతి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్పీకర్ తమ్మినేని మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి కూడు, గుడ్డ ఎంత అవసరమో గూడు కూడా అంతే అవసరమని గుర్తెరిగిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అర్హులైన ప్రతి పేదవానికి ఇళ్ల స్థలాలను మంజూరు చేసి ఇల్లు కట్టుకునే విధంగా ప్రభుత్వం తోడ్పాటు అందించిందని స్పీకర్ తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు దాసునాయుడు గోవిందరావు, మొదటి కూర్మారావు సంపతిరావు రామారావు, మెట్ట చక్రధరరావు, పిఏసిఎస్ అధ్యక్షుడు గురుగుబెల్లి శ్రీనివాసరావు, మండల సచివాలయం కోఆర్డినేటర్ బొడ్డేపల్లి నిరంజన్‌బాబు, గొంటి కృష్ణ, దన్నాన సూర్యం, మున్సిపల్ వైస్ ఫ్లోర్ లీడర్ అల్లంశెట్టి ఉమామహేశ్వరరావు, దుంపల శ్యామలరావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు పొదుగు శ్రీనివాసరావు, సాదు చిరంజీవి, చిన్నారావు, మామిడి రమేష్, పొదిలాపు తిరుపతి, కుప్పిలి సత్యన్నారాయణ, తదితర వైఎస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతోనే ఆరోగ్యం పదిలం

వీరఘట్టం, మార్చి 4 ప్రభాతవార్త



ప్రకృతి వ్యవసాయం ద్వారా వచ్చే ఉత్పత్తులతోనే ఆరోగ్యం పదిలంగా ఉంటుందని ఎంపీడీఓ ఎం.వి.బాల సుబ్రహ్మణ్యం అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయం మండల యాంకర్ మరడాన మారుతి సింహాచలం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉత్పత్తుల ప్రదర్శన మరియు విక్రయాలు స్టాల్‌ను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రస్తుతం మనం రసాయన ఎరువులతో తయారు చేసిన కూరగాయల్ని ఉపయోగించడంతో రోగాలు పోటీ పడి మరీ వస్తున్నాయని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే కూరగాయలు తీసుకుంటే ఆరోగ్యం పదిలంగా ఉంటుందని ఆయన అన్నారు. యాంకర్ మారుతి సింహాచలం మాట్లాడుతూ ప్రతి సోమవారం ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే కూరగాయలను మండల పరిషత్ కార్యాలయంలో ప్రదర్శించడమే కాకుండా విక్రయించడం కూడా జరుగుతుందని ఆయన అన్నారు. తక్కువ రేట్లకే ఆరోగ్యకరమైన కూరగాయలు లభిస్తాయని ఆయన గుర్తు చేశారు. అక్కడ ప్రదర్శించిన కూరగాయలు పోటీ పడి మరి కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఓ వై.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా జరగాలి : తహశీల్దార్

వీరఘట్టం, మార్చి 4 ప్రభాతవార్త



వీరఘట్టం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా జరగాలని తహశీల్దార్ జయప్రకాష్ సూచించారు. సోమవారం ఆయన పరీక్షా కేంద్రాన్ని సందరిశంచిన సందర్భంగా మాట్లాడారు. సీసీ కెమెరాలు ఉండి తీరాల్సిందేనని, అలాగే తాగునీటి సదుపాయం, విద్యుత్ ఇతర మౌళిక సదుపాయాలన్నీ పరీక్ష కేంద్రాల్లో ఉండేటట్లు చూసుకోవాలని ఆయన సిఎస్ మాచర్ల కుమారస్వామికి సూచించారు. ఈ కేంద్రంలో నేడు ఇంటర్ ప్రథమ సంవత్సరం ఇంగ్లీష్ పరీక్షకు 287 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని 267 మంది విద్యార్థులు నేడు ఆంగ్ల పరీక్ష రాసారని సిఎస్ కుమారస్వామి తహశీల్దార్‌కు వివరించారు.

## సచివాలయాల్లో ప్రతిరోజూ స్పందన నిర్వహించాల్సిందే! : ఎంపీడీఓ

వీరఘట్టం, మార్చి 4 ప్రభాతవార్త



మండలంలోని గ్రామ సచివాలయాల్లో ప్రతిరోజూ సాయంత్రం 3 నుంచి 5 గంటల వరకు ఖచ్చితంగా స్పందన కార్యక్రమాన్ని నిర్వహించాలని ఎంపీడీఓ బాలసుబ్రహ్మణ్యం సోమవారం విలేకర్లకు తెలిపారు. ఈ స్పందన కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది అంతా ఉండాలని, అర్జీలు స్వీకరించిన అనంతరం ఐదు గంటలకు ప్రత్యేక యాప్ ద్వారా తమకు తెలియజేయాలని ఆయన అన్నారు. అంతే కాకుండా సచివాలయాల ఉద్యోగులందరూ విధులకు సకాలంలో విచ్చేయాలని అంతేకాకుండా యూనిఫాం తప్పనిసరిగా ధరించాలని ఆయన సచివాలయ సిబ్బందికి సూచించారు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ప్రజలకు సేవ చేసి మంచి ఉద్యోగిగా మెలిగే విధంగా తమ కార్యకలాపాలను కొనసాగించాలని ఎంపీడీఓ సూచించారు.

## తెలుగుదేశం పార్టీకి ఎదురు లేదు

**ఎంపీ రామ్మోహన్‌నాయుడు, బెందాళం అశోక్, దాసరి రాజు -తెలుగుదేశం పార్టీలో భారీగా చేరికలు -కంచిలి మండలంలో భారీ ర్యాలీ**

కంచిలి, మార్చి 4 ప్రభాతవార్త



రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి 2024 ఎన్నికల్లో ఎదురు లేదని జిల్లా ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్‌బాబు, జనసేన ఇన్‌చార్జ్ దాసరి రాజు అన్నారు. సోమవారం ఉదయం కంచిలి తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ కార్యకర్తలు, నాయకులతో భారీ ర్యాలీగా వెళ్తూ పలు గ్రామాల్లో తెలుగుదేశం పార్టీలో చేరికలతో పాటు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేశారు. ముందుగా కంచిలి మండలంలో గొల్లకంచిలి గ్రామంలో వైఎస్సార్ పార్టీ నుంచి 50 కుటుంబాలను తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. కంచిలి పంచాయతీ గొల్ల కంచిలి గ్రామానికి చెందిన దుబ్బ రామయ్య, డొక్కరి పుచ్చయ్య, డొక్కరి చిన్న బాలయ్య, డొక్కరి సంతోష్, దుబ్బ రామకృష్ణ, నారాయణ దుబ్బ, ఉమాపతి దుబ్బ, గంగారావు దుబ్బ, లక్ష్మీనారాయణ దుబ్బ, మన్మధరావు దుబ్బ, కేశవరావు, నూకయ్య, కొల్లి పోగయ్య, కరగాన నేలమ్మ మరిన్ని కుటుంబాలు చేరాయి. అలాగే తలతంపర పంచాయతీ కాకర్లపుట్టుగ గ్రామం నుంచి కె.ఫణింద్ర, కె.ప్రశాంత్, కె.మోహనరావు, కె.అభి, ఎన్.మణి, ఎన్.పురుషోత్తం, కె.వినీత్, కె.దుర్గాప్రసాద్ తదితర 12 కుటుంబాలు తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బంగారు కురయ్య, మాదిన రామారావు, తమరాల శోభన్‌బాబు, జగదీష్ పట్నాయక్, మద్దుల కేశవరావు, కొర్రాయి బుడ్డు, మద్దిల ఆనంద్, మద్దిల భాస్కరరావు, మర్రిపాటి పూర్ణ, కర్తలి రమేష్, ఎం.ఎం.పట్నాయక్, గరిబుడ్డి మన్మధరావు, సనపల కామేష్, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ పరిపాలన కాలంలోనే గ్రామాలు అభివృద్ధి : ఎంపీ రామ్మోహన్‌నాయుడు

కంచిలి, మార్చి 4 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ పరిపాలన కాలంలోనే పల్లె గ్రామాలు అభివృద్ధిలో దూసుకుపోయాయని శ్రీకాకుళం జిల్లా ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. సోమవారం ఆయన ఇచ్ఛాపురం ఎమ్మెల్యే అశోక్‌బాబు, జనసేన ఇన్‌చార్జ్ దాసరితో కలిసి కంచిలి మండలంలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం చేశారు. అమ్మవారిపుట్టుగలో ఎంపీ లాడ్స్‌తో సీసీ రోడ్డు, ఒరియా నారాయణపురంలో సీసీ రోడ్డు, కమ్యూనిటీ బిల్డింగ్ ప్రారంభోత్సవం చేశారు. ఈసందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ 2024లో తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టిన తర్వాత వైఎస్సార్ సీపీ అధికారంలో కుంటుపడిన అభివృద్ధిని చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత అభివృద్ధిలో దూసుకుపోతుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత ప్రాంక్ బటన్ నొక్కుతున్నారే తప్పా ప్రజలు మేలు జరిగే బటన్ నొక్కట్లేదన్నారు. అధికారం కోసం జగన్మోహన్‌రెడ్డి మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత నీచ రాజకీయాలతో ప్రజలకు నాయకులకు ఇబ్బందులు చేశారు తప్ప ఎటువంటి మంచి కార్యక్రమం చేపట్టలేదని అన్నారు. వైఎస్సార్ పార్టీ నాయకులు దోపిడీకే అగ్రతాంబులం వేశారని అన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో అధికారంలోకి చంద్రబాబు వచ్చిన తర్వాత పవన్ కళ్యాణ్‌తో కలిసి సుపరిపాలన అందిస్తారని అన్నారు. కార్యక్రమంలో కంచిలి మండల నాయకులు పాల్గొన్నారు.

## కుమారుని జ్ఞాపకార్థం దివ్యాంగ చిన్నారుల పునరావాస కేంద్రం నిర్మాణానికి సహాయం

కంచిలి, మార్చి 4 ప్రభాతవార్త

బల్లిపుట్టుగ గ్రామానికి చెందిన మార్పు మోహనరావు, కృష్ణవేణి దంపతులను కన్నీటిని మిగిల్చి స్వర్గస్తులైన కుమారుడు మార్పు వంశీకృష్ణను స్మరించుకుంటూ బిడ్డ జ్ఞాపకాలను దివ్యాంగుల చిన్నారుల సేవలలో సజీవంగా ఉండాలనే సదుద్దేశ్యంతో సీతయ్య ఫౌండేషన్ వృద్ధాశ్రమం ప్రాంగణంలో నిర్మితమవుతున్న దివ్యాంగుల పునరావాస కేంద్ర నిర్మాణానికి సోమవారం లక్షల రూపాయల విరాళాన్ని అందజేశారు. స్వర్గలోకంలో ఉన్న కుమారుని జ్ఞాపకార్థం దివ్యాంగుల చిన్నారుల పునరావాస కేంద్రం నిర్మాణంలో భాగస్వామ్యం పంచుకున్న దాతృత్వ మాతృమూర్తుల సహాయానికి ఫౌండేషన్ నిర్వాహకులు గుల్ల రమేష్, మోహనరావులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఎంపీడీఓ కార్యాలయంలో స్పందన కార్యక్రమం

సంతకవిటి, మార్చి 4 ప్రభాతవార్త




మండలంలో సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో స్పందన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వచ్చే సమస్యలను పరిష్కరించాలని చెప్పడం జరిగింది. గ్రామాల్లో త్రాగునీరు సమస్య రాకుండా చూడాలని సెక్రటరీలకు చెప్పారు. మురికి కాలువలను పరిశుభ్రం చేయాలని చెప్పారు. ఎలక్షన్ దగ్గర పడుతుంది కాబట్టి ఓటర్ లిస్టులను పంచాయతీలకు అందించాల్సిందిగా చెప్పారు.

## మంచి చేసే వారికే నీ మొదటి ఓటు

**-యువతను కోరిన టీడీపీ నాయకులు**

ఆముదాలవలస, మార్చి 4 ప్రభాతవార్త




భావితరాల భవిష్యత్తును మెరుగు పరిచే విధంగా యువత నిర్లక్ష్యం వీడి మేలుకోవల్సిన సమయం ఆసన్నమైందని, మంచి చేసే వారికే నీ మొదటి ఓటు వేయాలని తెలుగుదేశం పార్టీ నాయకులు మెట్ట సుజాత, బోర గోవిందరావు, శివ్వాల సూర్యం కోరారు. సోమవారం టీడీపీ కార్యాలయంలో విలేకర్లుతో మాటాలడుతూ సామాజిక సమానత్వానికి చర్యలు చేపట్టిన పార్టీలకే మీ మొదటి ఓటును వేయాలని పిలుపు నిచ్చారు. యువత మేలుకో అంటూ టీడీపీ వినూత్న కార్యక్రమాన్ని చేపడుతుంది. ఆముదాలవలస నియోజకవర్గంలో 14వేలు కొత్త ఓట్లు నమోదయ్యాయి. వీరంతా మొదటిసారిగా ఓటు వేసే యువతరం అని మొదటి ఓటు రాష్ట్రాన్ని అభివృద్ధిపథం వైపు నడిపించే పార్టీకి వేయాలని సూచించారు. ఐదేళ్లలో ఉద్యోగ కల్పన చేస్తామంటూ యువతను నిర్వీర్యం చేసిన వైసీపీ మాయమాటలు యువత నమ్మవద్దని అన్నారు. జాబు క్యాలెండర్ మాట మర్చి మెగా డిఎస్సీ ఊసే లేకుండా నైతిక విలువలకు తిలోదకాలు ఇచ్చిన వైసీపీని నమ్మవద్దని అన్నారు. నీతి నిజాయితీగా పార్టీ సిద్ధాంతాలకు లోబడి పని చేసే నాయకత్వాన్ని బలపర్చాలని ఆసక్తి యువతరంకే ఉందని తెలిపారు. ఇప్పటి వరకు ఎన్నో పార్టీలు పరిపాలన చేశాయని గత పరిపాలనలను సమీక్షించి యువత మొదటి ఓటు వేయాలని కోరారు. మహిళా సాధికారికతకు, పేదరిక నిర్మూలనకు మౌళిక సదుపాయాల కల్పనకు ఉత్తమ విద్య అందించే పార్టీకి మద్ధతు ఇవ్వాలన్నారు. చంద్రబాబునాయుడు నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ నీతి నిజాయితీగా వ్యవహరిస్తుందని అందుకు యువతరం మద్ధతు కావాలని కోరారు. నాలుగు మండలాల నుంచి కమిటీ అన్ని కళాశాలలకు వెళ్లి మొదటి ఓటు ప్రాధాన్యతను వివరించనున్నామని వారు తెలిపారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేది చంద్రబాబునాయుడు విజన్ మాత్రమే అందుకు యువతరం టీడీపీ వెనుక ఉంటే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. నియోజకవర్గంలోని అన్ని కళాశాలలకు వెళ్లి విద్యార్థులను సమన్వయ పర్చనున్నట్లు తెలిపారు.

## శివరాంపురంలో తొలగిన దాహం కేకలు

**కొళాయితో తాగునీరు సరఫరా**

సంతబొమ్మాళి, మార్చి 4 ప్రభాతవార్త



గత రెండు నెలలుగా తాగునీరందక ఇబ్బందులు పడుతున్న సంతబొమ్మాళి పంచాయతీ పరిధిలోని శివరాంపురం గ్రామ ప్రజలకు దాహం కేకలు తొలగాయి. సోమవారం నుంచి ఇంటింటికి కొళాయిల ద్వారా త్రాగునీరు అందించారు. పంచాయతీ సర్పంచ్ కళింగపట్నం లక్ష్మి అప్పారావు ఆధ్వర్యంలో ఇటీవల నూతన బోరుబావి ఏర్పాటు చేసి ఓవర్ ట్యాంక్‌కు మోటారు ద్వారా నీరు పంపింగ్ చేసి కొళాయిలకు విడిచి పెట్టారు. సంతబొమ్మాళి పంచాయతీలోని 8 గ్రామాలకు గత ప్రభుత్వ హయాంలో సుమారు 3 కోట్లు రూపాయలతో ఇంటింటికి కొళాయిలు ఏర్పాటు చేశారు. ప్రతి గ్రామంలో ఓవర్ హెడ్ ట్యాంకుల ద్వారా ఇంటింటికి నీరు అందించారు. అయితే అప్పటిలో డిజైనింగ్ లోపం, అధికారులు సరైన పర్యవేక్షణ లేకపోవడంతో నీరు సక్రమంగా పంపిణీ జరగక అన్ని గ్రామాల్లో తాగునీటి వెతలు తప్పడం లేదు. ఇందులో భాగంగా శివరాంపురంలో గతంలో వేసిన నీటిని అందించిన రెండు బోరుబావులు పాడవ్వడంతో ఈ గ్రామంలో తాగునీటి కష్టాలు మొదలయ్యాయి. ఈ విషయాన్ని పలుమార్లు సర్పంచ్ దృష్టికి గ్రామస్తులు తీసుకు వెళ్లారు. దీనిపై స్పందించిన సర్పంచ్ కొత్తబోరు ఏర్పాటు చేసి త్రాగునీరు అందించారు. ఇప్పటికన్నా కొళాయితో తాగునీరు అందడంతో మహిళలు, గ్రామస్తులు దున్న గోవిందరావు, కల్లూరి లింగరాజు, కొన్న గోవిందరావు, ధర్మారావు, గణపతిలతో పాటు పలువురు ఆనందం వ్యక్తం చేశారు.

## రాబోవు ఎన్నికల్లో బిజెపిదే కీలకపాత్ర

ఆముదాలవలస, మార్చి 4 ప్రభాతవార్త



రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీ దేశంలో సంపూర్ణ మెజార్టీతో గెలుస్తుందని రాష్ట్రం కూడా కీలకంగా మారుతుందని బిజెపి ప్రవేశపెట్టిన అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రజలు నమ్మకంతో ఉన్నారని కుల, మత ప్రాంతం తేడా లేకుండా అందరికీ అన్ని అభివృద్ధి ఫలాలు అందుతున్నాయని నాయుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సాదు స్వాతి, చింతాడ అప్పారావు, పిల్లా జగన్, జిల్లా ఉపాధ్యక్షులు, సాధు కిరణ్, సనపల రామారావు, సంపతిరావు రామారావు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న రాష్ట్ర కళింగ కార్పోరేషన్ డైరెక్టర్

కోటబొమ్మాళి, మార్చి 4 ప్రభాతవార్త




తిరుపతి తిరుమల శ్రీవెంకటేశ్వరస్వామిని మండలం కమలనాభపురం గ్రామానికి చెందిన రాష్ట్ర కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు తన కుటుంబ సమేతంగా ఆదివారం దర్శించుకున్నారు.

శ్రీకాకుళం వార్త

## అక్రమ విద్యుత్ వాడకంపై విజిలెన్స్ దాడులు

**-కేసు నమోదు చేసిన అధికారులు**

సంతబొమ్మాళి, మార్చి 4 ప్రభాతవార్త



ఈ మండలం కొల్లిపాడు పంచాయతీలో రొయ్యలు సాగు చేస్తున్న చెరువులకు విద్యుత్ హెచ్‌టి లైన్ ద్వారా అక్రమ విద్యుత్ వాడకం జరుగుతుందన్న సమాచారాన్ని సంతబొమ్మాళి మండలం ఎఈ శివకుమార్ విద్యుత్ సిబ్బంది తులసిరావు, లైన్‌మెన్ ద్వారా సమాచారాన్ని సేకరించిన విజిలెన్స్ అధికారులు ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత దాడులు నిర్వహించారు. 93, 94 విద్యుత్ సర్వీసు నెంబర్లలో రొయ్యలు చెరువులు సాగు చేస్తున్న జీరు వెంకటరెడ్డిని పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఏఈ శివకుమార్ తెలిపారు. సుమారు 60 ఎకరాల్లో గత కొంత కాలం నుంచి రొయ్యల సాగు చేస్తున్నారని విద్యుత్ అధికారులకు తెలియకుండా అక్రమంగా విద్యుత్ వాడుతున్న సమాచారాన్ని విజిలెన్స్ అధికారులకు తెలియజేయడంతో దాడులు నిర్వహించి కేసు నమోదు చేశారని ఆయన తెలిపారు.

## మహిళా సంఘాల ద్వారా ప్రకృతి వ్యవసాయం : ఎంఎంఎస్ ప్రెసిడెంట్ ధనలక్ష్మి

ఆముదాలవలస, మార్చి 4 ప్రభాతవార్త



ప్రభుత్వం మహిళా సంఘాలపై ఎంతో నమ్మకంతో ప్రకృతి వ్యవసాయంపై మహిళా రైతులకు అవగాహన కల్పిస్తూ అమలుపరిచే బాధ్యతను మండల మహిళా సమాఖ్యలకు అప్పగించినందున అన్ని గ్రామ సంఘాలలో రైతు ఉత్పత్తిదారుల సంఘ సభ్యులకు అవసరమైన శిక్షణలు ఇప్పించి ఎరువులు క్రిమిసంహారక మందులను వాడకుండా దేశవాళీ ఆవుల పెంపకం, పశువుల ఎరువు, పెంటగెత్తం, వర్మీ కంపోస్టుల వినియోగం ద్వారా పంటలను పండించి ప్రజల ఆరోగ్యానికి దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం పైడి కూర్మారావుతో పాటు క్లస్టర్ కోఆర్డినేటర్లు రమణ, చంద్రరావు, సుభద్ర, అకౌంటెంట్ కళ్యాణి, డేటా ఎంట్రీ ఆపరేటర్ జగదీష్, ఏపీసీఎన్ఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు నిర్లక్ష్యం వలన భారీ వృక్షం కూలి వ్యక్తి మృతి

**రాస్తారోకో, ధర్నాలు చేపట్టిన బాధిత కుటుంబ సభ్యులు -టౌన్ సిఐ మోహనరావు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించిన గ్రామస్తులు**

రాజాం, మార్చి 4 ప్రభాతవార్త



రాజాం పట్టణ పరిధిలో బొబ్బిలి జంక్షన్‌లో ఉన్న పురాతన మర్రి వృక్షం ఆకస్మాత్తుగా కూలిపోవడంతో అటుగా వెళ్తున్న ముద్దాన శ్రీనివాసరావు (44) అనే వ్యక్తి గాయలపాలవ్వడంతో స్థానిక కేర్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. శ్రీనివాసరావు మృతి చెందడానికి అధికారుల నిర్లక్ష్యమే కారణమంటూ కొండంపేట గ్రామస్తులు, బంధువులు పట్టణంలో స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద సుమారుగా 2 గంటల పాటు ట్రాఫిక్‌ను స్తంభింపజేసి రాస్తారోకోలు, ధర్నాలు చేపట్టారు. ఇలా చేయడంతో పట్టణంలో సుమారుగా కిలోమీటర్లు పొడవున ట్రాఫిక్ స్తంభించింది. శ్రీనివాసరావు మృతికి కారణమైన ఆర్ అండ్ బి మున్సిపల్, రెవెన్యూ అధికారులే కారణమంటూ రోడ్లపైకి వచ్చి నినాదాలు చేశారు. తక్షణమే అధికారులు స్పందించి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల స్థానికులు ఆ చెట్టును తొలగించమని అధికారుల దృష్టిలో పెట్టినా కనీసం ఏ ఒక్క అధికారి స్పందించకపోవడంతో ఈ విధంగా శ్రీనివాసరావు మృతి చెందాడంటూ ఆవేదన చెందుతూ అధికారుల తీరుపై మండిపడ్డారు. మృతుడి కుటుంబానికి 5 నుంచి 10లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలంటూ, ఇంట్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించాలంటూ డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మార్వో స్పందించి సీఎం సహాయనిధి నుంచి బాధితులకు న్యాయం జరిగేలా చేస్తామని హామీ ఇచ్చారు. ఈ విషయం తెలుసుకున్న పట్టణ సీఐ దాడి మోహనరావు రంగ ప్రవేశం చేసి అటు అధికారులతో మాట్లాడుతూ ఇటు బంధువులతో మాట్లాడి సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు శాంతించి ధర్నాను విరమించారు.

## అధికారుల నిర్లక్ష్యంతో నిండు ప్రాణం బలి : మాజీ మంత్రి కోండ్రు

రాజాం, మార్చి 4 ప్రభాతవార్త




రాజాం పట్టణం ఎర్రచెరువు గట్టుపై వంద సంవత్సరాలు పైబడిన భారీ వృక్షం ఆదివారం ఒక్కసారిగా నేలకొరిగి అటుగా వస్తున్న కొండంపేటకు చెందిన శ్రీనివాసరావు అనే వ్యక్తిపై పడి తీవ్ర గాయాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందడంతో రాజాం పురపాలక సంఘం ముందు బాధిత కుటుంబ సభ్యులు సోమవారం ధర్నా చేయడంతో మాజీ మంత్రి కోండ్రు మురళీమోహన్ వారిని ఓదార్చారు. బాధిత కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం 25లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా బాధిత కుటుంబానికి ప్రకటించి మృతుడి భార్యకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని మీడియా ముఖంగా ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ ఘటన కేవలం అధికారుల అలసత్వం మూలంగా నిండు ప్రాణం బలైందన్నారు. ఆర అండ్‌బి అధికారుల పరిధిలో ఉన్న చెట్లును సంరక్షించాలి లేదా కూలిపోయే దశలో ఉన్నప్పుడు అలాంటి చెట్లును తొలగించాలి కానీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఏమిటని ప్రశ్నించారు. స్థానికులు అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా చెట్టును తొలగించకపోవడం కేవలం అధికారుల నిర్లక్ష్యం కనబడుతుందన్నారు. అధికారుల నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.


## శ్రీముత్యాలమ్మ తల్లి అమ్మవారి పండగ

కోటబొమ్మాళి, మార్చి 4 ప్రభాతవార్త

మండలం కురుడు పంచాయతీ పరిధి పాకివలస గ్రామంలో ఈనెల 10 ఆదివారం నుంచి 12 మంగళవారం వరకు శ్రీముత్యాలమ్మ తల్లి అమ్మవారి పండగ ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మొదటి రోజు సాయంకాలం ఆరు గంటల నుంచి రాత్రి 8.30 గంటల వరకు దేవరచెట్టుట కార్యక్రమం, 11 సోమవారం ఉదయం 8 గంటల నుంచి ఘటాలు, మేళతాళాలతో ఊరేగింపు, కాంతార పగటి వేషాలు, రాత్రికి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడునని అన్నారు. 12 మంగళవారం ఉదయం 9 గంటల నుంచి అమ్మవారి వేషధారణ, సాయంకాలం 3 గంటల నుంచి డప్పులు, మేళతాళాలతో అమ్మవారి ఘటాలు ఊరేగింపు ఉంటుందన్నారు. అదే రోజు రాత్రి వినోద కార్యక్రమాలు నిర్వహించబడునని వారు తెలిపారు. భక్తులు యావన్మంది పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని వారు కోరారు.

## అధికారుల నిర్లక్ష్యానికి ఒక నిండు ప్రాణం బలి

రాజాం, మార్చి 4 ప్రభాతవార్త



రాజాం మున్సిపాలిటీ పరిధిలో బొబ్బిలి రోడ్డులో ఉన్న ఎర్రచెరువు గట్టుపై పురాతనమైన భారీ వృక్షం హఠాత్తుగా రోడ్డుపై కూలిపోవడంతో తన ద్విచక్ర వాహణంపై అటుగా వెళ్తున్న ముద్దాన శ్రీనివాసరావు (44) అనే వ్యక్తి చెట్టు తగిలి గాయాల పాలవ్వడంతో స్థానిక కేర్ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ వృక్షం రోడ్డుకు ఆనుకుని ఉండడంతో ఎప్పటికైనా ప్రమాదమని తెలిసి వృక్షాన్ని తొలగించాలని స్థానికులు అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినా దీనిపై ఎటువంటి చర్యలు చేపట్టలేదు. అధికారుల నిర్లక్ష్యం వలన శ్రీనివాసరావు మృతి చెందాడని స్థానికులు అధికారుల తీరుపై మండిపడుతున్నారు.అధికారుల నిర్లక్ష్యానికి బలి అయిన శ్రీనివాసరావుకు తగిన న్యాయం చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

5-3pg10exHNWMJQE.qxd:5-3pg10exHNWMJQE.qxd 1/1/02 5:56 AM Page 1



# ఐపిఎల్‌కుముందే డిఫెండింగ్ ఛాంపియన్‌కు షాక్



చెన్నై: ఐపిఎల్ 2024 మరికొన్నిరోజుల్లో ప్రారంభం కానుండగా చెన్నై సూపర్‌కింగ్స్‌కు షాక్ తగిలింది. మొదటి మ్యాచ్ సీఎస్కేతోపాటు ఆర్సీబీ మధ్య జరుగుతుంది. మ్యాచ్‌కుముందే డిఫెండింగ్‌ఛాంపియన్‌కు ఎదురుదెబ్బ తగిలింది. జట్టుస్టార్ ఓపెనర్, గత ఏడాది ఫైనల్‌లో ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచిన డేవాన్ కాన్వే గాయం కారణంగా ఈసీజన్‌లో చాలా మ్యాచ్‌లకు దూరం కానున్నట్లు తెలుస్తోంది. ఆసీస్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో డెవాన్ కాన్వే ఎడమచేతి బొటనవేలికి గాయం అయింది. అప్పటినుంచి ఆతడు మైదానంలోకనిపించలేదు. తొలిటెస్టుమ్యాచ్‌కు కూడా దూరం అయ్యాడు. తాజాగా స్కానింగ్‌లో గాయం తీవ్రత ఎక్కువ ఉన్నట్లు తెలుస్తోంది. దీనితో ఆతడికి సర్జరీ అవసరమని వైద్యులు సూచించారు. ఫలితంగా ఆసీస్ టెస్టు సిరీస్‌మొత్తానికి ఈ లెఫ్ట్ హ్యాండర్ దూరం అయ్యాడు. కొన్నిరోజుల్లో సర్జరీకి వెళుతున్నట్లు చెపుతున్నారు. సర్జరీ తర్వాత కనీసం ఎనిమిది వారాలపాటుమైదానానికి దూరంగా ఉండాలి. మార్చి, ఏప్రిల్‌లోజరిగే ఐపిఎల్ మ్యాచ్‌లకు ఆతడు దూరం అవుతాడని అంచనా. మేలో మాత్రమే తిరిగిజట్టులోచేరే అవకాశం ఉందని చెపుతున్నారు. మినీ వేలంలో 1.80 కోట్లకు దక్కించుకున్న రచిన్‌రవీంద్రనె ఓపెనర్‌గా పంపేందుకు నిర్ణయించింది. మరో ఓపెనర్ రుతురాజ్‌గైక్వాడ్ ఉంటున్నందున రచన్‌రవీంద్రమరో ఓపెనర్‌గా ఉంటే లెఫ్ట్, రైట్ కాంబినేషన్ సరిపోతుందని సిఎస్కేభావిస్తోంది.


# సెంచరీలు, హాఫ్ సెంచరీలు వేస్ట్!

## ముంబయి ఇండియన్స్‌కెప్టెన్ హార్ధిక్ పాండ్యా



**ముంబయి:** సెంచరీలు, అర్ధసెంచరీలు చేయడం టైమ్‌వేస్ట్ వ్యవహారమని ముంబయి ఇండియన్స్ కెప్టెన్ హార్ధిక్ పాండ్యా అన్నాడు. తన దృష్టిలోసెంచరీలు, అర్ధసెంచరీలు కేవలం అంకెలు మాత్రమేనన్నాడు. వాటికి పెద్దగా వాల్యూ ఇవ్వాల్సిన అవసరం లేదన్నాడు. చీలమండ గాయంతో ఐదునెలలుగా ఆటకు దూరంగా ఉన్న పాండ్యా ఐపిఎల్ 2024 సీజన్‌కోసం సిద్ధం అవుతున్నాడు. అప్‌కమింగ్ సీజన్‌కోసం క్యాష్‌ట్రేడ్ డీలింగ్‌ద్వారా గుజరాత్‌టైటాన్స్‌నుంచి ముంబయి ఇండియన్స్‌లోకి రీఎంట్రీ ఇచ్చిన పాండ్యా జట్టు సారథ్య బాధ్యతలుకూడా తీసుకున్నాడు. తాజాగా స్పోర్ట్స్ ఈవెంట్‌లో పాల్గొన్న పాండ్యా అనేక అంశాలు వెల్లడించాడు. సెంచరీలు, హాఫ్‌సెంచరీలకంటే జట్టుకోసం చేసిన పరుగులకే తాను ఎక్కువప్రాధాన్యత ఇస్తానన్నాడు. పది హాఫ్‌సెంచరీ ఇన్నింగ్స్‌లో బాగానచ్చేది ఏది అని వచ్చినప్రశ్నకు బదులిస్తూ ఈ పది ఇన్నింగ్స్‌లో ఓడిపోయిన మ్యాచ్ తనకు నచ్చదన్నాడు. అయితే పాండ్యా కోహ్లీ, రోహిత్‌లను తక్కువచేసే క్రమంలోనే ఈ వ్యాఖ్యలుచేసి ఉంటాడన్న పోస్టులు నెట్టింట వెల్లువెత్తుతున్నాయి. 2015 అద్భుతమైన ఏడాది అని అన్నాడు. ఐపిఎల్‌లో 2015 నాకు ఎంతోప్రత్యేకమని, అక్కడితోనే తాను అంతర్జాతీయ ఆటగాడిగా మారానని అన్నాడు. ఆసీజనంతా ముంబయి విజయాల్లో నావంతు పాత్ర పోషించానన్నాడు. ఆసీజన్‌లో రెండు మ్యాచ్‌ల్లో మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డు అందుకున్నానన్నాడు.

# సన్‌రైజర్స్ కొత్తకెప్టెన్ ప్యాట్ కమ్మిన్స్




**ముంబయి:** అందరూ ఊహించుకున్నట్లే సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు కెప్టెన్ మార్పుజరిగింది. కొత్తకెప్టెన్‌గా వన్డేప్రపంచకప్ 2023 విన్నింగ్ కెప్టెన్ ఆసీస్ ఫాస్ట్‌బౌలర్ ప్యాట్ కమిన్స్‌ను ప్రకటించింది. ఐపిఎల్ 2024 మరో 16 రోజుల్లో ప్రారంభం కానుంది. మార్చి 22నుంచి ఈ టోర్నీకి శ్రీకారం చుడుతున్నారు. కొన్ని జట్లు తమ కోచింగ్ బృందం లోని సభ్యులను మారుస్తూ సీజన్‌కు సిద్ధం అవుతున్నాయి. ఇప్పటికే చాలా జట్లు ఈప్రక్రియను పూర్తిచేసాయి. తాజాగా సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు సైతం తమ కెప్టెన్‌ను మారుస్తూనిర్ణయం తీసుకుంది. ఎయిడెన్‌మార్క్‌రమ్‌ను కెప్టెన్సీ బాధ్యతలనుంచి తప్పించింది. గతసీజన్‌లో ఎయిడెన్ సారథ్యంలో బరిలోకి దిగిన సన్‌రైజర్స్ పేలవప్రదర్శనచూపింది. ఆడిన 14 మ్యాచ్‌ల్లో నాలుగింటమాత్రమే గెలిచింది. పదిమ్యాచ్‌ల్లో ఓడి పాయింట్లపట్టికలో అట్టడుగున నిలిచింది. దీనితోప్రక్షాళనచేయాలనిభావించిన ఎస్సార్‌హెచ్‌కోచ్‌గా డానియల్ వెటోరిని తీసుకుంది. మినీవేలంలో ఆసీస్‌సారథి ప్యాట్‌కమిన్స్‌ను 20.50 కోట్లు వెచ్చించి కొనుగోలుచేసి సీనియారిటీ దృష్ట్యా ఆతడికే కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించింది.

## మాజీ కోచ్ తుషార్ అరోథే ఇంటిపై

# ఎస్‌ఒటి పోలీసుల దాడులు

**న్యూఢిల్లీ:** భారత మహిళల క్రికెట్‌టీమ్ మాజీకోచ్ తుషార్‌అరోథే చిక్కుల్లో పడ్డాడు. వదోధర స్పెషల్ ఆపరేషన్స్ పోలీసులు ప్రతాప్‌గంజ్‌లోని తుషార్ అరోథే ఇంటిపై దాడులుచేసి కోటిరూపాయలు స్వాధీనంచేసుకున్నారు. ఆతని సన్నిహితులవద్ద మరో 38 లక్షలు సీజ్‌చేసారు. చట్టవిరుద్ధమైన పనులుచేస్తున్నాడనే సమాచారంతో పోలీసులు తుషార్ ఇంటిపై దాడిచేసినట్లు తెలుస్తోంది. అరోథే కుమారుడు రిషి క్రికెట్ బెట్టింగ్, చీటింగ్ వంటి నేరాలకు పాల్పడ్డాడనే ఆరోపణలున్నాయి. తాజా దాడుల్లో అరేథే కుటుంబం మొత్తం ఈ బెట్టింగ్ రాకెట్‌లో భాగం అయినట్లు తెలుస్తోంది.
అంతేకాకుండా తుషార్ సన్నిహితులు విక్రాంత్‌రైపత్వార్, అమిత్ ఝునిత్‌లవద్ద ఎస్‌ఒటి పోలీసులు 38 లక్షలు స్వాధీనంచేసుకున్నారు. తుషార్‌పై బెట్టింగ్ ఆరోపణలు రావడం ఇదేమీ కొత్తకాదని 2019లో కూడా ఐపిఎల్ బెట్టింగ్ రాకెట్‌లో తొలిసారి అరెస్టు అయ్యాడని, ఆతనితోపాటు 18 మందిని అప్పట్లో పోలీసులు అదుపులోకి తీసుకున్నారన్నారు. బెయిల్ వచ్చినా తుషార్ అరోథే కోచింగ్ కెరీర్‌కు ఎండ్‌కార్డ్ పడేలాచేసింది. 2017 మహిళల వన్డే ప్రపంచకప్ ఫైనల్‌చేరిన భారత్‌జట్టుకు అరోథే కోచ్‌గాపనిచేసాడు. 2018లో బాధ్యతలనుంచి తప్పుకున్న తర్వాత అనేక చట్టవిరుద్ధ కార్యకలాపాల్లో పాల్గొన్నాడని దర్యాప్తులో తేలింది.



## టి20 దాయాదుల పోరుకు

# భారీ టిక్కెట్‌ధరలు!

**న్యూఢిల్లీ:** పాకిస్థాన్ భారత్ మ్యాచ్‌కోసం క్రికెట్‌ప్రపంచం మొత్తం ఎదురుచూస్తుంటుంది. టి20 ప్రపంచకప్ 2024లో జూన్9న న్యూయార్క్ వేదికగా దాయాదులపోరు జరుగుతుంది. కెప్టెన్ రోహిత్‌శర్మ నాయకత్వంలోనే టీమిండియా బరిలోకి దిగుతుందని బిసిసిఐ కార్యదర్శి జైషా ఇప్పటికే ప్రకటించారు. ఇరుజట్లమధ్య జరగనున్న పోరాటంచూసేందుకు అభిమానులు ఆసక్తిగా ఉంటారు. అయితే టికెట్లరేట్లు మాత్రం వారికి అందుబాటులో ఉండటం కష్టంగానే ఉంది. వందల్లో ఉండాల్సిన ధరలు కోట్లను దాటేయడం గమనార్హం. డైరెక్ట్‌సేల్ వెబ్‌సైట్లలో తక్కువధర ఉన్న టికెట్లరేట్లు రీసేల్‌కు వచ్చేసరికి లక్షల్లోకి చేరాయి. కనీసధర ఆరుడాలర్లనుంచి ఆరంభం అవుతుంది. ప్రీమియం ధరలు సుమారు 400 డాలర్లు అంటే 34 వేల వరకూ ఉంటుంది. ఫిబ్రవరి మూడోవారంనుంచి టికెట్లను అందుబాటులో ఉంచగా హాట్‌కేకుల్లో అమ్ముడయ్యాయి. అయితే రీసేల్‌చేసే కొన్ని వెబ్‌సైట్లలో టికెట్లధరలు దాదాపు 100 రెట్లు పెరగడం గమనార్హం. 400 డాలర్ల విలువైన టికెట్ సదరు రీసెల్ వెబ్‌సైట్లలో 40 వేల డాలర్లకు చేరింది. ఇక ప్లాట్‌ఫామ్ ఫీజు ఇతరరుసుములతోకలిపి అది 50వేల డాలర్లకుపైమాటే. అంటే మన రూపాయల్లో సుమారు 42 లక్షలు, సెకండరీ మార్కెట్‌లో ఎన్బీఈయే ఫైనల్స్ చూసేందుకు సీట్ అత్యధిక ధర 24 వేల డాలర్లుకాగా ఇపుడు భారత్ పాకిస్థాన్ మ్యాచ్‌కు రెట్టింపు సొమ్మును వెచ్చించాలి.
మరొక ప్లాట్‌ఫామ్‌లో ప్రీమియం సీట్ ఏకంగా 1.40 కోట్లనుంచి 1.85 కోట్లకు పోయింది. సుమారు 1.75 లక్షల డాలర్లు వెచ్చిస్తేకానీ దాయాదుల పోరుకు ప్రీమియం బెర్త్ దక్కదు.

# గల్లీ బుడ్డోళ్లతో పంత్ గోళీలాట..!



**బెంగళూరు:** టీమిండియా యువికెట్ కీపర్ క్రికెటర్ రిషబ్‌పంత్ 2024కు సిద్ధం అవుతున్నాడు. 14నెలలుగా ఆటకు దూరం అయిన పంత్ ఈనెల 22నుంచి ప్రారంభం కానున్న కొత్తసీజన్‌కు సిద్ధం అవుతున్నట్లు ఢిల్లీ క్యాపిటల్స్ డైరెక్టర్ సౌరవ్‌గంగూలీ వెల్లడించారు. బెంగళూరు ఎన్సీఎలో పంత్ శిక్షణ పొందుతున్నాడు. ఆతడు పూర్తి ఫిట్‌నెస్ సాధించాడని ఎన్సీఎ సర్టిఫికేట్ ఇస్తేనే పంత్ ఐపిఎల్‌లో ఆడతాడు. మార్చి 5న ఇందుకు సంబంధించి సర్టిఫికేట్ వస్తుందని భావిస్తున్నాడు. ఈలోపు రెస్ట్ టైమ్‌లో పంత్ గల్లీ పిల్లలతో గోళీలు ఆడుతూ కనిపించాడు. ఎవరూ గుర్తించకుండా ముఖానికి కర్చీఫ్ తలకు క్యాప్‌పెట్టుకుని మరీ పంత్‌ఈ ఆటను ఆడాడు. స్థానిక పిల్లలతోకలిసి కింద కూర్చుంటూ గోళీలాట ఆడాడు. ప్రస్తుతం పంత్ గోళీలు ఆడిన విడియో సోషల్‌మీడియాలో వైరల్ అయింది. ఐపిఎల్‌కోసం ప్రాక్టీస్‌చేస్తున్న పంత్ అంటూ నెటిజన్లు ఫన్నీ కామెంట్లు హోరెత్తించారు.

# పేటిఎంపై కొత్త నివేదిక..

**న్యూఢిల్లీ, మార్చి 4:** పేటిఎం పేమెంట్స్ బ్యాంకుపై భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆంక్షలు విధించిన తర్వాత తీవ్ర ఒడుదుడుకులతో సతమతం అవుతోంది. అప్పటి నుంచి చోటు చేసుకుంటున్న పరిణామాలు కంపెనీకి ఇబ్బందిగా మారాయి. తాజాగా మార్కెట్లో నెలకొన్న భయాలు దీనికి మరింత ఆజ్యం పోస్తున్నాయి. నియంత్రణ ఆందోళనల మధ్య పేటిఎం మాతృసంస్థ వన్97 కమ్యూనికేషన్స్ షేర్లు మరింత పడిపోయాయి. దీనికి తోడు తన పేమెంట్స్ బ్యాంకు లిమిటెడ్ లైసెన్స్‌ను రిజర్వ్ బ్యాంకు రద్దు చేయవచ్చనే మీడియా నివేదికలు కూడా బయటకు వచ్చాయి. దీంతో సోమవారం ఉదయం దాదాపు 3శాతం వరకు స్టాక్ ధరలు క్షీణించాయి. కాగా మధ్యాహ్నం సమయానికి కొంతమేర కోలుకున్నాయి. అంతకుముందు మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద నిబంధనలను ఉల్లంఘించినందుకు పిపిబిఎల్‌పై ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్ యూనిట్ 5.49 కోట్ల మేర జరిమానా విధించింది. కాగా ఇప్పుడు పేటిఎం పేమెంట్స్ కార్యకలాపాల పర్యవేక్షణకు ఆర్‌బిఐ ఒక నిర్వాహకుడిని నియమించ




వచ్చని రిపోర్టు పేర్కొంది. 'ఇది చట్ట విరుద్ధ కార్యకలాపాల నుంచి వచ్చిన డబ్బు. అంటే నేరాల ద్వారా వచ్చిన డబ్బును పలు సంస్థలు పేటిఎం పేమెంట్స్ బ్యాంకుతో నిర్వహించే బ్యాంకు ఖాతాల ద్వారా మళ్లించాయి' అని సంబంధిత మంత్రిత్వ శాఖ ప్రకటనలో తెలిపింది. ఈ వివాదం నేపథ్యంలో పేటిఎం వ్యవస్థాపకులు విజయ్ శేఖర్ శర్మ, పార్ట్‌టైమ్ నాన్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్, పేమెంట్స్ బ్యాంకు బోర్డు మెంబర్ పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది.

# జిడిపి వృద్ధి రేటింగ్ పెంచిన మూడీస్

**న్యూఢిల్లీ, మార్చి 4:** భారత ఆర్థిక వృద్ధి అంచనాలను ప్రముఖ అంతర్జాతీయ రేటింగ్స్ సంస్థ మూడీస్ పెంచింది. గతంలో 6.1 శాతంగా ఉన్న అంచనాను తాజాగా 6.8శాతానికి సవరించింది. 2023లో ఆర్థిక గణాంకాలు ఊహించిన దాని కన్నా బలం గా ఉండడమే దీనికి కారణమని పేర్కొంది. అలాగే అంతర్జాతీ యంగా ఉన్న సవాళ్ల ప్రభా వమూ క్రమంగా క్షీణిస్తున్న ట్లు వెల్లడించింది. భారత వాస్తవిక జిడిపిలో వార్షిక ప్రాతిపదికన 2023 కేలండర్ ఇయర్ చివరి మూడు నెలల్లో 8.4శాతం వృద్ధి నమోదైంది. ఫలితంగా గత యేడాది మొత్తం వృద్ధిరేటు 7.7శాతానికి చేరింది. ప్రభుత్వ మూలధన వ్యయం, తయారీ కార్యకలాపాలు పుంజుకోవడం 2023 ఆర్థిక వృద్ధికి దన్నుగా నిలిచినట్లు మూడీస్ ఇన్వెస్టర్స్ సర్వీస్ తెలిపింది. జి20 దేశాల్లో అత్యంత వేగవంతమైన వృద్ధి నమోదు చేస్తున్న దేశంగా భారత్ కొనసాగుతోందని చెప్పింది. 2025లో జిడిపి వృద్ధి అంచనాలను 6.4 శాతంగా పేర్కొంది. సెప్టెంబరు, డిసెంబర్ త్రైమాసికంలో నమోదైన బలమైన ఆర్థిక వృద్ధి జోరు మార్చితో ముగియనున్న మూడు నెలల వ్యవధి లోనూ కొనసాగుతోందని మూడీస్ తెలిపింది. బలమైన జిఎస్‌టి వసూళ్లు, వాహన విక్రయాలు పుంజుకోవడం, రుణ మంజూరులో రెండంకెల వృద్ధి వంటి అంశాలు పట్టణ ప్రాంతాల్లో డిమాండ్ పటిష్ఠంగా ఉన్నట్లు సూచిస్తున్నాయని తెలిపింది. తయారీ, సేవల కార్యకలాపాల విస్తరణ సరఫరా దిశగా ఉన్న సానుకూలతలను తెలియ చేస్తున్నాయని పేర్కొంది. సార్వత్రిక ఎన్నికల తర్వాత కూడా ఇవే విధానాలు కొనసాగుతాయని విశ్వాసం వ్యక్తం చేసింది. మౌలిక వసతుల అభివృద్ధిపై దృష్టి ఇలాగే కొనసాగిస్తారని పేర్కొంది.




భారత్‌సహా వివిధ దేశాల్లో ఈ యేడాది ఎన్నికలు జరగనున్న విషయం విదితమే. ఈ నేపథ్యంలో భౌగోళిక రాజకీయాలు రాబోయే కొన్నేళ్ల పాటు అంతర్జాతీయవాణిజ్యం, మూలధన ప్రవాహం, వలసల వంటి అంశాలను ప్రభావితం చేస్తాయని మూడీస్ తెలిపింది. పలు దేశాల అంతర్గత పరిశ్రమ, వ్యాపార పాలసీలు విదేశాంగ విధానాలతో ముడిపడి ఉన్నాయని గుర్తుచేసింది.

# ఆర్‌కె స్వామి ఐపిఒ షురూ..




**ముంబై, మార్చి 4:** ఇంటిగ్రేడెట్ మార్కెటింగ్ సర్వీసెస్ సంస్థ ఆర్‌కె స్వామి లిమిటెడ్ ఐపిఒ సోమవారం ప్రారంభమైంది. మార్చి 6 వరకు షేర్ల సబ్‌స్క్రిప్షన్ ప్రక్రియ కొనసాగుతోంది. షేరు ధరల శ్రేణిని కంపెనీ రూ.270-288గా నిర్ణయించింది. గరిష్ట ధర వద్ద రూ.423.56 కోట్లు సమీకరించనుంది. రూ.173 కోట్లు విలువ చేసే షేర్లను కొత్తగా జారీచేస్తున్నారు. రూ.250.56 కోట్ల షేర్లను ఆఫర్ ఫర్ సేల్ కింద అందుబాటులో ఉంచారు. రిటైల్ ఇన్వెస్టర్లు కనీసం రూ.14,400తో 50 షేర్లకు బిడ్లు దాఖలు చేయాల్సి ఉంటుంది. ఈ ఐపిఒలో సమీకరించిన నిధులతో డిజిటల్ విడియో కంటెంట్ ప్రొడక్షన్ స్టూడియో, కొత్త కస్టమర్ ఎక్స్‌పీరియెన్స్ సెంటర్, కంప్యూటర్ ఆధారిత టెలిఫోనిక్ ఇంటర్వ్యూ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆర్‌కె స్వామి లిమిటెడ్ తెలిపింది. మిగతా వాటిని సాధారణ కార్పొరేట్ అవసరాలు, ఐటి మౌలిక వసతుల అభివృద్ధికి వినియోగిస్తామని చెప్పింది. ఆర్‌కె స్వామి లిమిటెడ్ క్రియేటివ్ మీడియా, డేటా అనలిటిక్స్, మార్కెట్ రీసెర్చ్ వంటి సేవలను అందిస్తోంది. 2023 ఆర్థిక సంవత్సరంలో తమ క్లయింట్లకు దాదాపు 818 ప్రచార కార్యక్రమాలను రూపొందించింది. 2.37 మిలియన్ల ఇంటర్వ్యూలు నిర్వహించింది. ఎస్‌బిఐ కేపిటల్ మార్కెట్స్, ఐఐఎఫ్ఎల్ సెక్యూరిటీస్, మోతీలాల్ ఓస్వాల్ ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్స్ ఈ ఐపిఒకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి.

# రుసుము వసూలు చేస్తే యుపిఐ వినియోగం 73% డౌన్

**న్యూఢిల్లీ, మార్చి 4:** గత కొన్నేళ్లలో దేశంలో టెక్నాలజీ ఎంత వేగంగా పెరుగుతోందో అదే స్థాయిలో అత్యంతవేగంగా యుపిఐ వాడకం కూడా వృద్ధి చెందుతోంది. గత నెలలోనూ దేశీయంగా 1200కోట్ల యుపిఐ లావాదేవీల మార్కు నమోదైంది. ఈ నేపథ్యంలో ప్రముఖ రీసెర్చ్ సంస్థ లోకల్ సర్కిల్స్ నిర్వహించిన ఒసర్వేలో ఆసక్తికర విషయాలు వెల్లడయ్యాయి. ఇప్పటికిప్పుడు యుపిఐ లావాదేవీలకు ఫీజు వసూలు చేస్తే 73శాతం మంది దాన్ని ఉపయోగించడాన్ని ఆపేస్తామని చెప్పారు. ప్రస్తుతం చాలావరకు లావాదేవీలు యుపిఐ ద్వారానే జరుగుతున్నాయి. కూరగాయల దగ్గరి నుంచి హోటల్ బిల్లువరకు దేశంలోని యుపిఐ లావాదేవీలకుఎలాంటి రుసుము లేకపోవడం. ఒకవేళదీన్ని ప్రవేశపెడితే చాలా మంది యుపిఐని తగ్గిస్తామని, లేదా వాడడం మానేస్తామని చెబుతున్నారు. దేశంలోని 364 జిల్లాలకు చెందిన 34 వేల మంది నుంచి సేకరించిన సమాచారంలో 67శాతం మంది పురుషులు, 33శాతం మంది మహిళలు ఉన్నారు. 23 శాతం మంది వినియోగదారులు యుపిఐ లావాదేవీలకు రుసుము భరించడానికి సిద్ధంగాఉన్నారు. 73శాతంమంది రుసుము విధిస్తే ఉపయోగించమని స్పష్టం చేశారు. ప్రస్తుతం ప్రతి ఇద్దరు యుపిఐ వినియోగదారుల్లో ఒకరు నెలకు 10కిపైగా లావాదేవీలు చేస్తున్నారు.




# స్టాక్ సూచీలకు ఆయిల్ అండ్ గ్యాస్ సూచి మద్దతు

## భారీగా పెరిగిన బ్యాంకింగ్, రిలయన్స్ షేర్లు

**ముంబై, మార్చి 4:** దేశీయ స్టాక్‌మార్కెట్లు మరోసారి పరిమిత లాభాలతోనే ట్రేడింగ్ ముగించాయి. వారం ప్రారంభంలోనే స్టాక్ దిగ్గజాలు రిలయన్స్, ఐసిఐసిఐబ్యాంకు, ఎన్టీపీసీలు భారీగా లాభపడ్డాయి. ఎన్‌ఎస్ఇ నిఫ్టీ 50 సూచి 27.20 పాయింట్లు ఎగువన అంటే 22,405.60 పాయింట్లవద్ద స్థిరపడితే ఎస్అండ్‌పి బిఎస్ఇ సెన్సెక్స్ 66.14 పాయింట్లు లాభపడి 73,872.29 పాయింట్ల వద్ద ట్రేడింగ్ ముగించింది. స్టాక్స్‌లో నిఫ్టీ రికార్డు గరిష్టాన్ని తాకింది. 22.440.90 పాయింట్లకు చేరితే సెన్సెక్స్ జీవితకాల గరిష్ఠం అంటే 73,990.13 పాయింట్ల వద్దకు సైతం చేరుకున్నది. రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎన్టీపీసీ, ఐసిఐసిఐబ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్ప్, యాక్సిస్‌బ్యాంకులు భారీస్థాయిలో లాభపడ్డాయి. ఇన్ఫోసిస్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఐటిసి, టిసిఎస్, జెఎస్‌డబ్ల్యుస్టీల్ వంటివి సూచీల్లో గరిష్ట లాభాలు తెచ్చుకున్నాయి. ఎన్ఎస్ఇలో ఆరు రంగాలు భారీగా లాభపడితే ఆరు రంగాలు క్షీణించాయి. నిఫ్టీలోని ఆయిల్ అండ్ గ్యాస్ రంగం అత్యుత్తమ పనితీరు చూపించింది. నిఫ్టీలో మీడియా రంగం అధ్వాన్నంగా కొనసాగింది. ఇక బిఎస్ఇలో మిడ్‌క్యాప్ 0.16శాతం గరిష్టానికి చేరితే స్మాల్‌క్యాప్ సూచి 0.78శాతం దిగువన ముగిసింది. బిఎస్ఇలో పదిరంగాలు క్షీణించి మరో పదిరంగాలు ఎగువన ట్రేడింగ్ ముగించాయి. బిఎస్ఇలో ఆయిల్ అండ్ గ్యాస్ భారీగా హైజంప్‌చేసింది. మొత్తంగా చూస్తే 2525 కంపెనీల స్టాక్స్ క్షీణించాయి. 1429 కంపెనీలు స్టాక్స్ లాభపడ్డాయి. మరో 131 స్టాక్స్ స్థిరంగా ఉన్నట్లు తేలింది. ప్రధానంగా ప్రపంచ మార్కెట్ల ధోరణులు కూడా నీరసించడంతో ఆ ప్రభావం దేశీయ మార్కెట్లపై చూపించింది. ఎంపికచేసిన స్టాక్స్‌ను విత్‌డ్రాచేసుకోడానికే ఇన్వెస్టర్లు ఆసక్తినచూపించారు. ఎఫ్ఎంసిజి మరికొన్ని రంగాలు ఇందుకు కీలకం




అయ్యాయి. వచ్చే వారం ఫెడ్ రిజర్వు పాలసీ నిర్ణయాలు, యూరోపియన్ సెంట్రల్ బ్యాంకు పాలసీ నిర్ణయాలు వెల్లడి కానున్నందున ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారనే చెప్పాలి.

# వాణిజ్యం

## యేడాది గరిష్టానికి అదానీ పోర్ట్స్

**ముంబై, మార్చి 4:** గత యేడాది జనవరిలో భారీ షాక్ నుంచి కోలుకున్న అదానీ గ్రూప్ లిస్టెడ్ గ్రూప్ కంపెనీలు ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నాయి. చాలా అదానీ స్టాక్స్ తమ ఇన్వెస్టర్లకు ఊహించని రాబడిని అందిస్తూ వారిని ధనవంతులుగా మార్చేస్తున్నాయి. అదానీ పోర్ట్స్ షేర్లు సోమవారం జీవితకాల గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. సోమవారం బిఎస్ఇలో కంపెనీ షేర్లు 1,345 వద్ద ప్రారంభమయ్యాయి. కానీ కొంత కాలం తర్వాత కంపెనీ షేర్లు ఇంట్రాడే గరిష్ట స్థాయి రూ.1,356.50కి చేరుకోవడంలో విజయం సాధించాయి. అదానీ పోర్ట్స్ షేర్ల ధరలు పెరగడం వెనుక కారణం ఒక నివేదిక ఉంది. ఫిబ్రవరి నెలలో వార్షిక ప్రాతిపదికన కార్గో పరిణామంలో యేడాది ప్రాతిపదికన 33శాతం పెరుగుదల నమోదైందని అదానీ పోర్ట్స్ నివేదించింది. ఫిబ్రవరిలో మొత్తంగా




35.4 ఎంఎంటి కార్గో నిర్వహించినట్లు కంపెనీ నివేదించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 11 నెలల వరకు కంపెనీ 383 ఎంఎంటి కార్గోను తన పోర్టుల్లో హ్యాండిల్ చేసింది. ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి ఇది 400 మిలియన్ మెట్రిక్ టన్నులను అధిగమిస్తుందని కంపెనీ భావిస్తోంది. బ్రోకరేజ్‌సంస్థ మోతీలాల్ ఓస్వాల్ అదానీపోర్ట్స్ షేర్లపై బుల్లిష్‌గా ఉంది. రానున్న కాలంలో కంపెనీ షేర్లు రూ.1,410 స్థాయికి చేరుకుంటుందని బ్రోకరేజ్ వెల్లడించింది. గత 6 నెలల్లో కంపెనీ షేర్ల ధర పెరిగింది. ఈ కాలంలో పొజిషనల్ ఇన్వెస్టర్లు 70శాతం లాభపడ్డారు. గత యేడాది కాలంలో అదానీ పోర్ట్స్ షేర్ ధరలు 94శాతం పెరిగాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.